UNIVERSAL LIBRARY
OU_204214
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below

ఆంధ్రసాహిత్యపరిషత్ప్రచురణము-సంఖ్య-౩౮.

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక.

ప్రథమభాగము.

కొఱవి గోపరాజకవికృతము

కాకినాడ:

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ బ్రకటింపఁబడినది.

1936.

వెల రు 0-12-0.

కాకినాడముద్రాక్షరశాల, కాకినాడ.

ఆంధ్రసాహిత్యపరిషత్ప్రచురణము-సంఖ్య-౩౮.

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక.

ప్రథమభాగము.

కొఱవి గోపరాజకవికృతము.

కాకినాడ:

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ బ్రకటింపఁబడినది.

1936.

వెల రు 1-2-0.

కాకినాడముద్రాక్షరశాల, కాకినాడ.

సింహాసనద్వాత్రింశిక పీఠిక.

సింహాసనద్వాత్రింశిక యనునీకావ్యము ద్వాత్రింశత్సాలభంజికలు భోజరాజునకుం జెప్పిన విక్రమార్కునికథలు. అయ్యవిముప్పదిరెండు. ఆకథలసముచ్చయమే యీకావ్యము. దీనికిమూలము కథాసరిత్సాగరము* ఆసాగరమునుండి యీరత్నము నెత్తి చక్కగా సానంబట్టి యాంధ్రసరస్వతిని బూజయొనరించిన మహాకవి కొఱవి గోపరాజు. ఇట్టిమహారత్న మింతకాలముదాఁకను మఱుఁగుపడి యుండుట యత్యద్భుత మనకతీఱదు. కవికాలమునుబట్టి చూడఁ బురాణయుగమునకుఁ గడపట ను బుట్టిన మొదటిప్రబంధ మయ్యును దీనినిఁ దరువాతఁ బ్రబంధకవు లెవ్వరును స్మరియింపకుండుట యేకారణముననో యూహింపఁజాలకున్నారము. ఇట్టికావ్యరత్నమును దిరుగ సముద్ధరించిన శ్రీయాంధ్రసాహిత్యపరిషత్తువారికి నాంధ్రదేశ మెంతయుఁ గృతజ్ఞమై యుండకతప్పదు. చిన్నచిన్నమాటలతోఁ దేనెలు గురియునట్టు, లేకాకారముగా నుండి విపుల మయ్యు విసువు పుట్టనట్లు తత్తదుచితస్థలము లందే వర్ణనలతో నిండి పాండితీశక్తి యటుండఁ గవితాశక్తికే ప్రాధాన్య మీయఁ బడిన యిట్టికావ్యము లాంధ్రమునం దరుదు. ఇట్టికథాసముచ్చయరూపము లగు కావ్యములు బేతాళపంచవింశతి, హంసవింశతి, శుకసప్తతి మున్నగునవి యున్నను నిట్లు సర్వాంగయవపరిపోషణము గాంచిన వన వీలులేదు. కడపటి దగు శుకసప్తతి జీవకళ గలకావ్యములలో మిన్నయే కాని కథావస్తువు ననుసరించి విలువ తగ్గక మానదు. హంసవింశతి యొకనిఘంటు వనిననుం దప్పు కానేరదు. బేతాళపంచవింశతికవిత యించుమించుగా నంతయు సంస్కారాపేక్ష గలది యనవచ్చును. ఇట్టికావ్యముల దృష్టిసే కాక కేవలకల్పనాకథలు, నాద్యసత్కథలు, సత్కావికల్పనా విభూషావహాపూర్వవృత్తములు ననుమూఁడువిధము లగు కావ్యములదృష్టియందును నీకావ్య ముత్తమము కాకపోవదు.

ఇయ్యది స్వతంత్రకావ్యము కా దనియు, నాంధ్రీకరణమే యనియు, నాంధ్రీకరణమే మహాకష్ట మనియు నీకవియే యవతారికయందు సుకుమారముగుఫణితిని వివరించి తనభావనాశక్తిని వెల్లడించినాఁడు.

---

* అచ్చుపడిన సంస్కృతమూల మొక్కటి విక్రమార్కచరిత్రము (గద్యపద్యాత్మకము) కలదుగాని యందుఁగల కథలవరుస యిందుఁ గానరాదు. విషయములును భేదముగానున్నవి.

ఉ. ఈసరసోక్తికావ్య మొకఁ డిమ్ముల సంస్కృతభాష నచ్చుగాఁ
జేసిన నట్ల వీఁడు మఱిచేయుట యేటిది యంచుఁ జెప్పఁగాఁ
జేసి యనాదరం బురక చేయకుఁడీ విలుకాఁడు తూఁటుగా
నేసిన నండె పాఱ మఱి యేసినవా నిద సూటి గావునన్. ౧-౩౫

ఈపద్య మెంత యు స్వానుభవమునఁ జెప్పిన దనుటకు సందియము లేదు. కాని యారీతి 'మక్కికి మక్కి'గాఁ జెప్పినవాఁడు కాకున్నను నాంధ్రీకరణమునఁ గల ప్రయాసము వెల్లడించెను. ఇఁక నెట్టిభాష నుపయోగింపఁబూనె ననువిషయమున-

చ. తెనుఁగునఁ దేటగాఁ గథలు దెల్పినఁ గావ్యము పొంకులేదు మె
త్తన నస చాల దండ్రు విశదంబుగ సంస్కృతశబ్ద మూఁదఁ జె
ప్పిన నవి దర్భముం డ్లనుచుఁ బెట్టరు పేరులఁ గావునన్ రుచుల్
దనరఁ దెనుంగు దేశియును దద్భవముం గలయంగఁ జెప్పెదన్. ౧-౩౭

అని చెప్పి యనువగుతావులం దెల్ల లలితము లగుజాతీయములతో నింపినాఁడు. ఈతనికవితను గూర్చి యేదియు విశేషించి వ్రాయం బనిలేకుండ నవతారికయందుఁ దానే యద్దమువలె నిలిపి యున్నాఁడు.

కావ్యమునకుఁ బదునెనిమిదివర్ణనము లుండవలె నను నియమము పాటింపఁ దలఁచియు వాని నుచితస్థలములయందుఁ జూపెద నని చెప్పి యుండుటయే కాక యాయాయి ప్రసంగములం దాయావిద్యల సంపూర్ణస్వభావమును బ్రదర్శింపని నాఁడు సర్వజ్ఞతకు భంగ మనియు దానికేని యుచితజ్ఞత ముఖ్య మనియు

'క. ఎప్పటి కే యది ప్రస్తుత, మప్పటి కా విద్యమహిమ మచ్చుపడంగాఁ
జెప్పక సర్వజ్ఞత్వము, చొప్పడునే కావ్య మంతసులభమె ధాత్రిన్. ౧-౨౧.

అని చెప్పుటమాత్రమే కాక యట్లే చూపియున్నాఁడు.

ప్రథమాశ్వాసమునఁ బద్మిన్యాదిస్త్రీలక్షణములు, ద్వితీయాశ్వాసమునఁ జతుర్విధప్రాకృతములతోను జిత్రరీతులతోను గవితాకౌశలమును, దృతీయాశ్వాసమునఁ బౌరోహిత్యదారిద్ర్యాదిదూషణములను, నాల్గవయాశ్వాసమున నాంధ్రచ్ఛందశ్శాస్త్రమున విశేషించియున్న యతులవిచారమును, బంచమాశ్వాసమున జీమూతవాహనచరిత్రమును, మఱొకతావున మల్లవిద్యయు, మఱొకసందర్భమునఁ జోరవిద్య యు, నింకొక ప్రసంగమున నఱువదినాలుగువిద్యల నామములును, స్వప్నములు, శకునములు మున్నగువానిని విశేషముగానో సామాన్యముగానో ప్రదర్శించెనే కాని విడిచిపెట్టిన యంశ మొక్కటియుఁ గానరాదు. ఈకావ్యమున

నచ్చుటచ్చుట సందర్భములననుసరించి సార్వకాలికములును సార్వజనీనములు నగునట్లు చెప్పఁబడి చెదరి యున్ననీతిపద్యము లన్నియు నేర్చి కూర్చినయెడ నొక చిన్న నీతిశాస్త్ర మగును. గ్రంథవిస్తరభీతిచే మానవలసివచ్చినది. కాని యెత్తిచూపవలసిన వెన్నో విచిత్రకల్పనము లిందుఁ గలవు వివాదగ్రస్తమై యున్న యొంటిమిట్ట వారంగలు వాదము నీకవి మున్నే తీర్చియున్నాఁడు. ధర్మపురి, భువనగిరి, శ్రీశైలము మున్నగు వానిం దెల్పుచు-

త్రిలోకమాత మహాపాతక సంఘాతవిఘాతానుయాతఁగనియెన్ గంగన్.

క. ఆనదికిమ్రొక్కి ముఖ్య,స్నానం బొనరింప డిగ్గి చని యుదకం బా
లోనం దెక తెక నుసుకం, గా నద్భుతమైన మడుఁగుఁ గని వెరఁగందెన్.

అని గంగయే గోదావరి యని తెల్పుట కుష్ణగుండమును వర్ణించినాఁడు.

ఉ. ఆకడ నీతిశాస్త్రవిదుఁ డైగురు వీడ్కొని యేఁగె వేడ్కతోఁ
గాకితమూలశక్తి గనిగా నొనరించిన పైఁడిచట్టునా
నేకశిలాభిధానము న నెన్నిక కెక్కి ధరిత్రిలోన నే
పోకలఁబోని యట్టి సిరిపుట్టినయింటికి నోరుగంటికిన్. ౨ ఆ. ౧౫౬

అని యేకశిలానగర మోరుగల్లే గాని యొంటిమిట్ట కానట్లు తెలియఁజేసినాఁడు.

ప్రత్యేకత:— ప్రతికవికిని గల్పనాపాటవముననో, యలంకారముననో, వ్యాకరణముననో, ఛందస్సుననో, భాషయందో కొంత ప్రత్యేకత యుండక మానదు. కల్పనాంశములమాట యటుండ భాషయం దీతఁడు చూపినప్రత్యేకత యనుపమానము. తరువాతికవులయందుఁ గాని పూర్వులయందుఁ గాని లేని యెన్నియో నూత్నశబ్దముల నీకవి వాడియున్నాఁడు. బొనగిలు=బలాత్కృతమగు; కాసించు=కాసెవోయు; ముక్తాశేషలు=ముత్యాలసేసలు, వెంచ=మడుఁగు; పాఁగు=(తమిళపదము) రహస్యము, వృత్తాంతము; భజనకెక్కు=స్తుతికెక్కు; పరిణయించి=పెండ్లాడి; నెలగ=ధనము; వెట్టము=విరోధి; వితండము=విరోధము; పరిమాళించుట; (పరిఘాళించుట అని ప్రాంనుపాఠము)=మల్లవిద్యాక్రియావిశేషము; వయ్యంది=కొలిమి; ఇట్టియపూర్వపదప్రయోగమున నీకవియొక్క ప్రత్యేకత స్పష్టపడుచున్నది.

వ్యాకరణము:— వ్యాకరణము విషయమయి యారయఁ గ్త్వార్థకమునకు వికల్పసంధియును, నావుడు, మున్నగు నానంతర్యార్థకములసంధియు, నచ్చుటచ్చుటఁ గలవు. క్త్వార్థకేకారసంధివిషయమున నీతనితోపాటు పెక్కండ్రు కవులుగలరు. కాని యానంతర్యార్థక మగు-డున్ (౬. ౬౩; ౨. ౧౧౫)తోఁ (ప్రాచీనకవితయం

దు 'డు' వర్ణకము భావార్థకము. సముచ్చయసహిత మయి యానంతర్యార్థము నిచ్చును. అనుటయున్ వంటిది). పరపదాచ్చునకు సంధిచేసిన కవులుకానరారు. ఈవిషయమున నితఁడు యథేచ్ఛముగా వర్తించెను. ఇట్టి నెఱసులువెదకుట రసాస్వాదనమున కడ్డమేకాని వాస్తవము తెల్పవలసివచ్చినప్పుడు మఱుఁగువెట్టుట ధర్మము కాదు. ఇట్టిస్వల్పప్రమాదము లున్నమాత్రమున నీతని కవితకు నాలేశములు కళంకదాయులు కానేరవు.

ఇఁక నీకవి సంస్కృతశబ్దములయెడ జాగరూకతతో మెలంగినవాఁడే కాని ప్రమత్తుఁడు కాఁడు. ఎచ్చటనేని యొకటిరెం డున్నను బ్రమాద మనుకొన నగునే కాని మఱొండు కానేరదు. "ఏకోనవింశతిమ" ౮-౨. "షడ్వింశతితమ" ౧౦-౩౧. ఇట్టి వొకటిరెండున్నను నవి పొరపాటులు కాని యజ్ఞానమునఁ బ్రయోగించిన వనుట యన్యాయము. సంస్కృతపాండితీస్ఫోరకము లగుప్రయోగము లనేకము లిందుఁ గలవు. కాని గ్రంథవిస్తరభీతి నుదాహరింపఁబడలేదు.

కవి, కాలనిర్ణయము:—గోపరాజను నీతఁడు నియోగిబ్రాహ్మణుఁ డనియును, ఇంటిపేరు కోవెలవా రనియును బదునేడవశతాబ్దములోనివాఁ డనియుఁ గవులచరిత్రమున నున్నది. ఈతని కేడవపురుషుఁడు పెన్నయామాత్యుఁడు. పెన్నయామాత్యుఁ డనియు నందుఁ గలదు, కాని, పెన్నయామాత్యుఁ డనుట ప్రమాదము. వెలనాఁటిచోడుల దాక్షారామశాసనములందును వెన్నయామాత్యుఁ డనియే యున్నది. ఇఁకఁ గోవెలవా రనుటయు నట్టిదే. ఈకవి తాతతండ్రులనాఁడు పల్లెకొండను బరిపాలించుచున్న 'రాణామల్లనృపాలుని' 'రాణన్' అని పదచ్ఛేదముచేసి యెవరో మల్లనృపాలుఁ డని స్థూలముగాఁ గవులచరిత్రము వ్రాసినది.

'కొఱవియన్నామాత్యకుంజరుండు'

కొఱవియన్నయమెపుడుర్!'

మున్నగు ముప్పదియిద్దఱమంత్రులచరిత్రమునందలి ప్రయోగములవలనను, చెన్నపురిప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమునందలి తాళపత్రప్రతియందలి యాశ్వాసాంతగద్యమువలనను, 'కొఱవి'వారే కాని కోవెలవారు కారని తెలియుచున్నది. (శబ్దరత్నాకరకారుఁడు కొండమీఁదివా రనియెను) ఏదియేని లేఖకప్రమాదమున, కోవెలవా రని యున్న తాళపత్రప్రతి యాధారమునఁ గవులచరిత్రమున నట్లెక్కియుండును. ఈగోపరాజున కేడవపురుషుఁ డగు వెన్నామాత్యుఁడు వెలనాఁటిపృథ్వీశ్వరుని రాజ్యభారధురంధరుఁ డనియు, నవక్రవిక్రమశాలి యనియు సనదపోలు

(చందవోలు) నెలవుగాఁ గలవాఁడనియుఁ బ్రథమాశ్వాసమున ౪౧ వ పద్యము న వర్ణింపఁబడినది. "కలుషమండలిక"......ఇత్యాది.

ఇందలి బిరుదములు వెలనాఁటిపృథివీశ్వరునివి కావు. వెలనాఁటిపృథివీశ్వరరాజ్యభారధుర్యుఁ డనునది యు నాబిరుదావళిలో నొకటి యని యాశ్వాసాంత గద్యమునందలి 'వెలనాఁటిపృథివీశ్వరరాజ్యసముద్ధరణ' అనునది చెప్పుచున్నది. కావున నీవెలనాఁటి పృథ్వీశ్వరుని కాలమునుబట్టి వెన్నయకాలము నిర్ణయింపనగును.

శైవమతాచార్యుఁ డగుపండితారాధ్యుని కాలనిర్ణయమునకై శివతత్త్వసారపీఠికయందుఁ గొమర్రాజు వేంకటలక్ష్మణరావుగారు పై వెలనాఁటిపృథివీశ్వరుని కాలము నిట్లు నిర్ణయించినారు. పండితుఁడు, చందవోలు వెళ్ళునప్పటికి వెలనాఁటిచోడుఁడు పాలించుచున్నాఁ డనియును, నాతనికి మనుమఁడు పృథివీశ్వరుఁ డనియుఁ, జోడునికాలము క్రీ. శ. ౧౧౧౩సం. మొదలు ౧౧౮౦సం. వఱకు ననియు వివరించిరి. 'పృథ్వీశ్వరుఁడు ౧౧౮౯ వఱకే రాజ్యమునకు వచ్చినట్లు తోఁచుచున్నది' అని మఱొకవాక్యము. ౧౧౮౯ నాఁటికే యని యర్థము కావలయును. వెన్నామాత్యుఁడు పృథ్వీశ్వరునితండ్రి యగుగొంకరాజునాఁడే మంత్రి యయ్యెను. గొంకరాజు బహుస్వల్పకాలముననే మరణింప బాలుఁ డగుపృథ్వీశ్వరునిఁ బెంచి పెద్దవానిని జేసి రాజ్య మభివృద్ధిలోనికిఁ దెచ్చి యుండవలెను. అప్పుడే పృథ్వీశ్వరరాజ్యసముద్ధరణబిరుదము సార్థకము కాఁగలదు.

వెన్నామాత్యుఁడు గొంకనృపాలునిమంత్రిగా నున్న ట్లీ క్రింది చోడరాజుల దాక్షారామశాసనమువలనఁ దెలియనగును.

Vol. IV No. 1204 -"(స్వస్తి)శ్రీ వెలనాంటిచోడఃద్రిపతేస్సూనుర్మహీమండనః శ్రీమా(న్గొం)కమహీపతి..." No. 1205...స్మంత్రిశిఖామణిభ్భూ...ధనిధి శ్శ్రీవెన్న(నామాసు)ధీః"...అని యుండుటవలన నాగొంకనృపాలుని కాలముననే మంత్రిత్వము వహియించి, యాతనిపిమ్మటఁ బృథ్వీశ్వరుని రాజ్యమును సంరక్షించియుండును. గొంకనృపాలునినాఁటికి వెన్నయ్యయును యువకుండై యుండును. పృథ్వీశ్వరునికాలమునందును జాలభాగ ముండి యుండును. కాన ౧౨౪౦ దాఁక వెన్నామాత్యునికాలము; అధమపక్షము ౧౨౨౦ దాఁక నేనియు నై యుండును. ఈవెన్నయ్యకుఁ బౌత్రుఁడు, అమరేశ్వరుఁ డని యే గాని పుత్రుఁ డెవ్వఁడో యాగ్రంథమునఁ గవి చెప్పలేదు. ఆతఁడు లేఁబ్రాయమున మరణించెనో లేక యప్రసిద్ధుఁడై యుండెనో కారణ మూహింపఁజాలము. మనుమఁ డగునమ

రేశ్వరునకు, అన్నయ, సింగయ యనునిద్దఱు కుమారులు. ఇందలియన్నయ ముప్పదియిద్దఱమంత్రులచరిత్రమున వర్ణింపఁబడియున్నాఁడు.

సీ. ఘనదానకర్ణుఁడై గండపెండెము దాల్చెఁ గోఁటవియన్నామాత్యకుంజరుండు

క. హరి సిరిని వలచు సిరియును, నరుసుగ హరిఁగోరుఁగోఁటవియన్నయమొప్పుడున్
వరకీర్తిసతినివలచును, వనుసక వరకీర్తి యతని వలచు సతతముగా.

మున్నగుపద్యములం బట్టి యీయన్నయమంత్రి మహోదాత్తమైన ట్లున్నది. అట్లున్నను గవి తననాఁటికి దూర మగుట యుఁ దాను, అన్నయ్యతమ్ముఁ డగుసింగయశాఖలోనివాఁ డగుటయుఁ గాఁబోలు నాతనిని గూర్చి, యీకావ్యమున విశేషముగాఁబ్రశంసింపలేదు. కాని యాతనిపుత్త్రుఁ డగు పెద్దిరాజునుగూర్చి పల్లెకొండ జనపాలుఁ డగునల్లనదేవరాజుచేఁ గుంచెలు, నందలములు, నెల్లియుఁ గైకొన్నవాఁ డని ప్రశంసించెను. గోపరాజున కితఁడు పెద్దముత్తాత.

ఇఁకఁ దనముత్తాత యగుసింగయను గూర్చి విశేషించి చెప్పలేదు. ఈసింగనకు అబ్బయ, గోపయ, సత్తెనారన, యనుముగ్గురు కొడుకులు గల రనియుఁ, దనతాత యగుగోపరాజునకు నన్న యగు అబ్బయకొమాళ్లు రామరాజు, కేసన, బాచిరాజు- అనువారలు ముగ్గురును- అనపోతకుమారసింగయకు మంత్రులుగా నుండిరనియుఁ జెప్పెను. (చూ. ౧-౪౮) వెన్నామాత్యునికి నాఁటవతరములోని వా రగుటచే వీరు ముగ్గురును నించుమించుగా ౧౪౦౦ దాఁక నుండి యుందురు.

వెన్నయ... ... ...౧౨౨౦ దాఁకను
ఆపై ౨౦ ఏండ్లే యతనిపుత్త్రుని కాలము చూచుకొన్నను ౧౨౫౦దాఁకను,
తరువాతఁ బౌత్త్రుఁ డగు నమరేశ్వరుని కాలము- ౧౨౮౦ దాకను,
నాల్గవతరములోని యన్నయసింగయల కాలము- ౧౩౨౦ దాఁకను,
అయిదవ తరమగు పెద్దిరాజు, అబ్బయ, గోపనార్యుఁడు, సత్యానారనయు- ౧౩౬౦ దాఁకను,

ఉండియుందురు. ఇందలిపెద్దిరాజు కొడుకు లగు రామరాజు, కేసన, బాచిరాజులు ౧౩౬౦ మొదలు ౧౪౦౦ దాఁక నుందు రనుటకు సందియము లేదుగదా! ఏకశిలానగరాధిపతి యగు రేచర్లసింగమ నాయనిపుత్త్రుఁడు 'అనపోతనాయుఁ డనియు, నతనిపుత్త్రుఁడు రెండవసింగమనాయఁడు (౧౩౮౧—౧౪౦౦) దాఁక నున్నాఁడ నియునాంధ్రవాఙ్మయసంగ్రహకారునిసిద్ధాంతము! ఈయనపోతసింగయకే రామరాజాదుల్లుమంత్రులై యుందు రని సమకాలికత్వమును బట్టి నిశ్చయించుటసుసాధము.

ఆరామరాజాదులకు సమానతరములోనివాఁ డగుకసువరాజును నించుమించుగా ౧౪౨౦ సంవత్సరముల ప్రాంతములోనివాఁడు కావలసివచ్చును. (ఈకసువరాజు మనకవికిఁదం డ్రియనియు 'రాణామల్లనరేంద్రునకుఁబరమగురుఁడై శైవాచారప్రథమసింహాసనాసీను డైనబ్రహ్మదేవయొడయల కూఁతుఁ గామాంబికయనుకామినీరత్నంబుఁ బరిగ్రహించి వేముగల్లునివాసియై యుండె ననియు నిందుఁజెప్పఁబడియె.)

కావున నీకవి ౧౪౬౦ దాఁటియే జీవించియున్నాఁ డనవచ్చును. ఏమనఁ బూర్వకవిస్తుతియందు, 'అనఘు హుళక్కిభాస్కరు మహామతిఁ బిల్లలమఱ్ఱి వీరరాజును......అనుటవలనఁ బిల్లలమఱ్ఱి వీరభద్రునికిఁ దరువాతివాఁ డని యనుమానము కల్గవచ్చును. కాని సమకాలికుఁ డనినను సరిపడును. క్రీ. శ. ౧౨౪౦ లోని వెన్నామాత్యుని కేడవతరమువాఁ డగునీగోపరాజు ౧౪౮౦ ప్రాంతముదాఁక నుండవచ్చును గదా! ఒకతరమున హెచ్చినను, నొకతరమునఁ దగ్గినను దరమునకు ౪౦ సంవత్సరముల చొప్పునఁ గదా చరిత్రకారులు కాలనిర్ణయముచేయుచున్నారు. కావునఁ బిల్లలమఱ్ఱి వీరనకు సమకాలికుఁడు కావుట నిశ్చయ మనవచ్చును. ఇఁకఁ, గవులచరిత్రములోని పదియేడవశతాబ్ద మనుసిద్ధాంతము స్థూలదృష్టితోఁ జేసినదేమో యనిపించుచున్నది. రాణామల్లననుగూర్చియును, వెన్నామాత్యునిగూర్చియు, వ్రాసినట్లే యీకాలనిర్ణయమును, నట్లే యందుఁ జేయఁబడినది.

ఈతఁడు ప్రసంగవశమున నాల్గవయాశ్వాసములోఁ జెప్పిన ఛందస్సందర్భమునఁ బనుమూఁడువళ్లు తెల్పినాఁడు. భీమునకాలమునాఁటికిఁ బదియే కలవు; అనంతునినాఁటి కిరువదియైనవి. ఈతఁడు భీమునపద్యభాగములనే వాఁడినాఁడు. ఇదియు నాలోచింపవలసినదే.

నవమాశ్వాసమున 69 వ పుటలో ౧౦౫ వ పద్యముతరువాత రెండు పద్యము లర్థముకానివి కలవు. ఈరెండుపద్యములకు రెండువిధము లగుపాఠములు దొరకినవి. వాని నీక్రిందవ్రాయుచున్నాఁడను. ఎచ్చట నైన సరియైన పాఠముదొరకినయెడఁ బ్రచురించి యీకొఱంత దీర్తురుగాక యని విద్వల్లోకమును గోరుచున్నాఁడను.

ఆ. తొలుపుతిరములు మెరుపులు వంకమోళ్లు, తిలలు జివ్వడీలు తీపివేళ్లు
తెక్కములుచమనుచు లిక్కొట్టిపుఁడుకుచు, గొందినిడక తెంపు లెందుఁగలవు.

క. పుడుగులలోఁ జుట్టముగా, నడవలు గ్రామములు తవులు నాదంబులు నం
గడపుగ నెరయఁగఁ బాలే, ర్వడ...అయ్యె లిట్టి వడనివి నిలిపెన్.

అనికొన్నిప్రతులు. వీనికేపాఠాంతరము లిట్లు గలవు.

ఆ. తెలుపు విరము మేరపులు వంకమోరలు, తిలలు జప్పటీలు తీపివేళ్లు
లెక్క మలుచమునుచు దిక్కొటి యుడుగుచు, గొంది నిడక కెంపు లెంధుగమ్మె.

క. పుడువులలోఁ జిట్టముగా, నడఁవలుగామములు నాతంబులు నం
గడవు నెఱుంగం బా లే,ర్వడ సిద్ధి గలవయ్యె వృద్ధి పాడనివిప్పె.

వేఱొకవ్రాఁతప్రతిలో—

గీ. తొలుపుతిరములువంకమోరలుపరపులు, తెల్లలును చప్పటాలును తీవెవేళ్లు
లెక్కమలుచమ్మనుచునుదాపెక్కుపుణుగు, గొండువిడువక వేగెంపులెండుగొమ్మ.

క. పుడుగులలో బుట్టముగా, నడవలు గామములు దవులు నాంతంబులునం
గడము నెరయంగ బాకీ, ర్వడ సిద్ధికయయ్యె విద్య వడసివినిలిపెన్.

ఈపద్యము లెవ్వరును నేనిఘంటువునను వాడియు నుండలేదు.

కృతిసమర్పణము:—ఈకవిశిఖామణి తనకావ్యమునకు శివకేశవుల నుభయులను గృతిపతులనొనర్చినాఁడు. తిక్కనసోమయాజి నాచనసోమనలవలెహరిహరులనుభయులనుసమానభక్తితో సేవించినయద్వైతి. అందునను 'తథాపిభక్తి స్తరుణేందుశేఖరే' అనినట్లు తొలుత శివస్తుతితో నారంభించినాఁడు. మఱియునాశ్వాసాంతపద్యములందొకపద్యము హరసంబోధనములతోను, నొకటి హరిసంబోధనములతోను, వేఱొకటి హరిహరసంబోధనములతోను ముగించుచువచ్చెను.

భోజుఁడు సింహాసన మెక్కుటకై ముప్పదిరెండుమాఱులు వచ్చునప్పుడును హరినో హరునో ధ్యానించుచు వచ్చినట్లు ప్రతికథమొదటను ద్వితీయాంతములతో లలితమగునచ్చతెలుఁగుపదములతో నొక్కొక్క పద్యము నెలకొల్పెను.

హరిహరులను సమానముగా ధ్యానించుట తిక్కన కవీంద్రునిమార్గమే యయ్యును, భిన్నభిన్నముగా వర్ణించి హరిహరుల నేక మొనర్చి ముగించుచు వచ్చురీతి నాచనసోమనార్యుని యుత్తరహరివంశద్వితీయాశ్వాసమునందలి హరిహరస్తవమును స్మరణమునకుఁ దేకమానదు. కథలయందు సందర్భానుసారముగా అంబికను, సూర్యునిగూడ సరసముగా స్తుతించియున్నాఁడు. కేవలము భక్తితత్పరుఁడై శివకేశవాత్మక మగుభగవంతునే కృతిపతి నొనర్చి యీకవి తాను ధన్యుఁడగుటయే కాక లోకమునుగూడ ధన్య మొనర్చిన మహానుభావుఁడు. మఱియు

నాశివకేశవుల వర్ణించుపట్ల మృదువైన వ్యంగ్యముతో భావనాపటిష్ఠత వెల్లడించె
ను. అదియే కదా కావ్యమునకు జీవము ! చూడుఁడు.

చ. పులుఁగులపెద్దవారువము పోటరిబిడ్డఁడు తాఁగరాతు పా
ములగమి కాఁడు సెజ్జ నలుమోములవాఁ డిలుదీర్పుపట్టి వే
ల్పులు బలుబంటు లాకమలపొల్తుక తెల్లనితల్లి పెద్దకో
డ లనుచు నెల్లవారుఁ బొగడం దగునల్లనివేల్పుఁ గొల్చెదన్. ౧. ౨.

క. వెలిపట్టును బులితోలును, మలయజమును బూదిపూఁత మణులున్ ఫణులున్
దిలకము నెఱిగన్నుంగలి, వెలఁదియు మగవాఁడు నైనవేల్పుం దలఁతున్.
౭. ౧౧౫.

ఇఁక విక్రమార్కచరిత్రమును రచించినజక్కనకవి యాతనిని గాని యాగోపరాజు జక్కనను గాని స్మరియింపకపోవుటవలన నొకరిగ్రంథము లొకరెఱుఁగరని యనుకొనవలసి యున్నది. జక్కన ౧౪౧౦—౨౦ సం. లలో విక్రమార్కచరిత్రము రచియించినాఁడని కవులచరిత్రము తెల్పుచున్నది. జక్కన యీకవికంటెఁ గొలఁదిపాటి ముందుకాలమువాఁడే కావలెను. ఆతనికంటె మిన్నగాఁ జెప్పఁ దలంచినట్లును నిందుఁ గానరాదు. కవిత్వతారతమ్యములు చూచిన యెడల నీకవి జక్కనకుఁ గొంచెపాటి వెనుకవాఁడే యగును. ఆతనివలె నిమిడికగఁ జెప్పఁగలకవి యరుదు. ఆకవిత్వమునుం దీకావ్యము కొంచెము వన్నె తగ్గియునిడిక లేనట్లుం డకమానదు. అంతమాత్రమున నియ్యది గౌరవపాత్రము కాకపోదు—మలిచిన రత్నములహార మొకటి, విరిసినమల్లెపూవులచెండ యొకటి. దానితేజస్సు, దీనిపరిమళమును మనోహరములే ! సహజమైన శైలితో లలితము లగు జాతీయములతో మనోహరము లగువర్ణనలతో నీకావ్యము ప్రాచీనకావ్యములలోఁ బ్రశస్తి గాంచి మించినదే. జక్కనగోపరాజుల కవితాశైలుల భేదము వివరింపఁ బూనినచో గ్రంథవిస్తర మగు నని విరమించుచున్నాను. అయ్యది ప్రత్యేక మొకవ్యాసముగా వ్రాసి ముందుప్రకటింతును.

వెంపరాల సూర్యనారాయణశాస్త్రి.

విజ్ఞాపనము.

పాఠకమహాశయులయాదరమున భాషాభిమానులకృపవలన సింహాసనద్వాత్రింశిక ప్రథమభాగము (మొదటియైదాశ్వాసములు) పూర్తియైనది. ఇప్పటికిఁ బండ్రెండాశ్వాసములును సమగ్రముగాఁ బ్రకటింపఁగలిగితిమి. అనేకప్రతు లుపలబ్ధములైనను దప్పు లన్నిటిలోను సాధారణ్యమును వహించినవి. సందేహము లన్నిటిలో సందేహములే యైనవి. అనర్థకపాఠభేదములు మెండుగాఁ గలవు. అన్నిటిని జూచి యవసరమైన పాఠములను, భేదములను మూలమునను బుటల క్రిందునను జేర్చినారము. సందర్భశూన్యమైనవానిని బొత్తిగా విడిచిపెట్టితిమి. కొన్ని చెప్పవలసినముఖ్యవిషయములు రెండవభాగము మొదటఁ జెప్పియున్నాము. కావున విశేషించి యిచటమరలఁ జెప్పలేదు.

ఈగ్రంథమును మేము ప్రచురించుటలో సాయపడిన పలువురుపండితులకును దమవ్రాఁతప్రతి నెరవిచ్చిన మ. రా. శ్రీ పోతాప్రగడ బ్రహ్మానందరావుపంతులు గారికిని సమగ్రగ్రంథమునకు యథామతిం బీఠికరచియించి యొసంగిన బ్ర. వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారికిని మే మెంతయుం గృతజ్ఞులమై వందనశతంబు లర్పించుచున్నారము.

ఇట్లు,

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యదర్శులు.

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక

(ప్రథమభాగము)

ప్రథమాశ్వాసము.

—॥ కృత్యాది, దేవతాస్తోత్రాదికము ॥—

శా. శ్రీమత్పర్వతనందనా[1]తనులతాశ్లిష్టాంగ మై బాహుశా
ఖామధ్యంబున నున్నపన్నగఫణౌఘం బాకు లై యొప్పను
ద్దామం బౌ శశికాంతి పుష్పరుచి నొందంగా జటాపల్లవ
స్తోమం బౌ హరపారిజాతము నతింతు[2] న్వాక్ఫలావాప్తికిన్. ౧

చ. పులుఁగులపెద్ద వారువము, పోటరి బిడ్డఁడు, ఱాఁగరౌతు, పా
ములగమికాఁకు సెజ్జ, నలుమోములవాఁ డిలుతీర్చుకట్టి, వే
ల్పులు బలుబంటు, లాకముల[3] పొల్తుక, తెల్లనితల్లి పెద్దకో
డ లనుచు నెల్లవారుఁ బొగడం దగు నల్లనివేల్పుఁ గొల్చెదన్. ౨

ఉ. దక్షిణనేత్రకాంతి నుచితంబుగ నర్థవికాస మొంది వా
మాక్షిరుచిప్రసారమున నర్ధము విప్పకయున్న పుండరీ
కాక్షుని నాభిపద్మనిలయంబునఁ దుమ్మెదభంగి లోలుఁడై
యక్షయవేదనాదమయుఁ డైన విరించిఁ దలంచి మ్రొక్కెదన్. ౩

ఉ. కట్టినపుట్టముం దనువు గద్దియతమ్మియు నక్షమాలయుం
బట్టినచిల్కయు న్నగవుఁ బాపటజల్లియు నొక్కవన్నెగాఁ
బుట్టుచుఁ బుట్టువిద్యలకుఁ బుట్టినయిల్లనఁ జెల్లి బ్రహ్మవా
క్పట్టొనరించి తన్ముఖవికాసినియౌ సతి మమ్ముఁ గావుతన్. ౪

ఉ. నిద్దము లైన భూషణమణిప్రకరద్యుతు లన్నిదిక్కులన్
దొద్దలువుచ్చి తల్లిచనుదోయిసరిం[4] దలకట్టు మించఁగా
ముద్దులు సూపుచుం బసిఁడిముద్దగతిం దొడమీఁదనాడు నా
ముద్దుగణేశునిం దలఁచి మ్రొక్కెద నీకృతికార్యసిద్ధికిన్. ౫

క. రుణ్మదపరివృఢసురగణ, తృణ్మోచను సురశరణ్యు ధృతశక్తి ఫణి
ద్విణ్మయవాహను, [5]హరినిభు, షణ్ముఖు నభిముఖునిగాఁ[6] బ్రశంసింతు మదిన్.

---

*సింహాసనద్వాత్రింశతియనియుం గలదు 1. నందినీ. 2. భజింతున్. (రాగరౌతు, రాగకౌతు. 3. లోల్కులిమిపొల్తుక. 4. నడిం. 5. హరిక్రియు, హరిప్రియు, హరిశిఖుఁడు. 6. నతిసుముఖుఁగా.

క. ప్రవిమలుఁ డని గ్రహరాజని, కవితాప్రియుఁ డని జగత్ప్రకాశకుఁడనియున్
భువివిక్రమార్కనృపసం,భవకారణుఁ డనియు[1] లోకబాంధవుఁ దలఁతున్.

క. పులుఁగునకై యెవ్వనిమది, నొలికినశ్లోకము లకారయుతమై కవితా
కలనకుఁ దెరు వయ్యెఁ దలం, పుల నాతని గొల్తుఁ బుట్టఁ బుట్టిన సుకవిన్. ౮

ఉ. శ్రీనిలయంబునాఁగ మురజిద్గుణరత్ననివాస మై యుపా
ఖ్యానతరంగిణీభరిత మై కడగానఁగరాని భారతా
ఖ్యానపయోధిలోనఁ గల మై నిజయుక్తిఁ దఱింపఁ గర్ణధా
రానుకృతిం గృతార్థత మహాఘనుఁ డా మునిఁ బ్రస్తుతించెదన్. ౯

క. ఆభారతపర్వత్రయ, మీ భారతవర్షమెల్ల నెఱుఁగఁ దెనుఁగునన్
శ్రీభారతిగతిఁ జెప్పిన, నాభావుకమును[2] దలంతు నన్నయభట్టున్. ౧౦

క. వేముల వాడక శుచియై, [3]వేములవాడం జరించు వేమలవాడం
దా మెఱసిన భీముని నుత,భీముని బలభీమువిమతభీమునిఁ దలఁతున్. ౧౧

చ. అనఘు హుళక్కిభాస్కరు, మహామతిఁ బిల్లలమఱ్ఱి వీరరా
జును, ఘను నాగరాజుఁ, గవిసోమునిఁ దిక్కనసోమయాజిఁ, గే
తనకవి, రంగనాథు, నుచితజ్ఞుని నెఱ్ఱన, నాచిరాజుసో
మన, నమరేశ్వరుం, దలఁతు మత్కులచంద్రుల సత్కవీంద్రులన్. ౧౨

వ. అని యిట్లు సకలవరప్రదానకారణదేవతలను జతురవ్యాఖ్యానపద్యగద్య
హృద్యవిద్యావిద్యోతితు లయిన కవీశ్వరుల నుం బ్రశంసించి తత్ప్రసాదాసా
దితసహజసాహిత్యతరంగితాంతరంగుండ నై సకలజనసాధారణం బగు నట్టి
ట్లని విన్నవించెద.[4] ౧౩

ఉ. ఆదరణంబు లేక చెడనాడిన బాణమయూరకాళిదా
సాదులకైనఁ దప్పు గల దన్యుల కేమని చెప్ప విసితో
నేదియుఁ గాదు పొమ్మనక యిందులచంద మెఱుంగి తప్పినం
గా దని తీర్చి యొప్పుగని కైకొని మెత్తురు గాక సత్కవుల్. ౧౪

ఉ. [5]మానుగఁ దప్పులున్న ననుమానము సేయక మోదమానస
స్వానసులైనవారు కలుమాఱు పరీక్ష [6]లొనర్చి తీర్చినన్

---

1. కారణమనియు. 2. నాభావుకుఁడని, నాభావకుఁడని. 3. వే, లే, యని రెండుప్రతుల రెండు రీతులు (వేములవాడ, లేములవాడ). 4. వినిర్మించెద, వినిపించెద. 5. మానము దప్పనీక. 6. లొనర్పకేనియున్.

హీనకవిత్వ మైన మెఱుఁ గెక్కదె నేర్పరులైనవారిచే[1]
సానలఁబట్టి తీర్చినను సన్నపురత్నము వన్నెకెక్కదే. ౧౫

ఉ. భావరసానుకూలమృదుపాకపదార్థసమృద్ధి లోకసం
భావన నొప్పుకావ్యముల సర్గము[2] గానఁగ లేక దుర్మతుల్
కా వనఁ గాని మెచ్చికొనఁ గట్టిడిఁ జెప్పఁగ నేర, రిల్లడం
ద్రోవన కాక కుక్కలకు దొంతులు వేర్వఁగ నేర్చు గల్గునే. ౧౬

చ. చులుకని పద్య మైనఁ గవుఁ జోద్యము చేయుచుఁ జిన్నవానిఁ బె
ద్దలు గొనియాడఁగాను విని తప్పులుపట్టఁదలంతు రక్షముల్
బిలిబిలి మాట లాడఁ దనుఁ బెంచినవానికి ముద్దుగాక యా
పలికెడు చిల్కపిల్లఁ గని బావురుఁబిల్లులు[3] సంతసిల్లునే. ౧౭

ఉ. భీమనపద్య మన్నఁ గవుఁ బ్రీతి వహించుచు మేలుమేలు నా
నే మిది చెప్పినార మన నిక్కమె ప్రాసము కూర్చినాఁడ వౌ
నే మిది కాదు దీనివడి కెక్కడి కర్థ మిదేమి దీగణం
బే మని పెట్టినాఁడ వని యెగ్గులువట్టఁ గుబుద్ధి పెద్దలన్. ౧౮

క. వివరికి వివరించిన కృతి, చవిపాలు బాచదార సరి కూర్చుట[4] యా
యవివేకికి వినిపించిన, కవిత వఱుకఁ జాతపండు గలుపుట చుమ్మా. ౧౯

ఉ. పూనినరీతి వానితలఁపు ల్వడిఁ బ్రాణములుం జలంబునం
బానగిలంగ నీడ్చి యొకపద్యముఁ గూర్పఁగవచ్చుఁగాక యా
ఖ్యానకథానుకూలముగఁ గావ్యముఁ జెప్ప వశంబె నన్నెమె
కానఁగ జల్లి నేయునది కట్టెమువ్వము నేయనేర్చునే. ౨౦

క. ఉర్విఁ గలశబ్దజాలము, నిర్వచనస్థితుల నెఱిఁగి నేర్చిన విద్యా
నిర్వాహకుఁ డనఁ జెల్లును, సర్వజ్ఞుఁడు గానివాఁడు సత్కవి యగునే. ౨౧

క. ఎప్పటి కేయది ప్రస్తుత, మప్పటి కావిద్య మహిమ[5] మచ్చుపడంగాఁ
జెప్పక సర్వజ్ఞత్వము, దొప్పకునే కావ్య మంత సులభమె ధాత్రిన్. ౨౨

క. దుర్వాదము గాకుండ న,పూర్వపుఁగృతిఁ జెప్పుసుకవిపుంగవుఁడుఁ దా
సర్వజ్ఞుఁడ నని మాటల, గర్వింపఁగ నేల తొడవు గానంబడఁగన్. ౨3

క. చనుఁ "గవివైభవవిద్యా" యని చదువుటఁ గావ్య మధిక మదియును నల్లి
ల్లును గుడియుఁ జెఱువునిధియును, వనము సుతుఁడు సంతతులు భవస్థితిగతికిన్

---

1. నేర్పరులైనవోజులై. 2. పద్ధతి. 3. బావురుఁబిల్లులు. 4. కూర్చునసా. 5. మర్మము చూ...జెప్పెడు.

క. ఎవ్వరు కృతు లొనరింపుదు, రెవ్వరు కృతిలోన వినుతి కెక్కుదు రారుచే
నవ్విమల[1]కీర్తి సంతతు, లివ్వసుమతిఁ జెదక నిలుచు నినకల్పముగన్.

క. సుగుణులు "బాణోచ్ఛిష్టం, జగత్త్రయ"మ్మనఁగఁ గొంత చదువఁగఁ బ్రియమే
తగఁ దోడంటిన[2] పాలిం, పుగఁ జెరుఁ గయియున్న నది యభోజ్యంబగునే.

క. సంబంధము లగురసభా, వంబులు మునుకంటె నభినవంబులు గలవే
యంబుధిని కాక బహురత్నంబులు వర్తకుల కేమి తాఁ బండినవే. ౨౭

క. తల్లి యగు వాణికరుణం, దొల్లిటికవు లధికు లనఁగఁ దోఁచిరి పిదపన్
బల్లిదు లిప్పటిసుకవులు, తల్లికిఁ గడగొట్టు[3]కొడుకు దాఁ బ్రియుఁడగుటన్.

క. ఏజనులకైన సద్గుణ, రాజితులై భావ మెఱిఁగి యుచితార్థకళా
రాజితు లగు కవిరాజుల, రాజులు చేపట్టిరేని రాజ్యము గాదే. ౨౯

క. సరసులు చేపట్టినచో, నిరసం బగుకావ్యమైన వినిపించిన నా
దరణీయం బయి వెలయదె, ధరఁ బుష్పాళిఁ దాల్చి తుంగ[4]తలకెక్కుగతిన్.

క. అప్పరమేశ్వరు కరుణం, గుప్పలు గొను విక్రమార్కు గుణముల కొఱకై
చెప్పెద రసభావంబులు, ముప్పిరిగొనునట్లు కథలు ముప్పదిరెండున్.

చ. తెనుఁగున దేటగాఁ గథలు దెల్పినఁ గావ్యము పొందు లేదు మె
త్తన పస చాల దంద్రు విశదంబుగ సంస్కృతశబ్ద మూఁదఁ జె
ప్పిన నవి దర్భముండ్లనుచుఁ బెట్టరు వీనులఁ గావునన్ రుచుల్
దనరఁ దెనుంగుదేశియును దద్భవముం గలయంగఁ జెప్పెదన్. ౩౨

క. పదిలముగ మృదులవచనా, స్పదపదసంపదల రసము పదనిడక మహా
పదముల నైనను జల్లులఁ, బొదువెట్టిన దుడుకుఁగవిత[5] పొదలునె సభలన్.

గీ. తనవచోవిశేష మనయక పూర్వక, థామితోక్తిఁ జెప్పు టేమికడిఁది
యొకఁడు గోలవట్టి యొయ్యనఁ గొనిపోవ, నంధుఁ డూచటికైన నరుగుటరుదె.

ఉ. ఈసరసోక్తికావ్య మొకఁ డిమ్ముల సంస్కృతభాష నచ్చుగాఁ
జేసిన నట్ల వీఁడు మఱి చేయుట యేటిది యంచుఁ జెప్పఁగాఁ
జేసి యనాదరం బురగ చేయకుఁడీ విలుకాఁడు తూఁటుగా
నేసిన నందె పాఱ మఱి యేసినవానిద సూటిగావునన్. ౩౫

చ. తెలుఁగున కెల్లఁ దల్లి యగుఁ దెల్లము సంస్కృతభాష యందులోఁ
బలుకు తెలుంగుచోఁ బదవిభాగము నన్వయ మర్థమంచు నీ

---

1 నవ్విభుల. 2 తోడంటునఁభా. 3 గడపుట్టు 4 తంకఁదుంగ. 5 దుండుకవిత.

ములకలకంటె నంమల సమ్మగము దేటతెనుంగ యొప్పు నా
కొలఁది ప్రియంబు గాదె చెఱకు ల్తినుకంటె రసంబు గ్రోలినన్. ౩౭

క. పురమథుజలలీలాంబుధి, హరిణాయనయువిప్రలంభవతిగుణసుకభా
స్వరచంద్రోదయరణగతి, గిరివనదూతస్తురతులఁ గృతి చెప్పఁదగున్.

క. కావునఁ బసునెనిమిది యగు, నీవర్ణన లచటనచట నించుక బెరయం
గావించెద నిటఁ బని కిఁ, రావనకుఁడు లక్షణాభిరామము లగుటన్[1].

వ. అని విన్నవించి కృతకృత్యుండ నై సింహాసనద్వాత్రింశతి కథాకథనమూల
కారణం బైన యంబికారమణుండు ను [2]ముక్తావితానసంపత్తి సంధాయకుం
డగు లక్ష్మీనాయకుండును గావ్యనాయకులుగా నియమించుటం జేసి. ౩౯

సీ. పాఁపపెండెముగా కపిఁడియందియ యునునడుగుఁదామరలపై నమరువాఁడు
పెద్దమొకముతోలు విద్దంపుఁబట్టును మొలదిండుగాఁ గట్టి మురియువాఁడు
ఎముకపూసలునుముత్యములుఁ జేరులు గాఁగ సన్నునఁదాల్చిపెంపెక్కువాఁడు
పునుకయుం బెరుగుల్లయును గేలుదమ్ముల నంచలమ్మోడ్చిఁ బాటించువాఁడు
నగముపొడవునఁ దెల్పు నానగము నల్పు
నయ్యు మెడ న్పొక్కవన్నియ యగుచు మేను
లెనయ మ్ముక్కంటియును విన్నుఁడును ననంగఁ
బొల్పు నావేల్పు కబ్బంబుఁ బ్రోచుఁగాత. ౪౦

—॥కవివంశావతారవర్ణనము॥—

క. తత్పదపద్మారాధన, తత్పరులను రాజమంత్రిధర్మజ్ఞుల మా
సత్పురుషుల వినిపించెద, మత్పారంపర్య మొకక్రమంబునఁ దెలియన్.

సీ కలుషమండలికభేకఫణీంద్రుఁ డన రాయగజగంధవారణఖ్యాతి మెఱసి
వీరఘోట్టవిభాళుఁ డారూఢబిరుదవిరోధి కళింగవిరోధి యనఁగ
వెలసి నానాఁటికి వెలనాఁటి పృథివీశ్వరుని రాజ్యభారధుర్యుం డనంగ
నారెలు గన్నడీ లఱవలుఁ దెలుఁగులుఁ దనబిరుదందియఁ దగిలికొలువ
నెగడి సనదప్రోలు[3] నెలవుగా భూసుర,వంశసాగరామృతాంశుమూర్తి
చక్రవర్తిమాన్యసౌజన్యధన్యుండు, విక్రమార్కవిభుఁడు వెన్నవిభుఁడు.

ఉ. సాంద్రజవంబున,[4] న్మతి, నిజస్థితి, నేర్పునఁ, బేర్మి, సత్యవృ
త్తిం, ద్రుతబాణ[5]పాతనిరతిం, గళల, న్సరివత్తు రెట్లు ప

1. మెఱయన్, మెరయన్. 2. ముక్తావితానసంపద్విధాయకుండు. 3. సందపోలు.
4. సాంద్రబలంబున. 5. దృఢబాణ.

క్షీంద్రుఁడుఁ బన్నగేంద్రుఁడు నగేంద్రుఁ డుపేంద్రుఁడు నింద్రుఁడున్ హరి
శ్చంద్రుఁడు రామచంద్రుఁడును జంద్రుఁడు పెన్నయ మంత్రిచంద్రుతోన్[1]

క. అమరంగ పెన్నయమంత్రికి, నమితకళాకీర్తిపాత్రుఁ డగుపౌత్రుం డై
యమరేశ్వరమంత్రివిభుం, డమరేశ్వరమంత్రి వెలసె నార్యులు పొగడన్.

క. [2]సంగతి నమరేశ్వరునకు, గంగాంబకుఁ బుట్టి రట్టి ఘను లన్నయయున్
సింగయమంత్రియుఁ దమలో, నంగీకృతరామలక్ష్మణాకారములన్. ౪౫

ఉ. అన్నయనామధేయసచివాగ్రణి పుత్రుఁడు పెద్దిరాజు సం
పన్నిధి [3]పల్లికో డజనపాలుఁడు మల్లనదేవరాజుచే
నెన్నఁగఁ గుంచె లందలము నెల్లియుఁ గైకొని మంత్రియై ప్రతా
పోన్నతి కెక్కె ధర్మముల నొప్పెను బ్రహ్మవనప్రతిష్ఠలన్. ౪౬

చ. అనఘులు సింగనార్యునకు నబ్బయ గోపయమంత్రి సత్తెనా
రన యనఁ గల్గి రాత్మజులు రాములు మువ్వురు దోఁచినట్లు పెం
పున వెలయంగ నబ్బయకుఁ బుత్రులు పుట్టిరి రామరాజుఁ గే
సనయును బాచిరాజు గుణసాంద్రుఁడు సింగనయుం గ్రమంబునన్. ౪౭

క. ఘను లగ్రజులకు నీడై, వనములుఁ గ్రతువులును గృతులు వడి నిల్పిరి బా
చనయును సింగనయును దగి, రనపోతకుమారసింగయకు మంత్రులనన్.

క. రామాయణకృతికృతియై[4], తా మెఱయుచు నంధ్రకవిపితామహుఁ డనఁగా
భూమిని మించినభీమన, నామంబునఁ బరఁగె సత్యనారన ఘనుఁడై.[5] ౪౯

ఉ. నారన కగ్రజుండు సుగుణజ్ఞుఁడు గంగమసింగమంత్రి కిం
కూరిమిపట్టి నాఁ బరఁగు గోపయమంత్రి నిజానువృత్తిఁ బెం
పారెను నెల్లమాంబిక కులాంగనగా నుతికెక్కెఁ దారతా
రారుచికీర్తి యాకసవరాజుతనూజుఁడు దాఁ బ్రసిద్ధుఁడై. ౫౦

వ. ఇట్లు గోపరాజతనూజుండైన కసవరాజు దానగుణ రాధేయుం డగు రాణా
మల్లనరేంద్రునకుఁ బరమగురుండై శైవాచారక్రమసింహాసనాధీశ్వరులైన
[6]బ్రహ్మదేవరయొడయుల కూఁతు కామాంబిక యను కామినీరత్నంబుఁ బరి
గ్రహించి సుగుణగణగణ్యుం డై నెగడె. ౫౧

ఉ. స్థేయుఁడు మంత్రిలక్షణవిధేయుఁడు లాలితదానకేళి రా
ధేయుఁడు సర్వసజ్జనవిధేయుఁడు సంతతసత్యవాక్యకాం

---

1. చంద్రుకున్, 2. గంగాంబకుఁ బుట్టిరి భువి, నంగజసన్నిభులు ఘనులు అన్నయయు సింగయ మంత్రియు, 3. పల్లకొండ గుణసంగుఁడు సింగనయుం బ్రియంబునన్. 4. రామాయణకృతి పతియై, 5. కవియై, 6. బ్రహ్మదేవవడియలు.

తేయుఁడు నిత్యకీర్తి సుదతీపరిణేయుఁడు భావశుద్ధి గాం
గేయుఁడు గాయకప్రకరగేయుఁ డమేయుఁ డజేయుఁ డున్నతిన్. ౧౨

సీ. ప్రకటిత సరసవాక్పతి యనఁగాఁ జెల్లి చతురాస్యుఁడై పద్మజన్ముఁ డనఁగ
నార్యానుకూలమహాకార్యంబు దీర్చుచు సర్వజ్ఞుఁడై మహేశ్వరుఁ డనంగఁ
గామాంబఁ దనపత్నిగా గారవించుచుఁ బురుషోత్తముండయి హరియనంగ
గోపకుమారుండు కొడుకుగా నక్రూరదృఢమిత్రుఁడై వాసుదేవుఁ డనఁగ
వేముగల్లు జన్మభూమిగాఁ బెరిఁగియు, [1]దీవులెల్ల మాటఁ దేటపఱిచి
హరిపదైకబుద్ధి హరితగోత్రాంబుధి, రాజనంగఁ గసవరాజు మించె

క. తంత్రముచేఁ గార్యము పర, తంత్రము గాకుండఁ బతిహితము చేయుమహా
మాత్రులలోపలఁ గసవయ, మంత్రి విచారమున దివిజమంత్రియుఁ బోలెన్.

వ. ఇట్టి మంత్రిశిరోమణికి నునికిపట్టగునట్టి పట్టనం బెట్టిదనిన. ౧౫

శా. రాణామల్లన కీర్తిచంద్రికలు పర్వం బొంగి మధ్యాశ్రిత
క్షోణీభృద్వనదుర్గమై గుణమణిస్తోమంబుల న్నిండి య[2]
శ్శ్రీణశ్రీపురుషోత్తమాశ్రయమునై చెల్వారి దానామృత
శ్రేణిం ద్యాగసముద్రనామము వహించె న్వేముగ ల్లిమహిన్. ౧౬

వ. అట్టి పురంబునందు. ౧౭

క. పూజితు లగుకవులకృపన్, భ్రాజిష్ణుఁడఁ గొంత [3]యాంధ్రభాషావిదుఁడన్
రాజనుతుఁ డైన కసవయ, రాజతనూభవుఁడ గోకరాజనువాఁడన్. ౧౮

శా. చిత్రఖ్యాతి [4]కీర్ణవిక్రమనిధి శ్రీవిక్రమాదిత్యచా
రిత్రఖ్యాపనశాసనంబులకు భూరిస్తంభసంభారమై
ధాత్రీపాలురుఁ గావ్యవేదులును మోదం బంద సింహాసన
ద్వాత్రింశత్కథల న్గుణంబులుగఁ గావ్యం బొప్పుగాఁ జెప్పెదన్. ౧౯

వ. అది యెట్టిదనిన. ౨౦

—॥ కథాప్రారంభము ॥—

ఉ. పారబలప్రపారపరిశంసితవింశతిబాహుబాహుకే
యూరచిరత్నరత్ననికషోపలమా రజతాద్రిపై మనో
హారవిహారము ల్సలిపి యచ్చట నచ్చట విశ్రమించుచుం
జారువిచారుఁ గింకరవశంకరు శంకరు గౌరి యిట్లనున్. ౨౧

1. మేటినృపులమాటగీటుపఱచి 2. యా క్షోణీన్ శ్రీపుర...శోభిల్లి. 3. యచ్ఛభాషావిదుఁ
డన్ 4. వికీర్ణవిక్రమ.

క. చిత్రజహర మీవలనం, గ్రొత్తకథ ల్గలిగెనేని గోరి వినంగాఁ
చిత్తం బుత్తలపడియెడి, నిత్తఱిసం బ్రొద్దుపుత్త మెఱిఁగింపఁగదే. ౧౨

క. నావుడు దేవుం డిట్లను, దేవీ కల వెల్ల నీకుఁ దెలిపితి మొదలన్
దేవాసురమానవముల, నీవెఱుఁగనియట్టికథలు నేఁ డిఁక నేవీ! ౧౩

క. ఇప్పటికి భోజునకుఁ గడు, నొప్పిద మగు మణిమయాసనోపాంతములన్
ముప్పదియు రెండుబొమ్మలు, చెప్పిన యాకథలు గలవు చెప్పెద వినుమా.

క. అనవుడు నామణిసింహాసన మెవ్వరిసొమ్ము భోజజనపతి కేలా
గునఁ జేరె నేమికారణ, మున నతనికి నిన్నికథలు బొమ్మలు సెప్పెన్ ౧౫

క. నాకుం జెప్పుఁడు నావుడు, నాకైలాసంబుపై సుఖాసీనుం డై
యేకతమునఁ గథ లన్నియు, శ్రీకంఠుఁడు గౌరి కిట్లు చెప్పఁదొడఁగెన్.

సీ. కాంచనకుంభసంగతశృంగములు గలమేడలు గడకట్టు మేరు వనఁగ
రామణీయకగుణారామంబులైన మందిరములు తిరముఁగా పురము లనఁగఁ
గట్టాయితం బైన కట్టడ గలకోటపుట్ట యాచెలియలికట్ట యనఁగఁ
గడ గాన రాక భీకరమకరాలయం బైనయగడ్త మహాబ్ధి యనఁగ
మించి భూమండలంబు నిర్మించువేళఁ, దెలివిపడ బ్రహ్మపడియచ్చు దెచ్చుకొన్న
ద్వీప మనఁ జెల్లు బహురత్నదీప్యమాన, గోపురంబుల నుజ్జయినీపురంబు.

క. ఏకడఁ జూచిన రత్న, వ్యాకీర్ణము లై వెలుంగు నవ్వీటి గృహ
ప్రాకారంబుల మహిమను, జీఁకటియును జొరకులముఁ జేరఁగనోడున్.

క. కోట నొకచోట మరకత, కూటముఁ దృణ మనుచు నిలిచి కోమటియిండ్లం
గోటికి నెత్తినపడగల, యాటున కై యళికి పాఱు నర్కుని హయముల్.

ఉ. కంబినగాలిచేరుల నభఃస్థలి తక్కెడదండెసేసి నా
కంబు మహీతలంబుఁ గుదుకఁ బ్రచయించి విరించి తొలి తు
ల్యంబుగ నెత్తుచోఁ జులుక నై యమరావతి మీఁది కేగె స
త్త్వంబున నెక్కు డై యట నవంతిపురం బది వ్రాలెఁ గ్రిందికిన్. ౨౦

క. క్రిందయ్యును నమరావతిఁ, గ్రిందుపఱుచు ననుచుఁ గవులు కీర్తింప మహీ
బృందారకవరులకు నా, నందంబుగ నయ్యవంతినగరం బొప్పున్. ౨౧

ఉ. బాగులు లేక యిచ్చు నెఱచాగులుఁ, నంచితకీర్తి సంచయో
ద్యోగులుఁ, బాకవర్తనవియోగులుఁ, గల్పితయాగులు, సద్గుణా
రాగులు, వీతరాగులు, నిరస్తవిరోధి కృతానురాగులున్
భోగులు, నిర్విభాగులును, బుణ్యనియోగులుఁ దత్పురీజనుల్. ౨౨

గీ. మధురకంచికాశిమాయాపురముద్వారవతియయోధ్యయీ యవంతిపురము
నాఁగ నెగడు ముక్తినగరంబులం దున్న, నరులు పుణ్యభాజనములు గారె.

శా. వాణీలోచనలుం గవీశ్వరులుఁ బ్రత్యేకాఢ్యులున్ జాణలు
న్వీణావేణుకళాప్రవీణమతులు న్విద్వాంసులు న్వీరులున్
క్షోణీదేవతలు న్మహోత్సవముల న్శోభిల్లఁగా నిత్యక
ల్యాణం బై చెలువొందు నాపురము దివ్యం బైన సంపత్తితోన్. ౨౪

సీ. దానప్రశస్తమహాప్రభావము గల్గు భూవల్లభులును దంతావళములు
వివిధపదక్రమ విహితవర్తన గల్గు కుంభినీసురులును ఘోటకములు
బహుళసంఖ్యాతనిర్వహణచాతురిగల్గు నుత్తమగణకులు యోధవరులు
నక్షపాటవసంభృతార్థభావముగల్గు నాదిజాదరులును నరదములును
బదడు పసిఁడిగాఁగ భాండసంపద గల్గు, గ్రొత్తవర్తకులును గుమ్మరులును
జొప్పడప్పకునికి నెప్పుడు నొప్పల, కుప్పయనఁగఁబరఁగు నప్పురంబు.

గీ. అందుఁ జంద్రగుప్తు నాత్మజుండగు భర్తృహరియు రాజు విక్రమార్కుఁ డతని
సవతితల్లికొడుకు యువరాజు తన్మంత్రి, భట్టి నాఁగ నీతిపరుఁడు గలఁడు.

చ. అలక లలివ్రజంబు, వదనాబ్జము చంద్రుఁడు, సుస్వరంబు కో
కిలములు, మంజువాక్యములు కీరగణంబుల సొంపు, చల్లనూ
ర్పులు మలయానిలం, బయిన రూపము దాల్చి యనంగసేననాఁ
జెలఁగె ననంగసేన యను చేడియ భర్తృహరీష్టభార్య యై. ౨౭

క. తరుణులలో మిక్కిలి సీ, తరుణికడం జిక్కి వీతధరణీవరుఁడై
యొఱపునఁ దదీయచేతో, హరుఁడై వాఁపోలె భర్తృహరి విహరించెన్.

ఉ. అత్యనురక్తి భర్తృహరి యంతిపురంబునఁ గేలిలోలుఁడై
నిత్యరతిప్రసంగముల నిల్వఁగ నాతనిదర్శనంబు సాం
గత్యము లేకయుం బ్రజలు కార్యముపట్లను భట్టి విక్రమా
దిత్యులసేర్పునం దగవు దీఱఁగ నుండిరి నైజవృత్తులన్. ౨౯

క. ఆదినముల నప్పురిలో, వేదవిదుం డైన యొక్కవిప్రుఁడు మిగులం
బేదఱిమి నొగిలి ధనసం, పాదనమతి భద్రకాళిపాలికిఁ జనియెన్. ౩౦

క. చని యాగుడిముందట నా, గ్రనియతిఁ దప మాచరింపఁగా నాదిమయో
గిని మెచ్చి దివ్యరూపం, బున నిలిచె న్విప్రుతలఁపుపొం దొనగూర్పన్.

ఉ. అత్తఱిఁ జాగి మ్రొక్కుచు ధనాఢ్యత వేఁడుట దప్పి, యాత్మలోఁ
దత్తఱ మంది బ్రాహ్మణుఁడు తా నమరత్వము వేఁడినం గృపా

యత్రమునస్సయైన జగదంబిక యేకజనోపభోగ్యమౌ
క్రొత్తఫలంబు దెచ్చి యిది గొమ్మని యిచ్చిన వచ్చె నాతఁడున్. ౮౭

క. వచ్చుట విని తన కెదురుగ, వచ్చినసతిఁ జూచి పిన్నవారలసేమం
బచ్చుపడ నడిగి యాపం, డిచ్చి యమర్త్యత్వ మిచ్చు నిది యని చెప్పెన్.

క. అనవుడు విని యతనికుటుం, బిని యును దారిద్ర్య దుఃఖపీడిత యగుటం
దనపతిఁ గడు దూఱుచు ని, ట్లనియె మనస్తాపమున నిరాకరణముగాన్.

ఉ. అచ్చట మెచ్చు గాంచి యిట కర్థము దెచ్చెద వంచు నమ్మి ము
చ్చిచ్చున వెచ్చి పొట్ట కొక చేరెఁడు గంజియు లేక యాఁకటం
జచ్చియుఁ జావ మించుక శమంబయినం గొనిరాక దేవిచేఁ
దెచ్చితి విట్టిపండు విధి ద్రిప్పఁగ ఛాందసబుద్ధి దప్పునే. ౮౮

క. కడుపునకుఁ గూడు గానక, పడి మిడిమిడి మిడుకునట్టి బడుగున కియ్యా
బడి యమరత్వం బేటికిఁ, గడు పిటఁ గాలంగఁ గంటఁ గాటుక యేలా.

క. గతి దప్పిన పనికేమని, పతి దూఱఁగ వచ్చు నట్టి ఫలమున నొక సం
గతి ధనము వడయవచ్చును, మతిలో స్త్రీబుద్ధి యనక మన్నింపఁదగున్.

మ. ధరణీకాంతున కైన నొప్పు నమరత్వం బింక నీవేగి యా
నరనాథుం గని దీని నిచ్చి బహురత్నస్వర్ణనిష్ఠోజ్జ్వలాం
బరభూషాది సువస్తువు ల్వడసి రమ్మా యంచుఁ బొమ్మన్న భూ
సురుఁ డేగెన్ ఫలహస్తుఁ డయ్యును *విహస్తుం డై నృపాస్థానికిన్.

శా. ఆవేళన్ రమణీమణుల్గొలువఁగా నాస్థానభూమి న్సుఖ
శ్రీ వెంపారఁగ నున్న భర్తృహరిధాత్రీనాయకుం గాంచి భూ
దేవుం డుత్సవ మంది యాదరముతో దీవించి యాపండు స
ద్భావంబొప్పఁగ నిచ్చి చెప్పె వరుసం దత్ప్రాప్తి సత్త్వంబులన్. ౮౯

చ. బహుజనరక్షకుండ వగుపార్థివ నీక తగు న్ఫలం బను
గ్రహమునఁ బుచ్చుకొ మ్మనినఁ గైకొని భూపతి వేడ్కతో యశో
మహిమకుఁ జేరుగాఁ బసిఁడిమాడలుఁ జొప్పనపట్టుచీరలు
న్సహితములైన రత్నములు మన్నన నాతని కిచ్చి పుచ్చె తాన్. ౯౦

క. నే నుండఁగ నిది సచ్చిన, నే నుండుట గడిఁది యిట్టి నెలఁతుక గలుగ
న్నే నున్న నొప్పు నని తన, చే నున్న ఫలం బనంగసేనకు నిచ్చెన్. ౯౧

---

* విహస్తుఁడు=చేయి లేనివాఁడు, వ్యాకులుఁడు.

సీ. ఆపాలఁతియు దాఁచి యావంధుఁ దనతోడ నూని కూడను మందఁడీనికిచ్చె
వాఁడును దనుఁ గోరి వచ్చు యాపాలలోఁ గనవ్రూచ్చునట్టి జానినకు నిచ్చె
నదియును దనకోర్కి వదిలఁబుగాముచ్చు తనకూర్చువసులగోపునకు నిచ్చె
వాఁడును దనకుఁ దావలచి కొట్టములోని పెండ యెత్తెడునట్టి ముండకిచ్చె
నదియు దానిరాక మొద తెఱుఁగమిఁ జేసి, పేడబుట్టిలోనఁ బండు వెట్టి
కొంచు నింటి కేగుదెంచుచోఁ దెరువున, నరుగుచుండి భూమివరుఁడుగనియె.

క. కని దానిఁ బిలిచి యిది యే, యనువున నీకుఁ జేరెఁ జెప్పు మనవుఁడు నాత
మ్మునిముఱఁడి వసులఁ గావం, జని యడవిం దెచ్చె ననఁగ జనవిభుఁ డలుకన్.

గీ. తొంటివిప్రుని బిలిపించి ధూర్త నీవు, తెచ్చియిచ్చిన ఫలమని తెల్పి ధనము
గొంచు నేగితి విది మొట్టక్రొత్తయోరి, దీని కబ్బినదనుడు నాద్విజవరుండు.

క. నే నిచ్చినదియె యిది మఱి, కానేరదు నన్నుఁ గల్లగాఁ జేయకుమీ
యే నెరవున నిటుచేరెనొ, దీనిని శోధింపు వసుమతీవర యనినన్. ౯౫

క. ఉల్లమునఁ గసలి ధరణీ,వల్లభుఁడుం దానిఁ బిల్చి వనితా యిది నీ
యిల్లే వెరవునఁ జేరెను, గల్లాడక చెప్పు*నిన్నుఁ గాచితి ననియెన్. ౯౬

మ. అనిశం జెప్పకతీర దంచు నది నెయ్యం బొప్ప నాగోపుఁ జె
ప్పినఁ దన్మూలమునం గ్రమక్రమమునం బృథ్వీశ్వరుం డంతయు
న్విని దండింపక యాత్మ రోసి కలికి న్వాయింపుల నొంపులం
దనియం జేసిన నిల్చునే వనితచిత్తం బంచు నిందించుచున్. ౯౭

గీ. కప్పురంపుఁగుదుటఁ గస్తూరి మెరుపుతో, నల్లి నాటి చందనోదకములఁ
బెంపి రేని దానికంపుమాయని భంగి, నెంతయైన నిలువ దింతిమనము ౯౮

క. వనిత యొరుఁజూ దిలోనగు, ననవిక్కము వతియు దోడియతివలుఁబరులుం
గని విని యెగ్గొనరించెద, రని చూనిన మానుఁగాక యడ్డముగలదే. ౯౯

సీ. మద వెక్కుచన్నులు మాంసపుముద్దలు హేమకుంభములకు నెక్కు డనుదు
దూషితమూత్రపురీషదుర్గంధ మౌ జఘనంబు కరిశిరస్సదృశ మనుచు
జిలిబికిం బుసలకుఁ జీమిడికిని బుట్టయైన మొగంబు సుధాంశుఁ డనుచుఁ
గండలుఁ దోలు†బొక్కలుగూడఁ బొదివిన యాకృతివసిఁడినకొక యనుచుఁ
‡ దేగడైన పెదవి త్రేగు డమృతమని, కవులు వొగడఁ బేరు గలిగెఁ గాక
తత్త్వ మెఱిఁగి యిట్లు తలపోసి చూచిన, నింతి రోఁత కెల్ల నిల్లుగాదె.

---

* తప్పుగాచితి † డొక్కలు ‡ ఉమియుపెదవితేగ్రిగుడమృతంబటంచును— నేగడైన పెదవి—

చ. అనుచు బహుప్రకారముల నంగనల న్మది రోసి యాత్మకా
మినులఁ బరిత్యజించి యిఁక మీమతి కింపగు వారిఁ జేసికొం
డని సెలవిచ్చి రాజ్యసుఖమంతయు మాని విరక్తచిత్తుఁడై
యనుజుని విక్రమార్కునిఁ బ్రియంబుగఁ బిల్వఁగఁ బంచి యిట్లనున్. ౧౦౧

క. మనతండ్రి సారమంత్రం, బునఁ దప మొనరించ మెచ్చి మున్నర్కుఁడు దాఁ
దనయుఁడనై పుట్టెదఁ బో, మ్మని నీవై పుట్టె విక్రమార్కుం డనఁగన్. ౧౦౨

గీ. సర్వలక్షణముల సంపూర్ణుఁడవు నీవు, భట్టి మంత్రి గాఁగఁ బ్రజలనెల్ల
నేలు మంచు ముద్ర యిచ్చి దేశాంతరం, బరిగెఁ బరమయోగిచరితమునను.

క. అన్నరనాథుఁడు విడిచిన, యన్నులు మున్నూఱు నతని యనుమతి *గలుగన్
మున్నూఱుఁ జేసికొనిధర, మున్నూఱుకులం బనంగ మొనసిరి సిరులన్.

శా. రాజ్యం బేలుచు విక్రమార్కుఁ డిట సంరంభోచితోజ్జృంభణ
ప్రాజ్యప్రాభవసంభృతద్విపహయప్రారంభసైన్యంబుతో
సజ్యం బైనధనుర్బలంబు కలిమిన్ సామంతులన్ గెల్చి త
త్త్వాజ్యంబై ధనధాన్యలక్ష్మిఁ బరఁగెం బుణ్యం బగణ్యంబుగన్. ౧౦౫

క. అతఁడు మహాకాళున కా, తత మగుతప మాచరించి తన కమరత్వ
స్థితి వేఁడిన నరులకు †సి, గతిపడ దొండడుగు మనినఁ గడిఁదిగ మఱియున్.

క. ఒకదివసం బెక్కుడుగా, నొక యేఁడగు పిన్నపాప కుదయించిన బా
లకుచేతఁ గాని తాఁ జా, వక యుండను వేఁడికొనిన వర మతఁ డిచ్చెన్.

వ. ఇట్లిచ్చి. ౧౦౮

క. వెయ్యేఁడులు రాజ్యసుఖం, బయ్యెడుఁ బొమ్మనిన దేవునానతి నారా
జయ్యకొని వచ్చి భట్టికి, నయ్యానతి క్రమముఁ జెప్ప నతఁడును మఱియున్.

క. నే మఱియును నొకవేయేం, డ్లీమహి యేలంగ నీకు నిచ్చెద నని భి
క్షామార్గి నగుచు రాజ్య, ‡ వ్యామోహం బర్ధవర్ష మడఁచుము చాలున్.

గీ. ఆఱునెలలు నగరియందు నిల్వుము మీఁది, యాఱునెలలు యోగివై చరింపు
పురిసహస్రవర్షములు చెల్లుఁ బొమ్మన్నాళ్ళ, నున్న వేయుఁ జెల్లుచుండు ననియె.

క. తద్వచనము నిజహితముగ, హృద్వనజములోఁ దలంచి యిల యెల్ల నుపా
యద్వయమున నరయుచు భూ, భృద్వల్లభుఁ డేలెఁ బ్రజలు ప్రియమందంగన్.

వ. అంతనొక్కనాఁడు ౧౧౩

---

* మిగులన్. † నిదిగలిపడదు. ‡ వ్యామోహం బదియు నర్ధవర్షము చాలున్

సీ. ఒకజోగి యతనిఁ గాటికిఁ దోడుకొనిచని బేతాళురప్పించి ప్రీతినునిచి
వేలిమిచేసి తా విపరీతగతిఁ బొందె బేతాళుఁ డారాజుపెంపు మెచ్చి
యెడరైనఁ దలఁపుమీ యే వచ్చి పనులెల్లఁ జేసెద మఱి యష్టసిద్ధులొందు
దనిపోయె బ్రహ్మాదులును మీఁద విద్యాధరాధిపత్యం బగు ననుచుఁ జనిరి
భూవిభుండు మగుడఁ బురమున కేతెంచి, సప్తసంతతులను సత్రములను
సంతతాధ్వరములఁ గాంతేయుగతి శక, కర్తయై ధరిత్రిఁ గీర్తినెఱపె. *

ఉ. సజ్జితదానధర్మగుణచారువిచారుఁడు వైరిదారదృ
క్కజ్జలమార్గసప్రథమకారణచారుకృపాణపాణి వి
ద్వజ్జనబృందవందిజనతాజలజార్కుఁడు విక్రమార్కుఁ డా
యుజ్జయినీపురంబున నయోన్నతి రాజ్యముసేయుచుండఁగన్. ౧౧౪

వ. తొల్లింటి కాలంబున. ౧౧౫

క. విశ్వామిత్త్రుఁడు తప మతి, శాశ్వతముగఁ జేయ బెదిరి శంకించి యమ
ర్త్యేశ్వరుఁడు కొలువుఁగోఁదన, విశ్వాసము† గలుగునట్టి వెలఁదులకనియెన్.

క. ఓయూర్వశి యోరంభా, మీయిద్దఱిలోన నొక్క మెలఁతుక నటనో
పాయంబునఁ జిక్కిడి ముని, సేయుతపంబుతుకుఁ గీడు సేయఁగవలయున్.

చ. అన విని పాత్ర నీయెదుర నాడిన నిద్దఱిలోన దీనిచేఁ
బని యగు నంచు నీ కెఱిఁగి పంపుము నావుడు నట్లకాకతెం
డనవుడు నాఁడు రంభ తగ నాడినఁ జూచి ప్రహృష్టచిత్తుఁ డై
యెనర ననుక్రమంబునను నూర్వశి యాడిన నట్ల మెచ్చుచున్. ౧౧౮

క. వారల యెక్కువతక్కువ, లేరీతుల నెఱుఁగ లేక యింద్రుం డిఁక నె
వ్వారెఱుఁగుదురో యని బృం, దారకమునివరుల నడుగఁ దత్సభలోనన్.

క. సారదయామృతమతి యగు, శారదకృప వడసి యతివిశారదుఁ డగునా ‡
నారదుఁ డుదమితశారద, నీరదుఁ డావిక్రమార్కనృపతిం జెప్పెన్.

ఉ. అర్జునిమూర్తి సర్వకళలందుఁ బ్రవీణుఁడు సంగరస్థలిం
గర్జితరాజలోకలయకాలుఁడు దానవినోది సాహసం
పర్జవిదూరుఁ డార్తపరిపాలనశీలనశాలి విక్రమో
దర్జుఁడు విక్రమార్కుఁ డిట కాతనిఁ బిల్వఁగఁ బంపు నావుడున్. ౧౨౧

మ. మునివాక్యంబున నింద్రుఁ డిట్టిగుణధాము న్విక్రమాదిత్యుఁ దో
డ్తోని రమ్మా యని పంపె మాతలి నతండుం దేరునం బాగవ ॥

* గీర్తినిలిపె. † విశ్వసనము ‡ దయ్యుఁక. ॥ దేయుపచ్చని-

చ్చనిగుఱ్ఱంబులఁ బూన్చికొంచు నధికోత్సాహంబుతో మింటిపైఁ
జని యుజ్జయినికి డిగ్గి యచ్చట నృపాస్థానంబు వీక్షించుచున్. ౧౨౩

మహాస్రగ్ధర-
నభలోనం గాంచె వర్ణాశ్రమజనపరిరక్షాసమారంభలీలా
శుభనిత్యాచార లోకస్తుతవిశదనిజఖ్యాతి సత్కీర్తిలక్ష్మీ
విభవాకృష్టార్థిజాతాభినుతవితరణాన్వితహస్త ప్రభావ
ప్రభవశ్రీరమ్యు భక్తప్రకటితజయసంపన్ను నవ్విక్రమార్కున్. ౧౨౪

మ. కని యింద్రుం డిదె నిన్నుఁ బిల్వఁ బనిచెన్ దిక్పాల విచ్చేయుమా
యనిన న్గొబ్బున లేచి మాతలికి నాహ్లాదంబుగా నాదరం
బొనరం జేసి మహోత్సుకత్వమున నాయుర్వీశుఁడుం గాముఁడో
యన వచ్చెన్ హరితాశ్వరత్నయుతదివ్యస్యందనారూఢుఁడై. ౧౨౫

వ. వచ్చి కామధేను కల్పతరు చింతామణీ సంతతనివాసం బైన యమరు నమ
రావతీపురంబు సొచ్చి తేరు డిగ్గి మాతలియునుం దోడరా నమరకిన్నరవి
ద్యాధరయక్షరక్షోనికరపరివారుండును దిక్పాలముకుట తటఘటిత మణిగ
ణకిరణారుణిత చరణకమలుండును నప్సరోహస్తచామీకరదండచారు చా
మరవ్యజనవీజ్యమానుండును నై సుధర్మాసభామధ్యంబునం దారకితతారా
పథమధ్యభాగంబునఁ దారాగణపరివృతుండై వెలుఁగు చంద్రుని చందంబు
న నందం బగు బృందారకేంద్రునిం గని ప్రణమిల్లిన నతనిం గౌఁగిలించు
కొని గారవించి దీవించి యానన్నమణిమయసింహాసనంబుపై సుఖాసీనుం
జేసి కుశలం బడిగి సురపతి నరపతి కిట్లనియె. ౧౨౬

గీ. ఊర్వశీముఖరంభయును నాడఁగా మాకుఁ, దారతమ్య మెఱుఁగఁ దరముగాదు
సకలకళలయందు జాణవు నీ వంత్రు, దీని నిర్ణయింపు మానవేంద్ర. ౧౨౭

గీ. అనుచుఁ బలికి మఱియుఁ బాంగసంగీతవా, ద్యాదికృత్యములకు ననువు మెఱయఁ
గడఁగి నిలువుఁ డనుచు గంధర్వులకుఁ జెప్పి, మున్న రంభ నాడు మన్ననంత.

శా. గంధర్వు ల్పదునాల్గు దోషములు దక్కం దాళమానంబులన్
గాంధర్వంబు ధ్రువాప్రబంధసరణిం* గావింపఁగా వాద్యముల్
ధింధింధిక్కధిమిక్కతక్క ధికతోంధిక్కత్తకోఝు కిణం
ధింధాఁ ఝుంకకుఝొక్కుధిగ్గిగుడధాధీయంచు మ్రోసె న్వెసన్. ౧౨౮

* ధ్రువాదిబంధసరణిం.

క. జంభారియెదుర నాట్యా, రంభమ్మున నూర్వశీపరాజయకృత సం
రంభయు నూరుద్వయజిత, రంభయునై రంభ నిలిచె రంగస్థలిపై. ౧౩౦

క. సురపతిపంపునఁ గూడిన, మురజధ్వని లబ్ధశబ్దములుగా శృంగా
రరసము గురియఁగ నాడెను, దిరుపుల ముఱిపముల మెఱపుఁదీగయుఁబోలెన్.

వ. ఇట్లు రంభ యాడినం జూచి నానాకలోక భూలోకనాయకులు మఱి వాఁ
డూర్వశి కవసరం బిచ్చిన నదియును సంగీతశాస్త్రానుసారంబుగా* నిలిచి
విలక్షించుచు—

క. తనువున గీతాలంబన, మును జేతులనర్థవ్యుషితమును నేత్రయుగం
బున భావముఁ బదములఁ దా, ళనిర్ణయమ్మును మెఱయఁగలాస్యము నెఱపెన్.

క. సురకామిని తననయనము, లరుమగఁ దలచుట్టివచ్చు ననుట నిజముగాఁ
దిరుగుచుఁ బరిమండలితాం, బరపల్లవ యైనటించె మనగొడుగుక్రియన్.

క ఈక్రియ నూర్వశి యాడిన, విక్రమునునుఁ డిదియె మఱియు నెరవరియనినన్
శక్రుఁడు మర్మము దెలుపుమ, యేక్రమమున దీని నిర్ణయించితి వనినన్.

ఉ. నాపుడు నాతఁ డిద్దఱును నాట్యమున న్సరివత్తు రిందు శా
స్త్రావగతప్రసంగముల సాంగముగా నిది యాడె గాన ని
ట్లే వివరించి యూర్వశియ మెచ్చుడుగాఁ గయికొంటి నన్న న
ద్దేవుఁడు మెచ్చి యాతనికి దివ్యవిభూషణ మిచ్చి వెండియున్. ౧౩౬

సీ. ప్రభల నుప్పొంగు ముప్పదిరెండు బొమ్మలు నన్నివాకిళ్లఁ బొంపడరుచున్న
నవరత్నఖచితమై వివిధ సోపానమై భాసురంబైనసింహాసనంబు
మెచ్చుగా నిచ్చిన మెయిఁ గొని ప్రణమిల్లి దేవేంద్రు వీడ్కొని తేరిమీఁద
నిడికొని యుజ్జైనికే తెంచి పెద్ద సింహాసనం బెక్కి యాయవనివిభుఁడు†
సిద్ధులెనిమిదియును జేకూరఁ బగతుర, పేరడంచి యాజ్ఞ పెంపుమీఱ
నేకవిరుఁడై యనేకవర్షంబులు, ధరణి యేలెఁ బుణ్యచరితుఁ డగుచు

శా. సత్పాత్రప్రతిపాదితార్థుఁ డయి రాజ్యం బుర్విలో సర్వసం
పత్పూర్ణంబుగఁ జేయుచుం బ్రజల భూపాలుండు పాలింపఁగాఁ
దత్పూర్వార్జితపుణ్యభోగముల కుత్సాకృత్వసంపాదులై
యుత్పాతంబులు పుట్టె నుజ్జయినిలో నుల్కాదిలక్ష్యంబులై. ౧౩౭

* సంగీతప్రసంగానుసారంబుగా. † నిడికొని యుజ్జయినికిఁ దెచ్చి యొకవేళ నమ్మహా
సనమెక్కి యవనివిభుఁడు.

క. అట్టివి గని జనపాలుఁడు, భట్టిం బిలిపించి నీవు భావజ్ఞుఁడ వీ
పట్టున నేతెఱఁగగునో, యట్టితెఱంగెఱుఁగు మనిన నతఁ డి ట్లనియెన్.
గీ. కడగ నేలఁ గూలెఁ బట్టమేనుఁగు వ్రాలె, మేడఁ గాకికదుపు గూడి యఱచె
నిన్న వారువముల కన్నుల నీరొల్కె, దీన నీకుఁ గీడు తెల్ల మింక. ౧౪౦
క. ఇది నిజ మనవుడు నతఁ డే,కదినాధికవర్షుఁడైన కన్యకు సుతుఁ డై
ట్లుదయించు నాకుఁ గీడె,ట్లొదవు న్నదిలోన బెగడకుండుము *భట్టీ. ౧౪౧
క. జమునికి నెరగోసెద † నా,క్రమ మెఱుఁగ వెయనుడు నతఁడు కమలజఘటనా
సమయం బైన నసంభా,వ్యము లైనను సంభవించు నది యె ట్లనినన్. ౧౪౨
క. ఇది మానిసి యిది సింగం, బిది దేవత యను వివేక మెడలఁగ బలసం
పద నుక్కుఁగంబమున హరి, యుదయింపఁడె దైత్యవరుని నుక్కడఁగింపన్.
క. ఏకద్విత్రిచతుఃపం,చాకృతికృతసంఖ్యముఖుల కవి జేయుండై
కైకొనిన తారకాసురుఁ, బోకార్పఁగ షణ్ముఖుండు పుట్టుట వినవే. ౧౪౪
మ. వరపుత్త్రుం డమరేంద్రవైరి పరిఖ ల్వారాశి యాలంక దా
గిరిదుర్గం బసురు ల్బలంబులు దశగ్రీవుండు రా జిట్లు బం
ధురమా రాజ్యము తాలు దేలగిల మిత్త్రు ల్భృత్యులం గూడఁగా
నరులు న్వానరులుం గొనం దలఁచి చన్నం జేటు వాటిల్లదే. ౧౪౫
ఉ. కావున నిట్టి బాలకుఁడు గల్గుట తథ్యము నీకు నిష్టులా
వేపులవారిచేతఁ బృథివీస్థలిలో నరయింపుమన్నఁ దా
నావచనంబు లియ్యకొని యాత్మహితుం దలపోసి విక్రమా
ర్కావనివల్లభుం డెడ రంచుఁ దలంచెఁ బిశాచముఖ్యునిన్. ౧౪౬
క. ఆతలఁపున వచ్చిన నతఁ, డాతెఱఁ గెఱిఁగించి యరయ ననిపినపిదపన్
బేతాళుఁడు పాతాళము, భూతలమును నరసి వచ్చి భూపతితోడన్. ౧౪౭
సీ. జననాథ నీవు పంచిన నెల్లచోటులుఁ దిరిగి ప్రతిష్ఠానపురములోనఁ
గుమ్మరి యింట లేఁగొమ్మయుండట మఁటిబలములతో నాడెడు బాలుఁ జూచి
యెవ్వరివాఁ డనునెడ నొక్క విప్రుండు తనకూఁతుకొడుకు తజ్జనని యిద్ది
యేఁటిపై నొకదినం బేగుచో ‡నాగేంద్రుఁడీ పాపఁగూడిన ∥ నితఁడుపుట్టె
దీని కారణంబు దేవరగాక యెఱుం, గెవ్వఁ డెఱుఁగు ననుచు నిట్లు పలికె
నింక రాజ్యభోగ మింకకుండఁగ నీవు, సాహసంబు సేయు సాహసాంక.

* బెదరకుండుము. † నొరగోసెద. ‡ వేగిన. ∥ గోరిన.

మ. అని చెప్ప న్విని యావలం దెలిసి సువ్యక్తంబుగా నాత్మనా
శనమూలం బని నిశ్చయించుకొని యాశ్చర్యంబుగాఁ దొల్లి చే
సినకార్యంబులఁ దోడు వేఁడక మదిం జేడ్పాటులం దోడు వేఁ
డినఁ గష్టం బగు నంచు గాఁ జనియె భట్టి న్నిల్పి తా నొక్కఁడున్. ౧౪౯

ఉ. ఆనరనాథుఁ డిట్లు చని యాయుధ మొక్కటి తోడుగాఁ బ్రతి
ష్ఠానపురంబు డగ్గఱునెడం జతురంగబలంబు లన్నియు
న్వానిపిఱుంద నేగి నలువంకల నిల్వఁగ నంపఁ గొంద ఱా
లోనికిఁ జొచ్చి యావిజయలోలుని బాలునిఁ బోరఁ బిల్చినన్.* ౧౫౦

క. నాగేంద్రుఁడు జీవనవి,ద్యాగుణ మగుమంత్రశక్తిఁ దత్కృతములు నా
నాగాశ్వరథభటావళుల, కాగతిఁ బ్రాణంబు లిచ్చి యాత్మజుఁ బంపెన్. ౧౫౧

గీ. ఆకుమారుఁడు శాలివాహనుఁ డనంగ, నెగడి నగరంబు వెలువడి నిలుచునంత
శేషుపంపున వచ్చి యాశీవిషములు, విక్రమార్కునిమూఁకల నాక్రమించె. ౧౫౨

ఉ. సర్పము లీక్రియ న్భటులఁ జంపిన నాతఁడు వాఁప్రాణము
ల్గార్పఁ దలంచి వాసుకికి ఘోరతపం బొనరించి యయ్యెడన్
నేర్పొకయింత లేక యది నిష్ఫలమైనఁ గలంగియు న్భుజా
దర్పము తోడుగాఁగ నిది దైవవశం బని వచ్చెఁ బోరికిన్. ౧౫౩

క. అతఁ డిటు వచ్చినఁ దక్కిన, హితులును సైన్యములు గూడ నేతెంచినఁ ద
చ్చతురంగబలము పైఁబడ, గుతలము పదహతుల నతలకుతలంబయ్యెన్. ౧౫౪

వ. ఇట్లు తేజోవిక్రమార్కుం డగువిక్రమార్కునిసేనలు శేషప్రసాదవిశేషశాలివాహ
నుం డగుశాలివాహను† బలంబులుం దలపడి పోరునవసరంబున. ౧౫౫

సీ. కాలుబలంబులు గ్రాహసంగతిఁ గ్రాలఁ దురగము ల్తరఁగలకరణిఁ జెలఁగఁ
దేరులు కలముల తెఱఁగునఁ దిరుగంగ గరులు మైనాకాదిగిరులఁ బోల
నరిగబిళ్ళలు కమఠాకృతి మెఱయంగ నడిదంబులును మీల ననుకరింపఁ
జామరంబులు సితచ్ఛత్రంబులును శంఖఫేనసాదృశ్యంబు పేర్మి‡ మెఱయఁ
బడగ లుత్పతత్ఫణికులభాతి వెలయ, రుధిరధారలు విద్రుమరుచిఁ దనర్పఁ
బటహారవములు జలఘోషభంగిఁ బొంగ, ముద్రమీఱినరౌద్రసముద్ర మొప్పె.

ఉ. అత్తఱి వీరు లేర్పుక్రియ నార్చుచు వత్తురు వచ్చి మూఁకలోఁ
జొత్తురు చొచ్చి శత్రువులచొప్పు లడంతురు వారిబీరము

* బిల్వఁగన్. † శాలిభానుండగు శాలివాహను ‡ సాదృశ్యంబు చెర[illegible]

త్తైత్తురు మెచ్చి మార్కొనుచు మెల్పున గెల్పున భిన్నభిన్నమై
చత్తురు చచ్చి యచ్చరల సన్నిధి నిల్తురు కల్తు రందఱున్.* ౧౫

క. అయ్యెడఁ దెగిమడిపీరుల, నెయ్యమున వరించు వేల్పునెలఁతలు దమలోఁ
గయ్యం బడువఁగ శూరుల, కయ్యము దివిఁ జూడ నాఁడుఁగయ్యంబయ్యెన్

సీ. మ్రొగ్గెడు గజఘటంబుల నుబ్బితేటెడు రక్తంబు మద్యపూరంబు గాఁగ
వారక తెగినట్టి వీరులపునుకలు కొమరారు పానపాత్రములు గాఁగ
నందందు వాచవికందువ లగుగుండెకాయ లన్నియు నూరుఁగాయలుగను†
గండలు తక్కిన కజ్జాలుగాఁ గూర్చి డాకినీగణము లనేకరుచులఁ
బొట్టకొలఁదిగఁ ద్రావుచు భూతములకుఁ, జవులుసూపుచు నేఁటియుత్సవముఁబోలె
నొండు లే దని పొగడుచు నుల్లసిల్లి, సోలి యాడంగఁజొచ్చె నచ్చోటఁ గలయ.

క. ఆవేళఁ జిత్తముల వీ,రావేశము పొదలఁ బోటులాడఁగఁ దమకున్
దైవసహాయము లేమిని, భూవల్లభుసేన లెల్లఁ బొలియఁగఁ జొచ్చెన్. ౧౬౦

గీ. రథము లంత వితథరథికసారథులయ్యె గుఱ్ఱములును బాటి గొఱ్ఱె లయ్యెఁ
గాలుబలము లపుడు కాలుబలము లయ్యె, గజములెల్లఁ బొర నజము లయ్యె.

క. కాలము చేరినవానికి, నేలయుఁ బగ యనఁగ మింట నిలిపినబలముల్
బాలునిఁ గూడుక యాభూ,పాలునిసైన్యముల నేలపాలుగఁ జేసెన్. ౧౬౨

శా. శుండాలాదిబలంబు లి ట్లరిగినన్ క్షోణీశ్వరుం డొక్కఁడుం
జండీశుండును గాలకర్మము నిజేచ్ఛం ద్రోవలేఁ డంచు ను
ద్దండాస్త్రుండయి శాలివాహనునిచేతన్ దండకాష్ఠాహతిన్
ఖండీభూతశిరస్కుఁడై యెగసి స్వర్గం బెల్లె నుజ్జైనిలోన్. ౧౬౩

క. ఆతనిదేహము వెలువడి, యాతత మగుదీప్తి నంబరాంతంబున ను
ద్యోతించుచు నెగసి మహా,జ్యోతీరూపంబు వోయి సూర్యునిఁగలసెన్. ౧౬౪

గీ. ఇట్లు విక్రమార్కుఁ డీల్గిన విజయుఁడై, శాలివాహనుండు లీలతోడఁ
బౌరులెల్లఁబొగడఁ బైశాఖమున‡ మహా,రాజనంగఁ జేసెరాజ్యమచట. ౧౬౫

సీ. అటనుజ్జయినిలోన నందఱు పౌరులు నడలఁగా భూపాలు సగ్రమహిషి
మేడువకున్నకన్నెటఁగి మంత్రులు వచ్చి నీవు గర్భిణి వాటఁ జావఁ దగదు
వలదన్న నా ప్రభావతి మంత్రివరుల సంబోధించి యీరాజ్యమును భుజించు
నీతగవును జెల్లె నిత్తఱిఁ గడుపులో పాపని బుచ్చి మీపాల నిడుదుఁ

* 7. లుచుద్ధలన్ † గాయలనచు. ‡ వైశాఖమునన్ బ్రతిష్ఠానపురమున

గొనుఁడనుచు వీరపత్ని గావునఁగడంకఁ,బొట్ట వ్రచ్చియుశిశువునుబుచ్చి యిచ్చి
యగ్ని నివసించిదివి కేగియమరసతులు,గొలువఁవలరెడు నిజనాథుఁగూడుకొనియె.

క. ఆపట్టనమున మంత్రులు, నాపాపను బెంచుకొనుచు నాతని రాజ్య
శ్రీపతిఁగా నొనరించిరి, భూపాలన మాత్మబుద్ధిఁ బురికొనుచుండన్.* ౧౬౭

క. ఇలలోఁ దండ్రిబలంబును, జలమును మెఱయించుకొని ప్రశాంతుఁ డనంగా
వెలయుచు నతఁ డొకకొలఁదిని, జెలువందెను మడుఁగుపట్టుచెలమయుఁబోలెన్.

చ. అనువుగ మంత్రు లాతని మహాసనసంస్థితుఁ జేయఁబూనినం
గని యశరీరి యీపనుచుఁగార్యము లేటికి వీఁడు దీని నె
క్కిన నగుఁబాటు గాదె తలఁగించి మహాస్థలిఁ బాఁతిపుచ్చుఁడా
యనిన నమాత్యు లెల్ల వెఱఁగందుచు నస్మణిభద్రపీఠమున్. ౧౬౯

గీ. పుణ్యభూమిఁ బాఁతి పుష్పగాఁ గట్టించి, కొంతకాల మున్న యంతలోన
దైవవశముకొలఁదిఁ దద్దేశ మెల్లను, హానిఁ బొందుచుఖిలమయ్యె† మిగుల.

సీ. అచ్చోట నొకవిప్రుఁ డగిసెలు లంకలు గోదుమల్ జొన్నలుఁ గోరె పెట్టి‡
పిట్టల నార్ప నాపుట్టపట్టున మంచె గావించి యది యెక్కి త్రోవవారి
నాచేరుఁజొచ్చి తిన్నన్ని జొన్నలు గోదుమలు పిసికిళ్లుగ నలఁచి తినుఁడు
అని పిల్వ నమ్మి వచ్చినవారి కవి వెట్టఁ దా దిగి వచ్చి యందఱ నదల్చి
పసులసొమ్ముల కిట్లాసపడఁగఁ దగునె,యనుచు వారల వెడలంగనడిచి తిరుగ
మంచె యెక్కి రాజసమున మరలఁ బిలుచు, వచ్చి రేనియు దిగివచ్చివారిఁద్రోలు.

క. ఇవ్విధమునఁ జని మగుడుచు, నవ్విప్రుని వెఱ్ఱి యనుచు నందఱుఁ దమలో
²నవ్వుచుఁ గనుకనిఁ బోవఁగ, నవ్వార్త యెఱింగి భోజుఁ డట కరుదెంచెన్.

క. వచ్చిననృపు భటులం గని, యచ్చటఁ దనమంచె నున్నయాతఁడు చేలో
మెచ్చయినవి భక్షింపుఁడు, విచ్చలవిడి విడియుఁడనిన విడిసిరి వారల్. ౧౭౩

ఉ. తొల్లిటియట్ల తాను డిగి దూఱుచు భోజునిఁ జేరి యక్కటా
యిల్లొక సర్పమై తినిన నిష్టుఁడు వైరికి సత్తు విచ్చినం
దల్లి విషంబు వెట్టినను దండ్రి తనూజుల నమ్మిన న్మహీ
వల్లభుఁ డొల్చుకొన్న మఱి వారల కెవ్వరు దిక్కు భూవరా! ౧౭౪

---

*భూపాలుఁడు నాత్మబుద్ధిఁ బురికొనుచుండన్ † ఖిలమయ్యె. (హానిఁబొందిఖిలమయ్యె నని చిన్నయసూరి గారిపాఠము) ‡ ప్రతి. 1 తిన్ననిజొన్నగోదుమల్ పిసికిళ్ళు నమలం దగ బిలిచికొనుఁడు. 2. నవ్విధ మెఱుఁగక పోవఁగ.

క. బలహీనులకును నృపతియు, బల మనఁగాఁ బేదఁ జెఱుపఁ బాడియె యిది నీ
బలములచేఁ బొలియించితి, వెలుగే తనచేను మేయువిధ మిట నయ్యా. ౧౭౫

క. గతి గానక యిది యొకసం,గతి బ్రదికెద మంచు నుండఁగా ధర్మముఁ ద
ప్పితి "బ్రహ్మస్వం విషము, చ్యతే" యనుచుఁ బెద్ద లెల్లఁ జదువుట వినవే.

క. బలవంతుల మని విప్రుల*, ఫలభోగంబులకు నాసపడుదురె మును వి
ప్రులకిచ్చిన భూములు దమ, చెలియం డ్రని తలఁపవలదె క్షితిపాలురకున్.

గీ. అనుడు విభుఁడు చోద్య మంది తా నమ్మించె, యొక్కి తుష్టిపుష్టిఁ జొక్కి తలఁచె
దానధర్మగతులు దప్పక రాజనై, దీనజనుల సిరులఁ దేల్పఁ దగదె.† ౧౭౯

క. వెడఁగు లగుజనుల వృద్ధుల, బడుగులనుం బ్రోవలేని బ్రదు కొక బ్రదుకే
యడిగెడు వారలు గలిగినఁ, బుడ మంతయు నిచ్చి వారిఁ బుచ్చెద వేడ్కన్.

చ. అనుచు ముదంబునం బలికి యంతటఁ దానె యెఱింగి పల్లటి
ల్లినహృదయంబు నిల్పికొని లెస్స నిధానము గల్గఁబోలు వి
ప్రునిగుణ మిట్లుగా దిచట భూమిగుణం బని నిశ్చయించి యొ
య్యన దిగి వచ్చి యొంత కొలుచయ్యెడు బ్రాహ్మణ‡ చెప్ప నాప్రుడున్. ౧౮౦

శా. నాకుం జూడఁగ నూఱుపు ట్లగు నరేంద్రా విష్ణురూపంబవా
నీకుం జూడఁగ నెన్నిపుట్లు లగునో నీవేకటాక్షింప న
స్తోకం బౌసిరి గల్గదే యనిన సంతోషించి వేయిచ్చి మా[1]
చాకీర్ణం బగుపుట్టఁ గూల్చి యొకని ల్వాక్రిందఁ ద్రవ్వించినన్. ౧౮౧

క. భోజదృగంభోజగ్రహ,రాజాకృతి నురగరాజరాజితచూడా
రాజితరత్నప్రభలను, దేజఃపుంజంబు దోఁచి దిక్కులు వెలుఁగన్. ౧౮౨

గీ. రత్నగర్భపేరు ప్రకటించునదియొక్కొ, రత్నసానుమూలరత్నచయమొ
గంటిలేని మానికంబులగనియొక్కొ, నాఁగ నవ్వెలుంగు వీఁగఁ బాఱె.[2] ౧౮౩

సీ. అందు నానారత్న సుందరప్రాంతమౌ చంద్రకాంతాంచితస్థలము కలిమి
బెరయు ముప్పదిరెండు పిల్లగద్దియల కాభరణంబులౌ హేమపాత్రములను
రత్నదీపమ్ములు రమణఁ జేతుల నున్న పసిఁడిబొమ్మలును ముప్పదియు రెండు
నింపైననృపునివాళింపుసొంపొందఁగఁ దత్సంఖ్యమణిమయద్వారములను

---

* పైఁబడి, † దేల్పఁగఁటె, ‡ య్యన దిగి తన కొంత కొలచమ్మెడు బాఁపఁడ,
1. గుల్మాకీర్ణంబగు. 2. తిఁగవాఁ డె,

*గలిగి నలుడ నాలుచేతులవెడల్పు, చాపమాత్ర సమున్నతి నేపుమిగుల
విక్రమాదిత్యు లక్ష్మీనివేశకాంతి, నంతఁ గనుపట్టె దివ్యసింహాసనంబు. ౧౮౪

క. తద్రూపముఁ గని నృపుఁడు ద,రిద్రుఁడు ధనరాశి గన్నరీతిం బ్రమదో†
న్నిద్రితుఁడై తివిపింపఁగ, భద్రాసన మద్రిభంగి బరువై తోఁచెన్. ౧౮౫

వ. తత్కారణం బెఱిఁగి మంత్రి యిట్లనియె. ౧౮౬

క. అరుగరె యయాతిపృథుగయ, భరతసుహోత్రాంబరీష భార్గవ శిబిసా
గరరంతినంగరాఘవ, మరుద్దిలీపశశిబిందుమాంధాత లిలన్. ౧౮౭

గీ. వారిలోన నెట్టివారిసొమ్మో యిది, పెద్దగాలమయ్యెఁ బృథివి నణఁగి
దీని వెడలఁ దివియఁ బూనినయప్పుడు, భూతతృప్తి వలయు భూతలేంద్ర. ౧౮౮

క. అనవుఁడు విభుఁ డవిచేయుద, మని గొఱియలఁ జెరువువొట్టి‡ యనువగుబలిభో
జనములనసురులు సురలును, దనియంగా భూతతృప్తి తగ నొనరించెన్. ౧౮౯

గీ. దీనఁ బొంగి భటులు దివ్యసింహాసనం, బెగయనీడ్వఁ దాన యెగసి వచ్చె
మంత్రిఁ జూచి రాజు మంత్రీంద్ర నీబుద్ధి, లావుకలిమి నిట్టిలాభ మయ్యె. ౧౯౦

ఉ. మంత్రము లేనిసంధ్యయును, మానము లేనితపంబు వేదవి
త్తంత్రము లేని యాగముఁ బదజ్ఞత[1] లేని కవిత్వము న్సదా
తంత్రులు లేని వీణయును దానకరాగము లేని గీతముల్
మంత్రులు లేనిరాజ్యము సమానము లిన్నియు వ్యర్థకార్యముల్. ౧౯౧

వ. అని కొనియాడిన నది మంత్రిప్రశంసావసరం బని యమ్మంత్రివరుండు స్వార్థం
బును యథార్థంబునుగా ని ట్లనియె. ౧౯౨

సీ. జూదరిసత్యంబుఁ జోరునిధర్మంబు సరసునికోపంబు సవతిపొత్తుఁ
బాషండు మతమును బ్రాహ్మణుకలహంబుఁ దులువసంగడమును ఖలునితపముఁ[2]
గులటలభక్తియుఁ గోమటినిజమును బణ్యాంగనలప్రేమ పంద బిరుసుఁ
బగతుర సైరణ యెగచు వైరాగ్యంబుఁ బేదపెద్దఱికము వాదిధనము
నధమసంశ్రయంబు నైంద్రజాలికమును, బొమ్మసొమ్ము[3] మునుఁగకొమ్మపట్టు
మంత్రిలేని రాజ్యమహిమయు నావేళ, సుస్థిరములు పిదప నస్థిరములు. ౧౯౩

గీ. [4]మంత్రశక్తి నాత్మ మఱి పెట్టెగా నుగ్ర,దండవిష మడంచి దండి గలిగి
యర్థ మొదవ భూపుఁ డనుపాముఁ బట్టి యా,డించు మంత్రి గారడీని కరణి.

---

*కలిగి నలుదిక్కు లన్నిచేతులవెడల్పు. †తివిపింపఁగ. ‡బెఱుం (రు) వుపొట్టి-చెరవుపొట్టి-చెరవు=బలి-అని చిన్నయసూరి) 1. బుధజ్ఞత. 2. తగవు. 3. గొడ్డుసొంపు. 4. మంత్రశక్తిఁదన్ను ముంగిస పాముకు, మంత్రియుండు తిప్పుమాడ్కి నెపుడు। అనుకతింగి భూపుఁడను పాముఁబట్టి,

క. కనియుం గానక యిచ్ఛలఁ, జనఁజూచినఁ బోవనీక జనపతిఁ గరిచా
డ్పునఁ బట్టి యంకుశముగా, ననువగు పనిఁ ద్రిప్పు మంత్రి యాధోరణుఁడై.

గీ. కావఁ బ్రోవఁ గర్త గావునఁ దనమాట, త్రోవ నలవిగాదు త్రోవ యెఱిఁగి
యాడు మంత్రిమాట లాదరించెడివాఁడె, మేదినీశుఁ డంద్రు వేదవిదులు. ౧౯౬

మ. నరనాథుండు సమస్త మైనజనుల "న్రాజ్ఞాం ప్రజాపాలనం
పరమో ధర్మ" యనంగ నీపలుకుల న్భావజ్ఞుఁడై యేలఁగా
నరులం దెవ్వరు నాజ్ఞమీఱఁ జన దన్యాయప్రవృత్తిక్రియా
పరుఁడై ధర్మముఁ దప్పఁ జేయుపనిఁ ద్రిప్పంజెల్లుఁ దన్మంత్రికిన్. ౧౯౭

క. జననాథుఁ డపరాధిం, దునుమఁగ సెలవిచ్చి హితుల దొరల మనవుల*
న్వినకుండినఁ దన్మంత్రికిఁ, దన నేర్పున నతనికీడుఁ దప్పింపఁ దగున్. ౧౯౮

క. ఈచందంబున మంత్రి మహాచతురుం డొకఁడు విభునియానతి మొదలం
ద్రోచియుఁ బ్రోవక విప్రునిఁ, గాచె ననఁగఁ దొల్లి యొక్కకథ గల దధిపా. ౧౯౯

క. అనవుఁడు నాకథ నాకు, న్వినవలయును మంత్రివరుఁడు విప్రుని నేలా
గునఁ గాచెఁ బతిహితంబగు, పనిఁ జేసెం జెప్పు మనినఁ బతి కిట్లనియెన్. ౨౦౦

క. †శాలిమయాన్నసదంబర, శాలిప్రియ సత్యసంగశాలీనవధూ
శాలావిశాలశీలవి,శాలాపుర మేలు నందజనపతి కడఁకన్. ౨౦౧

క. అతనికి నతిహితుఁడు బహు, శ్రుతుఁ డనఁగాఁ గలఁడు మంత్రి సురమంత్రిసముం
డతఁడు ఘననీతిఁ బరఁగెను, బతికార్యధురంధరుండు ప్రజలకు హితుఁడై.

క. ఆ నందభూపతికి సతి, యానందము రూప మయ్యె ననఁ గలిగెఁ ద్రిలో
కీనయనచకోరములకు, భానుమతీదేవి యమృతభానుద్యుతి యై. ౨౦౩

సీ. దీపితకనకసందేహంబు దేహంబు పచ్చకర్పూరంబుపలుకు పలుకు
పల్లవసంపదాస్పదములు పదములు శోభితావర్తసనాభి నాభి
కుంఠితకలకంఠకంఠంబు కంఠంబు ముకురవిడంబాభిముఖము ముఖము
సరసిజవైభవాకరములు కరములు విజితనీలోరగవేణి వేణి
నడుము లేమికి నెప్పుడు నట్టనడుము, లోచనములు కర్ణాంతరాలోచనములు
ఇంతిపాలిండ్లు కంతుపాలిండ్లు సూడ, నట్టిరూపంబు రూపింప నరుదుగాదె.

గీ. అట్టిసతిని తెప్పవెట్టక చూచుచు, నిద్ర యాఁకలియును నీరు వట్టు
నడఁచి యధరసీమ‡ నమృతంబు గ్రోలుచు, దేవుఁ డనఁగ మనుజదేవుఁ డొప్పె.

* తగవులన్. † శాలిమయాన్న సదములు, శాలిప్రియసత్యసంగ- ‡ యధరరేఖ.

క. వనితలకు నురము నోరును, దను వర్ధము నిచ్చి రచ్యుత బ్రహ్మశివుల్
ఘనుఁ డామువ్వుర మీఱుచు, జనపతి దనసతికి నిచ్చె సర్వాంగములున్.

సీ. అవనీశుఁ డీక్రియ నంతఃపురంబున విహరించుచును మంత్రి విన్నపమున
బలిమిమై నొకనాఁడు కొలువున కేతెంచి యాసతితొడమీఁద నభిముఖముగ
నిడుకొని తన్ముఖం బీక్షించుచుండఁగా దొరలును భటులును బరులు హితులు
లజ్జాభయములఁ దల ల్వాంచికొనియుండఁ గొంతతడవున కయ్యింతి చెయ్యి
పూని పట్టుకొనుచు లోనికిఁ బోయిన, మంత్రి కలఁగి యిట్టిమమత నేఁడు
మానిపింపకున్న హాని యౌనంచు మో, మోట మాని తోడ నొయ్య నేగి.

గీ. దేవ యిచట నెట్టతెలఁగ్గైన నొప్పు నీ, యతివ నటకుఁ దెచ్చు టనుచితంబు
అనుడు నృపుఁడు నవ్వి యచ్చటి కే వచ్చి, యున్న నేమి రాకయున్న నేమి.

క. విశ్రుతనీతివివేక బహుశ్రుత నీయట్టి సచివుఁ* డుండఁగఁ బ్రమదో
న్నిశ్రముగ విశ్రమించెద, నాశ్రితసంరక్ష నీనయంబున జరుగున్. ౨౦౯

క. ఏణేక్షణ యీసతి నా, ప్రాణేశ్వరి నిమిష మైనఁ బాసిన విగత
ప్రాణమయి మేను నిల్వదు, ప్రాణము వెడఁబాయునట్టి రాజ్యం బేలా. ౨౧౦

చ. అనిన బహుశ్రుతుండు హృదయంబున నవ్వుచు నింతప్రేమ గ
ల్గినఁ బటమధ్యమంబున లిఖించిన యీసతిరూపు నీమహా
సనము సమీపభాగమునఁ జక్కటి నిల్పిన నందు నీదు దృ
ష్టి నిలుపుకొంచుఁ గొల్వున వసింపుము నావుడు నియ్యకొలునన్. ౨౧౧

క. జనవరుఁ డొకచిత్రకుచే, వనితారత్నంబురూపు వ్రాయించి పటం
బనువందఁ జూపఁ బంపెను, తనకులగురుఁ డైనశారదానందునకున్. ౨౧౨

గీ. అతఁడు చూచి మెచ్చి యచ్చిత్రకారుని, జేరఁ బిలిచి తొల్లి చెప్పినట్లు
సతులలోన నాల్గుజాతులు గల విందు, జాతికొలఁది వ్రాఁత సహజమయ్యె.

చ. తొడలును జన్ను లోష్ఠములు దొడ్డలు కన్నులుఁ గాల్గుఁ జేతులున్
వెడఁదలు మోముఁ గంఠమును వెండ్రుకలుం గుఱుచ లలాటముం
బొడవునొడ ల్వెడల్పుకడుపుం గుదుపున్నడపున్ ఘనం బగుం
జిడిముడిపాటులుం‡ దొగరుఁజీరలు హస్తిని కొప్పు నెప్పుడున్. ౨౧౩

---

* మఃట్సు, † ఈగీతము క్రిందటి నొకప్రతిలో "నాల్గుజాతుల స్త్రీలను (బద్యములు" అని యున్నది. ‡ పాటలం.

చ. నడుము కృశంబు పిన్న జఘనంబు కుచంబులు గట్టి వెండ్రుక
ల్నిడుపులు గన్నులా మెఱుఁగు *నిగ్గులు కాంతకు వింతభోజనం
బడరుఁ బ్రియంబుఁ గోపము నయంబు సమంబులు దానఁ గొండె మే
ర్పడ విను రక్తపుష్పపటరాగిణి శంఖినిఁగా నెఱుంగుమీ. ౨౧౫

ఉ. అన్నువ యైనకౌనుఁ గుటిలాలకపంక్తియుఁ జెన్నుమీఱఁగా
వన్నెలు గట్టుఁ బచ్చమరువంబులునుం దఱుమంగ నేర్చు మా
ఱున్నెడఁ గన్నులార్చు సురతోద్ధతి నేర్పరి యల్పభుక్తితోఁ
దిన్నని మాటలాడుఁ గడుఁ ద్రిమ్మరి చిత్తిని చిత్రవిక్రియన్. ౨౧౬

ఉ. తెల్లనిచీరలు న్విరులుఁ దియ్యఁదనంబును మెచ్చు వెండ్రుక
ల్నల్లన మోవి యెఱ్ఱన కనత్తనకద్యుతి మేను గన్నులు
త్ఫుల్లసరోజరోచులు మృదుధ్వని కంఠము పాణిపాదము
ల్పల్లవకాంతు లాననము పద్మము పద్మిని జాతి కిమ్మహిన్.
౨౧౭

క. కలియుగమునఁ బద్మిని సత్త్వులమున లే దిది తదీయగుణములు గలకో
మలి గాన నెడమలోఁదొడఁ, దిల ప్రమాణంబు మచ్చ దిరమైయుండున్.

గీ. అనుఁడు వెఱఁగుపడుచు నచ్చిత్రకుఁడు భీతి, తోడ నేగి పువ్వుఁదోఁటలోనఁ
జెలఁగునృపున కిల్లె చెప్పిన నతఁడు గో,ప్యస్థలంబు గనుట కార్తుఁ గలఁగి.

ఉ. నందనరమ్యమౌ గృహావనమ్మున మన్మథకేళివేళ నా
నందుఁడు భామవామజఘనంబున సన్నపు మచ్చఁ గాంచి యా
నందము డింది కందు మది నాటుకొనం దలయూఁచి శారదా
నందుని సద్గుణం బవగుణంబుగఁ గైకొని వచ్చి మంత్రితోన్. ౨౨౦

గీ. ధర్మమూర్తి యనుచు నిర్మలాత్మకుఁ డని, నమ్మినార మిట్టి నాటకములఁ
జాల ద్రోహి యైన శారదానందునిఁ, జంపు మనిన మంత్రి సంచలించి. ౨౨౧

క. దేవా యిది మదిఁ దప్పుగ, భావింపకు భువి మహానుభావులు మదిలో
దైవికమానుషములయం, దేవియుఁ బొలివోవకుండ నెఱుఁగుట వినవే. ౨౨౨

క. జాడచెడి రాచలోగిలి, పాడుగఁ గన్నంబువెట్టి బలుముచ్చులతోఁ
గూడిన నొరుఁ జంపిన ఱం,కాడిన మఱి విప్రుఁ జంప నర్హం బగునే. ౨౨౩

వ. ఇంతియకాదు. ౨౨౪

---

*నిగ్గులనఁగా దగు సద్భోజనం । బడరుఁ బ్రియంబు గోపము భయం బెవరం బగుదాన గుండె

క. భూపాల గురునిఁ జంపెను, పాపము వల దనుచు మ్రొక్కి పలికినఁ "గామాం
ధోఽపి నపశ్యతి"యనియెడు, నాపలుకు నిజంబు చేసి యతఁ డుగ్రుం డై. ౨౨౬

గీ. చెడుగుబుద్ధు లింకఁ జెప్పక నామాట, ద్రోనవైరివేని ద్రోహిఁ జంపు
మనుడు మాఱుమాట లాడక శారదా,నందుఁ దెచ్చి బంధనం బొనర్చె.

మ. ఇటు విప్రోత్తముఁ గట్టి కొంచుఁ జని మంత్రీంద్రుండు చింతించి య
క్కట చంపించిన బ్రహ్మహత్య సను మ్రగ్గంజేయు నారాజు ని
చ్చటఁ బాపంబున బ్రుంగుఁ గావునఁ దదాజ్ఞాలంఘనం బైన నొ
క్కటఁ గావించి జగత్త్రయంబు హితముం గావింతు నంచు న్వెసన్. ౨౨౭

ఉ. ఆతనికట్టు లూడిచి గృహంబున కంపి యమాత్యుఁ డేగి నే
నా తెఱఁ గట్ల చేసితిఁ బ్రియం బగునే యని చెప్పి వచ్చి త
ద్భీతియు నీతియుం గలుగ భీరునిఁ బాఱుని నేలమాలెలోఁ
బ్రీతి వహించి దాఁచి తనపెంపునఁ బ్రోవఁగఁ గొన్ని యేండ్లకున్. ౨౨౮

క. పాలసుఁడు కితవకేళీ,లాలసుఁ డస్థిరుఁడు దురభిలాషుఁడు మృగయా
లోలుఁడయి నదధరణీ,పాలతనూభవుఁడు విజయపాలుఁడు గడలెన్. ౨౨౯

వ. తదనంతరంబ. ౨౩౦

సీ. పిల్లులు పోరాడె బల్లి యూరక త్రుళ్లె దమ్మళి పొడసూపెఁ దుమ్మి రెవురఁ
దొఱఁగువోయినలేఁగ కొఱలుచునొకకుట్టి పఱతెంచెఁ గ్రంపపైనఱచెఁ గాకి
యులుమఁ డ్రొక్కఁడు నూనె తలతోఁడ నేతెంచె మైలచీరలచాకి మ్రొలనదిరెఁ
[1]గాకియును గొరవంకయును ఱెక్కలపోతు నేటిరింతయు దాఁటె నెడమదిశకు
[2]బైట వెరవుదప్పఁ బొలగుమ్మయుఁ బొఱె, నొంటిపాటఁ బైఁడికంటి వీచె
నెలుఁగుచేసెఁ బెద్దపులుఁగు పా మటు దోఁచె, దబ్బి బొబ్బలిడియె నుబ్బులడర.

గీ. వానిఁ గనుఁగొని పరి వారమ్ము గలఁగుచు, శకునబలము లేదు చనకు మనిన
విజయపాలుఁ డివియు నిజములో కల్లలో, తెలిసికొంద మనుచుఁ దిరుగఁడయ్యె.

క. /దుర్మతికి ధర్మబుద్ధియు, నిర్మలునకు దుర్గతియు గణికలకు దృఢ మా
కూర్మియుఁ గలిమికి నిలుపును, గర్మములకుఁ దప్పటయును గలుగవు జగతిన్.

శా. ఈరీతిం జను లెల్ల నుల్లముల నూహింపంగ శంపారుచి
స్ఫార[3]జ్యాయుతచాపరోపధరుఁ డై సన్నద్ధసైన్యంబుతో

---

1. కాకియునొకగొరంకయును- అని చిన్నయసూరిగారు. కాకియు నొక పెరకయు
పోతు- 2. పైటవెరవుదప్పబారె చెమరుపోతు. 3 జ్యాలలితోరుచాపధరుఁడై.

భేరీభైరవభాంకృతు లిద్దిశల నిర్భేదింపఁగా నేగ ని
[1]ష్కారుణ్యుండు సమస్తమద్గుణగణాగణ్యుం డరణ్యానికిన్. ౨౩౭

గీ. అచటఁ జెమటకోక యమరించి కుడిచేతఁ, గడిఁదిడేగఁ బట్టి యెడమచేత
నెఱక లొయ్యఁ జక్కఁ జెరివి మోమిముక్కించి, కొఁజుకత్తెరలను గదియవైచె.

వ. ఇట్లొండొంటఁ బులుఁగుల నీల్గించి[2] యెక్కువెట్ట సాళువంబు నెగయించిన.

క. తత్పక్షపాతరవము వి,యత్పథమున జలదనినద మన విహగము ల
త్యుత్పాతవృష్టిసమయమున,తత్పాషాణములు వోలె ధరపైఁ గూలెన్. ౨౩౮

సీ. కేరెజంబులఁ గోరి కేరుట దీరించి పూరేండ్లఁ బుడకల బూడ్దెఁ గలిపి
పాలగుమ్మల నేలపాలుగా నొనరించి వెలిచెలమెలఁకువ వలితిచేసి
బెగ్గురుకదుపుల బెగ్గిల మ్రగ్గించి కొంగలపొగరెల్లఁ ద్రుంగఁ[3]ద్రొక్కి
కక్కెరనెత్తురు గ్రక్కించి కొక్కెరపిండు గుండియలెల్ల బెండుపఱిచి
కారుకోళ్ల నెండఁ గారించి గోరవంక, బింక మింక వానిపొంక మణఁచి
చెమరుఁబోతుగములఁ జమరి కౌఁజులఁ జించి, సాళువంబు విజయపాలుఁ జేరె.

ఉ. అట్టిఖగంబువేఁటకు నరాధిపనందనుఁ డిచ్చ మెచ్చుచుం
బిట్టల నెల్ల లోఁబఱిచి భృత్యుల కిచ్చుచుఁ బెక్కువేడుకల్
పుట్టఁగ నొక్కచో మడుఁగు పొంతను బోయి జలంబు ద్రావి యా
[4]పట్టున మీలఁ గాంచి యొకబాయవలం దివియించి యేపుగన్. ౨౩౯

సీ. కొఱ్ఱమీలను దండ్రికొలువుప్రెంకల కిచ్చె వాలుగలను సంగడీలకిచ్చెఁ
[5]బాఁపరలను బిన్నపడవాళ్లకును నిచ్చె మాఁవులఁ జనవువారి కిచ్చె
బేడసంబుల నిచ్చె వేడుక కాండ్రకు గెండెల బలుదుండగీల కిచ్చె
వెలిమొట్టలను దండువుల దలాయల కిచ్చెఁ గొడిసెలఁ బరిహాసకులకు నిచ్చెఁ
బక్కెమొట్ట రొయ్య పరిగ యింగిలికము, చీరచింపుజెల్ల నారజెల్ల
కుంటముక్కుమొదలుకొని కల వన్నియుఁ, బాటువారికెల్ల నొంటియిచ్చె. ౨౪౦

వ. ఇచ్చి యచ్చోటు వాసి బాణాసనబాణపాణి యై వాగురికవాగురాకరాళం బగు
వనాంతరాళంబు సొచ్చి. ౨౪౧

క. బాలుఁడు మెలఁగెను మృగకుల,కాలాకృతిఁ బవనజవన ఘనశునకాళీ
కోలాహలకాలాహిత,కోలాహలకాహళానుకూలక్రీడన్. ౨౪౨

1. ష్కారుణ్యుండతఁడు గ్రపాపజనతాగణ్యు. 2. ఇట్లువొడ్డపులుఁగులనీక్షించి 3. గ్రుంగ. 4. చట్టుఁ మీలఁగాంచి యొకజాలిక్రియందివిపెంచి. 5. పాపెరలను బస్తుపడుచులకునునిచ్చె. పాపమీనుల-చిన్నయసూరిగారు.

క. తోలిఁదోలిఁ జింకల మనుఁబోఁతులఁ గడఁజుల లేళ్ల[1] నిర్ల దుప్పుల మఱి యే
కలముల నెలుఁగులఁబులులను, బలువిడిగాఁ[2] దునిమెఁ జలముబలము న్నెఱయన్.

క. అయ్యెడఁ గోఱలు దీటుచు, దయ్యము క్రియ నొక్కపంది తాఁకుచుఁ దనువుల్
వ్రయ్యలుగఁ బొడిచెఁ దొలఁగం, జయ్యన నలుదెసలఁ బఱచి సైన్యములెల్లన్.

వ. అప్పుడు కుమారుండు కృతవాహనారోహణుండై యావరాహంబు నుం దోలి వెనువెంట నొంటిం జని చని కాఱడవి నీరంబులలో జాడదప్పి దప్పిఁగొని యొక్కమడుఁగుచేరి యచ్చోటఁ దురంగంబు డిగ్గి చెట్టునం గట్టి సరసిలో జలంబులు గ్రోలి యభయుండై యచట విశ్రాంతికై నిలుచునంత. ౨౮౫

శా. శీఘ్రాపాతనితాంతతాంత[3] తురగస్వేదంబుఁ దీర్పంగ హ్రా
ష్టాఘ్రాణంబున మోరయెత్తి తనమీస ల్నిక్కఁ దత్సౌరభం
బాఘ్రాణించి చరించి పొంచి కృతముఖ్యాయామభీమాకృతిన్
వ్యాఘ్రం బొక్కటి వచ్చి యచ్చట నృపవ్యాఘ్రాత్మజుం జూచుడున్. ౨౮౬

గీ. హయము దానిరాక కదరి కట్టినవాఁగెఁ[4], ద్రెంచుకొనుచుఁ బాఱె దిక్కులద్రువఁ
బొరిగొనం దలంచుపులిఁజూచి బెగ్గిలి, విజయపాలుఁ డొక్కవృక్ష మెక్కె.

ఉ. అమ్మెయి నెక్కఁ గోపమున నాపులియుం బఱతెంచి తత్ప్రదే
శమ్మున నిల్చిన న్నెగడి శాఖలమీఁదికి డాఁగ నేగియుం
గొమ్మను నొక్కభల్లి యెలుఁగుం గని తల్లడమంది దుర్నిమి
త్తమ్ముగ నాఫలంబు లిటుఁ దప్పక వచ్చెనె దైవమా యనున్. ౨౮౮

క. క్రిందఁ బులి మీఁద నెలుఁగును, నంద ప్రియనందనుండు నడుమం గలుగ
న్మందట నొకనుయ్యియు వెను,కందగ నొక గొయ్యిభంగిఁ గానఁగనయ్యెన్.

వ. అప్పుడు. ౨౯౦

గీ. రెండునిలువు లెగయుఁ బుండరీకం బిది, నీకు నచట నుండ నేర్పుగాదు
నమ్మి[5] వేగమిటకురమ్ము బాలక యని, యెలుఁగు పిలిచెఁ గాఱుటెలుఁగు సెలఁగ.

ఉ. అక్కొమరుండు దాఁప ? హృదయంబు యథావిధి నిల్పి రెంటిలో
నిక్కడఁ గొంత యాస గల దిప్పటి కేగెద నంచు మీఁదికిన్
స్రుక్కుచుఁ బోయెఁ గ్రిందఁ బులి చూచి చలంబున మీఱ లిద్దఱుం
జిక్కితి రంచు నాఁగి నిలిచెం దనకన్నుల నిప్పు లొల్కఁగన్. ౨౯౨

---

1. గంధలశేల్లి, 2. చలపరిగాఁ దునిముబలము చలమునెమ్మెఱయన్. 3. నితాంతవేగ
4. యప్పుడవాఁగె- (యెంతయువాఁగె) చిన్నయసూరి 5 నెమ్మి.

గీ. పుండరీక మిట్టు లొండొండఁ జూపుల, మండఁ గోపవహ్ని మెండుకొనఁగ
నుండు టెఱిఁగి మాఱుమండుట మాని నా, నెండతేఁడు గ్రుంకుఁగొండ నడఁగె.

క. పులి యాఁగినఁ జిక్కినతమ,మెలుఁగును వెదకంగ వచ్చి యెల్లెడఁ గలయం
బొలయునెలుఁగులో యన గుం,తల మిట్టలఁ జీఁకువాలు దళమై పర్వెన్.

క. గగనమణి సాళువముక్రియ, నెగసినఁ దలసూపకుండి యింతట నతఁ డ
స్తగిరిచఱిన్ వ్రాలిన పెల్లగుఖగముల కరణిఁ జుక్క లయ్యెడ నిక్కెన్.[1]

శా. ఆవేళన్ భువిఁ బీఁటవెట్టిన మహావ్యాఘ్రంబు వీక్షించుచున్
దైవంబు స్సది దూఱుచుం దలఁకుచుం దద్రాత్రియర్ధంబుఁ జిం
తావేశంబునఁ బుచ్చి కూర్కఁ దలపోయంగా నెలుం గంత యుం
దా వీక్షించి నిజాంకసీమఁ జెలువొ తల్పంబుగాఁ జూపుచున్. ౨౧౬

క. నిద్ర చనుదెంచెనేనియు, నిద్రింపుము వెఱవ నేల నీకిట ననినన్
నిద్ర సుఖ మెఱుఁగ దనఁగా, నిద్రించెఁ దదంకశయ్య నృపసుతుఁ డంతన్.

సీ. శార్దూల మటు చూచి నిర్దయత్వముతోడ భల్లూక ! పగవట్టి బ్రదుకఁగలవె
వాఁడు నీకేలెస్సవాఁ డయ్యెఁ బరజాతి నృపతిపుత్త్రుండు నిష్కృపుఁడు వీఁడు
మనకులం బాదిగా వనగోచరంబుల వేఁటచాటున నొక్క నూటిఁ జంపె
నిల నొక్క గూఁటిపిల్లల మిద్దఱము దుష్టబాలునకై పోరనేల మనము
వీనిఁ గ్రింద వైవు విడిచిపెట్టెద నిన్ను, సగము నీకు నిత్తు నగవు గాదు
నరుని నమ్మవలదు నమ్మి మున్నొకపాము, చిచ్చులోనఁ గాలి చచ్చెఁ గాదె.

క. ఆకథ విను వింధ్యాటవి, నేకలుఁ డనుబోయ తోఁటయిారమున మహా
శాకోటముఁ[2] దెగనఱకఁగ, నాకోటరసీమ నొక్కయహిపతి వెడలెన్.

గీ. వెడలి యేను నిలిచి విహరించుతా విది, వలదు దీన నేమి గలదు నీకు
నన్నుఁ గలసి బ్రతుకు[3] మెన్నఁడుఁ జేటులే, దనిన వెరఁగుపడుచు నట్ల తలఁగె.

క. తలఁగిన వానికి నది తన, తలరత్నం బిచ్చి పుచ్చి తా నేగిన ని
స్మల వాఁడు నేగి పురిలో,పల నొకవ ర్తకున కమ్మె పదిగద్దెలకున్. ౨౨౧

చ. అట మఱునాఁడు వచ్చిన మహాభుజగేంద్రుఁడు గారవించి ని
న్నఁటిమణి యెంత కమ్మితి వనా యన మూల్యమెఱుంగఁ దెల్ప న[4]

---

1. స్తగిరిన్ వ్రాలినపెల్లగు, ఖగములక్రియఁ జుక్కలంతఁ గానఁగనయ్యెన్. 2. తోఁటయిర వెఱిఁగి మహానోకహమును. 3. ఇదిగో నెమ్మిమణియు నెన్నఁడుఁ 4. వనాయని మూల్యము నెట్టి ఱిఁగి యక్కటు,

క్కట పదివేల కమ్మక వికల్పము చేసితి వింతనుండి మి
క్కుటముగ నమ్ముకొ మ్మనుచుఁ గ్రొత్తఫణామణి యిచ్చె వానికిన్. ౨౬౨

క. తనయిల్లుఁ గాచినాఁడని, మనమునఁ బ్రియమంది యిచ్చు మఱు లనుదినముం
గొనిపోయి యమ్ముకొనుచును, ధనికుండై వాఁడు చెల్మి దప్పినబుద్ధిన్. ౨౬౩

గీ. దీని కేచటఁ గలుగు దివ్యరత్నంబులు, దీని మొదలితావుఁ దెలియవలయు
ననుచుఁ గోరిపోయి యాపాముచనుజాడ, వట్టి యేగియొక్కపుట్టఁ గనియె. ౨౬౪

క. కని తిరిగి పోయి మఱునాఁ, డనలంబును గసవుమోపు హస్తంబులఁ గై
కొని వచ్చి తొఱ్ఱలోపలఁ, జొనిపె భుజంగంబు మిడుకుచు స్సడియంగన్. ౨౬౫

క. జాల్మం డిటు గాలిచి యా, వల్మీకముఁ ద్రవ్వఁ జనిన వడి విషములచే
గుల్మాములు దరికొనఁగా, నుల్మకములభంగి మఱియు[1] నురగము లెగసెన్.

గీ. ఉరగకులము బోయఁ బొరిగొని శమియించె, నట్లు గాన వీని కడలనేల
పాము క్రూరమండ్రు ప్రాణులలో నెల్లఁ, బాముకంటె నరుఁడు పాతకుండు. ౨౬౭

క. నామాట నమ్మి డిగ్గన, నీమనుజునిఁ ద్రోవ మింక నేగెద ననినన్
మోమోటలేక నవ్వుచు, నేమీ సభ్యుఁడవె యనుచు నెలుఁ గిట్లనియెన్. ౨౬౮

క. ఇలఁ గలపశువుల నెల్లను, బొలియించుచుఁ బాపములకుఁ బొడవయ్యెడు బె
బ్బులితోడి పొత్తు గలదే, పులి నమ్మియ కాదె తొల్లి పులుఁ గొక టిలిగెన్.

మ. వినుమా చెప్పెదఁ దొల్లి యొక్కపులి కావేరీతటిం బ్రాణులం
దనయిచ్ఛ న్వధియించుచుం దినుచు నుత్సాహంబుతో నుండి కా
లెనుబోతుం దినునాఁడు మాంసకబళాన్వితంబుగా నొక్క బొ[2]
క్క నిజాస్యంబున నొక్కచోడయెడ వీఁకం జొచ్చిన నొచ్చుచున్. ౨౭౦

క. వదనము విడువకొను చది, తుదినాలుకయెత్తుచేత దూపొడమ క్రియం
గదలించుఁ దాలువొరఁగ, న్నెదలించుం దగ్గు ద్రొగ్గు మేదినిఁ బొరలున్. ౨౭౧

మ. ఇటు దుర్వేదనఁ జిక్కి మాన్పుకొనఁగా నెం దేగినం బ్రాణసం
కటమై ప్రాణుబు మారి వచ్చె నని డాఁగం బాఱఁగా నొప్పి యె
చ్చటనుం బాపెడు దిక్కులేక చనుచున్ శైలస్థలిం జేరి ముం
దట సూచీముఖపక్షిఁ గాంచి తనఖేదం బంతయుం జెప్పెన్. ౨౭౨

క. సూచీముఖంబు డగ్గఱి, నీచెడుగుందనము మాని నిలువవు నీనో
రోచెల్ల దొరఁగవలె హింసాచారి కాలుఁ డైన నలుగఁడె నీకున్. ౨౭౩

1. కొన్నియుఱగ 2. బొక్క=ఎముక.

చ. అనవుడు నోరుసాచ్చి వ్యథ[1] యార్పఁగదే మును వచ్చినట్లు వ
ల్లును మెదలింపకుండెద నలోలత నంచు మొగంబు వంచి వ్రా
లిన నది నోరు సాచ్చి కదలించి క్రమంబున దాడబ్బొక్క[2] ము
క్కునఁ గొనివచ్చె నాపులికిఁ గుత్తుకనాటినకొయ్య నొయ్యనన్. ౨౭౪

గీ. అట్లు పుచ్చిన ముద మంది సూచీముఖుఁ, బొగడి యేగి క్రూరమృగముమఱియుఁ
బసులఁ జంపితినఁగఁ బలలంబుతో దాడ, నాఁటిజాడ నెముక నాటినంత.[3]

ఉ. క్రమ్మఱ వచ్చి పుష్పు మని కైకొని వేఁడినఁ బుచ్చివైచి స
ఖ్యమ్మొనరించి నిచ్చలు సుఖస్థితి నుండఁగ నొక్కనాఁడు మాం
సమ్మొకయింత గానకయుఁ జయ్యన నాపులి వచ్చి వక్త్రము
న్నమ్మిక దోఁపఁగాఁ దెఱచిన న్విహగంబును జొచ్చె నాక్రియన్. ౨౭౬

క. చొచ్చినయంతన కాటునఁ, జచ్చె న్విహగంబు పులులసంగడ మిదిగో
నిచ్చకములాడె దీతని, నిచ్చుటకై యంత యేమి యే నజ్ఞుఁడనే. ౨౭౭

క. జాతివిభేదం బేటికిఁ, బాతకునకునైన నెడరుఁ బాపి[4] మహావి
ఖ్యాతిఁ గొననొప్పుఁ దిర్యగ్జాతికపోతంబు చెంచుఁ గాచుట వినవే. ౨౭౮

క. గోదానము ధనదానము, భూదానము నన్నదానమును బధికహితాం
భోదానము నుత్తమవి,ద్యాదానము గూడ నభయదానము సరియే. ౨౭౯

గీ. వెన్నుసొచ్చువానిఁ దన్ను నమ్మినవానిఁ, జంపిరేని శిశువు జంపుటంద్రు
పాతమెఱుఁగు జాంబవంతునివారము, బాస తప్పమిట్టియాస విడువు. ౨౮౦

చ. అనుచు నిరుత్తరంబుగ దయామతిఁ బల్కెడు నంత రాజనం
దనుఁడును లేచినన్ క్షణము దానికిఁ గూర్కెద నిద్రవోకుమీ
యని తొడమీఁద నూఁదికొని యామెలుఁగించుక కన్నుమూయఁగాఁ
గని పులి వల్కె వాని మెయిఁ గంపము పుట్టఁగ బీతు వెట్టుచున్. ౨౮౧

గీ. కోఱలు గల్గవాని గోళ్ళులు గలవానిఁ, గొమ్ములు గలవాని నమ్మవలదు
నమ్మరించెనేని బ్రతుకంగవచ్చునే, యెలుఁగు తోడి చెలిమియేల[5] నీకు. ౨౮౨

క. మొన్న నొకనిఁ దోలితి వాఁ, డిన్నగ మిట్లెక్కె వాని నిది కరుణాసం
పన్నునిక్రియ లోనిడుకొని, నిన్న విఱిచి పెట్టె నేఁడు నిజమఁటవోలెన్. ౨౮౩

---

1. నమ్మిచొచ్చివెతయార్చ. 2. ధాడబొమ్మిముక్కున గొనివచ్చె నాపులికిఁ గుత్తుకనాటిన కొఱ్ఱు.
3. పుచ్చినను ముదమందుచుఁ బులుఁగుఁజాలఁ, బొగడియును నేగి యాక్రూరమృగముమఱి
యుఁ, బసులఁజంపి తిను రాజావలముతోడఁ, నాఁటిదాడనె యెముకయు నాటె మగుడ.
4. ఘాతుకునకునైన నెడపుగల్గినఁ దనలో నాతుకనవచ్చు. 5. పొందులేల.

క. కూరిమి గల దని నమ్మకు, క్రూరమృగంబులకుఁ గరుణ గూడునె యిది నీ
చేరువ నుండుట నేఁటికి, నీకేతుల బుజ్జగించె నెల్లిటి కొఱకై. ౫౪

గీ. దానిఁ జెప్పనేల యేనిదె యొకయేఁడు, పట్టి నాఁటి నెలలు పట్టఁ గాక
మిమ్ముఁ జంపి తినుచు నమ్ము మీమోసనాఁకు, దీనిఁ ద్రోచి బ్రదుకు తెరువు గనుము.

చ. అనవుడు వాఁడు నిక్కముగ నాత్మఁ దలంచి యెలుఁగుఁ గూలఁద్రో
చిన నది జాఱుచుం దెలిసి చేతికి లోనగు కొమ్మవట్టి యొ
య్యనఁ బఱతెంచి బెగ్గిలునృపాత్మజుఁ గన్గొని యల్పబుద్ధి వే
మన ననుఁ నమ్మునంటి భయమందకుమీ యని పల్కుచుండఁగన్. ౫౬

క. కలకలఁ బలికెడుపక్షుల, కలకలములు సకలదిశలఁ గలయఁగఁ బొలయం
దళదళికులముగ దశశత,దళదళములు విరియఁ బ్రాక్కు తళతళఁ బొడిచెన్. ౫౭

గీ. తమముతోడఁ గూడఁ దరలి శార్దూలంబు, శైలగుహలకేగెఁ జాల డస్సి
తరణికిరణపంక్తి సరసఁ జెట్టుననుండి, యెలుఁగుఁగూడి బాలుఁ డిలకు డిగ్గె.

క. ఆయెలుఁగ తనిఁ బిలిచి య, న్యాయుని పరలోకపీడనం[1] బగు నరితం
బీయెడన పాయఁ జేసెద; రా యిటు వినుమిఁక "ససేమిరా" యను మెపుడున్.

క. ఈనాలు గక్షరంబుల, నీనేరమి నొరుఁడు చెప్పనేని వికారం
బూనక తొల్లిటిక్రియ స,న్మానము గైకొనుము మంచిమాటలతోడన్. ౬౦

క. అని వీడ్కొలిపినతఱి న, ట్లనెయాతఁడును 'ససేమిరా' యనుచు వనం
బున భూతావిష్టుని చాడ్పునఁ దిరుగఁగ వానిహయము పురిఁ జేరుటయున్.

సీ. అశ్వరత్నం బొంటి నరుదెంచె నిన్నాఁటి శకునము ల్పాపనిఁ జంపె నొక్కొ
యని తలంకుచు నందజనపాలుఁ డాజాడఁ బఱతెంచి యడవిలో బాలుఁ జూచి
యన్న యిదేమి రా వన్న "ససేమిరా" యనుడుఁ గలఁగి యెత్తి యడుగుటయును
నాలుగక్షరముల నోలిఁ బల్కెడువానిఁ దోడ్కొనిపోయి మందుల నొనర్చి
వీనిభూతశంక విడిపించువారికి, నర్ధరాజ్య మిత్తు ననుచుఁ జాటి
వేలుపులకుఁ బెట్టి వేఁడికొన్నను నాలు, గక్షరములు విడువఁ డయ్యెవాఁడు.

ఉ. నందనృపాలుఁ డిట్లను మనంబునఁ గుళ్లుచు నెల్ల వేల్పులున్
మందులు మాంత్రికులు న్మణులు మంత్రములున్ వృథయయ్యె శారదా
నందుఁడ యిప్పుడున్నఁ బ్రియనందనుఁ దెల్పఁగ నోపు నట్టి వ
ద్ధం దునిమించినాఁడ వలదా హితు లెవ్వరు నడ్డపెట్టఁగన్. ౬౩

1. యన్యాయపరతఁజేయుపీడన.

ఉ. నాపుడు మంత్రి చిత్తమున నవ్వుచు నావిధ మయ్యె నాఁడు, నేఁ
డీవిధ మయ్యెఁ, జేరుకొననేటికి నిందలపాల దృష్టమౌ
దైవము గల్గెనేని భువిఁ దత్ఫలముఁ ద్రొక్కఁడు గల్గనేరఁడే
కావున బహ్మరింపఁ బని గా దని యూఱడఁ బల్కె భూపతిన్. ౨౯౪

ఉ. ఆవిభు నూఱడించి నిలయంబున కేగి బిలంబువిప్రుతో
నీవిధ మెల్లఁ జెప్పిన మహీసురుఁడు న్నచివాగ్రణీ భవ
ద్భావముఁ జేరి నాఁటిగురుపుత్రిక యేడవయేఁటి పాప నీ
జీవము దిక్కు దీర్చు నని[1] చెప్పుము నీ వని పంచె నాతనిన్. ౨౯౫

వ. అటకుం జని. ౨౯౬

ఉ. ఆతఁడు విన్నవించినఁ బ్రియాన్వితుఁడై సుతుఁ దోడుకొంచు ధా
త్రీతలనాథుఁ డింటి కరుదెంచుచు నాధరణీసురుండు క
న్యాతిలకంబు నాజవనికాంతరసీకాకృతి నిల్పి పద్యవి
ద్యోతితరీతి దోఁప వినుచుండెఁ గుమారు'ససేమిరా'ధ్వనిన్. ౨౯౭

వ. ఇట్టి నాలుగక్షరంబుల నాలించి విని యందఱు నూరకుండుం డని కుమారు
నుద్దేశించి పద్య మి ట్లని చదివె. ౨౯౮

క. "స"జ్జనభావము గలుగు సు,హృజ్జనముల మోసపుచ్చు టిది నేరుపె నీ
యజ్జెడమీఁదఁగూర్చిన, యజ్ఞంతువుఁ జంపఁజూచు టదిపౌరుషమే. ౨౯౯

వ. [2]అని చదివిన బాలుఁడు దా విని ప్రథమాక్షరము విడిచి పెట్టి "సేమిరా"
"సేమిరా" యనుచున్నంత నందఱు నా నందనరేంద్రుతో నానందంబు నొంది
మేలు మే లనుచు నుండఁ దత్కాలకలంబు మాన్పి జవనికలో గురుండు. ౩౦౦

క. "సే"తువుఁ గని జలనిధిసం,జాతధనుష్కోటిఁ బడిన సద్ద్విజహాతికిం
బాతకము వాయు మిత్రవి,ఘాతికిఁ బాతకమె కాని గతి గలుగ దనా. ౩౦౧

వ. అని రెండవపద్యంబుఁ జదువఁ గుమారుండు రెండవయక్షరంబు విడిచి "మిరా
మిరా" యనుచుండ నిట నయ్యాచార్యుండును. ౩౦౨

క. "మి"త్రద్రోహికృతఘ్నుప,విత్రగురుద్రోహిచౌర్యవిద్యాపరులున్
మిత్రశశిసితి మేరగఁ, బుత్రులు గలిగియును నరకమునఁ బడుదు రనా. ౩౦౩

వ. అని తృతీయపద్యంబు పఠించినఁ దృతీయాక్షరంబు విడిచి "రా, రా" యను
నందనుం జూచి యమందానందుం డగు నందు నుద్దేశించి శారదానందుండు.

1. జీవము వేదదీర్చునని 2. ఈవచనము మొదలు కందపద్యముపలె నడచుచున్నది.

క. "రాజ!" భవదీయుఁడైన త,నూజునకు న్శుభము నోజ నూల్కొను విద్వ
ద్రాజికి ధనదానము ని,ర్వ్యాజమునం జేయు మిహపరంబులు గలుగున్. ౩౦౫

వ. అని యిట్లు చతుర్థపద్యంబుఁ జదివినఁ జతుర్థం బగు రకారంబుతో నవ్వికా
రంబునుం బాసి బాలుండు తండ్రికి మ్రొక్కి మిత్రద్రోహ లక్షితం బగు ఋక్ష
వ్యాఘ్రవృత్తాంతం బంతయుం జెప్పిన నచ్చెరువు మెచ్చునుం బిచ్చలింప నవనీ
పతి జవనికవంకఁ జూచి. ౩౦౬

గీ. పిన్నదాన విచట నున్నదానవు తల్లి, యింటి వాకిలియును నెఱుఁగ వీవు
కానలోనఁ బులియు మానిసియు నెలుంగుఁ, దొడరు చేత లెట్లు తోఁచె నీకు.

వ. అనుడు నతం డింకఁ దాఁపం బని లే దని తలంచి. ౩౦౮

క. భూనాయక ! భూసురకృప, నానాలుక నొప్పు వాణి నానాదృథవి
జ్ఞానమునఁ దెలియు నన్నియు[1], భానుమతీదేవిమచ్చభంగి న్మదిలోన్. ౩౦౯

మ. అనినన్ దిగ్గన లేచి చూచి తెరలో నాచార్యుఁగా నిశ్చయిం
చి నరేంద్రుం డతి హృష్టుఁ డౌచు సచివుం జేపట్టి నీయట్టి బం
ధునిధానం బిఁక నొందు గల్గునె గురుద్రోహంబుఁ దప్పించి యెం
దును బాపంబును బొందకుండ నను ధన్యుంజేసి తీనేర్పునన్. ౩౧౦

క. ప్రణయము దప్పక యాబ్రా, హ్మణహత్య దొలంగ రాజ్య మలరఁగ సుతుదు
ర్గుణములు విడిపించితి నీ, గుణములచే నన్ను జట్టిగొంటివి చుమ్మీ. ౩౧౧

వ. అని గ్రుచ్చి కౌఁగిలించుకొని తనపట్టిచెట్ట వట్టుకొని పుణ్యసులభానుమతియగు
భానుమతియుం దానును గురు డగ్గఱి. ౩౧౨

క. ఎల్లవిధంబులఁ జూచినఁ, దల్లియుఁ దండ్రియును నీవె దయసేయుము మా
కల్లలు లోఁగొని మము నీ,నల్లిలుగఁ జూడు మనుచు నరపతి మ్రొక్కెన్. ౩౧౩

శా. ఈచందంబున మ్రొక్కి యందలముఁ దా నెక్కించి భూమీవరుం
డాచార్యుం గొని వచ్చి గద్దియపయిన్ హర్షంబుతో నుంచి శి
ష్టాచారంబునఁ బూజచేసి తనరాజ్యశ్రీ సమర్పించి త
త్పాదాదత్తముగాఁగఁ గైకొని ప్రసాదం బంచు నేలె న్భువిన్. ౩౧౪

తు. అని మంత్రీంద్రుఁడు చెప్పిన న్విని కథాహ్లాదప్రసన్నాత్ముఁ డై
జననాథుండును మంత్రి లేనిపని మోసం బంచుఁ జేపట్టి యొ

1 జ్ఞానముఖంబున దెలయున్.

యయ్యెడ సత్త్వాఢ్యులచేతఁ బుష్పకనిభం బౌ దివ్యసింహాసనం
బనువొందం గొనిపోయి నిల్పె నిజహర్మ్యంబైన ధారాపురిన్. 306

ఉ. శంభుముఖాంబుజార్కు దృఢసారవరాహశరీరవశ్యవి
శ్వంభరు శాంభవీవరదు సంభృతరక్షణు సర్వలోకకు
క్షింభరు సిద్ధసాధ్యసుర కిన్నర పన్నగ గీతకీర్తివి
శ్వంభరు జంభవైరిసహసంభవు దృష్టవపుర్విజృంభణున్. 307

ఉ. శంకితకింకరవ్రజవశంకరుఁ బంకజనేత్రమిత్రు న
ఖ్రాంకమకాంతిసంకులకపర్దవిభూషితభవ్యదివ్యకూ
లంకషు నిష్ఠశంకితవిలాసకలాపధురీణు శౌర్యస
ర్వంకషవైభవాంకితవశంకరు శంకరు లోకశంకరున్. 308

మాలిని. పరమకరుణలీలా భక్తలోకానుకూలా
పరిచితసురరక్షా భగ్నదైతేయవక్షా
సరసిజహితనేత్రా సచ్చిదానందగాత్రా
హరిహరమయ రూపా యోగయోగస్వరూపా. 309

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలికభేకఫణీంద్ర వీరఘోట్టవిభాళాది బిరుదప్రకట చారిత్ర కళింగదేశ నిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాట ద్రవిళాంధ్రమహారాష్ట్ర భూపాలరూప నూపురసుందర చరణారవింద సనదప్రోలి పురవరాధీశ్వర వెలనాటిపృథ్వీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీకొఱవి వెన్నయామాత్యపౌత్ర హరితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసవరాజతనూజ గోపరాజ విరచితం బైన సింహాసనద్వాత్రింశిక యను కావ్యంబునందుఁ బార్వతీపరమేశ్వరానోన్యప్రశ్నోత్తరంబులును భర్తృహరి వైరాగ్యంబును విక్రమార్కుని రాజ్యసాయుజ్యంబులును, శాలివాహన విజయంబును భోజునికి సింహాసన ప్రాప్తియు మంత్రిగుణప్రశంసయు నందోపాఖ్యానంబును నన్నది కథావతారిక ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీరామాకుచశైలవిహారుని మునిహృదయగహ్వరాశ్రయుని మహో
దారుణనఖదారితరిపు, వారణనరసింహు నిగమవనసంచారిన్. ౧

క. మనమునఁ దలఁచుచు విద్వ, జ్జనదైవజ్ఞాది సర్వజనసమ్మత మా
దినమున భోజుఁడు సింహా, సన మెక్కం గడఁగె రాజ్యసంపద మెఱయన్. ౨

సీ. ధారాపురంబులోఁ దారాపథముఁ బోలు రత్నమండపములో యత్న మమర
నిర్మైనపసిఁడికంబమ్ముల మేడలో దివ్యసింహాసనస్థితి యొనర్చి
యవరోచనాజ్యదూర్వామ్రపల్లవపుష్పసిద్ధార్థదధిఫలక్షీరములును
నాదిగాఁ బెక్కు పుణ్యద్రవ్యములు గూర్చి పుణ్యాహమున భూమిపాలుపుదీర్చి[1]
దేవతరువుమాడ్కిఁ దెల్లనిగొడుగుతోఁ, గూడఁ బసిఁడికామకుంచె లచట
నిలిపి పొంతఁ గైదువులు సేర్చి యర్చన, లిచ్చె నుత్సవంబు పిచ్చలింప. 3

వ. తదనంతరంబ నానాపురాణేతిహాసశ్రవణంబులను బంచమహావాద్యప్రపంచంబులను సంగీతసాహిత్యసంగతనాట్య ప్రసంగంబులను బ్రతియామదీయధూపదీపాదినైవేద్యమహోపచారంబులను దత్పరివారదేవతలకు నృపబృంహణంబుగా సేమం బగునేమంబున నారాముండునుం బోలె నాయామినిం గడపి మఱునాఁడు కృతమంగళస్నానుం డై ప్రత్యూషనిత్యకృత్యంబులు నిర్వర్తించి యప్పుడు మకరతోరణంబులునుం దెలిముత్తియంబుల తోరణంబులునుం గలువడంబులు, బలికూటంబులు మేలుకట్లునుం జీరగుండ్లును మృగనాభిలేపనంబును, ముక్తాఫలరంగవల్లికలును వెల్లివిరియ నుల్లంబుల నుల్లసిల్లుపౌరులును నానాదిగంతాగత విద్వజ్జన జ్యోతిషిక శాకునిక స్వరవేదులును వందిమాగధబృందంబులును బసిండి పళ్లెరంబుల మాణిక్యదీపంబులతో నివాళింపు చున్న పుణ్యాంగనలును హిత రాజలోకబంధువర్గంబునుం దలకొన జయ జీవ వర్ధస్వ సుఖీభవాది శుభసూచకశబ్దంబులును బహువిధవాద్యరవంబులును, నొక్కటై దిక్కులుపిక్కటిల్ల మిక్కుటంబుగా సుముహూర్తంబున సర్వతోముఖంబగు మహాసింహాసనంబు డగ్గఱి ప్రదక్షిణంబుగాఁ దిరిగి చూచి తత్తద్వారంబుల కడల నున్న బొమ్మలతలకడల నున్నపిన్నగద్దియలలో నెందేని నడుగిడి పెద్ద

---

1 పులితోలుపైభూతి చెలువుదీర్చి.

గద్దియ యెక్కుట భావ్యం బని వారశూలరహితంబుగా నొక్క దిక్కున నిలిచి సకలజనకలకలంబు నుడిపి మౌహూర్తికసావధానశబ్దంబు లాలయ నిష్టదేవతలం దలంచి ప్రశస్తఖడ్గహస్తుం డై పూర్ణఘటికోచితనాదావసరంబు నెదురు చూచుచుండ. ౪

—: మొదటిబొమ్మకథ :—

క. మును గడియారంబునఁ గట్టినపెను జేగంటరవము తేయనునెడ గ్ర
క్కున భోజుం డడుగెత్తినఁ, గని నిలునిలు మనుచు బొమ్మ కలకలఁ బలికెన్. ౫

చ. పలికిన భోజుఁ డద్భుత మపారముగా మది నిండి పాఱఁగా
నిలిచి గతజ్ఞ తద్జ్ఞ ధరణీసుర మాగధవందిగాయకా
కలకల మెల్ల మాన్చి శుభకాలములో నిది యెక్కఁ బూనఁగా
వల దన నేల యిందుల నివారణకారణ మేమి నావుడున్. ౬

మ. తనవాక్యంబులు తత్సభాజనుల కుత్సాహంబు నాశ్చర్యముల్
పెనఁగొల్పంగఁ బసిండిబొమ్మ నగి గంభీరంబుగాఁ బల్కె నో
జననాథా విను చంద్రగుప్తనృపసంజాతుండు కంజాతమి
త్రనిభుం డుజ్జయినీపురిం బరఁగె నేతత్తత్ర సత్కీర్తితోన్. ౭

వ. ఆయనఘునత యెట్టి దంటేని- ౮

క. సిద్ధులకు నసాధ్యము లగు, సిద్ధులు నెనిమిదియుఁ దనకు సిద్ధంబులుగా
నిద్ధరణిఁ బౌరుషమునఁ బ్రసిద్ధుం డగు సాహసాంకుఁ జెప్పం దరమే. ౯

శా. సంభూతాన్యవిడంబడంబరమిథఃసంరంభగర్వోర్వశీ
రంభానాట్యవిజృంభమాణమతివిస్రంభాదిశుంభన్మనో
జంభారిప్రియసంభృతానకమహాసంభావనాసంభవా
స్తంభోదగ్రుఁడు విక్రమార్కుఁ డతఁ డేతన్మాత్రుఁడే చూడఁగన్. ౧౦

క. అతిశయవితరణగుణమున, నతనికి సరిరాక యెక్క నలవియె నీకుం
గ్రతువులు నూఱును జేయక, నితరుల కమరేంద్రపీఠ మెక్కం దరమే.[1] ౧౧

క. అనవుడు భోజుఁడు విస్మయ,మును సిగ్గు నహంకృతియును ముప్పిరిగొన ని
ట్లనియె నొకయర్థి వేఁడినఁ, దనియఁగ సహపాదలక్షధన మే నిత్తున్. ౧౨

క. నావితరణ మిది యల్పమె, నావుడు నది నవ్వి తనగుణం బన్యులకుం
దా వినిపించుట కొఱఁతగ,దా వివరము తప్పి తీవు ధరణీనాథా! ౧౩

---

1 మెక్కుటగలదే.

క. ఇది మొదలు కొఱఁత యయ్యెం, దుదిఁ బుణ్యము హానిఁబొందె దొడ్డతనంబుం
జెదరెం దనుఁ దాఁ బేర్కొను, టిది కష్టము తొంటినీతి యెఱుఁగవు చుమ్మీ. ౧౪

ఉ. ఆయువు మంత్ర మౌషధము నర్థము దానము మానభంగ మ
న్యాయము నర్థనాశము గృహవ్యసనంబును దాఁపురంబుగాఁ
జేయుట నీతియుక్త మటుసేయక తా నయి దానధర్మముల్
చేయుమనంచుఁ జెప్పినను నీయని నవ్వరె ధర్మ మెంచరే. ౧౫

క. ఈసమయమునకుఁ దగ నితి, హాసము గల దొకటి వినుము హరిదశ్వకులో
ల్లాసకరుఁ డయోధ్యాపుర,వాసి సుదర్శనుఁ డనంగ వసుమతి నేలెన్. ౧౬

చ. అతఁడు సపాదలక్షవసుధామరపంక్తికి భోజనంబు సు
వ్రతముగఁ బెట్టుచుం దివిజవర్గము మిక్కిలిఁ దుష్టిఁ బొందఁగాఁ
గ్రతువులు పెక్కుసేయుచు జగన్నుతుఁ డై సరయూతటంబునం
గతిపయవాసరంబు లధికం బగుసత్ర మొనర్చుచుండఁగన్. ౧౭

క. శారద వీణావాద్యవి,శారద తగురూప మైనచందము మెఱయన్
శారదనీరదనిభుఁ డగు, నారదముని చేరవచ్చె[1] నరపతిఁ జూడన్. ౧౮

క. వచ్చినమునిఁ గనుఁగొని యిటు, విచ్చేయుం డనుచు మ్రొక్కి విభుఁ డుచితార్ఘ్యం
బిచ్చి కృతాంజలి యై నే, సచ్చరితుఁడ నైతి మీప్రసాదము కలిమిన్. ౧౯

గీ. ఎచటినుండి యిటకు నేతెంచితిరి నన్ను, ధన్యుఁ జేయ నన్నఁ దపసి వలికెఁ
బరమధర్మశీల బ్రహ్మలోకమున నీ, దానధర్మవార్తఁ దడవ వింటి. ౨౦

చ. విని నినుఁ జూడ వచ్చితి భువిం గడుఁ బుణ్యుఁడ వంచు నన్న నో
మునివర శిష్యుఁగాఁ దలఁచి ముద్దునఁ బల్కెద వెంతవాఁడ నే
ననుచు వినీతుఁ డైనఁ గొనియాడి గుణాఢ్యుఁడ వీవు నీయశం
బనఘచరిత్ర బ్రహ్మభువనాంతము ముట్టిన దింత చాలదే. ౨౧

క. విశదమగు కీర్తివసనము, కృశరక్షక ! సప్తతంతుకృత మయ్యెఁ జతు
ర్దశభువనంబులఁ గప్పెను, వశమే నినుఁ బొగడ శేషవాణీశులకున్. ౨౨

వ. కావున నీ కసాధ్యంబు లే దె ట్లన్న. ౨౩

క. ధాత్రీశ పుణ్యనిర్మల,గాత్రులకును జగములో నగమ్యము గలదే
క్షత్రియపుత్త్రుఁడు విశ్వా,మిత్త్రుఁడు బ్రహ్మత్వపదవి మేరల మీఱెన్. ౨౪

క. స్వకులోచితధర్మముఁ ద,ప్పక మనువారలకు వలయుపని దుర్ఘటమే
ప్రకటంబుగ ఋషిపత్నులు, సికతాకలశముల జలము చేసుపుగొనరే. ౨౫

1. వచ్చె నపుడు నరపతిఁ జూడన్.

వ. దీనికి దృష్టాంతంబుగ నీవును దీనం గుండఁ జేసి నీరు నించిన నిలుచు నని యిసుక చేతి కిచ్చిన నృపాలుం డందుకొని. ౨౬

క. అటు చేసినఁ జిత్రము మి,క్కుటముగ నాదానధర్మగుణసిద్ధునిచే ఘటితరస మైనసికతా,ఘటి యొప్పెను రసము ఘుటికగట్టినభంగిన్.[1] ౨౭

క. కృతిఁ గుండలు నిలిచిన స,త్కృతిఁ గనుఁగొని నారదుండు దినమును నీ వీ గతిఁ బుణ్యకీర్తి వెలయిం,పు తపోనిష్ఠలను వెలసి పుణ్యవిచారా. ౨౮

వ. అని యుపదేశించి చనిన. ౨౯

గీ. ఇట సుదర్శనుండు నీమట్టికుండల, నిచ్చ వండిపెట్ట మెచ్చుగాదు మంటఁ జేసి మొదలి వంటనే కటిగొన్న, దానఁ దొలుత వండఁ దగుట యొట్లు.

మ. అని మృద్భాండము లెల్ల మాని సికతాయత్తంబు లౌ కుండలన్ ఘనుఁ డాపాయసశాకసూపముల పాకం బెప్పుడుం జేయుచుం దనియన్ బ్రాహ్మణభోజనంబు లిడుచుం దానొక్కనాఁ డప్పుడా ర్థనికాయంబులు వండుచోటఁ జని తత్సామగ్రి వీక్షింపఁగాన్. ౩౧

క. వెస లుడుకం గని నృపుఁ డు,బ్బసమున నే నిట్టిఘనత వడసితి ననఁగా నిసుమునఁ జేసినకుండలు, విసవిస్తై విరిసెఁ బుణ్యవిపరీతగతిన్. ౩౨

క. ఉలికి యతం డప్పుడు మదిఁ, గలఁగుచు నిటఁ గల్మషంబు గలసెనొ తగు వి ప్రులయెన్నిక గూడదొ పా,తలు మాత్రముఁ దప్పిరొక్కొ ధర గదలెనొకొ.

మ. అని యుత్సాహవిహీనుఁ డౌచు నతిచింతాక్రాంతుఁ డై యుండఁగాఁ దనయిచ్చ న్ముని తొంటిచాడ్పున వియద్భాగంబు శోభిల్ల వ చ్చినఁ బూజించి మునీంద్ర నామహిమకుం జేటయ్యెఁ బో నీవు చె ప్పినమర్యాదయు నెట్లు దప్పె ననినం బ్రశ్నీశు బోధించుచున్. ౩౪

క. మర్యాదఁ దప్పెఁ జిత్తవి,పర్యాసాహంకృతులను బార్థివ "గర్వా త్కార్యం వినశ్యతి" యనుచు, నార్యులు మునుచెప్పునీతి యదితప్పగునే. ౩౫

క. పర్వతపథమున రథమును, బర్వస్త్రీసంగమున బ్రాహ్మ్యవ్రతమున్ గర్వమున ధర్మకార్యము, నుర్విభాగమున నావయు న్నడవ దనా. ౩౬

1. ఉ. ఆగతిఁ గుండ నిల్చిన ధరాధిపుఁ గన్గొని నారదుండు నీ వీగతిఁ బుణ్యకీర్తి వెలయించుచు నిచ్చలుఁ దీర్పు సత్ర ము ద్వేగములేక చేయు మని తెల్పి వియద్గతి నేగె నంతలోఁ ద్యాగము భోగముం దగుసుదర్శనుఁ డచ్చటఁ దాను మెచ్చుచున్.

గీ. క్రొత్తకడవ దెచ్చుకొని వండి మతి దాని, మీఁద వండిపెట్ట మెచ్చు గాదు మంటఁ జేసి మొదల మంటనే కటిగొన్న, దానఁ దొలుతవండఁ దగుట యొట్లు.

క. ఇంతమహిమ వడసితి నని, సంతసమున నీవు రాజసము గైకొన్నన్
సంతతముం జేయు సుకృతం, బింతయు నిట్లింకె నింక నే మనవచ్చున్. ౩౮

ఉ. నావుడు భూవరుండు మునినాయక నే నపరాధి నైతి నేఁ
డావిధ మేక్రియం గలుగు నానతి యి మ్మని మ్రొక్కినంత నా
దేవమునీంద్రుఁ డి ట్లనియె ధీరుఁడ వై మది నుబ్బు లేక భూ
దేవసపాదలక్షఁ బరితృప్తి యొనర్పుము భుక్తిముక్తులన్. ౩౯

క. బహుదినములు జరపఁగఁ ద, న్మహిమయుఁ జేకూరు నింక మనమున గర్వా
గ్రహము వల దనుచు శుభ మొం, దుహితంబుగఁ జెప్పి నారదుఁడు సనినంతన్.

క. తాఁకిన మఱి వంగినక్రియ, నాఁకొని వడివందుకొన్న యనువున నృపుఁడుం
దేఁకువసెడి తొల్లిటివ్రత, మాకొలఁదినె నిత్యసత్ర[1] మచ్చట జరిపెన్. ౪౦

ఉ. కావున నేన దాత నని గర్వము గైకొని పల్కి నీ వస
ద్భావుఁడ వైతి దానమును బౌరుషముం బరు లెన్నకుండఁగాఁ
దా వినిపించెనేనియు నతండుఁ దృణంబుగ నెంచు నిట్టి యీ
త్యాగవర గంజిలో మెతుకు గల్గినఁ గ్రొవ్వట నీమహత్త్వముల్. ౪౧

గీ. అరయ ఘనుఁడు భోజుఁడును మనంబున స్రుక్కి, బమ్మరిల్లి పసిఁడిబొమ్మ! నాదు
దానమల్ప మన్న దానవు మీరాజు, దానమెంత చెప్పు దాన నిలుతు[2]. ౪౨

వ. అనిన సాలభంజిక యి ట్లనియె నతం డిట్టి మహావదాన్యుండు. ౪౩

క. పొడగన్నంతనె వేయును, నొడివినఁ బదివేలు నగిన నూత్వేలు మనం
బాడఁబడి మెచ్చినఁ గోటియు, నడిగెడువారలకు నిచ్చు హాటకమయముల్.

మ. అది యెట్లన్న నతండు కీర్తి దిశలన్ వ్యాపింప భూమండలం
బుదధు ల్మేరగ నేలుచుండి యొకనాఁ డుర్వీశులు న్మంత్రులున్
సుదతీరత్నములున్ రసజ్ఞులుఁ గవిస్తోమంబులుం గొల్వ న
త్యుదయశ్రీఁ గొలువిచ్చి యుండఁగఁ గవీంద్రుం డొక్కఁ డేతెంచుచున్. ౪౫

[3]సీ. దందశూకాధిపోద్దండభుజాదండభూరివిశ్వంభరాభారధుర్య
జంభారిపరికీర్తితాంభోజినీమిత్ర[4]సూనుసమాహితయదానరాయ

1 మాకొలఁదినె నిత్యసత్ర మచ్చట—చిన్నయసూరిగారి పాఠము. మాకలసత్రంబుభంగినచ్చట—ఇతరప్రతులలో—2 దాన మెంత నీవు దానిఁదెలుపు. చి. సూరిగారు. దానమెంత నేర్పు—3. ఈపద్యములోని ప్రాకృతభేదములు తెలియవచ్చుటలేదు. పద్యములోని తప్పొప్పులు తెలియలేదు. ఎవ్వరియొద్దనైనఁ బ్రతియున్నచో దిద్దిసవరించి మాకుఁబంపఁ బండితులం గోరెదము. 4. యంభోరుహిణీమిత్ర.

అక్షీణహృదయ దండ్రాక్షకేళః క్షేళిపతివఃకణీవళః ప్రకడక్ష
అంకక్షరిక్షమహాలదసాందన లవలవప్పహిత తులఃకధీర
ధీరసంపదస్తు దేవబంధకహిమ[1], దఃకస్రాక్షు మోరిదర్శనిచయ
ప్రయనుచు నాల్గుభాషలను రాజు దీవించి, నయనసంజ్ఞ నాసనమున నుండి. ౪౬
రాజేంద్ర యాఅక్షరముల పేరిటివాఁడ నాద్యక్షరము మాన నశ్వవేది
రెండక్షరములఁ బరిత్యజించిన నాట్యకర్త మఁగాఁ దుడిపిన గతవిదుండ
నాలుగు నుడిగింపఁ జాలనేర్పరి నైదు విడిచిన బుధుఁడ నీవిధము గాక
సర్వాక్షరంబులుఁ జదివిచూచిన బుద్ధిబలముగాఁగల యట్టి ప్రౌఢుఁ డనఁగ
నేతిబీఱకాయనీతి గాకుండంగ, నిన్నివిద్యలందు నెన్నఁబడ్డ
సార్థనాముఁ డైనయర్థిగా నెఱుఁగుము, విబుధపంకజార్క విక్రమార్క. ౪౭

గీ. అనినఁ గ్రమ్మఱఁ జదివించి యల్లనవ్వి, ధరణిలోనీవు "చతురంగతద్జ్ఞ" సంజ్ఞఁ
బరఁగినాఁడవయనుఁడు భూపాలుఁ బొగడి, యెలమిఁ జతురంగతద్జ్ఞకవీశ్వరుండు.

క. ఇది తగుఁ దగ దనక కళా,విదులకు నీసమ్ముఖమున విద్యలయెఱుకం
బొదపెట్టుట హనుమంతుని, యెదుర వెసం గుప్పిగంతు లెగయుటచుమ్మీ.[2]

ఉ. అంబుజమిత్రతేజ భవదగ్రకరప్రసృతంబులైన దా
నాంబువులందుఁ బుట్టె భువనాంతము నిండుచుఁ గీర్తిపుండరీ
కంబు ప్రతాపసూర్యుఁడు వికాస మొసర్పఁగ నాకసంబు భృం
గంబుగ లోనఁ బూని యధికం బగువాసన నొప్పు నెప్పుడున్. ౫౦

క. అని చెప్పినపద్యములోఁ, దనకీర్తివ్యాప్తియుం[3] బ్రతాపస్ఫురణం
బును గని భాండాగారికుఁ, గనుసన్నం బిలిచి మెచ్చుగా నాతనికిన్. ౫౧

క. ధనమిప్పించె విలోకన,మునకుం బలుకునకు హసితమునకుఁ గవికి వే
యును బదివేలును లక్షం,బును గోటియుఁ బసిఁడిటంకములు చొప్పలుగాన్.

క. ఘనుఁడు కవి పీడుకొని యొ,య్యనభాండాగారిఁ బిలిచి యర్థి ననుం జూ
చినఁ బలికించిన నవ్వం,చిన మెచ్చించినను నిట్ల చెప్పక యిమ్మా.[4] ౫౩

చ. అని సెలవిచ్చినన్ ధనగృహస్థితుఁ డా తనలెంక యిట్టిచొ
ప్పున నొసఁగంగ యాచకులు భూజనకల్పమహీజ మంచు నిం
పునఁ బొగడంగ దానగుణభూషణుఁ డంచు నవంతినాయకుం
డనుదినమున్ యశంబు దిశలం దలర స్మహి యేలె నెంతయున్. ౫౪

1. దేవబంధకహాోదు 2. గుప్పిగంతులెయుటచుమ్మీ. 3. దనకీర్తియుబాహ్యప్తియు. 4. చినఁ బలికించిన మెచ్చిం చిన నిట్లని నీవు నాకుఁ జెప్పకయిమ్మా.

క. అదికారణముగ నతనికి, సదృశం బగుగుణము నీకుఁ జాలదు భువిలోఁ
బొదలనిపెద్దఱికంబులు, పొదపెట్టక[1] మగిడి పొమ్ము భోజనృపాలా. ౫౫

వ. అనుడు ననంతరంబ. ౫౬

శా. లగ్నం బీక్రియ విఘ్న మొందిన నిరాలాపంబుగా విస్మయో
ద్విగ్నస్వాంతనృపాలపౌరహితవందివ్రాత మీక్షింపఁగా
భగ్నోత్సాహమనోరథుం డగుచు భూపాలుండు లజ్జాభరా
భుగ్నాస్యాంబుజుఁ డౌచు నింటి కరిగెం బుణ్యాం బగణ్యాంబుగన్. ౫౭

వ. అంతఁ గొంతకాలంబున. ౫౮

— రెండవబొమ్మకథ —

క. మొలఁ బులితోలును మేనం, బలుచని వెలిపూఁత యఱుతఁ బాములపేరుం
దల మిన్నేఱుఁ జడలను, జలివెలుఁగుం గలుగు మేటిజంగముఁ గొలుతున్.

సీ. అనుచుఁ గడంకతో నాభోజతిలకుండు దివ్యాసనం బెక్కఁ దివిరి మఱియు
ఫలకుసుమాదిశుభద్రవ్యములు గూర్చి సర్వపూజలుఁ దొంటిజాడఁ జేసి
కవిరాజభూసుర గాయకపాఠక నర్తకులును దనకీర్తి పొగడఁ
బసిఁడిగిన్నియలు చేపట్టి పుణ్యస్త్రీలు శిరమున మౌక్తికశేష లిడఁగ
ఖడ్గహస్తుఁ డగుచుఁ గదలి నృపాసనప్రాంతభూమి చేర గ్రహబలంబు
గలుగువేళఁ బూర్ణఘటికాంతనాదంబు, చెవుల సోఁకినంత శీఘ్రగతిని. ౬౦

క. శింజాయితమంజీర, వ్యంజితనీలాంశుభృంగ మగు పదకంజం
బంజక యిడఁగా వేళా,భంజని[2] యై యచట సాలభంజిక పలికెన్. ౬౧

క. ఓహో భూవర వలవని, హాహూలివి[3] యేల విక్రమార్కునిసరిగా
సాహసమును గంభీరో,త్సాహంబును లేక యెక్కఁ దరమే నీకున్. ౬౨

గీ. అనుడు నిలిచి భోజుఁ డాత్మగుణంబులు, చెప్పఁ జూచి మొదలితప్పుఁ దలఁచి
మాని నాఁటిబొమ్మపూనిక నీవును, దప్పకుండఁ జెప్పు తద్గుణములు. ౬౩

క. అనవుడు నది యిట్లను నీ,గొనములు గలనృపులఁ బేరుకొని చెప్పం జూ
చిన జగమున నుజ్జయినీ, మనుజేంద్రుఁడుగాక యితరమనుజుఁడు గలఁడే.

క. శుభలక్షణుఁడు వదాన్యుం, డభయుం డీఁకఁ గలుగనేర్చునయ్య "నభూతో
నభవిష్యతి" యనుపలు కా,ప్రభునకు సరిచెప్పుచోటఁ బలుకఁగవచ్చున్.

శా. ధారానాథ యనాథసస్యములకున్ ధారాజధారాధరా
కారుం డై కరుణామృతంబు గురియంగాఁ బ్రాజ్యసామ్రాజ్యల

1. పొదపెట్టక-శర. 2. భంజిక-చిన్నయసూరి. 3. వలదుసుమాహూలివి. యోహూలివి-చిన్నయసూరి.

త్మీరూఢిం జగ మెల్ల నుల్లసిలఁగా శ్రీవిక్రమార్కాఖ్యుఁ డు
ర్వీరామారమణుండు కీర్తిఁ బరఁగెన్ వీరుం డుదారుం డనన్. ౬౬

మత్తకోకిల. అమ్మహీశుఁడు నాఁడునాఁటికి నాత్మభూముల నన్యదే
శమ్ములందుల వార్తలం బరిచారకు ల్వినిపింపఁగా
నిమ్ముతోడ నవంతిపట్టణ మేలుచుండఁగ దూరదే
శమ్ము వార్త లెఱుంగఁబోయినచారు లిద్దఱు వచ్చినన్. ౬౭

ఉ. అచ్చటివార్త లెల్లఁ దెలియ న్విని వారల నాదరించి మీ
రిచ్చటి కేగుదెంచు నెడ నీపడుమన్ గిరులందుఁ గానలం
దచ్చెరు వేమి గంటి రని యానతి యిచ్చిన నందులోన న
య్యిచ్చ మెఱింగి యొక్కఁడు నరేంద్రున కి ట్లనియె న్వినీతుఁడై. ౬౮

సీ. చిత్రకూటాద్రిపైఁ జిత్రంబు గనుఁగొంటి నచటి బిల్వద్రుమప్రచుర మైన
పుణ్యతపోవనంబున రత్నకాంచనమయ మైన దేవతాలయము గలదు
లోకైకవంద్య మందాకినీజలధార తోరమై ముందటఁ దొరఁగుచుండు
నానీరు శుద్ధమై నమృతంబునను బోలుఁ బాపిపైఁ గాటుకభంగిఁ దోఁచు[1]
దానిపొంత నొకఁడు మౌనియై జపముతోఁ, బాయకుండ వేల్మి సేయుచుండు
నతని కెన్ని యేఁడు లరిగెనో యెలికిన, హేమధూళి హిమనగోన్నతంబు.

మ. అనిచోద్యంబుగఁ జెప్పిన న్విని తదీయాలోకనోత్సాహియై
మనుజేంద్రుండును దిగ్గనం గదలి రమ్యా చూత మామాని పా[2]
వనతీర్థం బని వానిఁ దోడుకొని భాస్వత్ఖడ్గసాహాయ్యుఁ డై
చనియెం గ్రూరమృగప్రచారతరువిస్తారంబులం దూఱుచున్. ౭౦

వ. ఇట్టి దుర్గమమార్గంబునం జనుదెంచుచు నొక్కయెడ. ౭౧

ఉ. భూరమణుండు గాంచె నతిభూరిపయోధరఝాట మాత్మవి
స్తారపునఃప్రరూఢపటుశాఖమహావటజూట మంచితో
ర్వీరుహసంభృతైకమునివీరకృతోటజవాటము న్ననా
సీరమణిప్రభాపటలచిత్రితకూటముఁ[3] జిత్రకూటమున్. ౭౨

సీ. అందులతీఁగె లింద్రాంగణాగములతోఁ జెలిమి సేయుచు మిన్ను గలయఁ బ్రాఁకు
నందుల మ్రాఁకులు నందనవనకల్పతరువులతోఁ గూడి పెరుఁగుచుండు

---

1. శుద్ధున కమృతమై పాలుపారుఁ బాపికిఁగాటుకభంగిఁదోఁచు–అనీరు పుణ్యుల కమృతంబువలెనుం డు–చిన్నయసూరి. 2. చూత మాదివ్యపావన 3. చిత్రవనాటవము.

నందుల క్రొవ్విరు లన్నదమ్ములమాడ్కిఁ జుక్కలవాసన కిక్కసేయు
నందుల సెలయేఱు లాకాశగంగతో నటనలు సలుపుచు నాడుచుండు
నందుల మెలఁగు కరు లైరావతముఁదామఁ, గదుపుగట్టిమేసి మదము గురియు
నందుఁ గలుగు మౌను లాసప్తమునులతో, నిత్యసత్యగోష్ఠి నిలుతు రచట.

ఉ. అందుల నొక్కచో జలకమాడుచునుండఁగఁ దొల్లి మేదినీ
నందనవక్త్రవేణినయనస్తనకాంతులు జాతిరూపులై
యిం దుదయించె నాఁగ నుతికెక్కుచుఁ జెక్కుదినంబు లంబుజేం[1]
దిందిరమీనచక్రములు దేలుచునుండు సరోవరంబులన్. ౨౪

క. వివిధద్వాదశరాసులు, దవిలి తిరిగి పాళ్లసంపదలు చేకుఱమి
న్నవరత్నరాసులకునై, నవగ్రహంబులుం దదంగణంబులఁ బొలయున్. ౨౫

క. వింతలుగా నగిరిపాడ, వింతం తని చెప్ప నలవి యే వెన్నెలఁ ద
త్ప్రాంతంబునఁ గరఁగినశశి,కాంతంబులు చంద్రుకందు గడుగుచునుండున్.

సీ. శిరమున విమలపుష్కరవతి యగుమాల్యవతి రత్నమాలికావతి యనంగ
మృగపాదఘట్టన మృదులమాజేగుఱుధూళి శేఖరితసిందూర మనఁగఁ
బ్రబలసమీరణోత్పతితంబు లైన పుష్పంబులు కరశీకరంబు లనఁగ
సర్వతోముఖసముచ్చాలనవారి[2]నిర్ఝరములు మదజలస్రావ మనఁగఁ
దన్నుఁ జేరినమేఘముల్ మన్ననంగ[3], సాలతరువులు బర్హద్వజము లనంగ
నేచిసీరాజ్యపట్టగజేంద్రులీల[4], నిలిచిపొలుచునయ్యచలంబునృపతిమ్రొక్కె.[5]

శా. లంకేశారిపదాంకితంబులు ఝురాలంకారకూలంకషల్
పంకేజాకరసంకులాంతరములం బ్రవ్యక్త దివ్యాంగనా
సంకేతంబులు మీనకేతనధనుష్టంకారశంకావహా
ఝుంకారాళికులంబులుం గల మహాశైలస్థలుల్ చూచుచున్. ౨౮

క. ధారాధరమార్గాగత,ధారాళం బగుచు ధరణిధరమధ్యకృతా
ధారం బై ధరఁ బరఁగిన, ధారాతీర్థంబు గనియె ధారాధీశా. ౨౯

వ. కనిన నితని మనఃప్రసాదంబు దట్టం బై నిలిచె. ౩౦

క. దుర్మార్గునకైన మహా,ధర్మస్థలి నాత్మశుద్ధి దలకొను ననఁగా
ధర్మంబుల కాకరమా, నిర్మలునకుఁ జిత్తశుద్ధి నిలుచుట యరుదే. ౩౧

---

1. నుతికెక్కుదినంబులయందు నంబుజేం 2. చ్చాలనలోలి 3. పన్ననంగ. 4. ఉజ్జయినిరాజు పట్టగజేంద్రలీల-ఈపాఠము యతిచెడినది. 5. ఇక్కడ వ. "అచటఁ దెరువుఁజూపుచు మావంతు క్రియాహారుండు చూపమున్నుగానతండు చని చని" అని యొకదానిలోఁగలదు.

భుజంగప్రయాతము. అతం డంత సుస్నాతుఁ డై రత్నహేమాం
చితం బై సువర్ణాద్రి చెల్వొంది దేవా
న్వితం బైన హర్మ్యంబు వే సొచ్చి యాదే
వతం గాంచి పూజించి వచ్చె న్నతుం డై. ౮౨

గీ. అచటిహోమశాల కరిగి హానంబునఁ, దపము కలిమిదోఁప జపముతోడ[1]
మధురయుతములైన మారేడుఁబండుల, వేల్మి సేయుచున్న విప్రుఁ జూచి.

గీ. అన్నపుష్పఫలజలాక్షతాదులు చేత,నున్నవాఁడును[2] జపహోమములను
జేయువాఁడుఁ బ్రణతిసేయఁదగరుగాన,[3] మనుజవిభుఁడు మ్రొక్కమానిపలికె.

క. ఓవిప్రోత్తమ సవనం,[4]బీవెరవున జరుగ నెన్ని యేఁడులు చనియె
న్నావుడు నుబ్బస పుచ్చుచు, నావిధిచేతలకు నేమి యనఁగల దధిపా. ౮౩

ఉ. ఇచ్చట నేండ్లు నూఱు సనియెన్ జగదంబిక నాయవస్థకు
న్మెచ్చదు కూడు మాని రవి మీఁదఁ దపింపఁగ వేల్మి సేసి ము
చ్చిచ్చున వెచ్చుచుండి తెగఁ జిక్కితి నన్నఁ; గృపానువృత్తిఁ దా
నచ్చటివాని లేపి విహితాసనుఁడై నృపుఁ డాత్మనిష్ఠతోన్. ౮౪

క. వ్యాలోలకరాళకజి,హ్వాలం బగు సప్తజిహ్వవదనంబున భూ
పాలుఁడు మధుమిశ్రిత మగు, మాలూరఫలంబు వేల్చె మంత్రముకొలఁదిన్.

వ. అట్లు హోమంబు గావించిన నయ్యుమ నెమ్మనంబున నమ్మిక పొడమి పొడ
సూపకున్నం గడచూపునం గెంపుగదుర మదిం బదరి దొరకొన్నకర్జం బుజ్జ
గించుట యిజ్జగంబున నొజ్జల లజ్జ లుడుపు రజ్జులనుచు నుజ్జయినిఱేఁడు మారే
డుఁబండు మాని తన మెడం జూచి. ౮౮

గీ. పలుకుఁదేనియ గలతలపండువేల్వఁ, దలఁచి తలచిక్కు చక్కమీఁదటికిఁ[5] జెరివి
యెడమకేలఁదెమల్చుచునడిద మెత్తి, మెఱుఁగుమిడుఁగుఱులెగయగామెడకుఁబూనె.

వ. ఇట్లు పూని యుంకించిన. ౯౦

క. ఓహో నృప నీధర్మో,త్సాహములకు మెచ్చితిని నిజం బిది యిఁక నీ
సాహసము విడువు మని త,ద్బాహాఖడ్గంబు వట్టెఁ బరమేశ్వరియున్. ౯౧

క. పట్టి నిలుచుండి నృప నీ, కిట్టిహితం బైన వేఁడు మిచ్చెద నని చే
పట్టిన మ్రొక్కి మహీవరుఁ, డిట్టనియెం దల్లి మెచ్చి తెట్టులు నన్నున్. ౯౨

---

1. ఘనతపోవిభూతికలిమి మెఱసి 2. నున్నతనికిని 3. జేయునతనికి నతి చేయఁదగదుగాన
4. హవనఁబీవెరవున.....నావుడునుబుస్సగొట్టుచు-చిన్నయసూరి, 5. చెక్కుమీఁదటికి,

మ. ఇతఁడు స్నానము సంధ్యయున్ జపము ని త్రికాలముం జేయఁగా
శతవర్షంబులు పోయె నీద్విజుని మెచ్చం జెల్లదో మెచ్చ సం
గతి గాదో గుణ మానతి మ్మనిన నోక్ష్మాపాల యీదుస్తర
వ్రతము ల్లలియుఁ జంచలంబు మతి భావం బల్ప మెప్పట్టునన్. ౯౩

గీ. మేరుశైలక్షీర మేరులంఘితమున, నాఁగు నీవ్రతంబు నగణితంబు[1]
చంచలాత్మకృతము సంకల్పరహితంబు, నైన జపము లెల్ల హానిఁ బొందు. ౯౪

క. దేవర భువిఁ గాష్ఠంబున, గ్రావంబునఁ గాంచనమునఁ గలుగఁడు శుచియై
భావమునఁ గలుగ నేర్చును, భావజ్ఞా భావశుద్ధి పరమార్థ మనన్.[2] ౯౫

క. డెందంబున సందేహము, నొందక ప్రహ్లాదుతండ్రి నొడఁబఱిచెడుచో
నిందుఁ గలఁ డనినఁ గంబము,నం దుదయింపండె విష్ణుఁ డసురులు బెదరన్.

క. దేవద్విజమంత్రౌషధ, దైవజ్ఞాచార్యతీర్థములయెడన్
భావన యేవిధమున నౌ, నా వెరవున నచటి సిద్ధి యగునిద్ధగతిన్.[3] ౯౭

గీ. భావ మస్థిరంబు గావున నీనిత్య, తంబులెల్ల నిష్ఫలంబు లయ్యె
నీవు నిష్ఠ నిట్లు గావించితివి గాన, గడియలోన మెచ్చు గలిగె నీకు. ౯౮

క. ధన్యుఁడ వనవుడు విని స, త్యన్యాయదానమును దేవతావరమును రా
జన్యవరాజ్ఞయుఁ దిరుగుట, యన్యాయము గానఁ దిరుగ కంబిక వినుమా. ౯౯

ఉ. ఇష్టములెల్ల నాకుఁ దగ నిచ్చెద నంటివి సర్వముఁ వ్రత
భ్రష్టుఁడు నాక వీనికిఁ గృపామతి నిమ్మని మ్రొక్కినంత సం
తుష్టి వహించి దేవత చతుశ్శతవత్సరభోగ్యమైన యు
త్కృష్టమహీపతిత్వమును దివ్యపదంబును నిచ్చె వానికిన్. ౧౦౦

క. వానికి ని ట్లిచ్చి ధరి,త్రీనాయకుఁ బరిణమించి దేవియు నంత
ర్ధానమ్మునొందె విప్రుఁడు, నానృపు వెఱఁగంది పొగడి యరిగె నిజేచ్ఛన్.

శా. తత్సేవాఫలదర్శనంబున మహత్ప్రస్థాన విశ్రాంతిగా[4]
నుత్సాహంబును సాహసంబును బ్రతాపోదారభావంబు స[5]
త్త్యుత్సేకంబును భూషణాకృతులతో నొప్పారఁగా భూపతీ
వాత్సల్యంబున వచ్చె విక్రమయశోవర్ధిష్ణుఁ డుజ్జేనికిన్. ౧౦౨

వ. కావున నీ కిట్టి గుణంబులు సమకూరకునికి నెక్కంజనదు పొమ్మనిన విని భోజుం

1. మేరుస మానమౌ, ఘనతపంబులౌనగణితమైన, 2. పరతత్త్వ మనన్. 3. నీదుక్రియన్.
4. దదధ్వవిశ్రాంతిగాఁ జిత్తమునందుత్సా. 5. గర్వోత్సేకంబున

డును మనంబున నతనిం గొనియాడుచు నుద్విగ్నితలగ్నుండై[1] సిగ్గుపడుచుఁ
బూర్వద్వారగమనంబు మాని యపరద్వారగమనోత్సుకుం డగుచు నాఁటి
కద్దివ్యాసనం బెక్కరాకుండుట తెల్లంబుగా మొగంబు తెల్లంబడఁ దిరిగి చని మఱి
యొక్కనాఁడు. ౧౦౩

—♦ మూఁడవబొమ్మకథ ♦—

క. ఉల్లోలదుగ్ధసాగర, కల్లోలకరాగ్రమందకంపితఫణభృ
ద్వల్లభమణిమయడోలా, వేల్లనసుఖలోలుఁ డైన వేల్పుం దలఁతున్. ౧౦౪

క. అని నియమంబున హితశా, కునికస్వరశాస్త్రవేదకోవిదయుతుఁ డై
యను వగుదినమున సింహా, సన మెక్కఁదలంచి భోజజనపతి చేరెన్. ౧౦౫

క. చేరిన నచ్చటిపుత్రిక, యారాజుం బలికె వాసవాసన మెక్కం
గోరుట జగ మెఱుఁగ మహా, దారిద్ర్యుఁడు క్రతువు సేయఁ దలఁచుటచుమ్మీ.

ఉ. ఆర్యులఁ గూర్చి నేఁడు శుభమైన ముహూర్తము చూచి వట్టిగాం
భీర్యము దోఁపఁగాఁ దగని పెద్దఱికం బిది యేల సన్నపుం
గార్యమె విక్రమార్కనృపుగద్దియ యెక్కుట వానిఁబోల నౌ
దార్యము నీకుఁ గల్గినఁ బదం బిడు మోజగ భోజభూవరా. ౧౦౭

వ. అనుడు విస్మయమానమానసుం డై మానవేంద్రుం డాసింహాసనయానంబు
మాని యనుమానించి యీనరపతివితరణంబు లే తెఱం గెఱింగింపు మనిన నది
యిట్లనియె. ౧౦౮

సీ. బలమున నిజమునఁ బ్రాణరక్షణమున భీము భీమాగ్రజు భీమగురునిఁ
జెలువున సంకల్పసిద్ధిఁ దేజంబునఁ బద్మారిఁ బద్మజుఁ బద్మమిత్రు
శివభక్తిఁ గీర్తి విశిష్టదానంబున బాణు బాణారాతి బాణజనకు
నైశ్వర్యమున రతి నఖిలోత్సవస్ఫూర్తి[2] గామసంహరుఁ గాముఁ గామసఖుని
నష్టభోగముల రణాటోపమున బుద్ధి, నింద్రు నింద్రతనయు నింద్రమంత్రిఁ
గ్రేణిసేయు ననుచు జాణలు వొగడంగ, నవని యేలె విక్రమార్కవిభుఁడు. ౧౦౯

క. సాహసము జయము బల ము, త్సాహంబుఁ బరాక్రమంబు ధైర్యముఁ గలని
ర్మోహకుని దొరయునెడ సం, దేహించుచునుండు నాదిదేవుం డైనన్. ౧౧౦

క. నరుఁడు మగతనము నేర్పునఁ, బరఁగించెడుచోటఁ దోడుపడుదురు సురలున్
ధర గాళికునకుఁ దోడ్పడ, గరుడఁడు జక్రంబు హరియుఁ గలిగినభంగిన్. ౧౧౧

---

1. విఘ్నితాలంఘితకాలజ్ఞుండై 2. నఖిలలోకస్ఫూర్తి.

క. అనవుడు భోజుఁడు గౌళికుఁ, డనువానికి నెచట విష్ణుఁ డాయుధమును వా
హనమును దోడ్పడియెను నే,వినవలతుం జెప్పు మనిన వెస నిట్లనియెన్. ౧౧౨
గీ. తుంగసౌధశృంగసంగతాంబర మగుచుఁ, బూర్వభూమి నొక్కపురవరంబు
భజనకెక్కియున్న నిజమైనపేరిట,వెలసెఁ భువిఁ బ్రతాపవిషయ మనఁగ. ౧౧౩
వ. అట్టిపురంబున. ౧౧౪
క. సేనానికి నెన యనఁ బర,సేనాభంజకుఁడు గలిగె క్షితిపతి విష్వ
క్సేనారాధకుఁడు బృహ,త్సేనాఖ్యుఁడు బల్మి భీమసేనుఁడు వోలెన్. ౧౧౫
వ. ఆనరేంద్రునకు నానందిని యనుసుందరియందు నయనానందంబుగా నొక్కనం
దన యుదయించె. ౧౧౬
క. ఆరాజతనూభవ క,న్యారత్నము మదని మోహనాస్త్రముక్రియ నా
కారంబున నొప్పుచు ధర,లో రూఢికినెక్కు నది సులోచన యనఁగన్. ౧౧౭
క. భూవలయంబున నుపమా,జీవన మగు వస్తు వేర్చి చెప్పెద మనఁగా
నావెలఁది యవయవములకు, నేవియు సరిగాక యునికి నేమనవచ్చున్. ౧౧౮
సీ. మృదుపల్లవంబులు ముకురకయుండినఁ బదసరోజములసంపదలఁ బోలుఁ
గరికరంబులమేనఁ గర్కశభావంబు లేకయుండిన నూరులీలఁ బోలుఁ
జక్రవాకంబులు నడిసన్నరేయెల్లఁ బాయకుండినఁ జనుదోయిఁ బోలుఁ
జుక్కలఱేఁడు దా స్రుక్కక పొంగక కందకుండిన ముఖకళలఁ బోలుఁ
జంచరీకచయము సంచలింపక కూడి, నిలిచెనేని కురుల చెలువుదాల్చుఁ
బువ్వుఁదీఁగె మొదలిమవ్వంబు దప్పక,ననిచెనేని మేనియనువుఁబడయు. ౧౧౯
మ. తనలావణ్య మగణ్యదర్పమయమై తారుణ్యపూర్ణంబుగా
ననవద్యద్యుతితోడ నానృపతికన్యారత్న మేరాజనం
దనుల న్మెచ్చక మీఁది మేడకడ గంధర్వాంగనావిభ్రమం
బున నుండెన్ మృదువస్త్రగంధసుమనోభూషాదిభోగంబులన్. ౧౨౦
సీ. తరుణి యాక్రియ మేడఁ దరలకుండుటయును దెలిసి గౌళికుఁ డనుధీరవిటుఁడు
చాయలయుక్కునఁ జక్రంబు గావించి కాష్ఠయంత్రంబున గరుడుఁ జేసి
తావిష్ణుఁడై మన్మథప్రథనమునకు మెఱపుగాఁ గస్తూరి మిగుల నలఁది
పసపువన్నియ పట్టువసనంబు గావించి తిరునామ మొప్పఁగాఁ దీర్చి కడఁక
నెక్కి కీలున వాహన మెగయఁజేసి, పవనపథమునఁ జనుదెంచి బాలమ్రోల
నిలిచి నేనిదె కృష్ణుఁడ నిన్నుఁ గూర్చి, వచ్చితిని నన్ను వరియింపు లచ్చికరణి.

చ. అనవుడు బాల విస్మయము హర్షము లజ్జయు నగ్గలింప నా
తని నట నుంచి యేగి తనతండ్రికి నట్టితెఱం గెఱుంగఁ జె
ప్పిన నతఁడు ప్రియంబున నభీష్టము నేఁ డొనఁగూడఁబోలు నీ
కని చనుదెంచి యచ్చట గవాక్షముఖంబునఁ జూచి యుబ్బుచున్. ౧౨౨

క. చల్లనికొండకు గిరిజా,వల్లభుఁ డల్లుఁ డగునట్టిన సువునఁ దల్లీ
నల్లనిదేవర నీచే, నల్లుఁ డనఁగఁ గలిగె నేఁ గృతార్థుఁడనైతిన్. ౧౨౩

క. అమ్మా తడయక కైకొను, పొమ్మా యని యనుప నేగి పొలఁతుక యచటన్
నెమ్మి దళుకొత్తఁగాఁ దన, నెమ్మన మలరంగ నాతని న్వరియించెన్. ౧౨౪

ఉ. గాళికుఁ డయ్యెడ న్మది వికాసము హాసముఁ గూడియాడఁగా
బాలిక నంతనంత మృదుభాషణభూషణ తోషణంబులం
గేలికిఁ జేర్చి లజ్జ కడకీ లెడలించుచు బుజ్జగించి పాం
చాలుని పోలిక న్సురతసౌఖ్యము తీపులు చూపె నేర్పునన్. ౧౨౫

ఉ. అజ్జలజాక్షియున్ హృదయమందునఁబుట్టినవానిపోరుచే
బుజ్జవ మియ్యకోలు గొనుపొందునఁ గూడిన నింపుగైకొనున్
సజ్జకుఁ దాన చేసు రతిచేష్ట లెఱుంగఁగడంగు చెయ్వులన్
లజ్జయొకింత చేడ్పడఁ జెలంగుఁ బెనంగు ననంగకేలినై. ౧౨౬

క. ఇటు నానాఁటికి నొయ్యనఁ, గుటిలాలక యులుకు దీర్చుకొనుచుం దనకౌఁ
గిట నాదటఁ జెలఁగఁగ న, వ్విటుఁడు న్సురతుల గారవించుచుఁ దివుటన్.

సీ. అంగుష్ఠ మడుగు గుల్ఫాంతంబుఁ జిఱుదొడ జఘనంబు నాభి వక్షంబుఁ గుచము
భుజమూలములుగళంబును జెక్కు మోవియునయనముల్నుదురుముందలయుననఁగఁ
గలుగుచోటులఁ జంద్రకళలఁబెంపునఁ జెక్కు నారోహణావరోహణము లెఱిఁగి
బీజమంత్రాక్షతవ్యాజహృద్భాషల[1]హృదయాదిమర్మంబు లెక్కఁజేయు
సుఖముఖాంకనఖరచుంబనభూషణ,గ్రహణతాడనములఁ గదలఁబొడిచి
చిత్తశయనుదెలిపి యుత్తానశాయిత,ముఖ్యసురతతంత్రములఁ గలంచె. ౧౨౭

క. మనసిజమర్మజ్ఞునితో, మనమలరఁగఁ బెనఁగి కరఁగె మానిని రతిసం
జనితసుఖంబున నెలపొడు,పునఁ గరఁగెడు చంద్రకాంతపుత్రికఁ బోలెన్.

శా. ఆజాడం గుచచక్రవాళరుచి పెంపారం దదీయాననాం
భోజాతప్రభ లుల్లసిల్లఁగ సముత్ఫుల్లాక్షి [2]మీనద్యుతుల్

---

1. దృగ్బాణముల్ హృదయాదిమర్మవాహికులఁజొనిపి 2. పెంపారంగ కుంభన్ముఖాం
భోజంబు ల్వికసింపుచుం జెలఁగ నుత్ఫుల్లాక్షి.

రాజిల్లంగ సులోచనాసరసిలో రాయంచభంగిం గళా
భ్రాజిష్ణుం డగు గొల్లికుండు హరిరూపం బొంది క్రీడించుచున్. ౧౩౦

ఉ. ఇమ్ములఁ గొన్నియేండ్లు సుఖియింపఁగఁ దక్షిణరాజులెల్లఁ జో
ద్యమ్ముగ నిట్టివార్త విని యచ్యుతుఁ డీతని యల్లుఁ డయ్యె[1] న
ర్వమ్ములు మాని వీనిఁ గొలువం దగునంచు భయమ్ముతోఁ దురం
గమ్ములఁ గుంజరమ్ములను గన్యలఁ గప్పము లిచ్చి పంపఁగాన్. ౧౩౧

క. చేకొనుచు బృహత్సేనుఁడు, చేకొలఁదుల లోఁగు లొత్తిఁగి క్షితిపాలకులం
జీకాకుపఱిచి భూములు, చేకొనఁగా నలఁగి తలఁగి సిగ్గున నొకచోన్[2] ౧౩౨

వ. అందఱుం గూడుకొని విచారించుచుం దమలోన. ౧౩౩

క. సమముగ దేశము లేలుచు, నమరిన మగకూడు గుడిచి యధమాధమభా
వముతోఁ బెక్కం డ్రొక్కని, సమరమునకుఁ బోకయునికి[3] చచ్చుట గాదే.

క. గణుతింప మానభంగ,వ్రణ మాజన్మంబు నెడ్డ వ్రయ్యలు సేయున్
రణమరణము శూరులకును, క్షణదుఃఖము మీఁద నధికసౌఖ్య మొసర్చున్.

గీ. మానహాని యైన మనత్రోవకంటెను,[4] బ్రాణహాని యైన పదము లేదు
వీనిచేత బాధ వెచ్చుటకంటెను, జక్రధరునిచేతఁ జచ్చుఁ టొప్పు. ౧౩౬

క. రావణకంసాదికర,క్షోవీరులఁ జంపి తన్నుఁ గూడఁగనిచ్చెం
గావున సమములు నల్లని,దేవరకోపములు నట్టిదేవరవరముల్. ౧౩౭

సీ. మున్నీటిపాపయు మున్నీటితేపయు నిల్లాలు నిల్లునై యెసఁగువానిఁ
బాములపగవాఁడుఁ బాములవగవాఁడుఁ దేరును బాన్పునై తేరువానిఁ
గలువలచుట్టంబుఁ గలువలవెట్టంబుఁ దనరెండుకన్నులై తనరువానిఁ
బూవింటివాఁడును బూవింటివాఁడును గారాపుసుతులుగాఁ[5] గలుగువాని
జోడులేనికంటిజోగికి జోడుగా, నున్నవానిఁ బెక్కు మన్నవాని
దల్లి దండ్రియైన నల్లనివేల్పును, గంట చెడనిముక్తిపంట గాదె. ౧౩౮

క. చొత్తము చత్తమనుచు ను,ద్వృత్తు లగుచుఁ దెగి ప్రతాపవిషయముపై దం
డెత్తి చనుదెంచినం గని, యత్తఱిఁ దా వెడలె నాబృహత్సేనుండున్. ౧౩౯

చ. వెడలి నిజాప్తసైన్యపరివేష్టితుఁ డై చని గర్వపాటవం
బడరఁగఁ బోరిపోరి బల మంతయుఁ జచ్చినఁ జిచ్చులోపలం

1. డీతని కల్లుఁడంచుగర్వ- 2. కైకొనుచు... క్షితిపాలురఁజీ, కాకుపడనడిచి భూములు, చేకొనఁదలఁచుడు- నడచి- 3. జొరకయునికి 4. అవనిమానహానియగుత్రోవ- 5. గారాపుఁబట్టులై. గట్టియైపట్టియైకలుగువాఁడు- చిన్నయసూరి.

బడి వడిఁ దూలివచ్చు శలభంబు తెఱంగున నోహటించి లో
పడక పురంబు సొచ్చి సుతపాలికి నాపద చెప్పి పుచ్చినన్. ౧౪౦

మ. అది యాత్మప్రియుఁ జేరి, దేవ ! మును ప్రహ్లాదుం గృపం గాచి యు
న్మదుఁ డౌ దైత్యునిఁ ద్రుంచి తీవు మొసలి న్మర్దించి యాయేన్గు నె
మ్మది రక్షించితి నేఁడు ని న్గొలువఁగా మాతండ్రి కిట్టీ మహా
పద వచ్చెన్ రిపుసంఘముం దునిమి నీభక్తు న్భువి న్నిల్పవే. ౧౪౧

క. అని వేఁడుకొనిన వాఁడును, మనమున నిటు దలఁచెఁ దొల్లిమగతనమునఁ బూ
నినపూనిక విడిచిన నిఁక, వినువారలుఁ జూచువారు వికవిక నగరే. ౧౪౨

గీ. నాఁటిసాహసమున నిట్టిబోటిగలిగె, నేఁటితెంపున కొకవేల్పు నిల్వఁబడఁడె
యనుచుఁ జక్రంబుగైకొనియంత్రగరుడి, నెక్కిసూత్రంబుగదలించిమొగసివచ్చె.

వ. అట్టి వేళ నయ్యాదివిష్ణుండు- ౧౪౪

ఉ. గౌళికుఁ డగ్గలెనేనియు జగంబు జనార్దనుఁ డగ్గలె నంచు న
న్నాలము సేయుచుండుఁ దన యల్లుఁడ నేనని నమ్మియున్న భూ
పాలుఁడు చిక్కు భక్తిఁ దమప్రాణము లొప్పనసేయ నున్న మ
న్నీలతలంపులుం బొలియు నే నటు పోవకయుండఁ బాడియే. ౧౪౫

క. అని చక్రము చే వెలుఁగఁగ, వినతాసుతు నెక్కి వచ్చి విభుఁ డొప్పె సువ
ర్ణనగంబుమీఁద సౌదామినితోఁ జెలువొందు నీలమేఘము పోలెన్. ౧౪౬

మ. తనదివ్యప్రభ లీక్రియ[1] న్వెలుఁగఁగాఁ, దార్క్ష్యుండు పక్షాగ్రచా
లనవాతాహతితోన మేఘములు డొల్ల న్నిన్ను ముట్టంగ నే
పున దీపించుచు లీలఁ గోపమును రూపుం జూపి చక్రాహతి
న్వనజాక్షుండు నృపాలపంక్తి ననిపెన్ వైకుంఠసంప్రాప్తికిన్. ౧౪౭

వ. ఇట్లు చేసి తదనంతరంబ తజ్జయంబు విదితంబు సేయం బూని. ౧౪౮

ఉ. ధన్యజనానుకూలుఁ డగు దానవసంహరుఁ డొత్తె నబ్జమూ
ర్ధన్యము భక్తసద్గతివదాన్యము నిర్జితగర్జితోగ్రప
ర్జన్యము భిన్నభిన్నపరసైన్యము దిక్కరికర్ణకీర్ణకా
ఠిన్యము గౌళికావనదృఢీకృతజన్యముఁ బాంచజన్యమున్. ౧౪౯

క. ఇటు వానిపేరుగా న్నుత్కట మగు జయ మిచ్చి చక్రధరుఁ డేగిన ను
ద్భటవృత్తి గౌళికుఁడు న,చ్చట చని రణమండలమునఁ జచ్చిననృపులన్. ౧౫౦

1. దనుజారాతియునీక్రియన్.

చ. కనుఁగొని మామఁ బిల్చి ననుఁ గంటివె వచ్చిన యీనృపాలురం
దునిమితి వీరిసంపదలు దొడ్డలుగాఁ గొనిరమ్ము నీపురం
బున కని చెప్పి తొంటిగతిఁ బోయి సులోచనఁ గూడి దాని కిం
పౌనర విహారము ల్సలుపుచుండె ననేకదినమ్ము లిమ్ములన్. ౧౭౧

క. కావునఁ దెం పెఱిఁగి యస,ద్భావున కచ్యుతుఁడు తోడుపడియె ననఁగా
నావిక్రమార్కునకు నతి, పావనునకు సురలు తోడుపడు టచ్చెరువే. ౧౭౨

ఉ. ఉల్లసితక్షమాభరణుఁ డుజ్జయినీపతిఁ బోలవచ్చునే[1]
యెల్లముఖంబుల న్విష మనేకవిధంబుల నొల్కుచుండఁగా
నుల్లము ప్రయ్య బు స్సనుచు నూరక మ్రొగెడి పాముతోడి పొ
త్తొల్లక తద్భుజాగ్రమున నుర్వి సుఖస్థితి నుండు నెప్పుడున్. ౧౭౩

వ. అట్టి యాతనితలంపు సంపదలందు నయవినయాదిగుణంబులుం బొదలు. ౧౭౪

క. ఓలం బగుసంపద నయ,శీలంబునఁగాక దుష్టచేష్టలఁ గలదే
యాలరిమొదవులకును దల,కోల యిడక చేరి పిదుకుకొనఁ[2]దర మగునే.

క. ఎక్కడనుండియొ కూడును, నిక్కము లైతోఁచు నొక్కనిముసంబునఁ దా
మెక్కడికొ విరిసిపోవును, డక్కవు సంపదలు మేఘడంబరముక్రియన్. ౧౭౬

క. కలిమికిని దగినకోలఁదిని, నెలగల వెలి విడువకున్న[3] నిలువెక్కడి దా
కలయఁగ నిండినచెఱువున, కలుఁ గించుక విడువకున్న నాఁగని భంగిన్. ౧౭౭

సీ. అని యిట్టితలఁపున నశ్వమేధము సేయఁ బూని భూసురబంధుభూమిపతుల
రప్పించి శుభముహూర్తమున దీక్షావిధి గైకొని చేయుచో నాకవిభుఁడు
గరుడగంధర్వయక్షవ్రాతములతోడ నరుదెంచి తోడ్పడి యాదరింప
సురల నందఱఁ జూచి ధరణీశుఁ డంతలో రత్నాకరుం డటు రామి యెఱిఁగి
యతనిఁదోడితేరహితుఁబురోహితునంపెఁ, బ్రియముగూర్చి మైత్రినయముమెఱయ
విప్రవర్యుఁ డంత క్షిప్రయానంబునఁ, దెరువుపడిచి కొన్నిదివసములకు. ౧౭౮

మహాస్రగ్ధర. కనియెన్ దుర్వారదర్వీకరమకరఝషగ్రాహరక్షావినిద్రున్
ఘనవీచీసద్భుజాభ్రంకషగుణసమతిక్రాంతకాలాంతరుద్రున్
జనకాధీశాత్మజాధీశ్వరధనురతివిస్తారితావర్తభద్రున్
స్వనదంభోదాతిరౌద్రు న్వరతటవిహితోచ్ఛ్వాసముద్రున్ సముద్రున్. ౧౭౯

1. నెన్నఁబోలునే. 2. నిలిచిపిండుకొన. 3. వలసినకోలఁదిని, నెలగల వెలి వెడలకున్న.
నెలగఱుధనము(నెలగలు)

సీ. అనిమిషరక్షణాయత్తజీవనముల గుహబృహస్పతుల సన్నహిమఁ దాల్చి
యధికనాగేంద్రసమారూఢమహిమల హరిశచీనాథుల ననుకరించి
రాశీభవన్మకరప్రాభవంబుల సౌరికుబేరుల సాటి నొప్పి
కమలావృతాయతాకారవైభవముల బ్రహ్మవిష్ణులతోడిపాటి మించి
సంతతప్రవాళకాంతి వసంతక, బాలసూర్యులసరి లీలఁ గ్రాలి
భూమి సర్వదేవతామయుం డనఁ జెల్లి, యెలమి నేఱులెల్ల నేలువాని. ౧౬౦

సీ. మిన్నంటఁ బొంగియు మేర దప్పక పెక్కుభంగము లలిగియుఁ బాఱులేక
సుళ్లెన్ని గలిగిన సుజ్ఞనస్రుక్కక యనుకయ్యుఁ బరులకు ననువుగాక
సరివారిలోపల నురువులు గ్రమ్మఁగా నేలపైఁ బొరలియు జేలుగాక
తనలోన బడబాగ్ని దరికొని మండియు వడగాలి మీఁలపై సుడియనీక
బయలుపడియునుదనలోఁతుబయలుపడక, దిగులుపఱిచియునొండెడదిగులుపడక
యిసుముకంటెనుగుణమణులెసకమెసఁగ, నసమరసమయమైనవెక్కసమువాని.

వ. మఱియు గంగాతరంగిణీసంగతం బై హరజటాజూటంబునుం బోలె శంఖాలంకృతం బై విష్ణుభుజంబునుం బోలె వజ్రసముజ్జ్వలం బై పురందరుకరంబునుం బోలె ముక్తామయం బై ముక్తిపథంబునుం బోలె నీలసమగ్రం బై సుగ్రీవసైన్యంబునుంబోలె విజృంభితపద్మరాగం బై శరత్సమయంబునుంబోలెఁ బుష్పితపుష్యరాగం బై శిశిరంబునుం బోలెఁ బ్రసరత్తుషారం బై హేమంతంబునుంబోలెఁ బటువిద్రుమచ్ఛాయం బై వసంతంబునుం బోలె నుద్దండరాజీవం బై గ్రీష్మంబునుం బోలె నాభీలకూలంకషం బై వర్షాగమంబునుంబోలె మీనమిథునకర్కటమకరాదిసంచారం బై గ్రహమండలంబునుం బోలెఁ బరభీతసపక్షభూభృత్సులాశ్రితం బై మహాదుర్గంబునుం బోలె నొప్పు నప్పారంబుగలవాని. ౧౬౧

క. ఆనీరధి నెల వింతనఁ, గా నేరము తెలగిలు మకరములమీఁదఁగ
మైనాకాదులు త్రెక్కల,తో నిలుచుం గరులమీఁది దోమలకరణిన్. ౧౬౨

గీ. అట్టిజలధిఁ జేరి యవనీసురుఁడు పలు,మాఱుఁ బిలిచి పిలిచి మదిఁ గలంగి
యుత్తరంబులేని యుదకంబు సచటికిఁ, బిలువ వచ్చి నేను బేలనైతి. ౧౬౪

క. సరసత్వము సన్మానముఁ, బొరయనిచోఁ బ్రియము నెఱపఁ బూనుట ధరలోఁ
దెరువాటుకాండ్రకడ ము,న్మరుఁడై[1] తనకలిమి చూపఁగడఁగుట చుమ్మీ.

1. నొక్కరుఁడై.

మ. అని చింతించి పురోహితుండు నిజరాజాజ్ఞావిధి న్వారిధీ
నిను నేఁ బిల్చితి రమ్ము నిల్వనిడికో నీబుద్ధి యంచుల్ ఘన
ధ్వనిగాఁ జెప్పి చనంగ నర్ణవుఁడు దివ్యంబైన రూపంబునం
దనరత్నంబులు నాల్గుగొంచుఁ జని పొంత న్నిల్చి యవ్విప్రుతోన్. ౧౬౬

వ. నీ కింత వేగిరపడనేల నే నిదె వచ్చుచున్నవాఁడ మీరాజునకు మాకునుం బ
రమసఖ్యం బగు నే మెఱుంగుదుము గావున మమ్ముఁ బిలువం బంపె మే మచ్చ
టికి వచ్చినవారము యని ప్రియోక్తి నిట్లనుము. ౧౬౭

క. కడపట నుండియు నే మ,క్కడనుండును మనుచుఁ జెలిమిగతిఁ దప్పకుమీ
యెడద వ్వన వలవకు సం,గడ మనఁగాఁ దలఁపుఁగోనఁ గలుగుట చుమ్మీ.

క. నెమిలి గిరి నంబుదము గగ,నముపై రవి లక్షయోజనంబులఁ గొలనం
గమలము లక్షద్వయముగ,హిమకరుఁ డిలఁదొగలునుండు నెక్కువెచెలుముల్.

వ. అని విన్నవించి యాశోభనమునకుం గట్నంబుగా నిద్దివ్యరత్నమ్ము లిమ్ము, కో
రిన నివి సైన్యసంపాదకంబును, బహుధనప్రదంబును, మృదుచిత్రవర్ణవస్త్రాభ
రణదాయకంబును, బక్వాన్నప్రతిపాదకంబును నౌ నని చెప్పి వీడుకొలిపిన
నతం డతనివచ్చినపని సఫలం బగుటకు హర్షించి. ౧౭౦

క. సుముఖుం డై చనుదెంచుచుఁ, దమమాళవభూమి సొచ్చి ధరణీశ్వరు యా
గము సంపూర్తియుఁ దాన,క్రమమును విని యచటఁ దనపురాకకు వగచెన్.

ఉ. పొసఁగిన పప్పు మండెఁగలుఁ బుక్కిటిబంటిగ మెక్కి మంచి వె
క్కసపుఁ బదార్థము ల్నమలి గట్టునఁ ద్రేఁపుఁగఁ గల్గు భూరి దా
నసమయ మైన మాడ ధరణిం బటు వచ్చు, విశిష్టపూజతోఁ
బసనగు పచ్చడంబు నొకపల్లియరంబును గల్గుఁ దప్పితిన్[1]. ౧౭౨

క. చేరెఁడు నూకలుఁ బిడికెఁడు, కూరయుఁ గొని యొక్కపూఁటకూటికి ధొరమై
యూరికిఁ బంచినఁ బోఁబడు, పౌరోహిత్యంబు బుద్ధి బంటఱికముగా. ౧౭౩

క. అప్పటి కమికెఁడుకూటికి, నొప్పెడిదియుఁ[2] బోషణంబు, హోమము దొరకై
యొప్పించి వేల్వఁ గాగతి[3], దప్పెదు తత్త్వము పురోహితత్వము జగతిన్. ౧౭౪

గీ. అనుచు బహువిధములఁ దనపని నిందించి, కొనుచు నాత్మనగరమునకు వచ్చి
మనుజవిభునిఁ గాంచి వనరాశి చెప్పిన, వినయభాషణంబు లెనయఁ జెప్పి. ౧౭౫

1. పల్లెరముం గలదప్పు దప్పితిన్ - చిన్నయసూరి. 2. నుప్పిణియును. 3. యొప్పించు కొచునులువగతి ?

క. నాలుగురత్నాకరముల, మూలద్రవ్యములబీజములో[1] యనఁదగు నా
నాలుగురత్నంబులు నా, నాలుగుమహిమలును జెప్పి నరపతి కిచ్చెన్. ౧౭౬

వ. ఇచ్చిన నమూల్యంబు లగువానిం జూచి యిం దొకటి నీ వేఁటుకొమ్మనిన నతండు నాయింట నాలిం గొడుకుం గోడలిని విచారించి వచ్చి పుచ్చుకొనియెద నని సంభ్రమంబునం జని మువ్వురం బిలిచి యారత్నంబు లిట్టిట్టి సంపద లిచ్చు వీనిలో నేది పుచ్చుకొంద మని తలపోయుచున్నపుడు. ౧౭౭

సీ. సైన్యంబు గలిగిన జగమెల్లఁ జేపడుఁ గొను డిది యూ నని కొడుకు పలికె
ధర "ధనమూల మిదం జగ" త్తనుమాట తగు నిది గొన నని తండ్రి పలికె
నిష్టాన్నములు మదిఁ దుష్టిగాఁ గుడుతుము మే లిది గొను మని యాలు చెప్పె
భూషణాంబరముల భోగంబు లిది గొంట వెర వని కోడలు విన్నవించె
నిట్లు వేఱువేఱు నిచ్చలఁ దమలోన, జగడ మైన నతఁడు మగిడి వచ్చి
యింటివారికలహ మెఱిఁగించి వీనిలో, నీవ యొకటి యిమ్ము దేవ యనుడు.

క. ఈనలువుర[2] కిం దొక్కటి, యీనేల తలంపుకొలఁది నిట మీజగడం
బే నుడిపెద నని యొడయుం, డానాలుగుమానికములు నాతని కిచ్చెన్[3].

క. ఈజాడ యీఁగి నీకడ, నీజన్మమునందుఁ గలుగ దిఁకఁ బొమ్మనినన్
భోజుండు నమ్రవదనాం,భోజుం డై తాను నంతిపురమున కరిగెన్. ౧౮౦

శా. ప్రహ్లాదస్థిరభక్తిభాగ్యవిభవప్రత్యక్షరూపు, న్నభోం
తహ్లాదిన్యుదయాదిమూలచరణున్, దైత్యాంతకు, న్విప్రవే
షాహ్లాదాకృతికృత్యవంచితబలిం, జక్షుఃశ్రవస్తల్పు, న
ల్పహ్లీముద్రమనోనురాగవిహారలక్ష్మీకవక్షఃస్థలున్. ౧౮౧

శా. ఇంద్రాదిస్తుతయోగ్యవైభవుని బర్హాభూత[4]భూతావళీ
సాంద్రానందకరప్రసంగనిజలాస్యప్రస్ఫుటీకారు, ని
స్తంద్రానేకమునీంద్రవంద్యచరణద్వంద్వున్ ముకుందప్రియుం
జంద్రాలంకరణాంకు నద్రితనయాసంసక్తచిత్తాంబుజున్. ౧౮౨

మాలిని. ఉరగశయనశాయీ యోగ్యవిద్యానపాయీ
గరుడవిహితయానా స్త్రాధకోర్వీశయానా

1. మూలధనములయినవి నిజములు- 2. ఈనలకువ- 3. క. ఏనే తలంపుకొలఁదిని, మీనలువుర (లోని) జగడ మెడపెదననియుం, దానాలుగుమానికములుఁ, బూనికతో నతనికిచ్చి పుచ్చెం బెలుచన్. "ఈనలకువ" యనియే చిన్నయనూరియును- 4. బర్హ్యాభూత.

ధరణీభరణదక్షా దండితోద్దండరక్షా
మురహరహరరూపా ముఖ్యసౌఖ్యస్వరూపా. ౧౮౩

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలికభేకఫణీంద్ర వీరఘోట్టవిభాళాది బిరుదప్రకటచారిత్ర కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవిళాంధ్రమహారాష్ట్రభూపాలరూపనూపురసుందరచరణారవింద సనదప్రోలిపురవరాధీశ్వర వెలనాటిపృథ్వీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీకొఱవి వెన్నయామాత్యపౌత్ర హారితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసవరాజతనూజ గోపరాజవిరచితంబైన సింహాసనద్వాత్రింశిక యనుకావ్యంబునందు సుదర్శనోపాఖ్యానంబును, విక్రమార్కుని మహౌదార్యంబును, దదీయసత్త్వసాహసమహత్త్వంబులును, గౌళికోపాఖ్యానంబును, సాహసాంకదాతృత్వంబును నన్నది ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక.

తృతీయాశ్వాసము.

—: నాలుగవబొమ్మ కథ :—

క. శ్రీరమణీరమణపదాం, భోరుహజాతాపగాంబు[1]పూరస్థితడిం
డీరశకలానుకారా, కారామృతకిరణధారిఁ గందర్పారిన్. ౧

మ. తనచిత్తాబ్జములోఁ దలంచి మఱియున్ ధారావిభుం డిష్టశా
కునికజ్యోతిషికాగమజ్ఞుల హితక్షోణీసులం గూర్చి శో
భనలగ్నంబున నెక్కఁబూనికొని తత్ప్రాంతంబు చేరంగ నా
సనపాంచాలిక నిల్వు నిల్వు మని యాశ్చర్యంబుగా నిట్లనున్. ౨

క. పఱతెంచెద విచ్చోటికి,[2] నెఱయంగా విక్రమార్కనృపతికి సరిగా
నెఱఁ జేసిన యుపకారం, బెఱఁగెడు సద్గుణము లేక యెక్కం దరమే. 3

క. అనవుడు భోజుఁడు విస్మయ, మును లజ్జయుఁ బెనఁగొనంగ ముద మెడలఁగ వీ
జనపతియుపకారజ్ఞత, యనువొందఁగఁ జెప్పు మనుడు నది యిట్లనియెన్. ౪

ఉ. ఆతఁడు కీర్తిపూరభరితాఖిలదిగ్వ్రజయుండు సర్వధా
త్రీతలనాథసేవ్యుఁడు సుధీజనపాలనకేలిశీలసం
జాతమనోనురాగుఁ[3] డిల సాహసభూషణుఁ డేలుచుండఁగా
నాతనివీట నొక్కవసుధామరుఁ డుండు విలోచనుం డనన్. ౫

వ. ఆవిప్రుం డొకనాఁడు తనపత్ని విలోచన పుత్రలాభంబు లేమికి వగచి దీనికిం గారణం బేమి నీవు సర్వజ్ఞుండ వని యడిగిన నూహించి ధనధాన్యంబు లుద్యోగంబునం బడయవచ్చు విద్యాలాభంబు గురుశుశ్రూషల నచ్చుపడు వంశాభివృద్ధియుం గీర్తియు నీశ్వరకృపం గాక పడయవచ్చునే. ౬

క. ఏగురుపురుషులఁ గోరిన, యాగొంతియు ద్రౌపదియు మహాపుణ్యవతుల్
వేగురు బంధులఁ జంపిన, యేగురుపాండవులు ధన్యు లీశ్వరకరుణన్. ౭

క. కావున మన మిఁక నెట్టి య, పావనజీవనుల మైనఁ బరమేశ్వరు సం
భావనఁ బుత్రుని బడయం, గావచ్చు నిజోద్యమంబు గలిగినఁ బడఁతీ. ౮

---

1. జాతామలాంబు 2. విచటికివిను. 3. మనోహరాంగుఁడు.

క. అన విని యాసతి వినయం, బెనయం దనయుండు గలుగు నీశ్వరు నారా
ధన మొనరింపుద మనవుడుఁ, దనలో స్త్రీబుద్ధి యనక తా నుత్సుకుఁ డై. ౯

గీ. పెద్దయొసఁగెడుమాటయుక్తి యముకంటెఁ, బసుచుచేనీతివాక్యంబువడయఁజొప్పు
శాస్త్రవేదిచేనున్న విషంబుకంటె, గొల్లవానిచే నమృతంబు గొనుటమేలు.

మ. అని తద్వాక్యము లాదరించి పరమేశారాధనం బావిలో
చనయుం దానును జేయుచుండఁగ సుఖస్వప్నంబులో నాత్రిలో
చనుఁ డేతెంచి భవత్ప్రయాసము విశిష్టం బయ్యె నీసువ్రతం
బనుకూలించె శనిత్రయోదశులఁ జేయం బుత్రలాభం బగున్. ౧౧

క. అని శంకరుఁ డానతియి,చ్చిన నతఁడు శనిత్రయోదశీవ్రత మత్యం
తనియతి జరపుచుఁ బుణ్యా,త్ముఁడు గొన్నిదినముల కొక్కపుత్రుని బడసెన్. ౧౨

క. ఆపాపనికిం బుణ్యా,వ్యాపారుఁడు దేవదత్తుఁ డనుపేరిడి గౌ
రీపతిపదభక్తుని వి,ద్యాపరిచితుఁ జేయుచును ముదంబునఁ బెంచెన్. ౧౩

చ. క్రమమున బ్రాహ్మ్యకర్మములు గైకొనఁజేసి యెఱుంగుచో[1] వివా
హముఁ దగఁజేసి కాశికిఁ బ్రయాణము చేకొని పుత్రుఁ బిల్చి కా
లము శుభవృత్తులన్ బ్రతుకు లాగు విచారము సద్గృహస్థధ
ర్మములను మంత్రతంత్రముల మర్మము లెల్లను జెప్పి వెండియున్. ౧౪

క. పరపీడయుఁ బరనిందయుఁ, బరసతియుం బరధనంబుఁ బరులుం గలచోఁ
దిరుగకు పరోపకారము, పొరయుంగలచోటఁ బుద్ధిపురికొల్పవనా. ౧౫

క. తరుణులతోడిరహస్యము, వెరవరివగ స్వైరిణియును వేషాఢ్యునిస
చ్చరితము దుర్జనుసఖ్యము, నరపతికరుణయును నీవునమ్మకు మదిలోన్. ౧౬

క. సారాచారవిచారత, నారూఢుం డగుచుఁ దను నిజావసరములం
జేరినవారికి హితుఁ డై, స్వైరణ గల ప్రభువుఁ గొలువు సజ్జనవృత్తిన్. ౧౭

వ. అని పెక్కునీతులు చెప్పి. ౧౮

క. భూసురుఁడు సకలవిద్యా,భాసురుఁ డటు తోడఁగూడి పడఁతుక నియమో
ల్లాసినిగా శివమూర్తివి,కాసిని యననొప్పుచున్న కాశికిఁ జనియెన్. ౧౯

మ. జనకుం డేగిన దేవదత్తుఁ డిటు లాచారంబు రెట్టింప స
జ్జనసత్కారము లింటఁ జెల్లఁగ విశిష్టప్రాప్తకాలంబు చొ
ప్పున నిర్మంబులుఁ బత్రము ల్ఫలములుం బుష్పంబులుం గానసం
బునఁ దాఁ దెచ్చుచుఁ బంచయజ్ఞముల నొప్పుం జేయుచున్నిల్వఁగన్. ౨౦

1. యెదుంగుచో.

మ. ఒకనాఁ డుజ్జయినీశుఁ డుత్సవమిషోద్యోగంబున న్వేఁటకై
వికసన్మానసుఁడై బలంబులు తను న్వేష్టింపఁగా బాణకా
ర్ముకహస్తుం డయి వాజినెక్కి పటహంబుల్ మ్రోయఁగా నేగ గం
డకశార్దూలవరాహసింహకరిగణ్యాం బౌ నరణ్యానికిన్. ౨౧

ఉ. అక్కడ వేఁట లాడుచు హయంబు రయంబునఁ దోలుకొంచుఁ దా
గ్రక్కున నొక్క పంది వెనుకం జని మార్గము దప్పి క్రంపలం
జిక్కి మది న్వితాకు పడి చింత మునుంగుచుఁ బండ్లుగోయఁగా
నొక్కెడ దేవదత్తుఁ గని యూరికి నేగెడుత్రోవ వేఁడినన్. ౨౨

గీ. హయమువాగె వట్టి యల్లన ముందట, ముండ్లు దప్పఁ దిగిచి గండ్లు గడపి
దేవదత్తుఁ డిట్లు తెరువునఁ గూర్చిన, సేనఁ గలసె రాజశేఖరుండు. ౨౩

క. తన యెక్కినతురగము నా, తని కిచ్చి సువర్ణనిర్మితం బగు నరవా
హనమున నొయ్యనఁ బురికిం, జనుదెంచెను బంచవాద్యశబ్దములులియన్. ౨౪

వ. ఇట్లు చనుదెంచి నగరు ప్రవేశించి మహావిభవంబు మెఱయం గొలువునం
గూర్చుండి- ౨౫

గీ. అచటి విప్రునిపని యత్యుపకారంబు, గాఁ దలంచి యొక్క గ్రామ మిచ్చి
వరుసతోడ నెల్ల వారల వీడ్కొల్పి, యంతిపురము సొచ్చె నవనివిభుఁడు. ౨౬

క. అన్నెలఁతలతో రతిసం, పన్నుండై వరుసతోడ భావజుకేళిం
గొన్ని దినంబులు సలుపుచు, నున్నంతం బిన్నయాలి కొక నెల మసలెన్. ౨౭

ఉ. చెక్కులు వెల్లఁబాఱెఁ[1] గడుఁ జిట్టుము లయ్యె మొగంబు వాడెఁ జ
న్మొక్కులు నల్పుగూడె నడుముం దరులుం జెలువారె నారు సొం
పెక్కెఁ గనుంగవ న్మెఱపు లేర్పడె నప్డు మనంబుకోరుకుల్
పెక్కువిధంబులం బరఁగెఁ బ్రీతిగ నాతికిఁ జీరచిక్కినన్. ౨౮

క. పొత్తికడుపు మెఱుఁగెక్కెం, జిత్తంబున జడను దోఁచెఁ జెలికత్తెలతో
నొత్తిలిపలుకఁగ న్రాన్పడు, మెత్తనిమై నడుఁచు[2] నిమర మేకొను విసువున్. ౨౯

క. కొమ్మకుఁ బులు సంపయ్యెను, గమ్మని మన్నంతకంటెఁ[3] గడుఁ జవికెక్కెం
దమ్మిమొనమొగ్గ లెక్కిన, తుమ్మెద లనఁ జన్నుదోయితుద కప్పారెన్. ౩౦

గీ చెలువ బయఁకలైనఁ జెప్పవేటికి నన్న, సిగ్గుపడుచుఁ జెలువచెంత దలఁగుఁ
జెప్పఁబూను గొన్నిచిహ్నంబు లెఱిఁగించు, నగవుచేసి మీఁదనొగులుచేయు.[4]

1. పల్లఁబాఱె. 2. మెత్తనినడమెలఁగు. 3. గమ్మఁదనంబంతకంటె. 4. నగము చేసి మీఁదనొగులు దెలియు.

క. విశదముగ నడిగి యారా,జశిఖామణి కెఱుఁగఁ జెప్పి సఖు లిం పగుస
ర్వశుభంబులు గూరిచి త,చ్ఛిశువునకు స్సీఁదఁ జీకుచెవి[1] గాకుండన్. ౩౨

గీ. మూఁడు నెలలఁ జెలులు ముద్దలు[2] వెట్టిరి, యలరుఁగుడుము లైదు నెలలఁ బెట్టి
రేడు నెలల మ్రొక్కి రెట్టపోలమ్మకు, సతికిఁ జూలు వెళ్ళ జరుపుకొనుచు. ౩౩

క. నెలకొనిన చూలు వేళం, దలకొని మెయిదీఁగ మెఱుఁగు దనరం గనకో
జ్జ్వల మగు వేషంబున సతి, పులుకడిగినముత్తియంబు పోలిక నొప్పెన్. ౩౪

గీ. [3]ఇంతి మదిఁ దలఁకుచు నెడమప్రక్క నిదిగొ, మెదలెననుచుఁ జెప్ప సుదతులంతఁ
జంటిజిగురు గోర సంధించి చిరజీవి, యైనసుతుఁడు పుట్టు ననఁగఁ బొంగు. ౩౫

క. ఆసతి కానృపుఁ డష్టమ, మాసంబునఁ గెంటలంబమరఁ బెట్టి[4] మహో
ల్లాసంబున నుండఁగనవ,మాసంబులు నిండె గర్భమహిమయు నలరన్. ౩౬

గీ. చన్నులురియఁ[5] బొదలె జఘనంబు ఘనమయ్యెఁ, బలక వెన్నుదనరె మలుగువట్టె
రాజయోగ్యమైన రత్నంబు దాఁచిన, పసిఁడిపెట్టెయనఁగ నెసఁగెనపుడు. ౩౭

క. నెలఁత శిశువునకుఁ బ్రొద్దుల, నెల నమృతమునించు నింద్రనీలపుమూఁకు
ళ్ళలరించిన బంగారపుఁ, గలశము లనఁ గుచయుగంబు కప్పున నొప్పెన్. ౩౮

గీ. నాభి నెఱయవిరిసె నడుము నొవ్వఁదొడంగె, దాదు లంత నాయితంబు చేసి
కూడిమెలఁగ దండికుట్టులం బొదలక, నాతి యటు సుఖప్రసూతి యయ్యె. ౩౯

క. క్రూరగ్రహవిరహితుఁడగు, తారాపతిబలము గలుగు తత్కాలమునన్
మారుని కెనయనఁదగినకు,మారుం డుదయించెహితులుమదిముద మొందన్.

వ. అప్పుడు దాదులు. ౪౧

గీ. నిసువుబొడ్డుమీఁదఁ బసిఁడిటంకంబిడి, యొయ్య నాభినాళ ముత్తరించి
ముత్తియములఁ జేట ముంచి యాదిడి కను, దమ్ములందు సమ్మదమ్ము నిగుడ. ౪౨

గీ. [6]కలిఁ దోఁచి నూనె వ్రేలిడి, తలపుత్త్రియయందు నేతితైలంబును జొ
త్తిలరాచి మెత్తగాఁ బొదు, గలరించి[7] కుమారు నునిచి రాదాదు లటన్. ౪౩

శా. క్షోణీనాయకుఁ డిట్టిమేలు విని తా సుస్నాతుఁ డై యాదిక
ళ్యాణాం బైన మహోత్సవంబున సముల్లాసంబుతో దానపా
రీణుండై నిజబంధులోకగురుధాత్రీదేవసంసేవన
త్రాణం బొప్పఁగఁ బెట్టె గోధరణిరత్నద్రవ్యమాద్యంబుగన్. ౪౪

---

1. చీడచెవి-జేపుచెవి, చీదచెవి. 2 ముద్దాలు. 3. తొలుతచూలున మది దలఁకు నెడమ ప్రక్క...చంటిజేలు గోరనంటి...సుదతిపుట్టుననిన సుదతి పొంగు (చంటిజిలుగు) 4. గెంట్లమమర 5. విరియ 6. కలిగడిగి 7. పొదుగుపొత్తులు,

సీ. క్రమమున దాదు లక్కడను ముప్పటిలిన[1] జలకంబు దేర్చి యాచెలువసుతుని
కొనరఁగాఁ గాటుకయును జుక్కబొట్టును బాటించి యాగడపకు వెలుపటఁ[2]
బొదికిళ్లఁ దవుడు నిప్పులుఁ బ్రత్తిగింజలు నిడి యడ్డముగఁ జిట్టు బడిసివైచి[3]
వేఁపరెమ్మలు నీళ్లవెసలలోపల నించి కాపులు పురిటింట గట్టి చేసి
నాయనములకెల్ల వనితల రప్పించి, వారుదెచ్చినయవి వరుస నంది
పచ్చకప్పురంపుఁ బలుకులు వెట్టి వీడియము లిచ్చి రింపు నయముగలుగ. ౭౪

క. వెడలం బడితివి చక్కని, కొడుకుం బడసితివి రాజకుమారిమి బలిసెం
బడఁతీ నీభాగ్యమునకుఁ, గడలే దని పొగడి రెల్లకాంతలు నింతిన్. ౭౫

ఉ. మండలనాయకుండును గ్రమంబున నాపురుడైన యంతఁ బం
డ్రెండవనాఁడు పాపనికి రేవతి గావున మీనరాశి చం
ద్రుం డని పేరు వెట్టి యతిరూఢిగఁ బెంపఁగ వాఁడు బాలచం
ద్రుండును బోలె నిచ్చలును దుష్టియుఁ బుష్టియుఁ గాంచుఁ గాంతితోన్ ౭౬

సీ. వెలఁదులు పీని నవ్వింప నోయని నవ్వ వేడుక మాటియు విఱుచుచుండు[4]
నూఁకరలిచ్చు[5] నయ్యుయ్యాలఁ జేరిన నడుమెత్తివైచు ముందలయు నెత్తు
జోవలు వాడిన[6] భావించు నాలించుచుండు నేడుపు మాను నుగ్గు లడుగుఁ
గోరి దగ్గఱఁగ నంగుష్ఠంబు[7] నోరిలో నిడుకొను దాఁ జన్ను గుడుచుభంగిఁ
జిన్నిపాదములును జేతులు నాడించు, జవనగతిని మొగయు రవళి దన్ను[8]
బోరగిలి ఫణీంద్రు పోలికఁ దలయెత్తి, యాడుఁ బలుక నంచుసందుఁ జూచు. ౭౭

క. కూర్చుండు నురమునం జన, నేర్చును విద్దెంబు సేయనేర్చును భీతిం
దార్చుచుఁ దప్పటడుగు లొడఁ, గూర్చు జనని చెట్టపట్టుకొని నడపాడున్.

క. విందులు విందు లనుచు వేడ్కం దనుఁ బిల్వంగ నగుమొగం బలరంగా
నందియలు మొరయఁగాఁ గుఱ్ఱలుం దూలఁగ[9] వచ్చియంతలోఁ గప్పుకొనున్.

క. నిలువెల్లను గనకంబై, పలు కంతయు నమృత మగుచుఁ బార్థివునకు ము
ద్దులు చూపుచు నానాఁటికిఁ, బలుదెఱఁగులఁ బెరిగె నతనిప్రాణపదంబై. ౮౦

1. ముప్పటముపైన, చిన్నయసూరి. 2. పచ్చనికూటఁబడిసి. 3. నిడియందముగ జుట్టువడసి వేసి–చిన్నయసూరి. 4. వెలదుకుల్ వినఁగనవ్వించ ననంగ నొయ్యనవ్వుచు మాతులల్లవిరుచు. 5. నూదరలిచ్చు. 6. జోలలువాడిననాలించు. 7. కాలియంగుళము దగ్గఱబట్టినోటిలో 8. జన్నుగ డియు మొగయుదన్నుచూచు. 9. మొరయగున్నాలుం దూలఁగ—వచ్చునింతలో నెత్తుకొనన్.

వ. అంత నతండు తచ్చూడాకరణంబునాఁడు నానావిధంబు లగుదానంబుల దీను
లవిప్రులం బరితుష్టులం జేసి యాదేవదత్తునకు మఱియు నొక సర్వసమృద్ధ
గ్రామం బిచ్చి కుమారునిం బరీక్షాధికారిం గావించిన బహుమానితుండై బహు
దినంబులు తత్కార్యవిచక్షణత్వంబువలన విశిష్టపూజల నొందుచు విలోచనసు
తుండు త్రిలోచనసుతుండునుం బోలెఁ ద్యాగభోగానురాగంబులం జెలంగుచుం
డునంత. ౧౩

క. నృపతి యొకనాఁడు గని ని,ష్కపటాత్మ! పరీక్షణాధికారివి నీయు
త్యుపకారమునకుఁ దగఁ బ్ర,త్యుపకారము చాల దనియె నుర్వీసురుతోన్.

చ. అనవుడు దేవదత్తుఁడు ధరాధిప యిట్లన కేను నీకుఁ జే[1]
సిన యుపకార మింత నుతిచేసెద వేటికి నంచుఁ దత్ప్రియం
బొనరఁగఁ బల్కి కొంతతడ వుండి గృహంబున కేగువేళ నా
తని సుతుఁ జంకఁ బెట్టుకొని తత్తఱ మందుచు వచ్చెఁ జెచ్చెరన్. ౧౪

ఉ. అయ్యెడ వాని డాఁచి కనకాభరణంబులు పుచ్చి బంటుచేఁ
జయ్యన నిచ్చి యమ్ము మని సంతకుఁ బంపిన యంతలోన నేఁ
డెయ్యెడ కేగెనో శిశువు నెవ్వరు చంపిరొ యంచు నేడ్వఁగా
దయ్య మెఱుంగుఱంతు వసుధాపతిగేహము నిండెఁ బెల్లుగన్. ౧౫

క. అమ్మొఱ విని తలవరులు ర,యమ్మున నలుగడల జాడ లరయుచు నొకచో
నమ్మంగ బాటుగని [2] యా,సొమ్ములతోఁ బట్టి తెచ్చి చూపిరి పతికిన్. ౧౬

వ. చూపిన నమ్మహీనాథుండును నీసొమ్ములు నీ కెవ్వరు తెచ్చియిచ్చి యమ్ము మనిన
నీవమ్ము చున్నవాఁడ వని యడిగిన దేవదత్తుండను బ్రాహ్మణుండు తెచ్చియిచ్చె
నని యాతఁ డెఱింగించిన. ౧౭

గీ. బంటువలన నెఱిఁగి బ్రాహ్మణు రప్పించి, నిలువఁ బెట్టి తప్పుఁ దెలియ నడుగ
నతఁడు మోమువాంచి యపరాధియునుఁ బోలె,నుత్తరంబు లేక యూరకుండె.

క. చనువా రటు ధట్టింపఁగ,[3] ననుమానించుచును దైన్య మడరఁగ వెడఁగై
ధనలోభంబునఁ గొనిచని, జననాథా నీతనూజుఁ జంపితి ననియెన్. ౧౮

సీ. అనుడు నారాయణా యని వీనిఁ బట్టి తిత్తొలిపింపఁ దగు నని పలుకువారుఁ
గాళ్ళును జేతులు గనియలుగాఁ బట్టి చిదిమింపఁ దగు నని పదరువారుఁ
గాయంబు నుగ్గుగా గలుగానుఁగలఁ బెట్టి త్రిప్పుట తగు నని తెలుపువారు
మేన వెంటులు చుట్టి పైనగ్గితగిలించి మిడికింపఁ దగు నని నొడువువారు

1. దేవదత్తుఁడు ధరాధిపరత్నమ యేను నీకుఁజే— 2. నమ్మంగఁ బట్టుకొని 3. దండింపఁగ.

నగుచు జనులు దుర్వ్యధార్తుండు నీఁడగు, ననుచు విన్నవింప నవనివిభుఁడు[1]
తనయదుఃఖవహ్ని దనలోనఁ గ్రాఁగుచుఁ, జంపఁబూని తనదు తెంపు దలఁచి[2].

వ. అద్దేవదత్తునితోడ. ౬౧

క. అపకారము గాదిది నా,యుపకారము వాసె భూసురోత్తమ విను నీ
యుపకారమునకు నిది ప్ర,త్యుపకారం బయ్యె నింక నోడక పొమ్మీ. ౬౨

గీ. అనుచు విడిచి మఱియు ధనమిచ్చి యనిపిన, హితులుదూఱిశిశువుమృతికినోర్చి
యింత దెసవుచూపు టేయుపకారంబు[3],గాఁదలంచి యేల కావ ననుడు. ౬౩

క. వినుఁడిట నేఁ గలిగిన నా,తనయుండును గల్గెఁగాక తప్పిన యెడఁ గా
ననమున నితఁడు తలఁగిపో,యిన భేరుండములలోన నే మగుడుదునే[4]. ౬౪

వ. ఇట్లు గాకుండం జేసిన నీరాజ్యంబును సంతతియును నగపడె నాప్రాణంబులు
గాచి నన్ను నిలిపినవానికి సెలవు సేయుట యెంత పని[5] నామీఁది యప్పు
కొంతదీర్చుకొనం గలిగె నూరకుండుం డనిన. ౬౫

క. పౌరుల్ హితులు దొరల్పరి,వారంబును రాజు వెఱ్ఱివాఁ డయ్యెఁ గదే
మూఁరెఁడుత్రోవయుఁ జూపుట, గారాపుంబట్టి చావుగనియుం గాచెన్.[6] ౬౬

వ. అని చెడనాడుచున్న యెడను. ౬౭

గీ. దేవదత్తుఁడు నరదేవుని సగ్గుణాం, బెఱిఁగి సంతసించి యింటి కేగి
చందమామకూనచందంబుతో నున్న, శిశువుఁ దెచ్చి రాజుచేతి కిచ్చె. ౬౮

వ. ఇట్లిచ్చిన పాపనిం జూచి. ౬౯

క. విస్మయహర్షంబుల మం,దస్మితవదనాబ్జుఁ డగుచు ధరణీవరుఁ డా
కస్మికచరితము లడఁచెడి, యుస్సత్తుల దైవ మనుచు నతనికి మ్రొక్కెన్. ౭౦

ఉ. మ్రొక్కిన దేవదత్తుఁ డతిమోదము నొంది నరేంద్ర నీమనం
బిక్కడఁ జూడవేఁడి యలయించి మహావ్యథఁ దూలపుచ్చితిన్
మిక్కిలి తప్పుచేసి కడమీఱి భవద్గుణరత్నముల్ మెఱుం
గెక్కనొనర్చితిం బరుల కీకథ మంచితనంబు నొజ్జఁగాన్. ౭౧

శా. అంచుం జెప్పిన నయ్యవంతివరుఁడున్ హర్షించుచు న్నాపదం
గంచిం బోలినయట్టి పట్టణము సత్కారంబుగా నిచ్చి మ

1, సైనజనులు వీఁడగ్రాఁడు వధకని, విన్నవింపఁగఁ బృథివీశ్వరుండు. 2. పెంపెఱింగి, 3. టిది యుపకారంబ, 4. కాననమున నితఁడెడఁగల బో,యిననీ కానములోన నేమగునొకో. 5. నిలిపిన వానికిది యెంతపని. 6. గాలింబుచ్చెన్,

న్నించెం బాత్రుఁ డటంచు ధర్మసభకు న్నిర్ణేతగాఁ బ్రీతిఁ గా
వించెం గావున నీకు నట్టిగుణ మన్వేషించినం గల్గునే. ౭౨

క. మగుడుము గద్దియ యెక్కుట, యగపడ దిఁక నినిన విక్రమార్కుగుణంబుల్
పొగడుచు బిగిచెడి ధారా,జగతీపతి చనియె నాత్మసదనంబునకున్. ౭౩

వ. మఱియు న్బొక్కనాఁడు. ౭౪

—ఀ ఐదవబొమ్మ కథ. ఀ—

క. తెల్లని యమృతాంబుధిలో, నల్లని తిరుమేను ధనళనలినములోనం
ద్రుళ్ళెడు తుమ్మెదక్రియ రా, జిల్లఁగ విహరించుచున్న సిరివరుఁ గొలుతున్. ౭౫

మ. అని చిత్తాబ్జములోఁ దలంచి సమయజ్ఞామోదితం బౌ దినం
బున సౌమ్యగ్రహదృష్టలగ్నమున నాభోజుండు వేడ్క న్సహా
సన మెక్కం జని పాదపద్మ మిడఁ జాల్బొలంచు నచ్చోటు కాం
చనపాంచాలిక వల్కె సర్వజనతాశ్చర్యం బవార్యంబుగన్ [1]. ౭౬

క. కార్యం బెఱుఁగవు దానా,చార్యుండగు విక్రమార్కు సరి పూనఁగ గాం
భీర్యముతోఁ గూడిన యౌ,దార్యము లేకేల యెక్కఁ దర మగునీకున్. ౭౭

క. అనవుడు విస్మితుఁ డై యా, జనపతి గాంభీర్యదానచాతుర్యము లే
పనిపట్టులఁ గనుపట్టెన, వని యడిగిన భోజనృపతి కది యిట్లనియెన్. ౭౮

శా. ధారానాయక యాచకార్తజనతాదారిద్ర్య విద్రావణుం
డారూఢస్థిరకీర్తివల్లివిభవవ్యాప్తాఖిలాశాంతవి
స్తారుం డూర్జితవిక్రమక్రమ నిరస్తక్షోణిపాలాగ్ర సం
భారోత్సాహుఁడు సాహసాభరణుఁ డొప్పం జేసె రాజ్యం బిలన్. ౭౯

క. భూతలమునఁ బుణ్యగుణ,ఖ్యాతుం డగు నతని చేతి కౌక్షేయకధా
రాతీర్థంబున మునిఁగి య,రాతులు విహరింతు రమరరమణీయుతు లై. ౮౦

వ. అట్లేలుచుండు నతనిరాజ్యంబున నెలకు మూఁడువానలు దళంబుగాఁ గురియ జనులెల్ల నుల్లంబుల నుల్లాసంబు వెల్లివిరియ ధనధాన్యసమృద్ధులై యున్నయెడల రత్నగర్భాతలంబున రత్నాకరగుణప్రఖ్యాపనాపరుండునుంబోలె వణిగ్వరుం డగున్బొక్కరత్నవ్యవహారి దూరదేశంబుననుండి యుజ్జయిని కరుదెంచి. ౮౧

క. అంబుధి పుత్తెంచిన క,ప్పం బన రేఖాంకబిందుభంగాదికదో
షంబులఁ బొరయని పదిర,త్నంబులు గుదిగ్రుచ్చి తెచ్చి నరపతి కిచ్చెన్. ౮౨

---

1 ఆశ్చర్యంబు కార్యంబుగన్.

గీ. వానిఁ జూచి కొలువువార లద్భుత మంద, మానవేంద్రుఁ డాత్మలోన మెచ్చి
విలువ నిశ్చయించి చులుకగా నతనికిఁ, దేటపడఁగ ధనము కోటియిచ్చె. ౮౩

గీ. కోటిధనముఁ బుచ్చుకొని యగస్త్యునియుక్తి, నమరునాల్గుసాగరముల యందు
నుత్తమంబు సింహళోద్భవం బటుగాన, దీనిఁ గొనుము మనుజదేవయనుచు. ౮౪

వ. ఇచ్చిన నదియును బ్రభాపటల విభాసిత సభామండపం బై యంబరమణిబింబ
విడంబకం బగుచున్న మానికంబు గైకొని మానవేంద్రుండు విస్మయమానమా
నసుండై తన్మూల్యంబు కోటిధనం బిచ్చి యిట్టివి మఱియునుం గలవే యనియ
డిగిన నావ్వర్తకుండు ౮౫

గీ. దీనికంటెనొప్పు[1] దివ్యరత్నంబులు, గలవు మద్గృహమునఁ గొలఁదిమీఱి[2]
ధరణినాథ నాకు దశకోటి ధన మిచ్చి, భటునిబంపు పదియుఁ బాపువాఁడ.

క. అని చెప్పిన నాతనికా, ధన మిచ్చి భటాళిఁ జూచి తఱిదప్పకవే[3]
చనిరత్నంబులు గొని తెచ్చినవానికి మెచ్చు గలదు చేకొనుఁ డనియెన్. ౮౭

వ. అనిన నసహాయశూరుండును నలఘుతరాంఘ్రితలలంఘనుండును నగునొక్క జాం
ఘికుండు లేచి- ౮౮

క. అచ్చట నారత్నంబులు, పుచ్చుకొనుచు నేడుదివసములు పోమఱునాఁ[4]
డిచ్చటికి నిన్నుఁ గొలువఁగ, వచ్చెద నీయడుగులాన వసుధాధీశా. ౮౯

సీ. అని పంతమాడిన హర్షించి తాంబూల మిప్పించి వ్యయమున కేడుమాడ
లొసఁగి వర్తకుఁ గూడి మసలకుమీ యని యనిపిన వానిఁ దోడ్కొనుచు సెట్టి
యశ్వరత్నము నెక్కి యతివేగమున నేలుఁ బగళులు నెచ్చోటఁ దగులు పడక
నాలుగుదినముల నలువదియామడ ల్చని వీడు సొత్తెంచి తనగృహమునఁ
దేజరిల్లుచున్న దివ్యరత్నంబులుఁ, బదియు నిచ్చి రాచబంటు నంత
గవని వెడల ననిపి క్రమ్మఱ నేగిన, వాఁడు నటకు నిడచి వచ్చె నట్ల.

క. లంఘితనగనగరసరి,త్సంఘాతుం డగుచు దినము దప్పక వడి ని
స్సంఘర్షాధ్వగుఁడై యా, జాంఘికుఁ డరుదెంచెఁ బురికి సంధ్యావేళన్. ౯౦

క. కాలూఁదక యట చని భూ, పాలుం గని మ్రొక్కి తనదు పంతంబునఁ ద
త్కాలోచిత దివసకర[5], జ్వాలాకృతి వెలుఁగు నైదు న్మణు లిచ్చెన్. ౯౧

ఉ. ఇచ్చిన వానిఁ బుచ్చుకొని యేలిక యల్లనఁ జల్లచూపులం
దెచ్చినబంటుఁ జూచి మఱి తెమ్మఁక నైదును నాకు నిప్పుడే

---

1. మిగులు. 2. విలువమీఱి. 3. జనపతియా, తనికాధనమిచ్చి భటులఁ దప్పకపంచెం.
4. వేడుదివసములమఱునాఁ డేనిచ్చటికి. 5. దీపవర.

మిచ్చితి తోడి మాసికము లేగతిఁ జిక్కిన వన్న[1]నాభటుం
డిచ్చుఁ దలంకియుం దలఁక కిట్లనియెం గరము ల్మ్రొగుడ్చుచున్. ౯౩

గీ. మొదల సెట్టిచేతఁ బదిరత్నములుఁ గొని, మగిడి వచ్చుచోఁ గ్రమక్రమమునఁ
బార్థివేంద్ర నాకు భాగ్య మింకినభంగిఁ, బెద్దయడవిలోనఁ బ్రొద్దుగ్రుంకె. ౯౪

వ. అక్కడ మఱియు నొక్క చిక్కుగలిగె. ౯౫

సీ. ధూళిపర్వఁగ వడిఁ దూర్పువాఱెడుగాడ్పు సారతురంగప్రసార మనఁగ
సంపూర్ణజలమదశ్యామలాకృతు లైన యంబుదంబులు కుంజరంబు లనఁగ
భూరిగర్జితములు భేరీరవములన మెఱపు లాయుధముల మెఱుఁగు లనఁగఁ
గేకినాదములు మహాకాహళము లనఁ జాతకంబులు భృత్యసంఘ మనఁగ
శక్రచాపము[2]విజయధ్వజం బనంగ, నొప్పి భూతవిహిత[3]జీవనోదయమున
నవనినాయక నీదువాహ్యాళిథాక, ననుకరించుచుఁ దోఁచె వర్షాగమంబు. ౯౬

సీ. తొలితొలి సన్నంపుఁదుంపురు లొలుకఁగా వెసఁ దిమితిమి యని[4]ముసురువట్టె
బిసబిస యని గాలి బెట్టుగాఁ బెటపెట గణికలంతంతలు చినుకు లురిలెఁ
బిడుగు పెళిల్లునఁ బడియెనో యనఁగను గడిఁదియుర్ములు బెడబెడ యనంగఁ
గ్రొక్కారుమెఱుఁగు తళుక్కని మెఱయఁగాఁ బాసియుఁ జీఁకు చూపఱఁబెనంగ
నించి కష్టవలు వడిఁ గ్రుమ్మరించినట్లు, పాము వ్రేలాడఁగట్టినభంగి దోఁప
వాన బోరునఁ గురియంగ వఱదనుండి, మిఱ్ఱుఁ బల్లంబు నొక్కటై మేరమీఱె.

ఉ. దండడి దండశూకసమధారలు తోరము లై పడంగ మ
ధ్యందినవేళ యైన నభ మంతయుఁ జీకొని చీఁకుపర్వ న
క్రందినచిహ్నముల్లఱవఁగా నటు బోరన వాన వట్టి దై
నందినకల్పమో యిది యనన్ జలపూరము నిండె ధారుణిన్. ౯౮

వ. అట్టి వర్షోత్తరంబున మార్గంబు జలదుర్గమం బైన- ౯౯

క. తత్కాలమ్మున నిలువక, యుత్క్రోచము చేసి తప్పియును భవదాజ్ఞా
సత్కారముఁ దలఁపుచుఁ[5]జని, యుత్కూలజలాఢ్య[6] మైన యొకనదిఁ గంటిన్.

గీ. అచట నిలుచునంత నవ్వాన వెలియఁగ, నొకఁడు వచ్చె వాని యొద్దికేగి
దైన్యమొంది యేఱు దాఁటించు మని వేఁడు,కొనిన నాతఁ డీయకొనక పలికె.

క. వినుము మహానది దాఁటుట,యును గురువిప్రార్యనిందయును ధర్మసభా
జనవైరము దైవతలం,ఘనమును బరికింప హానికార్యములు సుమీ. ౧౦౨

1. మఱితెమ్మిఁక నైదునుగాక నాకు నైదిచ్చితి—ఐదునునాకు నిప్పుడీవిచ్చితి- 2. చక్రవాకము, 3. సొప్పు-భూగోళహితజీవ- 4. వెసనిదేమిటియని 5. సలుపుచు 6. ఉత్కల్లోలాఢ్య.

క. నారీహృదయంబును వ్యవహారనిజంబును నదీజలాపూరంబుం
జోరుని ధర్మస్థితియును, వైరుల చెలిమియును నమ్మవల దెవ్వరికిన్.[1] ౧౦౩

క. అనలముఁ బన్నగమును దుర్జనుఁ డుదకముఁ గపియు[2] బ్రహ్మచారియు వారాం
గనయును నృపుఁ డగసాలెయుఁ, దనవా రని నమ్మవలదు తత్త్వజ్ఞునకున్. ౧౦౪

క. అనవుడు నివి నీతులు గా, వన వచ్చునె విభునితోడ నాడినపంతం
బున నీపదిరత్నంబులు, గొని చని దర్శించి రాజుఁ గొలువఁగవలయున్.

క. తలకొను మని ప్రార్థించిన, వలనుగ నాకార్యగౌరవ మ్మెఱిఁగి యతం
డలయక యిది సం దనుచును, వలనొప్పఁగఁ బుంటిచేయి వట్టినభంగిన్. ౧౦౬

గీ. అవనిపాలుఁ గొల్వ నవసరం బైనచోఁ, జాలు నింతవడి విచార మేల
యెకమానికంబు లందు నా కిచ్చిన, నిట్టి[3]యవలిదరిని బెట్టువాఁడ. ౧౦౭

వ. అనిన. ౧౦౮

సీ. అడిగిన రత్నంబు లన్నియు నిచ్చితి నేని రాజద్రవ్యహాని పుట్టు
నీఁజెల్ల దని యున్న నీదినం బిచ్చోటఁ దప్పెనా రాజాజ్ఞ దప్పఁ గలుగు
నిలలోని ధనికుల యిండ్ల హయంబులు ధనధాన్యములును గాంచనముమణులు
మృదులాంబరంబులు మృగమదకర్పూరచందనంబులుఁ బరిచారగణము
దానధర్మములు సమాన మై యుండును, వానికంటె భూమివరుని కలిమి
యెక్కుడగుచుఁ జెల్లు నొక్కరాజ్యంబున, రాజ్యమనఁగ నాజ్ఞ పూజ్య మగుట.[4]

వ. అని విచారించు నెడలఁ దొల్లింటి నీతి తలంపునం బడియె. ౧౧౦

క. ధనమునకు దానమును దప, మున కాచారమును రాజ్యమున కాజ్ఞయు జీ
వనమునకు యశము విద్యకు, వినయంబును నీతులకు వివేకము ఫలముల్[5].

క. ధరఁ దగువారలకుఁ దిర, స్కరణంబును సతుల కొండు శయ్యయు నుర్వీ
వరులకు నాజ్ఞాభంగము, సరి నివి యాయుధము లేని చావులు గావే. ౧౧౨

మ. అని చింతించి ధరాతలేంద్ర భవదీయాజ్ఞాసముల్లంఘనం
బున కే నోర్వక యేనుమానికము లాపూర్ణాపగాతోయలం
ఘనపణ్యంబుగ నిచ్చినం గొని లతాగ్రగ్రంధిచే నన్ను నే
పున బంధించి రయంబుతో నతఁడు తత్పూరంబు దాఁటించినన్. ౧౧౩

1. నారుల, వ్యవహారుల, చోరుల, వైరుల యని చిన్నయసూరిగారి పాఠము. 2. బాచికలు ను దుర్జనుండును గన్యకయు—దుర్జనుఁడు జలంబులును. 3. నిట్టి యవలిదరిని- చిన్నయసూరి. నిట్ట= ప్రవాహము. 4. యెక్కుడై చెలంగుసెల్ల దేశంబుల, రాజునాజ్ఞ చాలఁ బూజ్యగుట. 5. బల ముల్—చిన్నయసూరి.

గీ. అరుగుదెంచి నీపదాంబుజంబులు గనుఁగొంటి నాజ్ఞఁ నడప[1]గంటి నేఁడు
రాజుసెలవు[2]లేక రత్నంబు లిచ్చిన,తప్పునకును శిక్ష దలఁపు నాకు. ౧౧౪

క. అనవుడు నృపుఁ డుత్తమమణి,ధన మిచ్చియు విఘ్నమైన తఱి నాజ్ఞాలం
ఘన మొనరింపక వచ్చితి, వని మెచ్చుగఁ జేతి మణులు వానికి నిచ్చెన్. ౧౧౫

ఉ. కావున విక్రమార్కు సరిగావు నృపాలక చాలు నింటికిం[3]
బోవుట మేలు నాఁగ విని భోజుఁడు ఖిన్నముఖారవిందుఁడై[4]
భావములోన నాతని ప్రభావము నీగియు మెచ్చుచున్ సుహృ
ద్భావరయుక్తుఁడై మగిడి పోయెను నెంతయు వింతచొప్పునన్[5]. ౧౧౬

వ. ఇట్లు పంచమద్వారంబున నుండి మగిడి మఱియు నుత్సుకుండై. ౧౧౭

—: ఆఱవబొమ్మ కథ :—

క. లక్ష్మీనాయకసాయకుఁ, బక్ష్మలనయనాంకవామభాగుని ఘనునిన్
లక్ష్మాహిమకరధరు రజ,తక్ష్మాధరసదను మదనదమనుం గొలుతున్. ౧౧౮

గీ. అనుచుఁ గడఁగి భోజుఁ డట గొన్నిదినములు, చనిన విబుధవందిజనులఁగూడి
యింద్రభద్రపీఠ మెక్కు లగ్నంబుతోఁ, బొంతఁ జేరునంత బొమ్మ పలికె. ౧౧౯

క. నిలు నిలువు విక్రమార్కుని, కొలఁదిని నిర్వ్యాజదానగుణ మటు నీకుం
గలుగక యెక్కం బూనుట, చెలఁగి నపుంసకుఁడు బోటిఁ జేరుట చుమ్మీ. ౧౨౦

క. నావుడు భోజనృపాలుఁడు, భావంబున సిగ్గు గదురఁ, బాంచాలిక ! నీ
వావిక్రమార్కు వితరణ, మే నెరవున నొదవెఁ జెప్పు మేర్పడ నాకున్. ౧౨౧

క. అనవుడు నాపుత్రిక యి, ట్లనియెం జిఱునవ్వుతోడ నవనీనాథా
విను మొప్పుగఁ జెప్పెద నా, జననాయకు దానగుణము సామాన్యంబే. ౧౨౨

క. సమరస్థలిఁ గపికేతుఁడు, విమతపురోన్మూలనమున వృషకేతుఁడు మా
నమున నహికేతుఁ డాకృతి, సమతను ఝషకేతుఁ డనఁగ జగతిం బరఁగెన్.

ఉ. అట్టి గుణంబులుం గల ధరాధిపుఁ డాదటఁ దండ్రి భంగిఁ జే
పట్టి వినిద్రబుద్ధిఁ బరిపాలన చేయుచు నుండఁగాఁ బ్రజల్
దట్టము లైనసంపదలఁ దారు కుబేరుని పెంపు మీఱి యే
పట్టున దానధర్మములుఁ బాడియుఁ దప్పక యొప్పి రప్పురిన్. ౧౨౪

వ. ఇట్లు రాజ్యం బఖిలజనమనోరంజకం బగుచుండ. ౧౨౫

---

1. దిరుగ. 2. రాచసెలవు 3 విక్రమార్కునికిఁ గల్గు గుణంబులు చాల వింటికిం- 4 ఖిన్నముఖాబ్జతేజుఁడై. 5. భోజుఁడు పోయెను దొంటి చొప్పునన్.

సీ. కనికని మానినీజనమనోధనములు తోలితోలి గెలుబాడు దొద్దకాఁడు
పువ్వురెమ్మలకు లేమవ్వ మెక్కించుచు నాగజుతోనాడు సంగడీఁడు
రాచిల్కగములకు వాచవిఁ జబ్బనచూఱిగా[1] నొనరించు సొంపుకాఁడు
కోకిలంబుల కెల్ల మూకభావంబులు విడిపింప నడరెడు వెజ్జుతేఁడు
తేఁటికదుపులకును దేనెతోఁ బువ్వొడి, మేపి మరపనేర్చు తీపులాఁడు
ప్రాఁకులకు ముదంబుఁ బ్రాయంబు వాటిల్ల,వింతఁ దోఁచె భువి వసంతుఁ డంత.

వ. అప్పు డామలయాచలంబు నుండి. ౧౨౭

క. వే చని చని ఫణిసతులకు, వాచవి పుట్టించి [2]రత్నవతి యనునదిలో
వీచికలఁ దోఁగి[3] మెల్లన, వీచెం దెమ్మెరలు మరునివీచోపు లనఁ. ౧౨౮

క. మరుఁ డరుదేరఁగ ముందఱఁ, దిరువీథులు దుడుచుకరణిఁ దిరుగుచుఁ బవనుం
డిరవుచెడ వీవ జడియఁగఁ, దరువులఁ గారాకు ధరణిఁ దఱచై రాలెన్. ౧౨౯

క. బలిమియుఁ గలిమియుఁ జెలిమియు, నలవడ వచ్చిన వసంతుఁ డనుచుట్టముతోఁ
గలసిన నెలకొను పులకల, మొలకల క్రియఁ దరుల మొత్తముగఁ జిగురొత్తెన్.

క. చెలరేఁగి మరుఁడు విరహులు, దలఁకంగా దండుగదలు తఱి నతనికి మా
వులు మొదలుగఁదలకొనుబహు, దళములనువసంతుఁడపుడుదగ మొనదీర్చెన్.

క. దీపంబుల క్రియఁ బువ్వులు, దీపింపఁగ మోదుగులు మది న్విరహులకుం
దాపంబు లినుమడింపఁగ, రూపించిన మన్మథాగ్నిరూపము దాల్చెన్. ౧౩౨

క. శ్రీరమణీయవసంతో,దారవ్యాకోచకుసుమతతి వనలక్ష్మీ
భూరివిభూషణభాండా,గారంబులకరణిఁ గర్ణికారము లొప్పెన్. ౧౩౩

క. బహుకిసలయఫలసుమనో,విహితోత్సవపికశుకాళివిహరణసౌఖ్యా
వహమహనీయగృహశ్రీ, సహజము లై చూడ నొప్పె సహకారంబుల్.

సీ. ఫలరసంబులఁ గూడి యలుఁగులు వాఱెడి పూఁదేనియలు వారిపూర మనఁగ
సాంద్ర మధూళికాస్యందమందానిలస్ఫురణంబు తరగల పొం దనంగ
శుకతుండ సదృశకింశుకముకుళంబుల కాంతులు విద్రుమౌఘంబు లనఁగ
మవ్వమెక్కిన వెలిక్రొవ్విరు లెల్లను శంఖమౌక్తికఫేనసంఘ మనఁగఁ
దత్పరాగధూసరోత్పతద్భ్రమరాళి, శీకరంబు లనఁగఁ జెలువు మీఱి
యుదధిభంగిఁదత్పురోద్యానవనభూమి, మాధవాశ్రయమగుమహిమఁదాల్చె.

ఉ. గంధవహుండు వేగరి పికంబులు గాయకపంక్తి మత్తపు
ష్పంధయము ల్బలంబు శుకసంఘము మంగళపాఠకుల్ మహా

1. గుబ్బనచూర- చిన్నయసూరి. 2. రత్నవతి యగునదిలో. 3. దూఁగి.

బంధురకార్యవాది నిజబంధుఁడు చంద్రుఁడు మంత్రిగాఁగ గ
ర్వాంధుఁడు మన్మథుండు దనయాజ్ఞ దలంబుగ నేలెఁ దత్పురిన్. ౧౩౬

క. తత్సమయంబున భూవరుఁ, డుత్సాహము రాజ్యవృద్ధియును మెఱయ వసం
తోత్సవ మొనరింపుద మని, యుత్సుకుఁ డై కదలె వైభవోద్రేకమునన్.[1]

వ. తదనంతరంబున. ౧౩౭

సీ. మంజులమంజీరశింజారవంబులు వీనుల కిందంద విందు లొసఁగఁ
గాంచన కాంచీప్రకాశవిలాసముల్ వలపుల పసిఁడి వన్నియ నిగుడ్పఁ
దారహారోజ్జ్వలస్తనకుంభదీప్తులు ముఖచంద్రకళలతో ముచ్చటాడఁ
దాటంకరోచులం దఱిమిన కన్సోఁగ మెలఁకువ లిరుదెస మెఱుఁగులీన
జల్లిముత్తియములు మొల్లపూదండలు, దళితోడుభంగిఁ దడఁబడంగ
వలయరత్నరుచులు కెలఁకులఁ బొలయంగఁ, దలిరుఁబోఁడు లెదుర నిలిచి రిట్లు.

వ. మఱియుం దదనురూప సఖీజనంబులును, భవ్యసుగంధద్రవ్యహస్తంబు లగు పరిచారికాగణంబులును, విట నట పీఠమర్ద విదూషక వైతాళిక వందిబృందంబులును, భూషావిశేషభూషితదేహంబు లగు నుత్సవసందర్శనాగతోత్సుక సందోహంబులును జేరి యక్కడక్కడ నిరుపక్కియల నిలుచునప్పుడు. ౧౪౦

క. ఒనరించిననీలని నడగని, బొల్లనిఁ, గత్తలాని, గైరని, సారం
గని, జారని, జన్నని, నిమ,వని మొదలుగఁ దెచ్చి నిలిపె వాహకుఁ డెదురన్.?

క అక్కడ నొయ్యనఁ బచ్చల, పక్కెరతురగంబు నెక్కి పతి గదలుచు సొం
పెక్కెఁ దనచిలుకవారువ, మెక్కి వసంతునకు మారుఁ డెదురేగుక్రియన్.

శా. రాజశ్రేష్ఠుఁడు వాగె సన్నల గతుల్ రాజిల్ల రేవంతు న
ట్లాజాడం బురికొల్పునట్టి గతితో నమ్మేరగా మెల్పఁ దా
నాజాడం బుఱికొంచు నట్టి వడితో నామేరఁ దానిల్పుచున్
వాజీంద్రంబు మనోజవం బనఁగ నిర్వ్యాజోద్ధతిం దేలఁగన్. ౧౪౩

క. విద్యుల్లతలకు నెనయగు, హృద్యాకృతులైన వనిత లేతేర మహా
వాద్యంబులు మ్రోయఁగ నృపుఁ, డుద్యానవనాంతభూమి కొయ్యనఁ జనియెన్.

మ. చని యచ్చోట విభుండు చేరె సుమనోజాలప్రవాళావళీ[2]
జనితానేకసకామపంచశరచంచచ్చాపవల్లీగుణ
ధ్వనిశంకావహఝుంకృతిప్రవిలసత్సంగీతభృంగాంగనా
ఘనసంతోషవిశేషకల్పలతికాకందంబు మాకందమున్. ౧౪౫

---

1. వైభవోత్సేకము. 2. జాలాప్తలీలావనీ.

వ. తత్ప్రదేశంబున శంబరభేదివేదికాకృత్యంబులు నివర్తించునంతకుం గృతవాహ నారోహుండై యంకురిత కోరకిత ఫలిత ఫలినంబుల నవలోకించుచున్న యెడ విదూషకుం డొక్క చోట జోద్యభేద్యంబుగా బద్యంబు చెప్పి మామిడి సిరి వడయ వ్రాసితి బత్రిక యందుకొన నవక యవధరింపు మిది తగు ననుచు నాశ్రయించినవారికి మామిడి కాముని గెలుపుం గలిమికి దుంప యగు ననునర్థం బుగలుగ నొకయాకున వ్రాసి చేతి కిచ్చె నది యె ట్లనిన:— ౧౪౬

క. మాకంద మలర వ్రాసితి, మాకంద మనాక చూడు మాకందమిటన్
మాకంద మనుచు జేరిన, మాకందము మదను జయరమాకంద మగున్.

వ. ఇట్లున్న నది చదివి చిఱునవ్వుతో నవ్విభుండు జాణ వవుదు వని పరిణమించిన నతండు చందనాశ్రితవృక్షసౌరభంబుగతి మాకు నిది నీప్రభావంబున నయ్యె నని కొనియాడి మఱియును. ౧౪౮

క. నీ కెన యగు నాశ్రితర,క్షాకుశలత్వమున దన్ను గలసినపుణ్యా
శ్లోకపికమధుకరముల న,శోకంబుల జేయు నిది యశోకంబు చుమీ. ౧౪౯

క. వికలంబుగ నీవాసన, సకలంబును బువ్వులందు సంపూర్ణముగా
వకుళంబులందు రోలం,బకులం బిది దీని జూడు పార్థివముఖ్యా. ౧౫౦

క. భిన్నాగమ బలశంబర,భిన్నాగ మనంగ మిగుల బెంపొందిన యీ
పున్నాగ మవధరింపుము, పున్నాగమనోజ్ఞకీర్తి పుణ్యాగణ్యా. ౧౫౧

క. కంబూపమహంసలనిల,యం బూర్జితమూలబంధ మంభోనిధిగా
జంబూవృక్షము జూచితె, జంబూద్వీపంబుసరి నిజం బూహింపన్. ౧౫౨

క. సంచితపింఛసమంచిత, పంచాయుధమరకతాతపత్రం బన ని
శ్చంచలశాఖాంచిత మగు, చించావృక్షంబు జూడు చిత్తజరూపా. ౧౫౩

వ. దీనిప్రభావం బే మని వర్ణింపం బోలు. ౧౫౪

క. చింత మది లేక మనుజులు, చింతించినకొలది జవులు చేకూర్చుచు ని
శ్చింతులుగా నొనరించెదు, చింతకు సరి గలదె లోకచింతామణికిన్. ౧౫౫

క. ఈచింతపంటిసరిగా, నోచెల యమృతంబు జెప్ప నొప్పునె దానిన్
వాచవి గొని తమజిహ్వల, నేచవులును లేక చెడరె యింద్రాది సురల్.

క. భ్రాంతి వడి కల్పవృక్ష,ప్రాంతంబున గూడు గూర్చు బట్టక సురల
శ్రాంతంబు దీనికై మది, జింతించుట జేసి పరగె జింత యనంగన్. ౧౫౬

క. మును జిగురువ బువ్వన నో,మనగాయల దోరపండ్ల మఱి యారగబం

డినపండ్ల నెల్లకాలముఁ, దనియఁగఁ జవు లొసఁగ నొండు తరువులు గలవే.[1]

క. ఉడుపతి తనలో నమృతము, గడలుకొనియుఁ బెక్కుచవులు గానక కృశుఁడై
విడిచినకళ లన్నియు నీ, గొడిసెల రూపమునఁ జింత గొలువఁగఁబోలున్.

క. వెస నిర్మించిన బ్రహ్మకు, రసికుఁడు మ్రొక్కిడుచు ఫలము రంజిల్లఁగ ష[2]
డ్రసములలో నిది నమలెడు, దెసఁ గని నోరూరు నాదిదేవునికైనన్. ౧౬౦

గీ. గరిత లేని యిల్లు దొరలేని తగవును, జింతపండు లేని వింతచవియుఁ
జనవు లేనికొలువు శశి లేని రాత్రియు, ముక్కు లేనిమొగము నొక్కరూపు.

మ. అని యిబ్బంగి విదూషకుండు చనవున్ హాస్యోచితం బైన చొ
ప్పునఁ దద్‌జ్ఞత్వము నేర్పడం బలుకుచు న్నాభర్తకు న్వాగ్వినో
దనసౌఖ్యంబులఁ బ్రొద్దుపుచ్చు నెడ నుత్సాహంబుతోఁ గామిను
ల్వనసౌందర్యవిలోకలోలమతులై వర్తించి రమ్యోయెడన్. ౧౬౨

క. అడుగులఁ గెందలిరాకులఁ, దొడవులఁ గ్రొవ్విరులఁ గురులఁ దుమ్మెదగుములుం
దడఁబడఁ బడఁతులు బెడఁగడ, రెను నడగలతీవెలనఁ జరించిరి కడఁకన్. ౧౬౩

సీ. ఎలమావిజొంపంపు లివె మాడుమనుచునొండొరులకుఁజూపుచుఁదిరుగువారుఁ
గరములఁ బల్లవోత్తరములఁ దడఁబడ డాయుచుఁ బువ్వులు గోయువారుఁ
బొలుపారఁ దనువులు పుష్పవల్లులతోడఁ గూడ డాఁగురుమూఁత లాడువారుఁ
దిన్ననియేలలఁ దీపులురెట్టింపఁ దీఁగె యుయ్యెల లెక్కి తూఁగువారుఁ
బువ్వుఁదేనియఁగురియుంగఁబొన్న లెక్కి, మెఱుపులట్లుంమువిరులకుమెలఁగువారు
నగుచు బాలికలు వనవిహారలీల, లెనయఁ జెలఁగిరి వనలక్ష్ము లనఁగ నచట.

ఉ. వెన్నలి ప్రేలఁగాఁ బిఱిఁదిప్రేఁకట మొయ్యనఁ గ్రింది కీడ్వఁగాఁ
జన్నులమీఁదఁ గ్రిక్కిఱిసి సందెటిదండలు పొంతనిక్కఁగా
సన్నపుఁగౌనుదీఁగఁ గడుసన్నముగా మునివ్రేళ్ల నిల్చి తాఁ
బొన్నలు గోసెఁ జేతులను బుష్పొడి యొప్పెడుకొమ్మ కొమ్మలన్. ౧౬౪

ఉ. అత్తఱి సత్తలోదరుల కందఱు కందుల కందరాని పూ
గుత్తులఁ జూపి చేకొలఁదిఁ గోయఁడు మీరని గ్రుచ్చి వానికై
యెత్తుచుఁ జేయి దప్పె నని యించుక జాఱఁగనిచ్చి యక్కులన్
హత్తుచు సంగసంగసుఖ మందిరి కొందఱు ప్రేమఁ గాముకుల్. ౧౬౬

1. జవు లొసఁగుచుండుతరువులు గలవే-నిట్టితరువులుగలవే. 2. రసికుఁడు "హణ్ణుశ నున్నరె, కొసవి"యనుచుఁ గన్నడీఁడు నుడువఁడె.

ఉ. దేహము లాకుఁదీఁగెలకుఁ దేఁకువ సూప నవీనగుచ్ఛక
గ్రాహక లైనకాంతలకు ఘర్మజలం బుదయించుచుం బ్రియ
స్నేహరసాకృతిం జెలువు చేకొనఁగా మకరందబిందు సం
దోహసమావృతంబు లనఁ దోఁచెఁ దదీయముఖారవిందముల్. ౧౬౭

ఉ. కాంతుఁడు వోలె సోలి యలకంబులుఁ బయ్యెద లొత్తుచు న్వన
శ్రాంతులు దీర్చుచు న్నగులఁ జల్లనివాసన నావనస్థలో
పాంతనిదాఘవారికణహారివిహారి యనంగ నింతుల
న్సంతస మందఁ జేయుచు వసంతసమీరుఁడు వీచె నయ్యెడన్. ౧౬౮

గీ. పువ్వుఁబోఁడు లంతఁ బుష్పాపచయకేళి, చాలు ననుచు నాత్మసఖులఁ గూడి
భూతలేంద్రుఁ డొక్క చూతతరుచ్ఛాయ, నుంట దెలిసి వేడ్క నొయ్య నగెడి.

గీ. మనసిజునకుఁ బాడసూపెడు, వనదేవత లనఁగ వచ్చి వనజానన లా
జననాయకునిం బువ్వులు, కనుకనిఁ గానుకలు చేసి కనుఁగొని రచటన్.

క. క్రొక్కారు మెఱపుగములను, లెక్కింపను బోయగముల లీలలుగల యా
చక్కనివనితలలోఁ బతి, చుక్కలలోఁ జంద్రు భంగిఁ జూడఁగ నొప్పెన్. ౧౭౧

వ. ఇట్లుతరుణీగణ పరివృతుం డై యచ్చటువాసి చని పురోభాగంబున రంభాస్తం భశోభితంబును మృగనాభిలిప్తంబును ఘనసారరంగవల్లీతరంగితంబును బూర్ణ కలశాలంకృతంబును మరువకావృతపర్యంతంబును నగువేదీమధ్యంబున నరపతి రతిరాజానువర్తి యైన ఋతుచక్రవర్తి నర్ఘ్యపాద్యధూపదీపాదిషోడశోప చారం బుల నారాధించి పంచమహావాద్యప్రపంచంబుల నృత్తగీతాది మహోత్సవం బులు మెఱయఁ గప్పూరాదిసుగంధద్రవ్యంబులతో నింతులతో వసంతఖేలనం బొనర్చె. ౧౭౨

క. వ్యక్తంబుగ సతిపై ను,న్ముక్తం బగు కప్పురంబుముద్దర లల్పా
సక్తం బై యలకలపై, ముక్తాజాలకముచందమునఁ జెన్నొందెన్. ౧౭౩

క. చెలఁగుచుఁ బతి చల్లినఁ దో,య్యలులముఖాబ్జములఁ గొంత యంటి సుగంధం
బలవడియె మెఱుఁగుటద్దం,బుల నంటిన మెఱుఁగుటూలిపొడియును బోలెన్.

క. సురభితహరిదంతరనవ,పరిమళసంకీర్ణపూర్ణపరిమళమునఁ ద
త్తరుణులముఖమకురంబులు, సరజస్సరసీరుహములచందము నొందెన్.

క. సుందరులఁ గూడి వైభవ,బృందారకపతి వసంతపీతాంబరుఁ డై
బృందావనమున గోపీ,బృందాన్వితుఁ డైనకృష్ణువిధమున నొప్పెన్. ౧౭౬

మత్తకోకిల. కుంభినీనికరంబుతో నొనగూడి యాదుమహాటవీ
కుంభిచందము దోఁపగా నతిగుంభితప్రమదంబునన్
గుంభినీపతి మందయానలఁ గూడి వేడుకతోడుతన్
జృంభితాంబర మా సరోవరసీమఁ జేరెఁ గ్రమంబునన్. ౧౭౭

మత్తకోకిల. అందుఁ జొచ్చి చెలంగి సుందరు లందఱు న్ముదమందుచున్
గ్రందుకొంచుఁ బరస్పరం బుదకంబు మోములఁ జల్లుచు
న్ముందఱం దను ముట్టుకొమ్మని మున్గి దప్ప్వలఁ దేలుచుం
జందనంబు గరంగ లీలలు సల్పి రోలలు వాడుచున్. ౧౭౮

సీ. వదనదర్పణములు వారిరుహంబులు నలకజాలకములు నలికులములు
లోలనేత్రంబులు నీలోత్పలంబులుఁ గుచకుంభయుగములుఁ గోకములును
బాహువులును బిసప్రకరంబులును లోఁతుగలనాభిమండలములును సుళ్లుఁ
దమలోన సరి యనఁ దారతమ్యము చూడ నిన్నియు నొక్కచో నితఁడు గూర్చె
ననఁగనంగనాసహితుఁడై యవనివిభుఁడు, యమునఁ గ్రీడించుగోపికారమణుకరణి
దివ్యనదిలోన నప్సరఃస్త్రీసమేతుఁ, డైన వజ్రినాఁ జెలఁగెఁ బద్మాకరమున.

క. వెలికిలఁబడి యీఁదెడునెడ, జలసంవృతగాత్రి యైనసతివదనముతో
నలవడఁగఁ జన్ను లొప్పెను, జలజాతము పొంతనున్న జక్కవ లనఁగన్.

క. ఓలోల యనఁగ నెచ్చెలి, యాలోఁ దను ముట్టవచ్చు టది గని పెలుచన్
లోలాక్షి మునిఁగి యీఁదెను, మీలకడనునయనరుచులు మెఱయించు క్రియన్.

క. కామినులు చేరి మెలఁగం,గా మును నిర్మలము నధికగంభీరము నౌ
నామడుఁగు గలఁగె ననఁగాఁ, గాముకచిత్తములు దానఁ గలఁగుట యరుదే.

క. పొలఁతులతనువుల జాఱిన, మలయజమును విరులు నెరయ మడుఁగొప్పె సము
జ్జ్వల మగువెన్నెలఁ జుక్కలు, గలయంగొని నిండియున్న గగనము భంగిన్.

వ. అంత జలకేళి చాలించి. ౧౮౪

ఉ. కన్నులఁ గెంపు దోఁప నలికంబుల మౌక్తికజాలకాకృతిన్
సన్నపుబిందువు ల్మెఱయ జాఱిన కేశభరంబు లొప్పఁగాఁ.
జన్నులనంటి పయ్యెదలు చందనపంకముచంద మందఁగా
నన్నరనాథుతోఁ వెడలి రంబురుహాకర మంబుజాననల్. ౧౮౫

వ. అంతం దదీయతటప్రదేశంబున ముక్తసిక్తవసనుం డగుచు వసుంధరారమణుండు
మెత్తనిపొత్తులం దనమేని తడియొత్తిన యనంతరంబ- ౧౮౬

గీ. మలయజంబు నలఁది మౌక్తికహారంబు, లమర నుజ్జ్వలాంబరములు గట్టి
యమృతవీచి మిశ్రమై విశ్రమించిన, మందరాద్రిఁ బోలె మనుజవిభుఁడు. ౧౮౭

వ. అట్టిచందంబున నాచందనగంధులును జాదనకావులును బట్టెడకావులును జెంగావులును గవంబకావులును గరకంచులును బొమ్మంచులును ముదుగుబొమ్మంచులును ముయ్యంచులును జిలుకచాళ్లును వేటచాళ్లును నిండువన్నెలును నుఱుతచాఱల వన్నెలును గంటకివన్నెలును బుప్పొడి వన్నెలును రుద్రాక్షవన్నెలును నాగబంధంబులును బూజాబంధంబులును జలపంజరంబులును గామవరంబులును సూరవరంబులును దారామండలంబులును హంసావళులును హరిణావళులును మరగావళులును గజావళులును సింహావళులును గ్రాపదీస్వయంవరంబులును లక్ష్మీవిలాసంబులును మదనవిలాసంబులును వసంత విలాసంబులును రత్నకీలితంబులును రాయశృంగారంబులును గనకదంశెలును గచ్చిలంబులును గర్పూరగంధులును బారువంపుగంధులును శ్రీతోఁపులును శ్రీరామతోఁపులును శ్రీకృష్ణవిలాసంబులును జేబులును సుగిపట్టంబులును సన్నవలిపంబులును వెలిపట్టులును హొంబట్టును బులిగోరుపట్టును నుదయరాగపట్టును నేత్రపట్టును వజ్రపట్టును ననుపేళ్లు గలపుట్టంబులు గట్టుకొని పాదముద్రికలును మంజీరంబులును హంసకంబులును మణిరశనాగుణంబులును ముక్తాఫలావళులును బదకంబులును నంగదంబులును నంగుళీయకంబులును గ్రైవేయకంబులును రత్నతాటంకంబులును భ్రమరకంబులును లాలాటికంబులును మౌక్తికజాలకంబులును శేఖరంబులును నాపెగాఁ గల యలంకరణంబులు ధరియించి యగరు చందన హరిచందన ఘనసారోదయభాస్వరమృగమదప్రముఖనిఖిల వాసనల నాశావకాశంబులు వాసించుచు నృపరత్నంబుం జేరునంత. ౧౮౮

క. అంగీకృతశృంగారకు,రంగీయనాంతరంగరంజకరంగ
ద్భృంగీరవహృదయంగమ,భంగీసంగీతుఁ డగుచుఁ బవనుఁడు వీచెన్. ౧౮౯

వ. అట్టి యుల్లాససమయంబున. ౧౯౦

క. రూపముగల యానందము, చూపించిన మన్మథుండు రుచిరాకృతితో
దీపించెను శృంగారము, భూపతి యని కొలిచి చెలమిఁ బొలఁతుక లెల్లన్.

క. ఆవేళ భూమివల్లభుఁ, డావెలఁదులు గొలువ నొప్పె యక్షవధూబృం
దావృతుఁ డగు ధనదు నిగతి, దేవస్త్రీసహితుఁ డైన దేవేంద్రుక్రియన్. ౧౯౩

వ. ఇట్లనల్పకాలంబు విశ్రమించుచున్న యెడల ననతిదూర మాకందవనంబునుండి

యొక్క భూసురుండు చనుదెంచి తన్మహోత్సవం బవలోకించుచు భూలోకస్వర్గ
లోకం బిది గదా యితఁడు గదా మహాభాగ్యవంతుం డని కొనియాడుచు
మున్ను దా నధిక దారిద్ర్య పీడితుం డగుటం జేసి తన్ను నిందించికొనుచుఁ
దనలోన. ౧౯౩

క. ధాత్రి దరిద్రుఁడు సభల న,పాత్రుఁడు కడు ముచ్చు మిత్రబాంధవులయెడం
బుత్రకళత్రంబులయెడ, శత్రుం డఁట వాని బ్రదుకు చాకొం గాదే. ౧౯౪

క. ఇలలో నెవ్వని కర్థము, గల దాతఁడు మాన్యుఁ డుచితకార్యజ్ఞుఁడు ని
ర్మలుఁడు బలవంతుఁ డాఢ్యుఁడు, కులతిలకుఁడు సభ్యుఁ డధికగుణగణ్యుండున్.

మ. అని చింతించి మహీసురుం డొకయుపాయం బాత్మనూహించి ము
న్నొనరం జేసిన చండికాచరణపాదోపాస్తి చాలించి యా
జనపాలాగ్రణిపాలికిం జని మహాసంపత్తి యర్థించి కై
కొన నిం దొప్పు నటంచు వచ్చె మదిఁ గోర్కుల్ తీఁగ లై సాఁగఁగన్. ౧౯౬

వ. అతనిం జూచి యి ట్లని దీవించె. ౧౯౭

క. "భూయాత్తే సంప ద్దీ,ర్ఘాయు ర్భవతే" యటంచు నాశీర్వాదో
పాయనములతో నృపుఁ గని, డాయం జని నేర్పు చొప్పడరఁగాఁ బలికెన్.

ఉ. అంబుజబంధుతేజ మధురామ్రవణంబున నుండి సర్వలో
కాంబిక యైనచండికఁ బ్రియంబునఁ గొల్వఁగ నాకు నూఱువ
ర్షంబులు వోయె నంతటఁ బ్రసన్నత దేవత నిన్ను నర్థరా
త్రంబున దంతపంక్తి విశదద్యుతిచంద్రిక పర్వ ని ట్లనెన్. ౧౯౯

క. నీచేసినతపమునకు య,థోచితముగ విక్రమార్కుఁ డొసఁగెడు నతనిన్
వే చని వేఁడుము నావుడు, నీచక్కటి నిన్నుఁ గొల్వ నేఁ బనివింటిన్. ౨౦౦

వ. అని విన్నవించిన నవ్వసుంధరాపురందరుండు చండికయే యి ట్లాన తిచ్చెనో కా
క యీవిప్రుండే నెపంబున నన్నుబ్బించి ధనంబు వడయం జూచెనో యెట్లైన న
న్నంతటివానింగాఁ దలంచి వచ్చుటంజేసి యీతని యాశాపరిపూర్తి చేసెద నని
నిశ్చయించి. ౨౦౧

గీ. దేవిమాట కల్ల గావింపఁగా రాదు, నిన్ను రిత్త వంప నీతి గాదు
నీతపోమహత్త్వనియతికిఁ దగునంత,యనఘ యిష్ట మెద్ది యడుగు మనిన.

క. మాకందవనములో ని,చ్చాకీర్తులు వెలయునట్లు చండికపేరన్
నాకౌకనగరము వలయును, జేకొని నిర్మింపు రాజశేఖర యనినన్. ౨౦౩

సీ. సంతోషమున మహీకాంతుఁ డచ్చటి కేఁగి సర్వసామగ్రియుఁ జాలఁ గూర్చి
మహనీయగృహములు మండపంబులు సోమసూర్యవీథులుఁ గోటచుట్టుపరిఖ
లనునొందఁ జాడికాయుతనంబు నాపురిఁ గట్టించి కాఁపులఁ బట్టు కొలిపి
నియుతసంఖ్యములుగ హయముల బంట్లను నాఱునూఱేన్గుల నతని కిచ్చి
రాజుఁ జేసి పిదప రాజుకట్నంబున, కనుచు మూఁడుకోటు లర్థ మొసఁగి
పటహపటునినాదభంగి దిక్కులఁ గీర్తి, పిచ్చలింప మగిడి వచ్చెఁ బురికి. ౨౦౪

క. కావున నాతని సరిగా, నీవీగతి భూమి కీర్తి నెఱపిన నెక్కం
గావచ్చు నిట్టి వితరణ, మేవెరవున దొరకదేని నింటికిఁ జనుమా. ౨౦౫

వ. అని పల్కుటయు. ౨౦౬

క. ఉల్లంబున భోజమహీ,వల్లభుఁ డాశ్చర్య మంది వదనాబ్జమున
న్వెల్లఁదనము వాటిల్లఁగ, నల్లనఁ దాఁ దిరిగి చనియె నంతఃపురికిన్. ౨౦౭

శా. చక్రీభూతకఠోరశార్ఙ్గవితతజ్యావల్లరీముక్తబా
ణక్రూరోగ్రసమానసంస్ఫురణకీర్ణజ్వాలపుంఖీభవ
చ్చక్రాస్రద్యుతిమాత్రనిర్దళితరక్షఃపక్షపాతద్విష
చ్చక్రాటోపతమఃప్రసారుని మహాచక్రీశపర్యంకునిన్. ౨౦౮

శా. ఆలోలాలకజాలభృంగయుతవక్త్రాంభోరుహాంభోజభ్రాంతిత
ప్రాలేయాద్రితనూభవాకృతిమతిప్రాప్తాంధకచ్ఛేదనో
త్తాలాభీలకరాళశూలధరణత్రాతామరవ్రాతపూ
జాలక్ష్మీయుతపాదపద్మయుగళుం జంద్రార్ధచూడామణిన్. ౨౦౯

మాలిని. ఉరగనికరవేషీ యోగనిద్రాభిలాషీ
గిరిధరవరదాయీ క్షీరవారాశిశాయీ
పురవిదళనదక్షా పుండరీకాయతాక్షా
స్మరహరహరిరూపా సత్యనిత్యస్వరూపా. ౨౧౦

గద్యము. ఇది రాయగజగంధవారణ నైరిమండలికఘోకఫణీంద్ర వీరఘోట్టవిభాళాది
బిరుద ప్రకటచారిత్ర కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవి
ళాంధ్ర మహారాష్ట్రభూపాలరూపమాపురసుందరచరణారవింద సనదప్రోలి పుర
వరాధీశ్వర వెలనాటి పృథ్వీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీ కొఱవి వెన్నయా
మాత్యపుత్ర హరితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసవరాజతనూజ గోప
రాజ విరచితం బైన సింహాసనద్వాత్రింశిక యను కావ్యంబునందు విక్రమార్కు
కృతజ్ఞత్వ దాతృత్వప్రశంసనం బన్నది తృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక.

చతుర్థాశ్వాసము.

—: ఏడవబొమ్మ కథ :—

క. శ్రీస్తనకుంకుమసదృశగ, భస్తిసమూహప్రశస్తిపరిదీపితవ
క్షః స్థలపటుతేజోమయు, కౌస్తుభకమనీయువేఁడెద గంసద్వేషిన్. ౧

చ. తలఁపున నిల్పి పెద్దల హితజ్ఞులఁ దద్జ్ఞులఁ గూర్చి భోజమం
డలవిభుఁ డిష్టలగ్నమున డాసి మహాసన మెక్కఁ బూనఁగాఁ
బలికెఁ దదీయపుత్రిక నృపాలక నిల్వుము విక్రమార్క భూ
తలపతిఁ బోలు తెంపు బలదర్పము లేకిట నెక్కవచ్చునే. ౨

క. అనవుఁడు నాతనిసాహస, మును సత్త్వము నెట్టిచందమునఁ బెం పొదవె
న్వినిపింపు మనిన నుల్లస, మున నేడవబొమ్మ పలికె భోజునితోడన్. 3

శా. సత్యాలంకృతభాషణాభరణుఁ డుత్సాహప్రశస్తోదయుం
డత్యాసన్నహితోపభోగ్యవిభవాయత్తాధికప్రాభవ
ప్రత్యాదిష్టసురేశ్వరుండు నయసంపన్నిత్యుఁ డా విక్రమా
దిత్యుం డుజ్జయినీపురిం బరఁగె నాదిత్యప్రభావుం డనన్. ౪

వ. ఇట్టి విధంబున సతంబు వ్యసనరాగద్వేష కామక్రోధలోభమోహ మదమత్సర విరహిత సుజనప్రాజ్యం బగు రాజ్యంబు సేయ న్విద్యయందు వ్యసనంబును, కీర్తి సంపాదనంబునందు రాగంబును, బాపంబునెడ ద్వేషంబును, సంతతిసమృద్ధుల యెడఁ గామంబును, ధర్మవిరోధుల యెడఁ గ్రోధంబును, దుర్విషయంబులకడ లోభంబును, శిశువులకడ మోహంబును, బరోపకారంబులయెడ మదంబును, దానంబులయెడఁ బరస్పరమత్సరంబును బ్రవర్తిల్లఁ బ్రజలెల్ల నుల్లంబుల నుల్ల సిల్లుచు భూవల్లభుగుణంబులం బెల్లు గొనియాడుచుండ. ౫

ఉ. అన్నరనాథుపీట ధనదాఖ్యుఁడు సద్గుణుఁ డర్థసంపదం
గిన్నరనాథసన్నిభుఁడు కీర్తివిశాలుఁడు దానధర్మసం
పన్నుఁడు నీతిమంతుఁడు కృపాపరిపూర్ణుఁ డుదారబుద్ధి వి
ద్వన్నుతశాలి వైశ్యకులవర్ధనుఁ డుండుఁ బ్రజానుకూలుఁ డై. ౬

గీ. అతఁ డనుదినంబు నవనిసురులఁగూడి, ధర్మశాస్త్రగోష్ఠి దగిలియుండి
యైహికంబు దక్క దని పరం బెఱుఁగుచు, విహితసకలదానమహిమ నెగడె.

క. హింసాతరంగితం బగు, సంసారపయోధిలోన జనులకు నెల్లం
గంసారిపాదపంకజ,సంసేవయె నావ యని ప్రశంసింపంగన్. ౮

క. ఈక్రమమును విని ధనదుం, డస్మారప్రియుని ద్వారకాధీశ్వరునిం
జక్రధరుని దర్శింప ను,పక్రమమునఁ బతికిఁ జెప్పి పయనం బయ్యెన్. ౯

గీ. ఆప్తవర్గసహితుఁ డై యేగి దుర్గంబు, లూళ్లు నదులుఁ గడచి యొక్కనాఁడు
వృక్షరమ్య మగుచు వెలయు నుపద్వీప, మందు[1]విడిసి విశ్రమార్థ మరిగి.

క. స్ఫాటికసోపానంబుల, హాటకమయభైరవాలయమునుముందట మి
న్నేటిగతి శుద్ధజలరుచిఁ, బాటిల్లఁగఁ గనియె నొక్క పద్మాకరమున్. ౧౧

వ. అందుఁ గృతస్నానుండై యొంటిఁ బసిండిగుడిం బ్రవేశించి. ౧౨

శా. ఆలోకం గనియె న్భుజాష్టక విభూషాకీర్ణరత్నప్రభా
జాలోన్మిశ్రితరక్తచందనపయస్సంధ్యాభ్రసంకాశదే
హాలంకారు మహోరగప్రకరజిహ్వాసన్నిభోగ్రానల
జ్వాలాకారకరాళకేశముఖదంష్ట్రాభైరవున్ భైరవున్. ౧౩

క. అట్టిమహాభైరవునకు, దట్టం బగు భక్తితోడ దండాకృతిగాఁ
గట్టెదుర మ్రొక్కి లేచుచుఁ, బట్టికపై నున్న యొక్క పద్యముఁ గనియెన్.

గీ. ఎవ్వఁడైన నిచటి కేతెంచి తనతలఁ, దానె త్రెంచికొనినఁ దక్షణంబ
మొండెములునుదలలు రెండునంటికొనంగఁ,బతియుఁ బడఁతుకయునుబ్రదుకఁగలరు.

వ. అనునట్టి పద్యార్థంబునకుఁ గలంగి తత్పార్శ్వంబ వలోకించుచు. ౧౬

క. చంపుడుగుడి[2]యిది యని యా,దంపతులకళేబరములుఁ దలలుం గని త
త్సంపాదితభయరౌద్రా, కంపితుఁడై సెట్టి బెగడి కన్నులు మూసెన్. ౧౭

క. తదనంతరంబ చెదరిన, హృదయముఁ దనలోన సెట్టికేలకు[3]నిలువం
బొదపెట్టి వెడలి యొక బా,రి దొలఁగె నని విడిదలకుఁ దిరిగి చనుదెంచెన్.

క. ఆరే యచటం బుచ్చి వి,కారవిహీనాత్ముఁ డగుచుఁ గలమునఁ బారా
వారము నడిమికిఁ జని యా, ద్వారావతిపురము సొచ్చి తత్సౌధములోన్.౧౯

మహాస్రగ్ధర. కనియె న్భాపుత్రజిష్ణున్ ఘనదురితమహాఖండనావిర్భవిష్ణున్
వనమాలాలంకరిష్ణున్ వ్రజవనవిహారద్వల్లవీకేళితృష్ణున్
దనుజేంద్రద్రికాసహిష్ణుం దరళమణిమయద్వారకాబద్ధధృష్ణున్
దినకృత్తన్మ్యావరిష్ణున్ ద్విజపతిగతివర్ధిష్ణు గోపాలకృష్ణున్. ౨౦

---

1. అఖిలవృక్షరమ్యమగునుపద్వీపము నందు. 2. చంపెడుగుడి. 3. సెట్టికేనియు.

క. కనుఁగొని యాదేవునకుం, గనకంబులు మణులుఁ బూజ గావించి ప్రియం
బెనయఁ బ్రణమిల్లి నిటలం,బునఁ జేతులు మొగిచి వినయమున వినుతించెన్.

సీ. ఇరుజోడు మొగముల యెట్టివి కొమరుండు నేర్పునఁ బనులెల్లఁ దీర్పుచుండఁ
దప్పనియోజతోఁ దనపిన్నపాపల నాడింపఁ దెల్లని కోడలుండఁ
గలిమిఁ గూర్చు నిల్లాలు కలిమిసేనెమ్మహూర్తిఁ బెంపుడుబిడ్డలఁ బెంచుచుండఁ
గమ్మని యమ్ములు గల్గు ముద్దులపట్టి చిల్లంగి చేతలు చేయుచుండఁ
గాలిప్రేలఁ గన్నగారాబుఁగూఁతును, మొదలివేల్పుఁ గూడి మురియుచుండ
నల్లపాలవెల్లి యిల్లుగాఁ గాఁపుర, మెఱిఁగి చేయు మేటి దొరవు నీవ.

సీ. పాదతీర్థం బతిపావనం బగుటకు శిరమున నిడుకొన్న శివుఁడు సాక్షి
కలఁడన్న నెందైనఁ గలుగుట కుర్విలోఁ బంచిన యుక్కుఁగంబంబు సాక్షి
తలఁచిన యంతనె తలఁగక యర్థుల రక్షించుటకుఁ గరిరాజు సాక్షి
యాచంద్రతారార్కమగు దానశక్తికి ధ్రువపదంబున నుండు ధ్రువుఁడు సాక్షి
తాలిమికిఁ గాలఁ దన్నిన తపసి సాక్షి, భాగ్యమున కాదిలక్ష్మి చేపట్టు సాక్షి
త్రిభువనగురుండ వగుట విరించి సాక్షి, నిన్ను వర్ణింప నలవియె నీరజాక్ష.

నిరోష్ఠ్యదండకము:—జయకృష్ణ! జయకృష్ణ! కృష్ణ! స్థిరాస్యందనస్థాననానాదినధ్యాననానాసితానేకసేనారజోసేకరథ్యాతిరథ్యాళిసన్నాహసన్నద్ధరాజన్యజన్యాగతానన్యసాదృశ్యదృశ్యాంగ హృష్యజ్జరాసంధసంధానయంత్రాదియత్నక్షయాదాయి! నీతిశ్రితాసారసారాంతరజ్ఞానదాసాహితధ్యాన సన్నద్ధతేజఃకళాసంచితానంద! నందాంతరంగాంతరంగన్నిజానందినీరాకరాకారరాకానిశాధీశ! ధీశస్తసంచారసంచేయ! సత్కీర్తినారీలసన్నారదారాధితాచార! ధీరాంగనానాయకాద్యంతరాజాతశాస్త్రార్థసారాశయాగణ్య! గణ్యాకృతిచ్ఛాయ! రాధానిరంతస్తనాద్రిస్థలక్రీడనాయత్తచిత్తస్థిరాసక్తిలీలానటీరంగరంగస్థలీసాధనాహృష్ట! దుష్టాహితాభేదనాకాలసంజాతరాగాఢ్యనేత్రాంతకంసారిహింసాకళాదక్ష! దక్షక్రియానాశనాకారకాశాకరేశాదిగర్జద్గణాధీశశస్త్రీసహస్రీజయశ్రీరణాసార నిస్సారితాకార్తనీరంధ్రతేజోలసచ్చక్ర! చక్రాకృతిశ్లాఘనీయాంతశార్ఙ్గాత తజ్జ్యాలతానిర్గతాఖండకాండాగ్రఖండీకృతారాతిసంఘాత! ఘాతస్ఖలత్త్రాళియాహీంద్ర శీర్షాళిరంగక్షితిక్రీడనాహర్షణాశ్చర్యకార్యాంగహారాయతిజ్ఞానసత్యక్షణాసక్తచిత్తాదితేయాదిసిద్ధాంగనాకిన్నరీయక్షసంకీర్తితానంతకీర్తిస్రగాధార! ధారాళధారాధరాకాశనీలాంజనేందిందిరానీలసచ్ఛీకర గ్రాహకాళిందిహేలాక

రాళాగ్రహస్తాదివిశ్రాంతిసాంగత్యశాంతాది సంతత్యహంకార! కారాగతారాతి నాళీకనక్తంచరాధ్యక్ష నిశ్శేషణీశాతనాకేళిశైలజగజ్జాల! జాలాంతగాఢాంధకారచ్ఛిదానందకృత్యాకరాదిత్య! నిత్యాహితస్నేహసంరక్షితాశేష! రక్షస్సతీసంఘదృక్కజ్జలక్షాళనాశీలధారాజలాధారఖడ్గాగ్ర లగ్నాహితానీకరక్తాధర న్యస్తనాళాంతరాసంగి సంగీతసంతుష్టసారంగరంగత్తరంగాదిగంగానదీకారణాంఘ్రి! స్థిరానంద సంక్రందనాగ్నిర్యక్షజాతాదితేయాంగనీరాధినాథానిలాధీశ గంగాధరాద్యష్ట దిగ్రక్షకశ్రేణికాశేఖరానర్ఘ్యరత్నాళినీరాజనారాజితాకార! కాంతిచ్ఛటాకాంత సంధానితాలీల! లీలాలసచ్చారిణీగీతనీరేజసంచారిణీరాజ రాజాగ్రణీ. ౨౬

మ. అనుచుం బెక్కువిధంబులం బొగడి సాష్టాంగంబుగా మ్రొక్కి ధ
న్యునిఁగాఁ దన్నుఁ దలంచికొంచు జనమాన్యుం డౌచు నుజ్జేని క
ల్లన నేతెంచి మహీతలేంద్రు నధికాహ్లాదంబుతోఁ గానుక
ల్గొని దర్శించిన నావణిక్ప్రవరు సద్గోష్ఠిం బ్రియం బందుచున్. ౨౭

గీ. వైశ్యచంద్ర నీవు ద్వారకానాయకు, చరణసేవ కేగి తెరువు నందుఁ
గ్రొత్త యేమి గంటి వత్తెఱం గెఱిఁగింపు, మనిన ధనదుఁ డిట్టు లనియెఁ బతికి.

క. ద్వారవతి కేగు తెరువునఁ, బారావారంబులో నుపద్వీపమునన్
భైరవుగుడిలోపల నతి, భైరవభావార్థమైన పద్యముఁ గంటిన్. ౨౮

వ. అది యెట్టిదనిన. ౨౯

గీ. ఎవ్వఁడైన నిచటికేతెంచి తనతలఁ, దానె త్రెంచుకొనినఁ దత్క్షణంబ
[1]మొండెములు దలలు రెండునంటుకొనంగఁ, బతియుఁబడఁతుకయును బ్రదుకఁగలరు

క. కథ గాదిది ముందట నా, మిథునము మొండెములుఁ దలలు మేదినిఁ బడవే
ప్రథహేతువులైనవి తత్, కథనంబున నామనంబు తలఁకెడు నిపుడున్. ౩౦

ఉ. నావుడు విక్రమార్కుఁడు మనంబున నుత్సుకుఁడై వణిక్పతీ
నీ వటు రమ్ము పోద మని నిర్మలఖడ్గసహాయుఁ డౌచు నా
త్రోవన యేగి యచ్చటి సరోవరతీర్థము లాడి రక్తపూ
జావృతుఁడైన భైరవుని సద్మము డగ్గఱి సెట్టి మాన్పఁగన్. ౩౧

శా. తద్ద్వారంబున సెట్టినుంచి చని యంతర్వేదిపై భుక్తిము
క్తిద్వారం బగు కాళినాథునకు భక్తిన్ మ్రొక్కి సంతుష్టుఁడై

1. రుండములకుఁ దలలు రెండునంటుకొనంగ?—రుండములకుఁ దలలు రెండు— చిన్నయ్యసూరి.

యుద్వేగస్థితినుండి ధైర్యమతితో నుర్వీశుఁ డచ్చో మను
ష్యద్వంద్వద్విశిరఃకబంధములుఁ బద్యంబు న్నిరీక్షించుచున్. ౩౨

క. తదుద్యోగవ్యంజక మగు, పద్యార్థం బెఱిఁగి దాని భావంబునకున్
సద్యోనిర్ణయముగ నృపుఁ, డుద్యోగముచేసె సాహసోద్ద్యోతితుఁడై. ౩౩

గీ. భూపశేఖరుఁడు "పరోపకారార్థ మిదం శరీర" మనుచుఁ దలఁపుకొలఁది
మృత్యుజిహ్వవోలె మెఱుఁగులీనెడునట్టి, కడిఁదియడిద మెత్తి మెడకుఁ బూనె.

క. ఆలోన నతని సాహస, మాలోకించుచుఁ బ్రసన్నుఁడై పార్థివ నీ
పాలం గలిగితి నని భూ,పాలునిఖడ్గంబు క్షేత్రపాలుఁడు పట్టెన్. ౩౫

ఉ. అప్పుడు మొండెముల్ దలలు నంటుకొనంగ వధూవరుల్ ప్రియం
బొప్పఁగ లేచి మ్రొక్కిన సముత్సుకమానసుఁ డౌచు భైరవుం
డిప్పటిసాహసంబునకు నే నిదె మెచ్చితి నిష్ట మేర్పడం
జెప్పుము నీకు నిత్తు నిటఁ జేకుఱ నన్న నతండు మ్రొక్కుచున్. ౩౬

గీ. దేవదేవ వీరికీవిధంబున శిర,శ్ఛేద[1]కృత్య మేల సిద్ధ మయ్యె
నాన తిమ్ము నాకు నని విన్నవించిన, భైరవేశ్వరుండు పలికె నిట్లు. ౩౭

క. రత్నోద్భవుఁ డనఁగా నొక, రత్నవ్యవహారిసుతుఁడు రత్నంబుల కీ
రత్ననిధిలోనఁ దిరుగుచు, యత్నంబున నిచట విడిసె నాప్తులుఁ దానున్.

క. తద్వేళ మఱియు నొకఁడు స,రిద్వల్లభసలిల ముత్తరింపఁగ నొకచో
నుద్వాహమునకు నేగుచు, నీద్వీపముఁ జేరె నిజసుహృద్వర్గముతోన్.

వ. ఇక్కడ నయ్యిద్దఱు నిట్లొండొరువుల మహిమలు మెఱయింపుచుఁ గలసి మాటలాడునెడ రత్నోద్భవుండు నీనామం బెద్ది యేదేశంబునుండి యెచటి కేఁగుచున్నాఁడ వనిన నతండు నేఁ జంద్రకేతుం డనువాఁడ మగధదేశంబు నుండి రత్నద్వీపంబున కేఁగుచున్నవాఁడ నం దొక విశేషంబు గలదు. ౪౦

క. పద్మాకృతి రేఖలు కర,పద్మంబుల నొప్పుచుండఁ బద్మకు నెనయై
పద్మావతి యనుకన్యక, పద్మానన గలదు జాతి పద్మిని యనఁగన్. ౪౧

క. ప్రస్తుతలావణ్యగుణని, రస్తప్రసవాస్త్రమోహనాకారిణి సం
త్రస్తకురంగేక్షణ తా,లస్తని యది మదనరాజ్యలక్ష్మియుఁ బోలెన్. ౪౨

చ. కలువలుఁ జక్రవాకములుఁ గంజములు న్బిసకాండము ల్మనం
బలరఁగ దీని లోచనకుచాననబాహుసమానలక్ష్మి గా

1. దేవ వీరికిట్టి తెఱఁగున నీశిరశ్ఛేద.

వలయు నటంచుఁ గోరి యుదవాసమునందుఁ దపంబుసేయుచు
న్నిలుచుటఁగాక యెప్పుడును నీటఁ జలిం బడనేల వానికిన్. ౮౩
గీ. ఇట్టికన్య నాకు నిచ్చెద రమ్మని, దానితండ్రి తొల్లి తగినవారిఁ
బనిచినాఁడు గానఁ జనియెద ననుడు రత్నోద్భవుండుఁ దాను నుత్సహించి.
క. ఆతరుణి యెవ్వరికి నా, నాతనిబ్రదు కొప్పు ననుచు ననురక్తి మనో
జాతునిచేఁతలఁ బడల నతీతము మును విన్నభంగి దిట్టతనమునన్. ౮౫
క. ఆకన్నియఁ దజ్జనకుఁడు, నా కిచ్చెద నంచు మొన్న నయము బ్రియము
గైకొనఁగఁ జెప్పి పుచ్చిన, నాకడ కే నేఁగుచంద మది యెఱుఁగవొకో.
వ. అనుడు మత్సరసముత్సేకంబున. ౮౭
క. అతనిపలుకులకు నాతం, డతికుపితుండైన వాఁడు నధికక్రోధా
న్వితుఁ డయ్యెను "మూలంనై, రతకోః స్త్రీ" యనినమాట ప్రకటంబయ్యెన్.
శా. అన్యోన్యం బిటు దూలుచు న్వనమునం ద దేఁగుచో[1] నెవ్వనిం
గన్యారత్నము గోర దాతఁడు కులోత్తరంబు వాణిజ్యమున్
సన్న్యాసంబును జేఁత పంత మని మాత్సర్యంబుతో నాత్మసా
జన్యం బెల్లఁ దొఱంగి[2] లేచి చనుచో సంకల్పసంసిద్ధికై. ౮౯
క. సద్భావము గైకొని రత్నోద్భవుఁ డీఁక దైవబలము యుచితం బని తా
నద్భుతముగ మ్రొక్కుచు నిట, మద్భవనముఁ జొచ్చె దురభిమానముపేర్మిన్.
క. గుడిసొచ్చి నాకు సాఁగిలఁబడి మ్రొక్కుచుఁ బలికె నెన్నిభంగులనైనం
బడఁతుక యిది నా కబ్బిన, మిడిదల యొప్పించి నిన్ను మెప్పింతుఁజుమీ. ౯౧
చ. అని యొడఁబాటు చేసి వినయంబున మ్రొక్కుచు నేఁగి చంద్రకే
తునిపని కేతు వుట్టఁ దనదొడ్డతనంబు నటించి రత్నకాం
చనమయ మైన దీవి రభసంబునఁ జేరి కడంకఁ గన్యకా
జనకుని గాంచి చెప్పె నిజసంవరణోద్యమ మప్పు డేర్పడన్. ౯౨
సీ. ఆతఁడి నాచంద్రకేతుండు చనుదెంచి తనరాక చెప్పినఁ దద్దురుండు
నిద్దఱి కర్చన లిచ్చినఁ దాంబూలగంధపుష్పాక్షతల్ గైకొనంగఁ
దొడవుల కెల్లను దొడవైన కన్నియఁ దొడమీఁద నిడుకొన్న యెడ నొకండు
తెల్లసంపెంగలు దివ్యంబు లివి యని సముముగా నిచ్చినఁ జంద్రకేతుఁ
డిదియ మేలని తనతలఁగదియఁదుఱిమెఁ, దొలుత దేవయోగ్యములనఁ దోడియాతఁ
డిష్టదేవత కర్పించి యెలమిఁ బిదప, వీని ముఁడిచెద నని యొడిలోన దాఁచె. ౯౩

1. న్వనమె నేఁడందేఁగుచో 2. దొలంచి

చ. ఇరువురచేష్టలం గని మృగేక్షణ యల్లన లేచి హంసనుం
దరగతి లోనికిం జనినఁ దండ్రియు నిద్దఱపేళ్లు జాడలుం
జరితములుం దగం దెలిసి సామ్యము గల్గిన వీరిలోన నె
వ్వరి నవుఁ గా దనం జను వివాదము బాలికచేతఁ దీఱెడున్. ౫౪

క. ఆతరుణి మెచ్చి కైకొను, నాతఁడె మాయల్లుఁ డనుచు నచటికిఁ జని క
న్యాతిలకముఁ జంకిట నిడి, వాతెఱ ముద్దిడుచు బుజ్జనంబునఁ బలికెన్. ౫౫

గీ. ఒడిఁ బ్రసూనముల్ దాఁచె రత్నోద్భవుండు
తుఱిమికొని యుండెఁ జంద్రకేతుండు దొల్త
నీకొలఁది యిద్దఱందును నీకుఁ జూడ
నొప్పుగా రసికుఁ డెవఁడొ చెప్పు మనిన. ౫౬

క. పువ్వులు గొను మని యిచ్చిన
యవ్వేళన తుఱుముకొన్న యతఁ డెవ్వఁడొ వాఁ
డివ్వసుమతి నస్థిరుఁ డగు
నవ్వంబడు నొరులచేత నాకుం జూడన్. ౫౭

వ. అనినఁ దండ్రి విని యితండె జాణ యని నాఁడు నీతివాక్యంబు దోఁచుచున్న
యది యది యెట్లనిన. ౫౮

క. వనితాభోగము లంచను, ధనము సుభాషితము విరులుఁ దాంబూలముఁ బం
డినపండ్లును సిద్ధాన్నం, బును దడయక కొన్నవాఁడె భువి జాణ యగున్.

వ. అనినం బద్మావతి యీనీతివాక్యంబు దప్పు దిప్పటి కుసుమంబులు దివ్యంబు
లని యిచ్చుటం జేసి తోడియాతండు దేవతార్పణంబు చేసి మఱి ముడిచికొ
నం దలంచె నెయ్యి పాలలో నొలుకుటయ్యె దేవతాపరాయణుం డగుట సక
లమంగళహేతువు మానుషబలంబుకంటె దైవబలంబు ప్రబలంబు మఱి యుం
తియకాదు. ౬౦

క. ఆకుసుమంబులు దేవత,కై కోరికి డాఁచికొనినయది చూడంగా
నీకడకు వచ్చునెడ నను,గైకొనుటకు మ్రొక్కు టొకటి గలుగఁగఁబోలున్.

మ. అనినం గూఁతు నలంకరించి మది నెయ్యం బెచ్చుటం బుట్టె నా
తనిపై వైపుము వాఁడె భర్త యని నూత్నంబైన పుష్పస్రజం
బెనయం జేతికి నిచ్చి బంధులు నిజాభీష్టార్థముల్[1] వచ్చుక్రం
దున వాద్యంబులు మ్రోయఁగా నెలమితోఁ దోడ్కొంచు నేతెంచినన్. ౬౧

1. భీష్టాఘముల్.

క. రత్నద్వీపంబునఁ గల, రత్నంబులలోనిదివ్యరత్నము[1] కన్యా
రత్నము దా వనమాలిక, రత్నోద్భవుమీఁద వైచె రాగం బడరన్. ౬౩

వ. అవ్వేళం బద్మినీరాగకారణంబగు గగనరత్నంబుపగిదిం బద్మావతీకృతానురాగుం డగురత్నోద్భవు శుభోదయంబునం జంద్రకేతుండు ప్రభాతచంద్రుక్రియం బ్రభాహీనుండై లోనం గుందుచు జలధిఁబడందలంచిన నది తెలిసి యాసెట్టి తనతమ్ముని కూఁతుఁ గుముద్వతి నిచ్చెదనని యతనిరాకసఫలంబుగాననునయించి తెచ్చి.

ఉ. సంపద సొంపుమీఱఁగఁ బ్రసన్నమనస్కుఁడు సెట్టి వేడ్కతోఁ
బెంపడరంగ నల్లునకుఁ బెండిలిచేసి తదీయసత్త్క్రియా
లంపటుఁడై సువర్ణదశలక్షధనం బరణంబు నిచ్చి యా
దంపతు లుల్లసిల్లఁగఁ బదంపడి వారల నంపె నింపునన్. ౬౫

క. రత్నోద్భవుండు నిట కతి, యత్నంబున వచ్చి వంచితాప్తజనుండై
నూత్నవివాహశ్రీ యగు, పత్నిం జేపట్టి నాసుభవనము సొచ్చెన్. ౬౬

వ. చొచ్చి ప్రణమిల్లి. ౬౭

శా. దేవా మ్రొక్కెద వచ్చె నంచు శితశస్త్రం గంఠనాళంబు స
ద్భావాధిక్యము దోఁపఁ ద్రెంచుకొనినం బద్మావతీకన్య ప్రే
మావేశంబును భక్తియు న్నిగుడఁగా నాభంగి నిచ్చో నిజ
గ్రీవాచ్ఛేదము చేసి వ్రాలెఁ బతిపైఁ గీర్ణోచ్ఛలద్రక్తయై. ౬౮

చ. అటఁ దమమూఁకలోన హితు లాతనిఁ గానక జాడ వట్టి యి
చ్చటి కరుదెంచి తున్కలయి చచ్చినవీరలఁ జూచి మద్గృహం
బిటనట నాదటం బొరలి యేడ్చుచు నెత్తులు మొత్తుకొంచు ను
త్కట మగుదుఃఖవహ్నిఁ గడుఁ గ్రాఁగిరి వేఁగిరి దోఁగి రశ్రులన్. ౬౯

సీ. తదనంతరంబ యిద్దఱ నెత్తికొని వెలి కరుగఁ జూచిన నేను గరుణ కల్మి
మీలోన నొక్కఁడు మిడిదల యిచ్చిన దంపతుల్ బ్రదుకుట తథ్య మనిన
నామాట కుల్కి మిన్నక కాలభైరవుం డీలోన నిద్దఱ నిట్లు ద్రుంచె
నింక నెందఱఁ జంప నెంచినాఁడో యని విడిచి కన్గని గుడివెడలి పాటి
రేను నామాట పద్యంబుగా నొనర్చి, వ్రాసి నిలిపితి నంత నెవ్వారలైన
మ్రొక్కఁ జనుదెంచి కాంచి విదిక్కుపడుచు, వెడలిమఱిచూడ రిట వెరవేఁకిపట్టి.

క. వీరాగ్రణి యగు నీచే, వీరిద్దఱు బ్రదికి రింక వేఁడుము దగ నీ
కోరిన కోరిక లిచ్చెద, భూరమణీరమణ సర్వభూతదయాత్మా. ౭౦

---

1. మొదలిరత్నము.

వ. అనుడు నతండు మఱియుం బ్రణమిల్లి. ౭౨

క. సకలార్థసిద్ధికై దేవ! "కతా మైలారు భైరవా" యనుపలుకుల్
ప్రకటంబుగ రాజ్యముతో, వికలత్వము లేనిబ్రదుకు వీరల కిమ్మా. ౭౩

మ. అనుచు న్వేఁడిన వానిసాహసము నత్యౌదార్యమున్ భైరవుం
డనురక్తిం గొనియాడి వారలకుఁ బ్రాజ్యం బైనరాజ్యంబుఁ జం
దనశైలస్థలిఁ గల్గ నిచ్చి తనలోఁ దా సన్నిధిం బొందిరన్
ధనదుం గూడి కడంకతో మగిడె నాథాత్రీశుఁ డుజ్జేనికిన్. ౭౪

క. ఆభూపతి గుణములు నీ, కేభంగుల నైనఁ గలుగ వింక మగుడు మనం
బ్రాభవముఁ గలిమి జాఱఁగ, నాభోజుఁడు తిరిగి చనియె నంతఃపురికిన్. ౭౫

వ. అంతఁ గొంతకాలంబు చనఁగ. ౭౬

—: ఎనిమిదవబొమ్మ కథ :—

క. కాశాబ్జమల్లికాకలి,కాశారదనీరదేందుకైరవహంసా
కాశాపగాంబుహిమసం,కాశాంగవికాసితప్రకాశు గిరీశున్. ౭౭

చ. తలఁపుచు మ్రొక్కి భోజవసుధావరుఁ డిష్టులు దృష్టశాస్త్రవే
త్తలు శకునజ్ఞులు న్నముచితం బగు లగ్నము చెప్పఁగా సము
జ్జ్వలకరవాలహస్తుఁ డయి వచ్చి మహాసన మెక్కఁ బూనఁగా
నిలునిలు మంచుఁ బల్కెఁ గడు నేర్పున నచ్చటి బొమ్మ యిమ్ములన్. ౭౮

క. మోహమున భద్రపీఠా,రోహణ మగు ననుట గుణవిరోధము గాదే
సాహసభూషణుసరిగా, సాహసగుణగణము లేక చనునే యెక్కన్. ౭౯

క. ఇవ్విధమునఁ బలికిన నృపుఁ, డవ్వీరుని బలిమి తెంపు లవి యెట్టి వన
న్నవ్వుచు నప్పాంచాలిక, నివ్వెఱఁగందంగఁ జెప్పె నిర్వచనముగన్. ౮౦

శా. ఆకర్ణింపుము భోజభూవర నిలింపాధీశసంపాదితా
స్తోకస్నేహవివేకనాకయువతీస్తోత్రైకపాత్రుండు ధా
త్రీకాంతాపరిభోగ్యభాగ్యనిధి కీర్తిన్ విక్రమాదిత్యుఁ డి
ల్లేకచ్ఛత్రముగాఁ దనర్చుచు జగం బేలెం గృపాలోలుఁడై. ౮౧

క. ద్వాత్రింశద్భాగములను, ద్వాత్రింశద్ద్వారమైన వజ్రాసనమున్
ద్వాత్రింశదాయుధములున్, ద్వాత్రింశల్లక్షణములుఁ దగునాతనికిన్. ౮౨

సీ. దుర్గరక్షణమును దుష్టశిక్షణమును శిష్టపాలనమును జేయవలయు
వర్ణధర్మములును వనములు గుళ్లును జలజాకరంబులు నిలుపవలయుఁ

గృషియు వాణిజ్యంబు గృహాజీవధనములు నాయుర్వ్యయంబులునరయవలయు
ననదల నర్థుల నార్తులఁ బాత్రులఁ బూజ్యుల విప్రులఁ బ్రోవవలయు
బలముఁదెంపుఁగలిగియలుకయుఁగరుణయుఁ, జలమునిలుకడయునుజరుపవలయు
నయముఁబ్రియమువైరిజయముఁగార్యముఁగొల్వు,నితరరాజగతులనెఱుఁగవలయు.

క. అన నున్న నీతివిధమున, ననువుగ భూపతులవలన నమ్మైయుపవ
ర్తనముల జరిగెడు నృపవ, ర్తనములుఁ దెలియుచు నతండు ధరయేలంగన్.

క. చారులు చనుదెంచినఁ బతి, వారలచే నన్యదేశవార్తలు వినుచు
న్నీరు చరించిన యాకా, శ్మీరంబున నేమి గలవు చిత్రము లనినన్. ౮౬

సీ. వసుధేశ యచ్చట వైశ్యుండు ధనపతి యోజనాయతమైన యొక్క చెఱువు
గట్టించి లోఁతుగాఁ గావింప నందులోఁ బుడిసెఁడునీళ్లును బొడమకున్న
వగచి యింటికిఁ జని మగిడి నిచ్చలు నట్ల వచ్చి యాకట్టపై వెచ్చనూర్చు
చుండఁగా ముప్పదిరెండులక్షణములు గలవానికంఠరక్తంబు లిమ్ము
చెఱువు నిండు ననుచుఁ జెప్పె నంబరవాణి, దాని కాతఁ డట్టివానిఁ గూర్పఁ
బూని యేఁకకోటు లైన బంగారునఁ, బ్రతిమ లేదు నిలిపెఁ, బద్య మొకటి.

గీ. "అవనిఁ ద్రిదశలక్షణాన్వితుఁ డగుధీరుఁ, డిచటఁ గంఠరక్త మిచ్చెనేని
సప్తకోటిమూల్యతప్తకాంచనముల, ప్రతిమ లేదు నతని పాలు సుమ్ము." ౮౭

మ. అని యిట్లున్నది విస్మయం బిది నృపాలాగ్రేసరా నావుడు
న్విని యుత్సాహముతోడఁ దత్సహితుఁడై విశ్వంభరాధీశుఁడుం
జని యచ్చోటఁ దటాకమధ్యమున గర్జన్నర్దళధ్వానసం
జనితశ్రీరమణీప్రసాదవిలసత్సౌధంబు వీక్షించుచున్.[1] ౮౮

గీ. అష్టదిక్కులందు నష్టభైరవులను, దాండవమున నొప్పుతాండవేశు
నెదుర శ్రీవరాహు నేఁబదిచేతుల, రాతికంబముతుదిఁ బ్రీతిఁ గనియె. ౮౯

క. ఉర్వీశుఁడు సేతువునఁ జ,తుర్వింశతిమూర్తు లెదురఁ దోఁపఁగఁ ద్రిజగ
న్నిర్వాహకుఁ డన నిలిచిన, సర్వేశ్వరుఁ జూచి మ్రొక్కి సద్భావమునన్. ౯౦

ఉ. అచ్చటిపద్యముం బ్రతిమ లన్నిటి నేర్పడఁ జూచి యాత్మలో
నచ్చెరువంది భూమివరుఁ డచ్చెఱు వప్పుడె నిండఁ జేయఁగా
నిచ్చఁ దలంచి వేళకొఱ కించుకసేపు సహించి యుండఁగా
నిచ్చమెఱుంగుసంగతి దినేశుఁడు డగ్గఱెఁ బశ్చి మాంబుధిన్. ౯౧

1. శ్రీరమణీకటాక్ష విలసత్స్థానంబు వీక్షించుచున్. ప్రసాదప్పగునాసౌధఁబు వీక్షించుచున్.

ఉ. అంబరరత్నబింబ మపరాంబుధిఁ జేరఁగ నెండ శైలశృం
గంబుల ధాతురాగముల కైవడిఁ గెంపు వహించెఁ జక్రవా
కంబులు తల్లడిల్లె విహగంబులు గూండ్లకు నేఁగఁజొచ్చెఁ బ
ద్మంబులు వాడఁబాఱెఁ గుముదంబులు సొంపున కెక్కె నిక్కుచున్. ౯౬

గీ. పండుటెండఁ దరులు పల్లవద్యుతులతో, మెండుకొనఁగ వరుణుమేడమీఁద
నుండి వెలుఁగు పసిఁడికుండ చందంబున, నెండఱేఁడు గ్రుంకుగొండ నొప్పె.

సీ. అపరాబ్ధిఁ గ్రీడించు నంబరస్త్రీ యొద్ద నిద్దమౌ కుంకుమముద్ద యనఁగ
నచట సంధ్యాదేవి కర్ఘ్యంబు లెత్తుదిక్సతిచేతిమణిమయకలశ మనఁగ
వరుణుని ముందఱఁ బరిచారకులు నిల్వఁ బట్టిన రత్నదర్పణ మనంగ
నస్తాచలం బను హస్తిమస్తకమునఁ దిరమైన రక్తచామర మనంగ
నిఖిలదిగ్వలయాంతమాణిక్య మనఁగ, నిట్ట ప్రాఁకిన పవడంపుఁ జుట్టయనఁగ
గట్టుతుద నున్న జేగుఱుగ ల్లనంగ, నరుణమండల మొప్పె దినాంతమందు.

క. అయ్యెడ నర్కునిమండల, మయ్యచలము డిగ్గి పశ్చిమాంబుధి సొచ్చెం
దయ్యెండిఁగాఁచి కమ్మరి, చయ్యనఁ బదనిచ్చు నుక్కుచక్రము మాడ్కిన్. ౯౭

గీ. ఏవిధమున మలకలైన దైవగతిని, సొమ్మువానిన మఱి చేరు సొమ్ము నాఁగఁ
ద్రిభువనము లెల్లఁగలయుఁగఁదిరిగి గగన,రత్నమప్డు రత్నాకరమునఁగలసె.

క. నెఱసంజఁ గ్రుంకుబుబ్బలి, చఱి జఱజఱ నినుఁడు డిగ్గఁజాఱుచుఁ జనునా
తఱి నఱిముఱి నెగసిన [1]జే, గుఱుధూళి యనంగఁ గెంపు గుఱికొని పర్వెన్.

క. మిన్నందెడు తేజంబున, నెన్నంగల యినుఁడు దిఱె నిదె యెడ ననుచు
న్విన్ననితనె పఱతెంచెడు, మన్నీలన నపుడ యిరులుమన్నీ లెసఁగెన్. ౯౮

*క. లోకమున విగతదృష్టి వి,వేకంబునఁ జక్రవాకవిరహానలధూ
మాకారంబున జనములు, చీకాకుపడంగ దెసలఁ జీఁకటి గప్పెన్. ౯౯

గీ. అర్కుఁడేఁగిన పిదపఁ గాలాభ్రలీలఁ, దమము గప్పిన యెడ వియత్పథముదోఁచె
వరుస దప్పక దావపావకము సోఁకి,చనినపిమ్మట ఘనతృణస్థలము కరణి. ౧౦౦

క. నేలయు నింగియు నిండఁగ, వాలుచు దళమైన చీఁకువాలేచినఁ ద
త్కాలంబున జగ మొప్పెను, నీలసలిలమునను గడవ నించినమాడ్కిన్. ౧౦౧

సీ. యమునాజలానీల మాచిమ్మచీఁకటిపెల్లున జగమెల్ల నల్లనైన
దిగినఁ దప్పిద మని యగజతోడను శూలి తనవెండికొండపైఁ దలఁకుచుండ

1 తఱిపడిలో నెగసినజేగుఱు—*ఈపద్యము మొదలు **వఱకునొకప్రతిలోనే కలవు.

నీదెస మఱి గానరా దని హరి లక్ష్మి దోయిగా నమృతాబ్ధిఁ బాయకుండ
దీనఁ బాసినఁ గానలే నని వాణి తోడ్పడ బ్రహ్మ వెలిదమ్మి వెడలకుండఁ
దెలుపు నలుపును ననియెడి తెలివి తలఁగి
పల్లమును మిఱ్ఱు నెఱుఁగక యెల్లజనులుఁ
బుట్టుచీఁకులగతి నంటి పోక దక్కి
యుండి రుదకంబులో మునిఁగున్న పగిది. ౧౦౨

క. రాజిల్లెను తారాగ్రహ, రాజిం గ్రిక్కిఱిసి యంబరము గడు నొప్పెన్
రాజు చనుదెంచు నని యు,ద్భ్రాజితమైయున్న విరులపందిరిభంగిన్. ౧౦౩

శా. దిగ్భామామృగనాభిలేపనము భాతి న్విస్తృతం బౌ తమః
ప్రాగ్భారంబు నిశావధూచికురభారస్ఫూర్తి వర్తిల్లఁగాఁ
బ్రాగ్భాగంబునఁ దచ్ఛిఖావినిహత ప్రవ్యక్తరక్తోత్పల
స్రగ్భావంబునఁ గెంపు దోఁచె రజనీరాజద్యుతివ్యాజమై. ౧౦౪

క. తరుణారుణకిరణోత్కర, పరిహృత ఘనతిమిర మైనప్రాగ్భాగమునం
బురుహూతు నెమరనెత్తిన, కరదీపికకరణి శీతకరుఁ డుదయించెన్. ౧౦౫

క. తనయుదయమె మదిఁ గోరెను, నను విడిచె నినుండు కల్ల నాయెడ లేకుం
టనెఱుఁగఁ దని పూర్వాశాం, గన జగమున మడ్డు వట్టు గతి శశి మెఱసెన్.

సీ. ఉదయాచలము చఱి నున్న బంధూకంబు కొమ్మను బొడమిన కుసుమమనఁగఁ
దత్ప్రదేశంబునఁ దలకొని పొడతెంచు నళినీలతాపక్వఫల మనంగ
విరహిమృగంబుల వేఁటాడుమదనుండు తివిరి పెట్టించిన దివియ యనఁగ
నమరంగ నింద్రాణి యాఖండలుని నివాళించెడు పసిఁడిపళ్లెర మనంగఁ
దోడుతోడన తన కెంపుపీదుచుండఁ, దిమిరపటలంబు కొంత మీఁదికిఁ జలింపఁ
దెలివిపడ లేఁతవెన్నెలమొలకలెత్తి, నిండుకొనియుండె నమృతాంశుమండలంబు.

ఉ. కోకములు న్సరోజములుఁ గుందుచుఁ గందుచునుండఁ గైరవా
నీకములుం జకోరములు నిక్కుచు సొక్కఁగ మానినీసము
త్సేకము నంధకారమును దిగ్గఁగ దిగ్గన లోకము న్నిజా
లోకము నుల్లసిల్లఁ గవిలోకము మెచ్చులు పిచ్చలింపఁగన్. ౧౦౮

క. నడుమం గృష్ణుఁడు గలపాల్కడలిని జనియించి తండ్రికై వడి మూర్తిన్
బెడఁ గడరెడ వాఁ డనఁగా, నుడుపతి తెలుపై కళంకయుతుఁడై మెఱసెన్.

క. తిమిరసముదాయమున న, ర్ధము నలుపై పూర్ణతుహినధామద్యుతి న
ర్ధము తెలుపై యాకాశము, యమునాగంగాంబుసంగమాకృతిఁ దాల్చెన్.

గీ. మిత్రుఁ డేగిన యెడరున మేర దప్పి, వాలి చేకొన్న యిరులమన్నీలు పఱవ
యశముగతిఁ గ్రొత్తవెన్నెలదిశలఁ బర్వ, రాజు చనుదెంచె గగనదుర్గమునకంత. **

క. ఇటునటుఁ జనకుండఁగఁ జెం, గటఁ జంద్రుం డాఁక నిడిన గతిఁ దప్పినచీఁ
కటి చెలికాండ్రన నంబుజ, పుటములలోఁ జంచరీకములు తగులొందెన్. ౧౧౩

క. భాగీరథియుదకంబు న, భోగంగయు వేఱుసేయఁ బోల దనుచు న
వ్వాగీశుఁడు గూర్చెనో యన, వేగన భూగగనములను వెన్నెల నిండెన్.

సీ. తొలితొలి లేఁతవెన్నెల నారమ్రింగుచుఁ దనియఁ బిల్లలనోళ్ళఁ జొనిపి చొనిపి
ముదురువెన్నెలఁ బట్టి చదియంగ నములుచు మెచ్చుచుఁ బిల్లల కిచ్చి యిచ్చి
పండువెన్నెల దాడఁ బలుమాఱు నొక్కుచు గమిగూడి యందంద కమిచికమిచి
వెలినార సాఁగెడు వెన్నెలకాఁడలఁ ద్రొక్కి ముక్కునఁ ద్రెంచి బొక్కి బొక్కి
చొక్కి తత్ప్రవాహములోన సోలిసోలి
యడ్డమీఁదుచు గడ్డపై నాఁగియాఁగి
యొనసి బలఁగముతోఁగూడి[1] మునిఁగిమునిఁగి
కోరికలు మీరఁబుచ్చెఁ[2] జకోరచయము. ౧౧౪

చ. కలువలవిందు జక్కవలకంటువ వెన్నెలతీవదుంప ము[3]
చ్చులమొడకోణ మంగజునిచూపరి చూపులయింపు జారకాం
తలవెఱగొంగ రాత్రికులదైవము చల్లనిరాజు పంకజం
బుల ముకుగొయ్య[4] యచ్యుతుని ముద్దుమఱంది వెలింగె నయ్యెడన్. ౧౧౫

క. కొడుకుసిరిఁ జూడ నుబ్బునఁ, గడఁగి వడి న్వడలి వచ్చి కడు మీఱినపా
ల్కడలి యన నిండువెన్నెల, గడలుకొనుచు నెల్లకడలఁ గడు బెడఁ గడరెన్.

సీ. దిక్కులు గలయంగఁ బిక్కటిల్లిన పండువెన్నెల యాపాలవెల్లి యనఁగ
ముత్తియంబులభాతి మొత్తమౌ తారకాగణములు లహరికాగణము లనఁగ
నుజ్జ్వలాకారమౌ నుడురాజబింబంబు సెజ్జయై మెలఁగిన శేషుఁ డనఁగ
నందమై మృగనాభిబిందుసుందర మైన యందులకందు ముకుందుఁ డనఁగ
నట్టివేళఁ గువలయానందకందమై, పుణ్యములకుఁ గలితభోగములకుఁ[5]
గారణంబునాఁగఁ గందర్పజనని యై, రజనిలక్ష్మి మిగుల భజనకెక్కె. ౧౧౬

1. యొనసి బుడుగులయట్టులు మునిఁగి-బుడిగి=బుంగముంత. చి. సూ.—2. మూగిముంచె 3. రాజుల మొడకోణ 4. పంకజంబులకెదురెక్క. 5. యానందమై పుణ్యభాగులకును వారి భోగములకు.

ఉ. ఆతఱిఁ బార్థివుండు సమయం బిదె నిర్జన మంచు నిల్చి త
త్సేతువుమీఁద రక్తబలిదేవత[1] నిష్ఠఁ దలంచి ధర్మ వి
ఖ్యాతముగాఁ బరోపకృతికై తల యిచ్చెద నంచు నుబ్బుచుం
జేతికృపాణ మల్ల మెడఁ జేర్చె మెఱుంగులు తొంగలింపఁగన్.[2] ౧౧౮

ఉ. అప్పుడు రక్తభోజిని తదస్త్రము పట్టి ప్రసన్నచిత్తయై
కప్పు తనూలత న్నెఱయఁగా నృపుముందట నిల్చి వేఁడు మే
నిప్పుడు మెచ్చితి న్వరము లిచ్చెద నావుడు మ్రొక్కి యాత్రలోఁ
దప్పనిభక్తితోడ వసుధాపతి పల్కె నుదారవృత్తియై. ౧౧౯

క. ఇచ్చటఁ గోరినకోరిక, లిచ్చెద నని యానతిచ్చి తే నడిగెద నా
కచ్చెరువుగ నీతలఁపున, నిచ్చెలు విదె నిండఁజేయు మిప్పుడు తల్లీ. ౧౨౦

గీ. అనుడు దేవిపల్కె నవనీశ నీధర్మ,బుద్ధిఁ జెలువు దాన పూర్ణమయ్యె
ధార్మికులకు సిద్ధితడయునే కప్పలఁ, గాచి యెలుక పాము గతికిఁ బుచ్చె. ౧౨౧

క. అనవుడు జనవిభుఁ డది యెట్లని యడిగిన దేవి చెప్పె నాకథ యిదిగో
వినుము హిమాద్రిసమీపం,బునఁ గడు లోఁతైన మడుఁగుపొలుపై యుండున్.

క. ముదమున నందులకప్పలు, వెదవెట్టిరె వెట్టికోరు వెట్టిరె యెనుశే
కదకడ దక్షుము పొదపొద, యదె వరవర వాఁగుఁగుఁగు రనుచుం జెలఁగున్.

క. అట కంతటను ఘనత్రయ,పటుతుఁడై యొక్క శంఖపాలుం డను పే
రిటి నాగేంద్రుఁడు చని దా,పటికప్పల[3] మ్రింగఁ జొచ్చి పద్యము చదివెన్.

క. "గుండియ చెదరక భువి నె, వ్వం డైన నిజాంగ మిచ్చువాఁడు గలిగినన్
గండూపదీయుతం బగు, మండూకఘుంబుతిండి మానుదుఁ జుండీ." ౧౨౫

క. అని ముమ్మాఱు ముఖత్రయ, మునఁ జదువుచు మడుఁగుచుట్టు ముమ్మాఱు వివ
ర్తనచేసి మూఁటి మ్రింగుచు, నను దినమును వ్రతముపోలె నచటం దిరుగున్.

శా. ఈమర్యాదల నున్నదాని చరితం బేపారఁగాఁ జూచి వి
శ్రామార్థంబుగ నొక్కనాకి చని వృక్షశ్రేణిపై బాంధవ
స్తోమంబు న్వినిపించి నిల్వక మహాచోద్యంబుగా నుత్తమ
ప్రేమాఢ్యం బగు మూషకంబునకుఁ జెప్పెం దత్త్రిమం బేర్పడన్. ౧౨౭

క. ఆమూషక మిది చూడఁగ, నీమహిఁ గడుఁ జిత్ర మనుచు నిచ్చఁ గుతుక ము
ద్దాముముగఁ గాకితోడుగ, నామడువున కేఁగి యచటి యవనిజ మెక్కెన్.

---

1. రక్తజలదేవత. 2. కృపాణమెత్తి మెడఁజేర్చె మెఱుంగుతురంగలింపఁగన్. 3. యప్పటికప్పల.

క. అ త్తరువుమీఁద నుండుచు, నత్తటి నుదకంబులోన నహిభీతిఁ గడుం
గుత్తుక తుకతుక యనఁగాఁ, దత్తఱపడుచున్న భేకతతిఁ బొడఁగాంచెన్. ౧౨౯

గీ. బ్రహ్మ "కప్పకాటు బాఁపనపోటును", లేకయుండఁ జేసెఁ గాక నేఁడు
గలిగెనేని వైరిఁ గని యిన్ని దినుమనె, దైవలిఖిత మేల తప్పు ననియె. ౧౩౦

క. ఆలోనను వెడలి మహా,వ్యాళము చదువుచును మదువు వలగొనఁగాఁ ద
త్తాలంబున మూషక మిటు, చాలం గృపపుట్టి వాయసంబున కనియెన్. ౧౩౧

చ. అలిగి వధించినప్డు డోరు లడ్డము వచ్చిరయేని నాఁడుఁగ
ప్పల మగకప్పల న్విడువఁ బంతముచేసె వడిన్ భుజంగ మి
మ్ముల మన మడ్డమై నిలిచి ముక్తుల మాదము రమ్ము నావుడుం
గలఁగి ఖగంబు బుద్ధి యిదిగాఁ దనుచుం దలయూఁచి యిట్లనున్. ౧౩౨

ఉ. అన్నలొ తమ్ములో చెలులొ యాత్మజులో చనువారు వీరికై
మిన్నక చావనేల యిది మేలె భువిన్ బలిభోజి నయ్యు నా
యున్నెడ విశ్వసింప నొరునొద్దకుఁ జేరఁ బ్రమాద మైనఁ గ
న్నన్న నెటెంగి యొండెడకుఁ జాఁగుదుఁ బ్రాణములీపి చూచితే. ౧౩౩

క. వలవనిపని యిది ఫల మని,చలమునఁ దాఁ జచ్చి పడయుసంపద లేలా
యిలఁ బ్రాణము గలిగిన *బ్రి,బ్బిలియాకేటి తినవచ్చుఁ బెక్కుదినంబుల్. ౧౩౪

గీ. మనుజుఁ డొక్కఁడ డేటమునిఁగెడు దిగి నిల్వఁ, బట్టు మనిన భంగి నిట్టునీవు[1]
కొంత దెలియలేవు క్రొవ్విన గొటియు దాఁ, జింతకట్టె మేతుఁ జేరుటయ్యె.

గీ. ప్రాణమైన సుతులుఁ బత్నులుఁ జావఁగాఁ, జావలేరు వీనిచావు కింత
తన్నుమాలినట్టి ధర్మంబు గలుగునే, చెడుగుబుద్ధు లింక విడువు నీవు. ౧౩౬

క. అనవుడు నది యిట్లనియెను, విను మొక ప్రాణమునఁ బెక్కువిధముల ప్రాణుల్
మనఁగం జేసినపుణ్యం, బెనయునె భువిలోనఁ గ్రతువు లెన్నియుఁ గూడన్.

క. ధనధాన్యములును సుతులును, వనితలుఁ దనతోడఁ గూడి వచ్చుట గలదే
జనహిత మగునడవడినిఁ జనిన ధర్మము దనకుఁ దోడునీడను బోలున్. ౧౩౮

క. ధనము గలిగి పెట్టక యీ, జననంబున నెలుకనైతి జనులకు నికువ
ర్తన సమకూరక యూరక, చనియెను దినము లొగి ధర్మసంచయ మేదీ ౧౩౯

క. పాపంబు పుట్టునెడఁ దా, నోపియు నుడుపంగలేక యూరక యున్నం
గాపురుషుం డాతం డగు, నాపాపము వానిఁ బొందు నండ్రు వివేకుల్. ౧౪౦

---

* బ్రబ్బిలియాకేటి- 1. డొక్కఁడు (మనగు) గునుకుదినియె (యే) దుగోదానఁ బెట్టు మనినభంగి నిట్టినీవు- చిలుత కట్టె-చిన్న యనూరిగారు.

క. క్షోణి "ననిత్యాని శరీ,రాణి" యనుచుఁ బెద్ద లెఱుక ప్రచురింపంగాఁ
బ్రాణిపరిపాలనమునకుఁ, బ్రాణము వంచింపనేల పరహితమతికిన్. ౧౪౧
క. తనతనయులుఁ దనసతులును, దనవారలుఁ దనగృహంబుఁ దనసొమ్మనుచుం
దనుపునఁ దనరెడికప్పులఁ, దన దగు తను విచ్చి కాచి తనిపెదఁ బ్రీతిన్. ౧౪౨
క. ఈగతి "ధర్మస్య త్వరి,తాగతి" యనుపలుకుకొలఁదిఁ దడయక నే నా
నాగేంద్రుని కెదిరించెద, నాగాంతకుఁ జేరుఖచరనందను మాడ్కిన్. ౧౪౩
క. అని పలికి శంఖపాలుని, పని విఘ్నముఁ బొందఁజేయఁ బనిపూని గజా
ననుఁడు దనవాజిఁ బుత్తెం, చెనో యనఁగా మూషకంబు క్షితిపై నుఱికెన్.
సీ. ధవళాంశు మ్రింగి సుధాశక్తిఁ దెల్లని దేహంబు వడసిన రాహు వనఁగ
భువనత్రయం బొక బుట్టఁ[1] బెట్టఁగఁ జాలు వేఁడిమిపడగలు మూఁడు మెఱయ
భీషణం బైయున్న రోషాగ్నిఁ బొడమెడు శిఖలకై వడిఁ గ్రాలు జిహ్వ లదరఁ
దనలోని కీడు ముందటఁ దెల్పుమాడ్కిని శ్వాసంబుతో విషజ్వాల లొలుక
[2]మ్రోయుజేగంటచాడ్పునమ్రోగిమ్రోగి,చదివి తిరిగెడునాగేంద్రునెదురనుండి
నీకు నాహార మిప్పుడు నేన మైతి, నిలిచికైకొను మనుచు నయ్యెలుక పలికె.
క. ఆపలుకున భుజగము తన,రూపంబు పరిత్యజించి రుచిరాకృతి వి
ద్యాపారంగతమతి యన, దీపించెడు విప్రుఁడై నుతించుచుఁ బలికెన్. ౧౪౬
క. మూషకకులతిలక దయా,భూషణ నినుఁ బోలునట్టి పుణ్యులు గలరే
భాషణమాత్రంబున ని,ర్దోషుఁడ నై బ్రదుకఁ గంటిఁ దొల్లిటిభంగిన్. ౧౪౭
సీ. తాపసుం డగుదీర్ఘతముఁ గొల్చి సాంగయుక్తంబుగా వేదత్రయంబు చదివి
యతనిచే దేవకార్యమునకు నామంత్రితుండనై యుండఁగా దొర యొకండు
తనయింటి పితృకార్యమునకు రమ్మనవుడుఁ దద్గృహంబునఁ బదార్థములుపెక్కు
గలుగ నూహించి యక్కడి కేఁగి కుడిచిన విని ఋషి చనుదెంచి నను నదల్చి
మునుపు మాకు నీయకొని యట చని కూడు,కుడిచి తీవు కుడువఁ గూడ దనక
శ్రుతి యుతుండ వయ్యు శ్రుతిహీనజీవమై, పెనఁచి మ్రింగుచుండు భేకములను.
క. అని శపియించిన నే నా,తనికిన్ ధరఁ జాఁగి మ్రొక్కి తప్పు గలను శి
ష్యునిఁ గరుణింపుము మునుచది,వినచదువుల దురితమెడలివిరతియుఁగలుగన్.
గీ. అనుడు నామాటదప్పదు వినుము నీకు,వేదము ల్మూఁడు పడగలై వెలయుఁగాన
శంఖపాలుండ వై జలాశయముఁ జేరి,మూఁటిఁ దినుమనిపద్యంబు మొదలఁ జెప్పె.

1. బుస్సఁ 2. మోసియున్నట్టి ఘోరమహాముఖము లదర.

క. "గుండియ చెదరక భువి నె, వ్వం డైన నిజాంగ మిచ్చువాఁడు గలిగినఁ
గండూపదీయుతం బగు, మండూకౌఘంబుతింశి మానునుఁ జుండీ." ౧౫౧

క. ఈకరణిం జదువుచు* నీ, వాకడ ముమ్మాటు దిరుగునవసరమునఁ ద
ద్భేకములఁ గావ ధైర్యము, గైకొని యొకఁ డడ్డమైన గతిఁ గను మనియెన్.

క. కావున నిట నురగాకృతి, నీవిధమునఁ దిరిగి చదివి యిన్నిటిఁ గలయం
గా వధియించితిఁ గడపట, నీవెరవున దురిత మెల్ల నీఁగితి ననఘా. ౧౫౩

క. దీర్ఘతముని శాపం బను, నిర్ఘాతము సోఁకి వచ్చి నీవచనసుధా
నిర్ఘర్షణమున మంటిని, దుర్ఘట మిది యనఁగ వింటిఁ దుది గతిఁ గంటిన్. ౧౫౪

మ. అని చెప్ప న్విని మూషకంబు గడుఁ జోద్యం బంది యవ్విప్రుఁ డో
డ్డోని తా నుండు బిలంబుఁ జేరి యిదె కైకొ మ్మంచు నం దున్న కాం
చన మెల్లం గొనివచ్చి యిచ్చి యుచితస్నానప్రదానస్పృహం
జనియెం గాశికి ధర్మరాశికిని మోక్షశ్రీపయోరాశికిన్. ౧౫౫

మ. ధరణీదేవకుమారుఁడు న్నగిడి యుత్సాహంబుతోఁ దత్సరో
వరతీరంబున మూషకేశ్వరమునా వరిల్లు తీర్థంబు నీ
శ్వరగేహంబును గల్గఁ జేసి చని యాచార్యుం దగం గాంచి సు
స్థిరమౌ భక్తిఁ జతుర్థవేదముఁ బఠించెన్ ధర్మనిర్మాతమై.[1] ౧౫౬

సీ. ఈవిధంబున నొక్కయెలుక ధర్మముసేయఁ జింతించునంతలో సిద్ధి యయ్యె
సర్వలక్షణముల సంపూర్ణుఁ డవు నీవు నీతలంపున నిది నిండు టరుదె
యదిగాన నొండెద్ది యైన న న్నడుగుము నావుడు వసుమతీనాయకుండు
చెలువుగట్టించిన సెట్టిధర్మం బెల్ల సుడివడకుండఁగ నడపు తల్లి!
యేనొనర్చునట్టి యీచేత మానవు, లెఱుఁగకుండఁ జేయు మిదియచాలు
ననుచు మ్రొక్కి వీడుకొని గూఢచారియై, యిచ్చమెచ్చి మగిడి వచ్చెఁ బురికి.

క. ఓరాజ యతని సరిగా, నీరీతిగుణంబు లేక యెక్కటు మనుదుర్
ధారానాయకుఁ డతి ని,స్స్మేరకుఁ డై మగిడె మోము సిగ్గున వ్రాలన్. ౧౫౭

—: తొమ్మిదవబొమ్మకథ :—

వ. అంత నొక్కనాఁడు నవమద్వారంబునం బ్రవేశింపఁ గడంగి. ౧౫౮

క. నలువకు నెల వగుతమ్మియు, వలిపం బగుపచ్చపట్టు వలయపుటలుగుల్
వెలిగుల్లయు వనమాలయుఁ, గలిమియు మానికము మేనఁ గలిగిన వేల్పుల్.

* వ. అనుచును. క. ఈకందముఁగ్గ జదువుచు. 1. నిర్ణేతయై.

ఉ. భక్తిఁ దలంచి భోజుఁడు శుభం బగులగ్నమునందు మౌళిపై
మౌక్తికశేష లొప్ప హితమాగధవందివనీపకద్విజా
ముక్తజయానులాపములు మున్ను గడంగెడు నంతనంత నా
సక్తసువర్ణపుత్త్రిక వెసం బలికెన్ నృపు నడ్డపెట్టుచున్. ౧౬౧

గీ. వినుము భోజరాజ విక్రమార్కుని బోలి, సత్త్వధైర్యములను జాలకునికి
దివ్యపీఠమెక్కఁ దివురుట పిచ్చుక,కుంటు శైలమెక్కఁ గోరుటయ్యె. ౧౬౨

మ. అనుడు న్నివ్వెఱఁ జెందు వాని బలధైర్యంబుల్ దగం జెప్పుమా
యనఁ బాంచాలిక వల్కె నాతఁడు రణవ్యాపారపారంగతుం
డినతేజోంశభవుండు సాహసఘనుం డింద్రాదిమిత్త్రుండు స
జ్జనరక్షామణి యాచు నుజ్జయిని రాజ్యప్రాజ్యుఁడై యేలఁగన్. ౧౬౩

గీ. భట్టిమంత్రి సైన్యపాలి గోవిందచం,ద్రుఁడు త్రివిక్రముఁడు పురోహితుండు;
నప్పురోహితునకు నాత్మజుం డగు కమ,లాకరుం డన నవివేకి గలఁడు. ౧౬౪

క. ఆకమలాకరుఁ డాకమ,లాకరసాదృశ్యముగ జడాశయుఁ డైనన్
శోకము మదిఁ బొదలంగ వి,వేకము పుట్టింపఁ దండ్రి వెరవున[1] దూఱెన్.

క. చుట్టములకుఁ దలిదండ్రుల, కెట్టియెడం బ్రియము నెఱపనెడపని చదువుల్
గట్టిగ నెఱుఁగనిపుత్త్రుఁడు, పుట్టుట కులమునకుఁ దెవులుపుట్టుట సుమ్మీ.

క. విను ముత్తమ మగుపుట్టువు, గనుపట్టెడు నట్టిరూపు గలమోదుగుఁబూ
వును మూర్ఖుండును బ్రబలెడు,వనమున భవనమునఁ దగినవాసన గలదే.

క. కులసతికి సిగ్గు క్షత్త్రియు, కులజునకున్ జయము వర్తకున కోపికయుం
గలిమికి వితరణమును వి,ప్రులకు న్విద్యయును దగినభూషణము లగున్.

క. పరులకు సోదరులకు భూ,వరులకుఁ గొనరాదు సర్వవశ్యము తానె
వ్వరి కిచ్చినఁ గోటిగుణో,త్తరవృద్ధి భజించు విద్య తనధన మెపుడున్. ౧౬౯

క. పరభూమికిఁ జనుచోఁ ద,స్కరులకు నగపడదు ప్రేఁగుగా దెచ్చట నె
వ్వరి నైన హితులఁ జేయును, ధరలో మఱి విద్యఁ బోల ధనములు గలవే.

ఉ. గద్యముఁ బద్యముం దెనుపఁ గైకొను టొండె, ధ్రువాప్రబంధసం
పద్యుతుఁ డౌట యొండె, మృదుభాషలఁ బ్రొద్దులు పుచ్చుటొండె, లో
కోద్యమలక్షణం బెఱుఁగు టొండెఁ, గడు న్భజియించుఁగాక యే
విద్యలు నేరఁ డేనిఁ బృథివిం బశు వాతఁడెగా గణింపఁగన్.[1] ౧౭౧

1. వెరమచు దూఱెన్—మూ. విద్యలు నేరఁడేని పశువేయగుఁగాదె గణించిచూచినన్.

శా. సంగీతంబుఁ గవిత్వతత్త్వమును సౌజన్యంబు భావంబు స
త్సాంగత్యంబు నెఱుంగఁ డేని భువి నాశ్చర్యంబుగా వాలముల్
శృంగద్వంద్వములేని యెద్దతఁ డనం జెల్లుం దృణం బాతఁ డ
య్యాంగీకంబున మేయఁ డాపసులభాగ్యం బిచ్చటం గల్గుటన్. ౧౭౨

సీ. అనుచు నెగ్గించిన నాకమలాకరుం డభిమానియై తనయాత్మలోన
విద్యలునేర్చి వివేకినై కాని యీజనకువక్త్రము చూడననుచు వెడలి
కాశ్మీరదేశంబుకడ కేఁగి యొకయూరఁ జంద్రకేతుం డనుసంజ్ఞఁ బరఁగు
నుత్తమద్విజుఁ గొల్చియుండఁగా నాతండు క్రమమున సిద్ధసారస్వతంబు
కరుణ నొసఁగిననతఁడుసాంగంబుగాఁగ, నాల్గువేదములునుగావ్యనాటకములు
దర్శనంబులు నీతిశాస్త్రములు దివిరి, కలయ సంగీతసాహిత్యకళలు నేర్చి.

వ.అభిజ్ఞుండై గురునానతివడసితిరిగి దేశవిశేషంబులంజూడంజరియించుచున్నొక్కనాఁడు.

క. కాంచనమణిమయరుచికలి, కాంచితనిజసాలవలయమై భూమిసతీ
కాంచీగుణ మన మించిన, కాంచీపట్టణము నతఁడు గాంచెం గడఁకన్.

క. ఆనగరమునకుఁ జని జయ, సేనుం డనురాజు చేతఁ జిత్రంబగు వి
ద్యానిపుణతఁ బూజ్యుండై, యానెపమునఁ గొన్నిదినము లచ్చట నిలిచెన్.

వ. అంత నొక్కనాఁ డతనియెదుట విటలోకమోహిని యను వారకామిని లలిత
విలాసిని యై పొలసె నది యెట్టి దనిన. ౧౭౭

సీ. శృంగారరసములోఁ జేవశోధించి విరించి యీసతి నొనరించె నొక్కొ
మెఱపు లన్నియుఁ గూర్చి మెదపి రూపుగఁ జేర్చి యీసరోజాననఁ జేసెనొక్కొ
కాక బంగారులోఁ గాంతిసాధించి యీచంచలనేత్రఁ గావించెనొక్కొ
యుడురాజుఁ జేపట్టి పిడిచి సారంబున నీపడంతుక రచియించెనొక్కొ
చక్కఁదనమునెల్ల నొక్కచోటనుగూడఁ, గూర్చి యీనెలఁత నొనర్చెనొక్కొ
యనఁగ రత్నపుత్రికాకృతి రసికుల, చూపుగములకెల్లఁ దీపు లొసఁగు.

క. ఆకామినిఁ గనుఁగొని కమ, లాకరుఁడు ప్రమత్తచిత్తుఁడై కందర్పో
ద్రేకమునఁ జేరునెడ నా, లోకించి యొకండు వింతలుగ నిట్లనియెన్. ౧౭౯

క. ఈనరమోహినిఁ బొందం, గానేఁగినరాత్రి వచ్చి ఘనదంష్ట్రుం డన్
దానవుఁడు చంపుఁగావున, హానిం బడనేల తిరిగి యరుదెమ్మిటకున్. ౧౮౦

ఉ. నావుడు నుల్కి భూమిసురనందనుఁడు న్నరమోహినీరతే
చ్ఛావిరతాత్ముఁడై నిలిచి సత్యముగా జనులెల్లఁ జెప్పఁగాఁ

(1.) కాంచనమయతటరుచికలి, కాంచిత- కాంచనమణిమయ తటరుచి, కాంచిత-

దా విని చోద్యమంది వసుధావరు పీఠ్యోని యొయ్యె నోయ్య వి
ద్యావినయాఢ్యుఁడై తిరిగి తండ్రిఁ గనుంగొన వచ్చె నూఁకిన్. ౧౮౧

మ. అచటం దల్లికిఁ దండ్రికి న్వరుస సాష్టాంగంబుగా మ్రొక్కి సం
ప్రచుర ప్రేమరసాకృతిం బ్రమద బాష్పస్యంద మందంబుగా
రచితాలింగను లై, కుమారక! సుధీరత్నంబవై వచ్చితే
సుచరిత్రా! యిది భాగ్య మంచు మదిలో సొంపొంది రాదంపతుల్. ౧౮౨

శా. తద్యోగంబునఁ దండ్రి మ్రొక్కిలియు నాత్మంబొంగి సద్వృత్తికిం
జోద్యం బంది యనంతరంబ ధరణీశుం గానఁగా నేఁగి నా
యుద్యోగంబున జాణ యయ్యె నని యేనూహించెదన్ వీనికిన్
విద్యాచాతురి గల్గు టీవు కరుణ న్వీక్షింపుమా నావుడున్. ౧౮౩

మ. క్షితినాథుండు నిజాదరంబునఁ గృతాశీర్వాదుఁ డౌనప్పురో
హితపుత్రుండు సభాస్థలి న్బుధగణం బింపొందఁగాఁ దా నకం
పితుఁడై శాస్త్రపురాణకావ్య నిగమ స్మృత్యర్థ సంగీత సం
గతి మర్మజ్ఞతతోఁ బ్రసంగ మెలమిం గావింపఁగా నిట్లనున్. ౧౮౪

క. యత్నమునఁ దెలియ నన్నియు, రత్నాకరుభాతి దుస్తరం బగు విద్యా
రత్నము గవితాతత్త్వము, నూత్నముగా నందుఁ గలుగు నును పెఱిఁగితివే.

క. నావుడు కమలాకరుఁ డను, దేవా నీ వానతిచ్చితివి నిజ మది, వి
ద్యావారిధి కడ గానఁగ, నావారిజభవునకైన నలవియె తలఁపన్. ౧౮౬

గీ. అట్ల యయ్యు సంస్కృతాదిభాషలు నేర్చి, కవిత యెఱిఁగి యెల్లకడలఁ దిరిగి
తెలిసినాఁడ నిచటఁ గల లక్షణముకంటె, నూతనంబు లేదు భూతలేంద్ర.

క. గణములు గణవర్ణంబులు, గణతారలు గణరసములు గణదేవతలున్
గణజాతులు గణఫలములు, గణుతింపఁగ నొక్క విధమ కవితల కెల్లన్.

వ. ఇట్టి విధం బయ్యును నంధ్రమండలంబునం [1]గోణదేశంబునం దెలుఁగుం గవిత
కు వ్రాలు[2] వళ్లు నను నియమంబులు చూచినాఁడ నవి యిద్యోడం దఱచు
గాకుంట నపూర్వం బవధరింపుము. ౧౮౯

శా. పుణ్యస్త్రీకి గుణంబు[3] మాంగళగుణంబు న్సొమ్ములై యొప్పఁగాఁ
బణ్యస్త్రీకి సువర్ణ మౌక్తిక సుహాపవ్యక్తి భూషాకృతుల్
గణ్యం బాగతి సంస్కృతంబునకు వాగ్భావంబు శబ్దంబు లా
వణ్యాకారము లౌఁ దెనుంగునకుఁ బ్రా ల్వళ్లుం గడు న్వన్నియల్. ౧౯౦

---

1. గణదేశంబున- 2. వ్రాలు-ప్రాలునని రెండురూపములుగలవు, 3. గణింప.

గీ. పలుదెఱంగులైన పలుకులు గలిగియుఁ, బ్రాలు వళ్ళు లేని బేలుగవిత
వన్నెలెల్లఁగూర్చి వ్రాయుచోఁగాటుక, వన్నె లేని ప్రతిమవ్రాఁతఁ బోలు. ౯౧

క. తప్పక వళ్ళును బ్రాలును, ముప్పిరిగొనఁ దగినశబ్దములు మెఱుఁగెక్కం
జెప్పినకవితాచాతురి, యొప్పును వెట్టినపసిఁడియొఱపున మెఱయున్. ౯౨

క. పాదముల వళ్ళుఁ బ్రాసము, లాదిమము ద్వితీయ మైనయక్షరములు త
త్పాదంబుల యతు లనిసం,వాదముగాఁ దగినవ ళ్ళికవలయున్. ౯౩

వ. అందు వళ్లన్నవి—స్వరవళ్లు, వ్యంజనస్వరవళ్లు, గూఢస్వరవ్యంజనవళ్లు, వర్గవళ్లు, సరసవళ్లు, నైక్కటివళ్లు, సంయుక్తవళ్లు, ననుస్వారవళ్లుఁ, బోలికవళ్లు, వృద్ధివళ్లుఁ, ఋతవళ్లు, నిత్యసమాసవళ్లుఁ, బ్రాదివళ్లుఁ నాఁ ద్రయోదశవిధంబులయ్యె నందు స్వరవ ళ్లెట్టి వనిన. ౯౪

క. అద్వయ మైఔలకు నౌ, నిద్వయము ఋఋలు గూడ నేఏలకు నౌ
నుద్వయ మౌ నోఓలకు, విద్వన్నుత వళ్లు సెల్లు వీడ్వడఁ దమలోన్. ౯౫

ఇంక వ్యంజనస్వరవళ్లు—

క. ఈకొలఁదిఁ గాక కాదులు, నైకొని చెప్పుదురు వళ్లకడ నీస్వరముల్
పైకొనఁగఁ దత్స్వరంబులు, నాకడ వళ్లౌ నృపాలకాన్వయతిలకా. ౯౬

ఇంక గూఢస్వరవ్యంజనవళ్లు—

క. అన్యోన్యపరీక్షాదిప,దన్యాసములందు సంస్కృతస్వరములు[1] పూ
ర్వన్యాయంబుగ నగు న,న్యోన్యము వడి హల్లుసెల్లు నూతనకర్ణా. ౯౭

ఇంక వర్గవళ్లు—

క. రమణీజనమన్మథ భూ, రమణా నిజపంచమాక్షరము వర్జ్యముగాఁ
దమనాలుగక్షరమ్ములుఁ, దమలోఁ వళ్లయ్యెఁ గచటతపవర్గములన్. ౯౮

ఇంక సరసవళ్లు—

క. నయముగ చఛజఝశషసలు, నయహాలు సణలును జెలంగు[2] యతి మీఁద నసం
శయగతిఁ దమలో వీడ్వడు, జయలక్ష్మీయువతిభోగసౌభాగ్యనిధీ.[3] ౯౯

ఇంక నైక్కటివళ్లు—

క. నరవరవంశవిభూషణ, మరవఱలను వళ్లొగిం దమకుఁ దామె యగున్
ధర జ్ఞణలు మొదలయిన మం,తరపదములఁ గలుగునేని దగునట్టులగున్. ౧౦౦

1. సంస్కృతస్వరములు. 2. జెలంగి. 3. సౌందర్యనిధీ.

ఇంక సంయుక్తవళ్లు—

క. బుధసమ్మతి మిశ్రితబహు, విధవర్ణములందు వళ్లు వివరింపంగా
నధరీకృతఫల్గునశా, ర్ఙ్గధరనిభా యెల్లయక్షరమ్ములుఁ జెల్లున్. ౨౧౧

ఇంక ననుస్వారవళ్లు—

క. అమరఁగ వర్గశితవ, ర్ణములపయిఁద బిందులూఁదినం బంచమవ
ర్ణములును వళ్లగు జయసం, భ్రమపరిచితపరనృపాల మాన్యతకీర్తీ. ౨౦౨

ఇంకఁ బోలికవళ్లు—

క. పోలును[1]బుపుబుభులకు మూ, పోలికవడి యనఁగ నంత్యమున యతి మీఁదం
దేలి బుకారముపట్లను, భూలోకసురేంద్ర యోగ్యముగఁ జనుదెంచున్.

క. తెలుఁగుననది కెడి శబ్దం, బులమీఁదినుకార మందముగ స్వత్వమునన్
నిలుచు నట పావడికినై, పలుకుటకంటెను భజించుఁ బావడియైనన్. ౨౦౪

ఇంక వృద్ధివళ్లు—

క. సుగుణైధిత నగరౌషధి, నగౌఘునైకాదియోజనలసంధులఁ బెం
పుగ వృద్ధు లండ్రు వానికి, నగు నయహలు వళ్లు నరవరౌఘశరణ్యా. ౨౦౫

ఇంకఁ బ్లుతవళ్లు—

క. గానప్రశ్నవిధానా, హ్వానములఁ ద్రిమాత్రమైన యత్వము నుభయా
ధీనమునై వళ్లకుఁ జన, నా[2]నిని నీవేమి యెఱుఁగవా సర్వజ్ఞా. ౨౦౬

ఇంక నిత్యసమాసవళ్లు—

క. డాయఁగ సమసింపఁగఁ బా, రాయణ నారాయ ణాంతరం గానేకా
నాయాసాదులఁ గర్ణర, సాయనముగ రెండువళ్లు జరగు మనుజున్. ౨౦౭

క. ఇది చేతిది పోచక పి, న్నది కట్టెఁడు దానికంటె నల్లల ననుసీ
పదముల నుభయముగొన ను, న్నదివళ్లకు ననుమతంబు నరలోకేంద్రా. ౨౦౮

ఇంకఁ బ్రాదివళ్లు—

క. మేదినిఁ బ్రపరిప్రతినిబ, రాదురుపాపాత్యవవినిరాజన్వభిసం
సూదప్యధులన నిరువద, ప్రాదులు యతి తత్స్వరములు హల్లులుఁ జెల్లున్.

సీ. ప్రమదాజనేక్షణప్రార్థితసౌందర్య యాచకసంతతిప్రార్థనీయ
పృథ్వీసురప్రజాభీష్టసంధాయక యిభముఖ్యాసైనికాభీష్టయాత్ర
పరమధర్మక్రియోపాయసంచితకీర్తి యవిదుర్గసాధనోపాయవేది
వివిధశాస్త్రాగమవీక్షణతాత్పర్య యిందిరాసత్కృపావీక్షణీయ

1. పోలఁగ 2. జనఁగా.

రాజనీతిగుణనిరంతరవైభవ, యష్టసిద్ధిబలనిరంతరాయ
ప్రాదివళ్లు కిది యుదాహరణం బయ్యె, విద్వదంబుజార్క విక్రమార్క. ౨౧౦

వ. మఱియుం బ్రాసంబు లన్నవి దుష్కరప్రాసంబు, ద్విప్రాసంబు, త్రిప్రాసంబు, చతుష్ప్రాసం, బంత్యప్రాసం, బనుప్రాసంబు నన నాఱుదెఱంగులయ్యె నందు దుష్కరప్రాసం బన్నది. ౨౧౧

క. దృఙ్మంజులవిలసన్మృగ, దృఙ్మన్మథరూప వసుమతీవరతిలకా
దిఙ్మండలభరితయశ,స్సఙ్మండన యిట్లు దుష్కరప్రాస మగుఁ. ౨౧౨

ద్విప్రాసము:—

క. నవరసములు నమరం బద,వివరణభరణీయమైన వెరవునఁ గావ్య
ప్రవరమతులైన కవులీ, వివరంబునఁ జెప్పిరేని ద్విప్రాస మగుఁ. ౨౧౩

త్రిప్రాసము:—

క. సరములుగూర్చినక్రియ న,క్షరములు పాదములఁ గలయఁ గవిరాజమనో
హారము లన సముచితార్థ, స్థిరములుగాఁ జెప్ప నిట్లు త్రిప్రాస మగుఁ. ౨౧౪

చతుష్ప్రాసము:—

క. భూషణముగఁ గైకొని రస,పోషణముగఁ గ్రాలు నర్థపోషణమున ని
ర్దూషణముగఁ జెప్పిన కవి, తోషణముగఁ గృతుల నివి చతుష్ప్రాస మగుఁ.

అంత్యప్రాసము:—

క. అనుపమపుణ్యవిశేషా, ఘనబలవిద్వేషినికరఖండనరోషా
వినయనయవినుతవేషా, విను మంత్యప్రాస మయ్యె విక్రమభూషా. ౨౧౬

అనుప్రాసము:—

క. ఈప్రాసప్రకరంబు శ్రుతిప్రసవదళప్రభాప్రదీప్తం బై లో
కప్రకటార్థప్రస్మృతి న,నుప్రహితం బైనచో ననుప్రాస మగుఁ. ౨౧౭

క. అని లక్షణయుక్తముగా, వినిపించిన సంతసించి విభుఁ డద్దేశం
బునఁ బరఁగెడు నుడుగులఁ గల,నునుపునఁ బద్యంబుఁ జెపుమనుడు నిట్లనియెఁ.

సీ. పొదలినకూటమి పిదప మొల్పువఁ గల గనయంబు డాకేలఁ గొనితెమల్చి
పోఁడిమి గలపాఁపతేఁ డనుసెజ్జపై నూఁతగా వలకేల నొయ్య హత్తి
క్రొమ్ముడిఁ జెదివిన కమ్మనిక్రొవ్విరు లెడలి వెన్నున జాతి కడలుకొనఁగ
లేచి వేంచేయుచోఁ జూచి వెన్నుఁడు సొంపు రెట్టింపఁ గమ్మఱఁబట్టి యొడఁదఁ
దమక మినుమడిగాఁగొనుదక్కఁ దొడిగి, బిగువుఁగౌఁగిటఁ గదియంగఁ దిగిచి తివుట
మోవిగదియంగఁ గోర్కులు మీఱఁ బువ్వు,కలిమియాబిడచూడ్కులు గాచుఁగాత.

వ. అని చదివినం జెవులకుం జవ్వులు చిలుకు నచటి పలుకులకు సరసభావంబులకుం బులకించి నృపతితిలకుం డచటి యాబిద యనుశబ్దం బది స్త్రీవాచకం బుగదా యనవుడు విద్యాకరుం డగుకమలాకరుం డిట్లనియె. ౨౨౦

సీ. ఎలనాఁగ తొయ్యలి యింతి ముద్దియ నాతి ప్రోయాలు పొలఁతుక పువ్వుఁబోఁడి
చెలువయుఁ గలకంఠి చేడియ నెలఁతుక మగువ మెఱుఁగుబోఁడి మచ్చెకంటి
యుగ్మలి యాబిడ యువిద వాలుంగంటి యన్ను చిగురుఁబోఁడి యతివ పడఁతి
లేమ క్రాలుంటియుఁ జామ పొలఁతి కొమ్మ తీఁగఁబోఁడి మడఁతి తెఱవ బోటి
వెలఁది ముదిత గోంతి మెలఁతుక పడఁతుక, నెలఁత యిగురుఁబోఁడితలిరుఁబోఁడి
యనఁగ సతులపేళ్లు తెనుఁగున నలువది, వెలయుచుండు నిట్లు విక్రమార్క.

వ. అనిన నచ్చాతురికిం బరిణమించి ధరణీరమణుం డారీతి రత్నమాలిక యతని యుఱుత నిడి కర్ణానందంబుగా నాకర్ణించితి విలోకానందంబుగా విలోకించితి నిట్టి దెద్దియేనియు వింత గలిగినఁ జెప్పు మనవుడు నాకమలాకరుండు. ౨౨౨

క. అవనీశ నీగుణంబులు, చెవులకుఁ జవు లొసఁగి విందు సేయుచునుండున్
నవలావణ్యమయం బగు, భవదాకృతి చూపు గనులపండువ గాదే. ౨౨౩

మ. జగతీనాయక సర్వవిస్మయనివాసం బైన నీ విప్పు డిం
పుగ న న్నచ్చెరు వేమి గంటి వని సంబోధించి తేఁ జెప్పఁగాఁ
దగ ద ట్లయ్యును విన్నవింతు నిజవిద్యాకాంక్ష నాఁ డేఁగి యు
క్కగతిన్ సస్యఫలప్రశస్యతలమా కాశ్మీరదేశంబునన్. ౨౨౪

గీ. అగ్రహారములోన బుధాగ్రగణ్యుఁ, జంద్రచూడుని గురునిఁ బ్రసన్నుఁ జేసి
సిద్ధసారస్వతమున వాక్సిద్ధి వడసి, వీడుకొని తిరిగితిని నావిద్య మెఱసి. ౨౨౫

మ. భవదాజ్ఞావశవర్తులౌ నృపులతో భాషించుచు న్వచ్చి వ
చ్చి వియత్సంచరరమ్యహర్మ్యగణమై చెల్వారు కాంచీపురం
బవలోకించి యటేఁగి యందు జయసేనాఖ్యున్ విభుం గాంచి యు
త్సవలీల న్నెలనాళ్లు నిల్చితి మనస్సంభావ్యసంభావనన్. ౨౨౬

క. ఆపీటను నరమోహిని, నా వెలయుచు నిఖిలమోహనం బైన మహా
లావణ్యంబున మరునం,జీవని క్రియ నున్న యొక్క చెలువం గంటిన్. ౨౨౭

సీ. క్రాలుగన్నుల నెమ్మొగమ్మున గళమున నబ్జవిజృంభణ మాలిసేయు
జఘనస్థలంబునఁ జనుఁగవ నతనాభిఁ జక్రవైభవము నతిక్రమించు
స్వరమునఁ దనుమార్దవమున బింబాధర ద్యుతిఁ బ్రవాళగుణంబు నొటువఱచుఁ
బదతలంబుల మురిపంబులఁ బయ్యెదఁ బల్లవరాగంబు ప్రబలఁ బోలయుఁ

గన్నయంతన కన్నులకఱవు దీర్చు, నట్టిరూపంబు వర్ణింప నలవి గాదు
చెప్పవచ్చును బడియచ్చు సేయఁ దరమె, రక్షణోపేంద్ర విక్రమార్కక్షితీంద్ర.
గీ. ఆనెలఁత రాక్షసాశ్రిత యగుటఁ జేసి, పాముతల నున్నరత్నంబుభాతి నందుఁ
గోరి యెవఁడైన దానిని జేరనేని, దానవుఁడు రేయి పఱతెంచి వానిఁజంపు.
మ. ఇది చిత్రం బని చెప్పిన న్విని ధరిత్రీశుండు కౌతూహలం
బు దలిర్పం గమలాకరా యచటియంభోజాననం జూడనే
గుదమే రమ్మని వానిఁ దోడుకొనుచుం గ్రూరాసి చేఁదోడుగాఁ
గదలెం గాంచికిఁ గాంచనాంచితనిజస్వాకామినీకాంచికిన్. ౨౩౦
వ. ఇట్లు కతిపయదివసంబుల కాపురి సొచ్చి గూఢవేషంబునం దిరుగుచు రాజ
మార్గంబున నున్న నరమోహినిం జూచి తదీయలావణ్యపయోధిలో మునిఁ
గినదృష్టిం దివియంజాలక తన్నుఁ దాన సవరించుకొని. ౨౩౧
క. సురకిన్నరపన్నగఖే,చరకన్యలఁ జూచినాఁడ సరిపోల్పఁగ నే
తరుణులు లే రీతరుణికి, నరమోహిని యనఁగ నున్న నామంబ తగున్. ౨౩౨
క. చూపులు మర్మము గాఁడెడు,తూపులు మురిపముల వలపుఁదూపులసరికిం[1]
బ్రాపులు సతినిలు వంతయుఁ, దీపులు నగు మన్మథాస్త్రదేవతచుమ్మీ. ౨౩౩
క. ఈపొలఁతి రాక్షసాశ్రిత, యై పన్నగసహితచందనాకృతి మెఱయున్
దీపితయై వెలిపించెడి, వ్యాపారముకొలఁదిఁ జూడవలయును మనకున్. ౨౩౪
క. కావున నీ వింటికిఁ జని, నే వచ్చెద ననుచుఁ జెప్పు నెలఁతుక తోడన్
నావుడుఁ గమలాకరుఁడును, నా వెలఁదికిఁ జెప్పి వచ్చి నరపతి కనియెన్. ౨౩౫
గీ. దేవయీమాటఁ జెప్పినఁ దెలివనవ్వి,యొయ్యఁబలుకుచునిదురకునియ్యకొనుచుఁ
గర్బురుం డనునొక్కరక్కసుఁడు గలఁడు, వాని మఱవక రమ్మని వనితచెప్పె.[2]
క. నావుఁడు నావీరవరుం, డావిప్రునిచేతఁ బోఁక లాకులు విరులున్
రోవెలయుం దగఁ బంపిన, నా వెలఁదియు నందుకొనియె నతివిస్మిత యై. ౨౩౬
సీ. అయ్యెడ దశరథునాజ్ఞ పోలిక బ్రహ్మ కట్టడిఁ గాలంబు గడవరాక
జనకజ కెనయైన దినలక్ష్మి తనతోడు నీడకైవడిఁ దోడఁ గూడినడువ
సౌమిత్రిగతి [3]మునిసవనంబునకు మున్ను దోడైనయరుణుండు తోడుగాఁగ
సాకేతపురిలోని జనులవక్త్రంబులవడువున జలజము ల్వాడువాఱఁ

1. మరుకున్. 2. నొక్కచిక్కనుగలదొక్కరక్కసుండు, చేరిచను దెంచు నీవింతఁ జేయుమ నిదురు. 3. సాహసమునకుమున్నుగా.

గైకవంకవారిపగిదిఁ గలువ లుబ్బఁ, జిత్రకూటముక్రియ నస్తశిఖరి డాఁటి
రాక్షసులభంగి నటఁ దిమిరంబునడువ, వనముసొచ్చె రఘువరునివరుస నినుఁడు.

గీ. గడియకుడుకభఁగి గ్రహరాజు జలధిలో, వ్రాలఁ జుక్కలు దలఁబ్రాలుగాఁగఁ
గెంపు హోమవహ్నిక్రియ నొప్పఁగా ద్విజ, రాజు పెండ్లియాడె రాత్రిసతిని.

క. నలఁగినవిరులును గుఱుమా, పులయిన చీరలును నుదుటి బొట్టులు నెడగా
జులుఁ గమ్మటాకులును సొ, మ్ములుగాఁ దమక్రంతలందు మురిసిరి జంతల్. ౨౪౦

సీ. తిలకంబుఁ గొప్పుపువ్వులుఁ బూఁతలును గనుపట్టఁగా మెలఁగెడుదిట్టవిటులు
నిఱుకిండ్లఁ బాతికపరక కొంగున ముడ్చికొని ముసుంగిడి చొచ్చుగూఢవిటులు
బోఁటికత్తియలు పల్లాటును బిలువఁగా మెరవడిఁ దామేఁగు మేటివిటులుఁ
గనియుఁగానకయుండఁగా నోరముసుఁగుల నగపడ్డచో నిల్వఁ దగినవిటులుఁ
బెట్టలేమి వెడలఁగొట్టిన చోటికిఁ, బొంచి పడపుచెఱచు క్రించువిటులుఁ[1]
గ్రందుకొనఁగ వారకాంతలవాడలఁ, బచ్చవింటివాఁడు పెచ్చుపెరిఁగె. ౨౪౧

వ. అట్టియెడఁ గొందఱు విటులు లంజియలతల్లుల బిఱుసులకు వెఱచి యందఱు
నొక్కెడఁ గూడి తమలో నిట్లని వితర్కించిరి. ౨౪౨

క. మునుమున్నుగ గొఱియలుఁ గూ, డును మొదలుగ నిడక చనువిటునిఁ బణ్యస్త్రీ
జనని మెడ విఱిచి కొను నది, ధనముపయిం గాచియున్న దయ్యము సుమ్మీ.

వ. అనుడు మఱియు నొకరుం డిట్లనియె. ౨౪౪

క. వారాంగన మధురసవి, స్రారాకృతి యనఁగఁ జెల్లుఁ దజ్జనని విటుం
జేరఁగనీ దచ్చట సహ, కారఫలము పొంతనున్న కడుఁదాఁచు సుమ్మీ. ౨౪౫

వ. అనిన మఱియు నొక్కరుండు. ౨౪౬

క. వెలయాలితల్లి కూఁతుం, గలఁచి విటుఁడు వచ్చెనేనిఁ గలుపించినఁ దాఁ
దలతోన మ్రింగునది ని, ర్మలజల మగు మడుఁగులోని మకరము సుమ్మీ. ౨౪౭

వ. నావుడు నితరుండు. ౨౪౮

క. పరికింప లంజతల్లికి, దొరవైనను దుచ్ఛుఁడైన దొరకినఁ జాలుర
బొరిగొను నది యీపురిలో, నరమోహిని నటియున్న నరభోజిసుమీ.

వ. నా విని యపరుండు. ౨౫౦

క. పుడమి నిఁక లంజతల్లిం, గడుమీఱిన యట్టికీడు గలదే యది యె
వ్వెడఁ జూచినఁ గూఁతునకు, న్నెడకోణము దొడ్డ గుదియ[2] మిండలకెల్లన్.

1. చొచ్చి పెరవు చెరచిపుచ్చువిటులు. 2. త్రాపుగుదియ.

వ. అనవుడుఁ దోడివాఁడు. ౨౯౨

క. ఆకూఁతుఁ గన్నయప్పుడ, చేకొని తజ్జననియాకుఁ జింపక వెడఁగై
లోకేశుఁడు పామునకుం, గాకికిఁ గలయాయు వేల కలుగఁగఁ జేసెన్. ౨౯౩

వ. అనినం దత్సఖుండు. ౨౯౪

ఉ. ప్రేమరసంబు తేటలనఁ బెక్కు గుణంబులు గూర్చి వారకాం
తామణులన్ సృజించి పరతంత్రతఁ ద్రోయఁగనున్న దిగ్గనం[1]
దామరచూలి లంజియలతల్లులఁ జాపఁడు లంజకాఁడు గా
కేమనవచ్చు నాతని నశేని విటావలి నిస్తరింపదే. ౨౯౫

వ. అని పెక్కువిధంబుల వితర్కించుచున్న మఱియు నొక్కెడం గొందఱు సుందరులు పానగోష్ఠికిం గడంగి కాదంబంబును, మాధవంబును, నైక్షవంబు, క్షీరంబు, నాసవంబు, వార్క్షంబు, రతిఫలంబు లనఁ బాకభేదంబుల మూలస్కంధకుసుమ ఫలసంభవంబుల బహువిధంబుల మధురంబులైన మధువిశేషంబు లెల్లం బరిమళద్రవ్యపరిమిళితంబుగాఁ గూర్చి పాత్రంబుల నించిన- ౨౯౬

క. అతిమధురంబైననిజా, మృతరసములకంటె నిదియమే లని తారా
పతి చేరెనొక్కొ యనఁ ద,త్ప్రతిబింబము లలరె దివ్యపాత్రంబులలోన్. ౨౯౭

వ. అప్పుడు. ౨౯౮

సీ. కామాక్షికిని మహాకాళికిఁ జండికి నక్కజయ్యకుఁ[2] గాళి కంబికకును
వింధ్యవాసిని కేకపీరకు మున్నుగా నెల్లవేల్పులకు బిందించి మ్రొక్కి
త్రావుచు నెడనెడఁ దాల్పుఁగా వండిన నంజుటిపొరకలు నంజుకొనుచు
గ్రుక్కెఁడు చవిమాడు మక్కయీమధువని తీపులు దమలోనఁ జూపుకొనుచు
నెట్టివస్తువు లడియించెనీతఁడనుచు, బ్రహ్మఁగొనియాడియుదెసాఁకఁబట్టుమనుచుఁ
బొట్టకొలఁదిగఁ బోంట్లకుఁ బోసిపోసి, పరిణమించిరి యొండొండఁదరుణులెల్ల.

సీ. ఈవారుణీరసం బీశుండు దన కది సమకూరకునికి విషంబు ద్రావె
మధువైరి యగుట నీమధువున కెడరయ్యె హరి మాధవాఖ్యను శరణుసొచ్చె.
నీసుర లేక గంగాసార మున్న యాతలఁ జేరెఁ జంద్రుండు బలుపుద్దక్కి
యీమదిరాస్వాద మెడలి విఘ్నేశుండు పొగులఁగా లోలోనఁబొట్టయుబ్బె
నిట్టిమద్యము గని పట్టఁద్రావఁగలేక, శక్తిసేవసేసె షణ్ముఖుండు
అనుచుఁ జతురరైన యతివ మైరేయంబుఁ, బొగడుచుండ నొక్కపొలఁతివలికె.

---

1. తోదనయున్న దెగ్గనన్ 2. గన్నజియ్యకు.

క. పరిమళముఁ గొన్నయంతనె, పరవశమై మేను హర్షభరితం బగు నీ
సుర గలుగ నమృతమునకున్, సుర లంబుధిద్రచ్చి రిట్టిచోద్యముగలదే. ౨౬౧

వ. అనవుడు నొక్కర్తు. ౨౬౨

క. సుఖములతల్లి మనోభవు, సఖ యీసుర దొల్లిశుక్రుశాపంబున స
న్ముఖులకు నెడగాకుండిన, నఖిలజనులచేత దక్కునా మన కనిన్.[1] ౨౬౩

వ. మఱియొక్కర్తు. ౨౬౪

క. ఎక్కడశుక్రునిశాపం, బిక్కడఁ గొందఱకు భాగ్య మించుక యైనన్
లెక్కకు నెక్కనికతమున, డక్కెఁ జుమీ మధువు లేర్పడ న్నన కెల్లన్.[2] ౨౬౫

వ. అని తమనేర్పులం గొనియాడుచు నానందంబున మాటలు తొట్రువడఁ బలుకు
చుం బయ్యెదలు సవరించుటలు మఱచి లజ్జలు దొలంగ బహుప్రకారంబుల
నున్మత్తభావంబులు దోఁపం బ్రవర్తిల్లి. ౨౬౬

ఉ. ఇంపు మనంబులోన నటియింపఁగఁ జెక్కులమీఁదఁ గన్నులం
గెంపువహింప మోవిఁగల కెంపు చలింపఁగ ఘర్మబిందువుల్
పొంపిరివోవ ముద్దుమొగముల్ మెఱుపెక్క రతాంతసంగతిన్
సొంపువహించి రంగనలు సోలుచు నమ్మదిరామదంబునన్. ౨౬౭

సీ. అక్కమాతల్లి మాయత్త[3] యూ నెఱఁగితిఁ గోడలితల్లి నాకూఁతు రగుట
మాతల్లి మఱఁది మామామ సభ్యులక్రియ నుయ్యెఁ[4] జంకిటనిడి యొయ్యనరిగ
మాబావకొడుకు నామఱఁది గాలపువేటఁ గొమ్ములకుందేలుఁ గొట్టితెచ్చె
నిదిసెప్పఁ గొఱఁతని యిదికల్లసేయక చెప్పులారఁజూడు నేఁజెప్పినట్టు
లనుచు లోకవిరోధోక్తులాడుకొనుచు,సొలపులూరఁగ నొరచూపులునటింప
వట్టినగవులఁ జప్పట్లువెట్టికొనుచు, నాడఁజొచ్చిరి చేడెలు పాడిపాడి. ౨౬౮

వ. ఇట్టివినోదంబులు సూచుచు విక్రమాదిత్యుండు త్రివిక్రమాపత్యంబు తోడరా
నరమోహిని గేహంబున కేఁగి తదాళీపరిచరితసముచితోపచారంబులు గైకొని
హంసతూలికాపర్యంకంబుపై సుఖాసీనుండై సరసవాక్యంబులం బ్రొద్దుపుచ్చి.

క. నరమోహిని మీఁరక్కసుఁ, డరుదెంచి తలంగకుండ నాలోపల ని
న్నరయుచు నుండెద నని భూ, సురయుతుఁడై యధిపుఁ డట్టిసాచ్చేన్ బుద్ధిన్.

---

1. నిఖిలజనులచేతఁ దక్కునేర్పుచెమాటున్ 2. దక్కెం బో మధువు నేఁడు దొఱకువకెల్లన్
3. మాయక్క 4. నొయ్య-నయ్య.

క. ఆలోన నొదిఁగి యున్నెడ, నీలాలక శయ్యమీఁద నిద్రింపఁగ నా
భీలనయనాంతదంత,జ్వాలలు నిగుడంగ నసుర వచ్చెం బెలుచన్. ౨౭౧

ఉ. అచ్చట నొంటినున్న సతి నార్చుచు వేసి యదల్చి నీవిటుం
డెచ్చట డాఁగెఁ జూపు మని యీడ్చి గృహాంగణసీమ కేఁగఁగాఁ
జెచ్చెర విక్రమార్కుఁ డొకసింహము చాడ్పున నేన వీఁడుగో[1]
వచ్చితినంచు నార్పుఁగొని[2] వచ్చెఁ గరాళకృపాణపాణియై. ౨౭౨

క. అటువచ్చిన దనుజుఁడు గిట, కిటఁ బండులు గీఁటుకొనుచుఁ గినుకవాఁడమి యు
ద్భటవృత్తి నెగసిచం గని, భటధర్మము దప్పి తోడి పాటితి వనుచున్. ౨౭౩

క. దుర్బలుఁడ వోరి నిదగు, దోర్బల మిది యెంత నన్ను దొరసెదు విను నేఁ
గర్బురుఁడఁ దొల్లి నాచే, నర్బుదసంఖ్యలుగ మనుజు లణఁగిరిచుమ్మీ. ౨౭౪

శా. వారిం గూడఁగ నేఁగు మంచు గద వైవం జేరిసన్ భీముఁ డా
కౌరవ్యేంద్రుని నేలఁ గూల్చుగతి నాత్మానాయకుండుం దదీ
యోరుద్వంద్వము నొంచి కూల్చి భువి దైత్యున్ ఖండతుండంబుగా
ఘోరాస్త్రాహతిఁ బ్రోవుచేసె, సుర లుత్సాహించి[3] వర్ణింపఁగన్. ౨౭౫

క. రక్కసుఁ డనియెడు చీఁకటి, నుక్కడఁపి శుభోదయమున నొప్పుచుఁ దమకున్
దిక్కైన విక్రమార్కుని, నక్కమలాకరుఁడు చూచి హర్షం బందెన్. ౨౭౬

క. తత్సాహసబలధైర్యస,ముత్సేకంబులకుఁ జోద్య మొందుచుఁ బ్రియసం
విత్సమ్మతి నరమోహిని, యుత్సుకయై మ్రొక్కి పలికె నోభూనాథా. ౨౭౭

క. నామంబున నరమోహిని, నా మెఱయుఁగ వీనిచేత నరఘాతిని నా
నామీఁద నున్నకీడిదె, నీమాహాత్మ్యమునఁ బాసె నిమిషములోనన్. ౨౭౮

క. కావున నాకేవిధమునఁ, గావం బ్రోవంగ నీవ కర్తవు వను లాఁ
గా వనక యెద్దిపంచినఁ, గావించెద నుడిగమునకుఁ గైకొను నన్నున్. ౨౭౯

గీ. అనుడు వసుమతివల్లభుం డల్ల నవ్వి, యెద్దిపంచినఁ గావింపనియ్యకొంటి
వనజలోచన జాతిఁ బద్మినివి నీవు, సరసగంభీరుని గమలాకరు భజింపు. ౨౮౦

క. ఓకమలాకర మునునీ, వీకమలానన భజింప నింపొందితి నేఁ
డీకాంతామణిఁ గైకొని, యేకాంతక్రీడ నిలువు మిచ్చట సుఖివై. ౨౮౧

వ. అని పరస్పరకరగ్రహణంబు చేయించి. ౨౮౨

1. వీఁడుగో 2. నార్చుకొని 3. సురలుల్లోచించి.

14

గీ. లంకలోని రాజ్యలక్ష్మి విభీషణున, కిచ్చి వచ్చు రాఘవేంద్రు పగిది
దితిజుఁ జంపి వారసతి నాశ్రితున కిచ్చి, విజయలక్ష్మిఁ గూడి విభుఁడు గదలె.

క. వాలుంగంటి నిలువు మని, వాలాయింపంగ నేఁగవలయు ననుచు న
వ్వాలుమగఁడు మెఱుఁగారెను, వాలు సహాయముగ మగిడి వచ్చెం బురికిన్.

క. కావున నీకీగుణములు, లేవైనను గద్దె నెక్క లే విట మగుడం
బోవుట మే లనవుడు భోజావనీపతి సిగ్గుపడుచు నలనఁ దిరిగెన్. ౨౮౫

శా. జీమూతాళికురంగనాభిశశభృచ్ఛిహ్నమహేంద్రోపల[1]
వ్యోమేందీవరసామజాతయమునాహాలామాగ్నిధూమాంజన
శ్యామాకారు సమస్తకల్మషతమస్సందోహమార్తాండు ను
ద్దామానంతయశోభిరాముని రమాధామున్ గుణస్తోమునిన్. ౨౮౬

శా. సర్వాధీశ్వరకుందచందనపయశ్చంద్రాబ్జమందాకినీ
కర్పూరామృతహారహీరతుహినాకారానుకారాకృతిన్
దర్పారూఢపికద్విరేఫశుకబృందాకోహకోత్సాహకం
దర్పాటోపవనాంతదావదహనుం ద్రైలోక్యరక్షామణిన్. ౨౮౭

మాలిని. వివిధసురవరేణ్యా వేదవేదాంతగణ్యా
భవతిమిరదినేంద్రా భక్తకారుణ్యసాంద్రా
సవినయజయలోలా సర్వలోకానుపాలా[2]
భవమధురిపురూపా భవ్యదివ్యస్వరూపా.[3] ౨౮౮

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలికభేకఫణీంద్ర వీరఘోట్టవిభాళాది బిరుదప్రకటచారిత్ర కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జునకర్ణాటద్రవిళాంధ్రమహారాష్ట్రభూపాలరూపనూపురసుందరచరణారవింద సనదప్రోలిపురవరాధీశ్వర వెలనాటిపృథ్వీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీకొఱవి వెన్నయామాత్యపుత్ర హారితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసవరాజతనూజ గోపరాజవిరచితంబైన సింహాసనద్వాత్రింశిక యను కావ్యంబునందు రత్నోద్భవుకథయును మూషకోపాఖ్యానంబును విక్రమార్కునిసాహసికత్వమహౌదార్యత్వంబులును గమలాకరుకథయు నన్నది చతుర్థాశ్వాసము.

---

1. శశిభృచ్ఛిహ్నశ్యామలేంద్రోపల. 2. సర్వలోకానుకూలా, 3. భవతుదివిజరక్షా పద్మపత్రాయతాక్షా.

శ్రీ

సింహాసనద్వాత్రింశిక.

పంచమాశ్వాసము.

క. శ్రీమత్పన్నగఫణమణి,ధామావృతబాలతుహినధామాంశునిభ
వ్యోమాపగాంబుసుమనో,దామాచరితావతంసు దక్షుధ్వంసున్.[1] ౧

ఉ. ఇచ్చఁ దలంచి భోజధరణీశ్వరుఁ డంత గ్రహానుకూలత
నెచ్చగునట్టిలగ్నమున నిల్చి మహాసన మెక్కఁబూనఁగా
నచ్చటిబొమ్మ వల్కె విను మర్థికి నుజ్జయినీపురీశ్వరుం
డిచ్చినభంగి నీగి మెఱయింపక నీ కిది యెక్కవచ్చునే. ౨

క. అనవుఁడు జనవల్లభుఁ డా,తనివితరణ మెట్లు మెఱసెఁ దగఁ జెప్పు మనం
దనమోవి[2] మందహాసం, బునటింపఁగ నిట్లు దశమపుత్త్రిక వలికెన్. 3

—: పదవబొమ్మకథ :—

సీ. ఎవ్వనిసాహసం బేవేళఁ జూచినఁ బరహితంబులకెల్లఁ బట్టుఁగొమ్మ
యెవ్వనియాజ్ఞ భూమీశుల శిరముల మౌళిరత్నావళిమాడ్కి మెఱయు
నెవ్వనివైభవం బెల్లయాచకులకు ముంగిటిపెన్నిధి భంగిఁ దోఁచు
నెవ్వనిసత్కీర్తి యీరేడుజగముల నాటపట్టుగ నిండి యాడుచుండు
నతఁడు సామాన్యజనుఁడె ధీరాధినాథ, నిర్మలాత్మకుఁ డత్యంతధర్మమూర్తి
శత్రుసమవర్తి నృపలోకచక్రవర్తి, సత్యసంధుండు విక్రమాదిత్యవిభుఁడు. ౪

క. అట్టివిభుం డుజ్జయినీ,పట్టణమున రాజ్యలక్ష్మిఁ బరఁగుచుఁ బ్రజఁ జే
పట్టి తగఁ బెంచి సంపద, దట్టంబుగ నిల్పి తల్లిదండ్రులమీఱెన్. ౫

వ. అట్టిదినంబుల. ౬

క. అకళంకచిత్తుఁ డార్యుఁడు, సకలాగమమంత్రతంత్రసారజ్ఞుఁడు భి
క్షుకవేషధారి యవధూ,తకుఁ డనఁగా నపుడు వచ్చెఁ దత్పురమునకున్. ౭

ఉ. అచ్చటి దేవతాగృహమునందు గతస్పృహవృత్తి నుండఁగా
నచ్చెరువంది పౌరజను లాతనివర్తన విన్నవించినం
జెచ్చెరఁ దోడితెం డని ప్రసిద్ధులఁ బంచిన రాకతక్కినం
దచ్చరితంబుఁ జూడ వసుధావరుఁ డయ్యెడ కేఁగె వేడుకన్. ౮

1. తావతంసి దక్షుధ్వంసీ. 2. మోము.

క. అవనీసురరక్షకుఁ డగు, నవనీశ్వరవరుఁడు చనినయవసరమున న
య్యవధూతకల్మషుం డగు, నవధూతకుఁ డతనిఁ గరుణ నవలోకించెన్. ౯

క. తత్పరవిహితోపాయన, సత్కార మనుగ్రహించి సంయమిపతి వి
ద్వత్కులరత్నము భూవరుఁ, దత్త్వాలసముచితగోష్ఠిఁ దగులం జేసెన్. ౧౦

క. మా టిడక యాతఁ డడిగిన, మాటలలో సకలశాస్త్రమర్మంబులు న
ల్మాటును నానావిధములఁ, దేటపడం దెలిపె భూపతికిఁ బ్రియ మడరన్. ౧౧

క. నిధ్యానంబున నజున క, సాధ్యం బగుతత్త్వబోధసారము కుదురా
నధ్యాత్మవిద్యమర్మము, మధ్యమజగతీశునకు సమస్తముఁ జెప్పెన్. ౧౨

సీ. క్షోణిపానీయతేజోవాయుగగనాఖ్యపంచభూతాంశసంబంధమైన
మేనిలోఁ గర్ణనాసానేత్రజిహ్వాత్వగాహ్వయపంచేంద్రియములగోష్ఠి
శబ్దగంధాగరసస్పర్శసంజ్ఞిక పంచవిషయములఁ బొలుపఱుచు
ప్రాణప్రభృతిపంచపవనప్రసారంబు హృదయాదిపదములఁ బొదలుబుద్ధిఁ
గూడి నిలిచి యుండు కుంభకపూరక, రేచకములగతి వివేచకంబుఁ
జిత్రకమలచక్రజీవాత్మపరమాత్మ, యోగసాధనముల నొసరఁ జెప్పి. ౧౩

క. యోగము కల్మషబాధవి, యోగము పంచేంద్రియాభియోగము, పుణ్యో
ద్యోగము, ముక్తివధూసం, యోగము పరతత్త్వపదనియోగము సుమ్మీ. ౧౪

గీ. దుఃఖసాధ్యమయ్యుఁ దొడరి యభ్యాసంబుఁ, జేయఁజేయ యోగసిద్ధిపెంపు
దినఁగఁ దినఁగ వేము తియ్యనౌకైవడిఁ, బిదపఁ బరమహర్షపదము సుమ్ము.

సీ. హఠయోగమంత్రయోగాష్టాంగయోగసాధనయోగలయయోగధర్మములకు
యమనియమాసనధ్యానధారణశక్తిఁ బవననిరోధంబుఁ బట్టుకొలిపి
నాభిచక్రోపరినలినమధ్యంబున నీవారశూకసన్నిభవిభాతి
వెలిఁగెడు తేజంబు వెలుఁగునఁ గరఁగిన యమృతంబు మదిలోన ననువువార
నంతఁ గలుగుట సచ్చిదానందమయ్యె, నచటి తేజస్స్వరూపంబె యచ్యుతుండు
పంచవింశతితత్త్వప్రపంచమునకు, నతఁడె కారణ మాదినారాయణుండు. ౧౫

క. కరణాసనభేదంబుల, వెర వెఱిఁగి తదంగయోగ వితరణసరణిం
బరికించి పెనఁగ నేర్చిన, మరగుఁ జుమీ ముక్తికాంత మర్త్యునకున్. ౧౬

క. అని బహువిధములఁ జెప్పఁగ, విని జనపతి తెలిసి యోగవిద్యావిభవం
బున రాజయోగి యనఁగా, జనకునిక్రియఁ బ్రజలఁ బెంచె జనకునిభంగిన్. ౧౭

వ. ఇట్లు కొంతకాలంబు పుచ్చి తన్ముఖకళలం జూచి తాపసోత్తమ నీకన్ని

యేం డ్లమ్యో నని యడిగిన నతండు యోగికిఁ గాలక్రమంబు విచారింపనేల
నూఱేండ్లు వేయేం డ్లని యెన్నిక గలదే సిద్ధయోగంబున వజ్రశరీరంబు దుర్ల
భంబు గాదు. ౧౯

క. బాధావిరహితగతికుఁడు, బోధాహితపరమహర్ష పూర్ణుఁడు నిజవాం
ఛాధీనమరణుఁ డీక్షణ,సాధితచిన్మూర్తి యోగి సామాన్యుండే. ౨౦

క. తలనరసినఁ జెక్కులపై, వళు లెగసిన మేని బిగువు వదలిన నేత్రం
బుల నెత్తుసిరలు విరిసిన, జెలువెడలిన యతఁడు[1] యోగసిద్ధుఁడె ధాత్రిన్.

క. అనఁ దద్వచనామృతసే,చనమున యోగంబు సిద్ధిచందము దెలియన్
మనమునఁ గౌతుకకందళి, మొనసూపిన నృపుని నెఱిఁగి మునినాయకుఁడున్.

గీ. ఎద్ది యైన నీకు నెఱిఁగింతు నడుగుము, సిగ్గుపడకు మనుడు క్షితివరుడు
మరణభయము లేనిమార్గంబు చెప్పుఁడు, సిద్ధయోగనియతిఁ జెప్పుమనియె. ౨3

మ. అనిన న్వ్యాసముతో జరామరణశూన్యం బైన మృత్యుంజయం
బను మంత్రంబును హోమతంత్రమును హవ్యద్రవ్యభేదంబు సా
ధనయోగంబుఁ గ్రమంబునం దెలిపి విద్యాదక్షిణానుగ్రహం
బున మన్నించి నరేంద్రు వీడుకొని విప్రుం డేఁగె వింధ్యాద్రికిన్. ౨౪

సీ. క్షితివరుం డిట యోగసిద్ధికై మంత్రిపై రాజ్యభారం బిడి రాముపగిది
జటిలుఁ డై మేన భస్మముఁ బూసి వల్కలధారియై కాననాంతమున కేఁగి
ఋషిభంగి గంగలోఁ ద్రిషవణస్నానుఁ డై జపతపంబులఁ బురశ్చరణ చేసి
మంత్రపూతంబుగా మధుతిలదూర్వాజ్య హోమంబు జరపుచు నేమమునను
నక్తము నుపోష్యమును నేకభుక్తమనఁగఁ,గలుగుదినముల సిద్ధయోగముననుండి
కందమూలముల నశనకాంక్ష దీర్చి, వ్రతము చరియించె నొక్కవత్సరంబు. ౨౫

వ. తదనంతరంబ యొకనాఁటి హోమసమయంబున. ౨౬

క. ఆహుతి వోయఁగఁ గాంతిత్రి,రోహితుఁడై లోహితాశ్వరోచిఃపటలీ
రోహితుఁడై యాకుండము,లోహితుఁ డై నిల్చె నీలలోహితుఁ డంతన్.

వ. తదాకారంబు గని సాఁగిమ్రొక్కి నిలిచిన. ౨౮

క. మృత్యుంజయుఁ డతనితపః,కృత్యమునకుఁ జిత్తవృత్తిఁ దగఁగ జరా
మృత్యునివారక మగు ఫల, మత్యాదరణంబుతోడ నాతని కిచ్చెన్. ౨౯

వ. ఇచ్చి తిరోహితుం డైన. 3౦

---

[1] తెలువించుక రొంపయు,

గీ. అట్టిఫలము చేత నంది జనేశ్వరుం, డీశ్వరునకు మ్రొక్కి శాశ్వతముగ
సంగసిద్ధి గంటి నని యుల్లసిల్లుచు, మగిడి వచ్చునట్టి మార్గమునను. ౩౧

చ. పదములుఁ జేతులు న్స్రుడిఁగి పండులు డుల్లి నిజస్వరంబు గ
ద్గదికఁ బెనంగ నంగమున గ్రంథులు వాఱఁగఁ గుష్ఠరోగముల్
ముదిమియుఁ గూడి రూపు బలుపుం బొలియింపఁగ దైన్యజీవనా
స్పద మగు బ్రాహ్మణుండు జనపాలున కడ్డమువచ్చి యిట్లనున్. ౩౨

క. ముదిమియు రోగముఁ గూడం, బొదలెడు నిదె మేనునిలువఁబూనదు నాకున్
మది నెఱుఁగుదేని మం దీ,పదనున సమకూర్చి యిమ్ము పరమదయాత్మా.

గీ. అనిన నతనిఁ దోడుకొనిపోయి తనయింట, మందుమ్రాఁ కొనర్ప మదిఁ దలంచి
యాతఁ డంతదూర మరుదేర లేఁ డని, యాత్మఁ జూచి విక్రమార్కవిభుఁడు.

గీ. కలిగి పెట్టలేక కష్టుఁ డైయున్న దు,ర్గుణుని పాపమునకుఁ గొలఁది లేదు
తన్ను మాని యైన ధర్మంబు చేసిన, యతనిపుణ్యమునకు నవధి లేదు. ౩౫

క. తుదిముట్టనిబ్రతుకున కా,పదఁ బొదలెడివాఁడు దానపాత్రం బని స
మ్మదమున నార్తులకొఱకై, సదయులు ప్రాణములు తొల్లి చాగము లిడరే.

వ. అని తొల్లింటి రాజులం బ్రశంసించి తనలో శంకింపక సాహసాంకుండు మహో
దారుండై. ౩౭

క. ప్రాణము లడుగఁడు వృద్ధ, క్షోణీసురుఁ డితఁడు మందుఁ గోరెడు దేహ
త్రాణము గావించెద నని, క్షోణీశుఁడు చేతిమందుఁ గోరిక నిచ్చెన్. ౩౮

శా. దివ్యం బౌఫల మిచ్చినం దిని ధరిత్రీనిర్జరుం డంతఁ గు
ష్ఠవ్యాధిస్థవిరత్వదూరతమమై సంపూర్ణతేజఃకణా
భివ్యాప్తం బగు దివ్యదేహ మటుఁ బ్రాపింపంగ నిర్మోకము
క్తవ్యాళేంద్రుని భంగి నొప్పెఁ బతి చోద్యం బంది హర్షింపఁగన్. ౩౯

క. అర్థికి నీక్రియ నిచ్చి కృ,తార్థుండై కదలి వచ్చె నటుగావున న
ప్పార్థివునకు సరిపూనమి, వ్యర్థము నీతలఁపు భోజవసుధాధీశా. ౪౦

క. నావుడు భోజక్షితిపతి, భావంబునఁ జోద్యహర్షభరితుం డై ల
జ్జావనతవదనుఁ డగుచు హి,తావృతుఁ డై మగిడి పోయె నంతఃపురికిన్.

వ. మఱియుఁ గొన్నిదినంబులు సనిన నేకాదశద్వారపీఠకుం డై. ౪౨

— పదునొకొండవబొమ్మ కథ —

క. సూక్ష్మముగఁ దలఁచెద న్స్రగ,లక్ష్మకళారమ్యు వీరలక్ష్మీగమ్యున్
లక్ష్మీలలనావక్షో,జక్ష్మాధరసక్తు భక్తసంహు నృసింహున్. ౪౩

క. అని నియమంబున భోజుం, డనువగులగ్నమునఁ జేర నరిగి మహేంద్రా
సన మెక్కఁ బోఁగ నిలునిలు, మని యచ్చటిబొమ్మ పలికె నచ్చెరు వందన్. ౪౪
క. పరికింప విక్రమార్కుని, సరిపూనఁ బరోపకారసత్త్వంబులు సు
స్థిరముగఁ గలుగనివానికిఁ, దరమే యిట దీని నెక్క ధారాధీశా. ౪౫
క. అనవుడు నవ్వసుధాపతి, చనునతనిపరోపకారసత్త్వగుణము లె
ట్లనఁ బాంచాలిక యను న,ద్వినయంబున భోజనృపతి వినని ట్లనియెన్.[1]
క. జననాథ రాజసముఖం,బున నున్నవరుండు యోగ్యము నయోగ్యముఁ[2] బ
ల్కిన నవ్వుఁ గా దన కూరక, వినవలయును సరస మైన విరసం బైనన్. ౪౭
గీ. పలుకఁ దగినపలుకు పలుకక యున్నను, బలుకు వినియు వినని పగిది నున్నఁ
బలుకఁ జూడవానిఁ బలుకకు మన్నను, బలుకు లేల తల్లి సాలయు సతని. ౪౮
వ. కావున. ౪౯
క. వ్యక్తంబుగఁ జెప్పెద నను,రక్తుఁడ నై వినుమవంతిరాజుగుణము నా
యుక్తిం బలుకం జూడకు, యుక్తులయెడ నాఁటదాని యోగ్యత గలదే. ౫౦
మ. సత్యవచోవిశారదుఁడు, శారదనీరదసంస్ఫురద్యశో
నిత్యుఁడు నిత్యదానగణనీయుఁడు విజ్ఞజనావనీమనో
వృత్త్యనుసారి సారబలవిక్రమకృత్యుఁడు నాఁగ విక్రమా
దిత్యుఁ డవంతి యేలె నలుదిక్కులరాజులు పంపుసేయఁగన్. ౫౧
వ. అట్టిమహీపాలుండు పణ్యాసరాజ్యప్రతిపాలనంబును పణ్యాసదేశాంతరవనాంతర ప్రవాసంబును నవశ్యకర్తవ్యం బగుటం జేసి యొక్కసమయంబున రాజ్యం బరాజకంబు గాకుండ భట్టి నుజ్జయిని నునిచి యసహాయశూరుండు గావున నొంటి నిగూఢవేషంబున దేశాంతరనగరగహనవిశేషంబులు చూచుచుం జని చని యొక్కనాఁడు. ౫౨
ఉ. పణ్యపథంబు భంగి భయభంగము నొందక చొచ్చె దండకా
రణ్యము శైలగర్భితహిరణ్యము తాపసచిత్తనిత్యకా
రుణ్యము గంధబంధురసరోజరజోవనరాజిలక్ష్మణా
గణ్యము[3] పత్రపుష్పఫలగణ్యముఁ బుణ్యజనానుగుణ్యమున్. ౫౩

---

1. వ. అనవుడు నవ్వసుమతీపతి యతని పరోపకార సత్త్వగుణంబు లెట్టివనినఁ బాంచాలిక సవినయంబుగాని ట్లనియె. అని యొకప్రతిలో వచనమున్నది. 2. రాజుసమ్ముఖ మున నరుఁ డవయోగకార్యములుగా వెనఁ, 3. రజోవనరాజితాజలక్ష్మణ్యము,

వ. చొచ్చి యనుష్టుప్ఛందంబునుం బోలె హంసరుతయుతం బై త్రిష్టుప్ఛందం
బునుం బోలె భ్రమరవిలసితం బై జగతీచ్ఛందంబునుం బోలెఁ గుసుమవిచి
త్రాంబరం బై యతిజగతీచ్ఛందంబునుం బోలె మత్తమయూరసేవితం బై శక్వ
రీచ్ఛందంబునుం బోలె సింహోద్ధతాశ్రయం బై యతిశక్వరీచ్ఛందంబునుం
బోలె సుకేసరభాసురం బై యష్టిచ్ఛందంబునుం బోలె హరిణీసంశ్రితం బై
ధృతిచ్ఛందంబునుం బోలె మత్తకోకిలాకలితం బై యతిధృతిచ్ఛందంబునుం
బోలె శార్దూలవిక్రీడితలక్షితం బై కృతిచ్ఛందంబునుం బోలె నుత్పలమాలా
యుక్తం బై ప్రకృతిచ్ఛందంబునుం బోలెఁ జాపక మాలాసహితం బై సంకృతి
చ్ఛందంబునుం బోలె సరసిజచిహ్నిత క్రౌంచపదాంకితం బై[1] యుత్కృతిచ్ఛం
దంబునుం బోలె భుజంగవిజృంభిత సంగతం బై యున్న యవ్వనాంతరంబునం
దిరుగునప్పుడు. ౫౫

క. ఇల నందఱుఁ దను సైరింప లే రనుచు వెట్టయైన బ్రదుకొల్లక తాఁ
గలుమనుఁగు లంటికెనో యన,[2] జలజాప్తుం డస్తశిఖరిచఱిఁ దిగఁబడియెన్.

వ. అప్పుడు. ౫౬

క. బహుయోజనదూరము లగు, గహనంబుల నుండి యెగసి కలకలములతోఁ
విహగంబులు నిలయమహీ, రుహముల కరుదెంచెఁ బంక్తిరూపం బలరన్. ౫౭

క. బంధురమదాంధదిక్పా, లంధరగజగండమండలప్రచలితపు
ష్పంధయనిభనీలిమ జగ, దంధంకరణప్రసార మై తమ మొదవెన్. ౫౮

వ. తత్సమయంబున. ౫౯

గీ. ఆదిమూర్తికిఁ బ్రియ సహస్రశాఖలను స, హస్రపాదములను నవనిగగన
భాగపూర్ణ మగుచు భవ్యమై ద్విజకుల,[3] సేవ్య మైనతరువుఁ జేరె విభుఁడు.

సీ. ఏవృక్షమూలంబు లిలకు నాధార మై శేషుపడగలతోఁ జెలిమిసేయు
నేవనస్పతికొమ్మ లెక్కియాడంగ దిగంతబాలికలకు సందికోలు
ఏవృక్షమునఁ గల యిల్లహర్నిశ మంధతమసంబునకు నుండఁ దల్లియిల్లు
ఏపాదపముతుద నెడనెడఁ గాలూఁద రవిహయంబులకు విశ్రామభూమి
యేమహీజమునిలు వెల్లపక్షుల కున్కి, పట్టు నాఁగ నెగడి ఫలదళముల
నబ్జరాగమరకతాంచితైకస్తంభ, హర్మ్యసామ్యమందు నట్టివటము. ౬౧

1. క్రౌంచపదమును సరసిజచిహ్నితమును సంకృతిచ్ఛందములోఁ గనఁబడుచున్నవి. ప్రకృతిచ్ఛం దములోని దని తెల్పినాఁడు. 2. దను సైఁపక, పలుతెఱఁగుల నసఁగ నట్టి బ్రదుకోర్వక తాఁ, గెలఁకుల గ్రోల్లుతికెనో యన. 3. హస్రశిఖర రమ్యమౌచు నెపుడు, భూమిగగనభాగపూర్ణమై ద్విజకుల-

క. ఆవటముక్రిందఁ దలిరుల, నావటముగ శయ్యదీర్చి యందు సమస్త
క్ష్మావరమణికోటీర,స్థావరనిజశాసనుండు శయితుం డయ్యెన్. ౬౨

వ. ఆవేళ నాతరుశాఖాంతరంబున నున్న చిరజీవి యను వృద్ధపక్షీశ్వరుండు తన
చుట్టు వచ్చి యున్నపిట్టలం జూచి మీరు దిరిగిన వనంబుల నపూర్వంబు లేమి
గంటి రని యడిగిన వానిలోఁ గుక్షింభరికుం డనువిహంగం బో స్వామీ నీ
వెఱుంగని యపూర్వంబులు లే వట్లున్నను నొకటివింటి మవధరింపుము. ౬౩

మ. ఖగవంశోత్తమ నేఁడు గుంపుగ నుషఃకాలంబున న్వేడ్కతో
గగనాభోగము నిండ నే మెగసి పక్షశ్రేణివాతోద్ధతి
న్నగము ల్దూలఁగఁ బోయి వింధ్యముచెఱి న్నానాదిగంతాగతం
బగు నాత్మీయగణంబుఁ గూడి యొకపుణ్యారణ్యమధ్యంబునన్. ౬౪

క. కంకాలఖండనుం డను, కంకము విహగములు గొలువఁగా నిజమిత్రా
తంకం బగుశోకాంబుధిఁ, గ్రుంకఁగ నేఁగితిమి వానికుందుట దెలియన్. ౬౫

క. ఏఁగినఁ నాతం డశ్రులు, దోఁగిననయనములఁ జూపు దోఁపక తనలోఁ
గ్రాఁగుచునుండఁగ నేమా,పాఁ గెఱిఁగినభంగినొయ్యఁ బలికితి మతనిన్. ౬౬

క. పిట్టలము మేము నీకల, చుట్టాలము మమ్ము నేల చూడవు నీకీ
పట్టున వలవనిశోకము, పుట్టెడుకత మేమి చెప్పు పొందుపడంగన్. ౬౭

ఉ. నావుడుఁ జూచి యాతఁడు మనంబు యథాస్థితి నిల్పి యిట్లను
న్వేవురు బాంధవు ల్గలుగ వేదనఁ బొందఁగ నాకు నేల మీ
కీవిధిచొ ప్పెఱుంగఁ దగు నేని వినుం డిఁక వింధ్యకందర
గ్రావముఁ జెంది యుండె నొకరక్కసుఁ డక్కడ నిక్కువంబుగన్. ౬౮

శా. ఆమాంసాశనుఁ డుక్కు పిక్కటిలఁగా నాత్మాంతికద్వాదశ
గ్రామాంతస్థుల నెల్లవారలఁ దినంగా నందఱు న్భీతి మై
స్తోమం బై చని సాఁగి మ్రొక్కి యొకమర్త్యు న్నిత్యము న్నీ బహి
ర్భూమి న్నిల్పెద మారగింపుము నవాపూపాదియుక్తంబుగన్. ౬౯

మ. అని సంప్రార్థన చేసి యేఁగి నిజమర్యాదావిధిం బ్రాప్తుఁ డౌ
మనుజుం గమ్మనిపిండివంటలును సన్మానంబుతోఁ దెచ్చి యు
ప్పునసేయుం గని యార్చుచు న్వడలి వ్యాపాదించి[1] తృప్తాస్థగాఁ
దినుచుండుం దనుజుండు యత్నమునఁ బల్మియుక్తుఁడై నిచ్చలున్. ౭౦

1 యార్భాటించి.

వ. ఇట్లనుదినంబును నరబలి జరగు నెల్లిటిదినంబున. ౮౧

క. మన్మిత్రుఁ డైన యొక్కద్విజన్మకుమారకుని వరుస చనుదెంచిన దే
తన్మూలము నాశ్లోకము, సన్మార్గికిఁ గలియుగమున సౌఖ్యము గలదే. ౮౨

మ. అనిన న్విస్మయ మంది మేము ఖగవర్యా నీకు నవ్విప్రబా
లునకుం జుట్టఱికంబు సేకుఱిన కీలుం జెప్పుమా నావుడున్
వినరయ్యా యుపకారహీనుఁడ భయావిష్టుండ నిర్భాగ్యజీ
వనుఁడం జెప్పెద దీనికారణము మీవాలాయపుంబల్కులన్. ౮౩

ఉ. ఏనును బిల్లలుం గలయ నెల్లెడఁ ద్రుళ్ళుచు నుల్లసిల్లుచుం
గాననభూమిలోఁ దిరుగఁగా నొకచెంచురు లొడ్డి పోయినం
గానక తూఱుచో మెడలుఁ గాళ్లును జుట్టలుగొన్న దిక్కులన్
దీనులమై కలంగి నలుదిక్కులుఁ జూచుచునున్న యుత్తఱిన్. ౮౪

క. ఫలకుసుమసమిత్పర్ణంబుల కట చనుదెంచి మమ్ముఁ బొడఁగని కరుణా
కలితుఁ డయి యక్కుమారకుఁ, డలజడిఁ బడకుండఁ ద్రెంచె నయ్యురులెల్లన్.

క. అతనికృప నిట్లు బ్రదికితి, క్షితి రాఁబులుఁగులకు నెల్ల సేవ్యుఁడనై విం
శతివర్షంబులు పెరిఁగితి, గతి సేసిన యతనికీడు గనుఁగొనవలసెన్.[1] ౮౬

క. తనకుపకారము చేసిన, మనుజునకు న్మేలు గోర మరగక[2] దుఃఖం
బున కష్టపడక యుండిన, జనునిక్రమకు మేఁకయుఱితిచన్నుం బోలున్. ౮౭

క. రాక్షసిని జంపనోపను, బక్షిని దుర్బలుఁడ నన్నుఁ బ్రతినిధి గాఁగన్
భక్షింపు మనిన మాంసప్రక్షీణతఁ జూచి వాఁడు పైఁబడఁ డిటకున్. ౮౮

చ. అనవుడుఁ దత్ప్రతిక్రియ కుపాయము గానక చింతఁ జెంది యా
తనిఁ దగ నూఱడించి మదిఁ దారుచు వచ్చితి మేము నావుడు
న్విని చిరజీవి పక్షి నరవిందభవుం డలికంబునందు వ్రా
సినయది తప్పునే పరులచేతఁ జరాచర భూతకోటికిన్. ౮౯

క. ఈక్రమమునఁ బలుకఁగ విని, విక్రమభూషణుఁడు బాలవిప్రత్రాణో
పక్రమమున నిద్రింపక, శుక్రోదయవేళ కెదురు చూచుచు నుండెన్. ౯౦

గీ. అంతభార్గవోదయం బైన వెలుఁగునఁ, దెరువు గానవచ్చు తెఱఁ గెఱింగి
కదలె వింధ్యగిరికి గండభేరుండాది, ఘోర మైనయడవిఁ గొంకు లేక. ౯౧

1 గతిగానక యతనికీడు గనుఁగొనఁబడియెన్. 2 మేలుఁజేయ మదిగానక.

చ. జలజల మంచునీరొలుకఁ జల్లనిగాడ్పులు వీవఁ దారక
ల్తలమల మ్రగ్గఁ జీఁకటి క్రమంబున డిగ్గ విహంగసంఘము
ల్గలకలఁ బల్కఁ దూర్పున వికాసము కెంపునఁ గూడియాడఁగా
బలబలఁ దెల్లవాఱె జనపాలకుఁ డేఁగువనాంతరంబునన్. ౮౨

క. ఒకసారె యేడుతేజులు,[1]వికలాంగుఁడు సూతుఁ డనిలవీథి తెరువుగా
నొకరథమునఁ ద్రిభువనములు, నొకనాఁటనె తిరుగునాతఁ డుదయముసేసెన్.

క. ఆపర్వత మెక్కుచు గజ,రూపంబగు తిమిర మణఁచి లోహితకాంతి
వ్యాపితకరనఖరుండై, దీపించె మృగేంద్రుకరణి దినమణి కణఁకన్. ౮౪

సీ. పూర్వదిక్పతి యొద్దఁ బొలుపారు గొడుగుపై ఖచితమౌ మాణిక్యకలశమనఁగ
విబుధబాలురఁ గూడి వేడుకతోడ జయంతుఁ డాడెడి పట్టుబంతి యనఁగఁ
బ్రాచీవధూటికాఫాలభాగంబునఁ బెట్టిన కెంపులబొట్టనంగఁ
దెలివితో నాడెడి దివసఫణీంద్రుని తలమీఁద నున్న రత్నం బనంగ
రక్తకాంతి మెఱయ రచితరక్తాశోక,కింశుకాగ్రగుచ్ఛసంశయంబు
పొడుపుఁగొండమీఁదఁ బొడతెంచెఁ ద్రైలోక్య, మండనంబు భానుమండలంబు.

క. దల మగుదీధితి నుదయా,చల మలరఁగ రూపబోధజననచ్ఛాయా
కలితం బై యద్భుతమం,డల మప్పుడు రత్నదర్పణముగతి నొప్పెన్. ౮౬

సీ. ఎవ్వనియుదయ మీరేడులోకములకు దిక్పాలవృత్తులు దెలుపుచుండు
నెవ్వనితేజ మక్షీంద్రువైభవముల కాధారమును దానయై వెలుంగు
నెవ్వనిమండలం బెల్లయోగీంద్రులుఁ జేరుముక్తికి మణిద్వారభూమి
యెవ్వనిమూర్తి వాణీశశంకరవిష్ణురూప మౌ వేదస్వరూప మంత్రు
ఎవ్వఁ డిష్టజనుల కిష్టదర్శనమునఁ, బాపసంచయంబుఁ బాపుచుండు
నట్టిలోకమిత్రుఁ డైన తేజోనిధి, కోకములకు విరహశోక మణఁచె. ౮౭

మ. గిరిశృంగంబుల గైరికాకృతిని శాఖిశ్రేణిపైఁ బల్లవో
త్కరలీలం గరిరాజకుంభముల మీఁద న్రక్తచూర్ణాకృతిన్
శరధిద్వీపములం బ్రవాళరుచిఁ గాసారంబుల న్శోణపు
ష్కరకాంతిం దరుణాతపం బడరె దిక్కాంతాంగకాశ్మీర మై. ౮౮

చ. కలువలవైరి జక్కవలఁ గావఁగఁ బూనిన దాత ముజ్జగం
బులకును సాక్షి యంబరవిభూషణ మానెలతాల్పువేల్పుకు

1. ఒకతేజికే సుపేరు,

న్వలపలికన్ను ముక్తి తలవాకిలి చీఁకటిపీఁడుకోలు నా
వెలుఁగులఱేఁడు తామరలవిందు వెలుంగుచునుండె నయ్యెడన్. ౮౯

క. సంధ్యావందనవిధి యా, వింధ్యానదిలోనఁ దీర్చి విభుఁ డనవరతా
వంధ్యారంభుం డల్లన, వింధ్యాద్రిబిలంబుఁ జేరె విప్రునిఁ గావన్. ౯౦

క. కాలుని కేళీశైలముఁ, బోలెడునచ్చోటి యస్థిపుంజముఁ గని భూ
పాలుఁడు మనమున నధికకృ, పాళుం డై వధ్యభూమి బలియై నిలిచెన్. ౯౧

గీ. అంత నింతఁ గూడి యసుర యార్చుచు వచ్చి, యోరి పిండివంట లుజ్జగించి
నేఁడు నీవె వచ్చినాఁడ వి దేమిరా, యనుడుఁ దెలియఁబలికె మనుజవిభుఁడు.

క. ఓరాక్షస నే నొక్కని, కారికి నై యడ్డువడితిఁ బరదేశిఁ బ్రియా
హారముగ మెసవు మక్కా, హారంబులు వెనుకవచ్చునంతకు నన్నున్. ౯౩

మ. అనినం జిత్తములోన దానవుఁడు చోద్యం బందుచు న్నిదుపూ
నినసత్కార్యము సెల్లు మెచ్చితిఁ జుమీ నీకిష్ట మెద్దేని వేఁ
డిన నే నిచ్చెద నావుడుం గరుణాదృష్టిం గల నీక్షించి య
జ్జననాథుండు పరోపకారకరణోత్సాహంబుతో ని ట్లనున్. ౯౪

క. ఇప్పుడు నీ వాడినయది, తప్పకుమీ తఱచుగాఁగ దానవులకడం
దప్పులు గల వని పెద్దలు, చెప్పుదు రొకచోట సత్యశీలము లేదే. ౯౫

చ. నయమునఁ బూర్వదేవతలు నాఁగఁ బ్రసిద్ధికి నెక్కె రాక్షసా
న్వయము జగంబులో నసురవంశవిభూషణ[1] మీవు నీవచో
నియమముఁ దప్పనేరకుమె నీమకళత్రము సాక్షి గాఁగ నా
ప్రియమును నీవునుం బ్రియముపెంపునఁ జేయుము[2] నిన్ను వేఁడెదన్. ౯౬

క. దనుజేంద్ర నేఁడుమొదలుగ, మనుజాహారంబు గొనుట మానుము కృపతో
జనులకుఁ బ్రియ మొసఁగుచు నీ, వనమున నెలకొనుము వింధ్యవాసిని కెనయై.

గీ. అనుడునవ్వరమిచ్చెదననితలంచి, ముదితహృదయుఁడై తనయింతి మోముఁజూచి
యితనిసరిపోల్ప నెవ్వరి నెన్నవచ్చు, వనిత యీతఁడు జీమూతవాహుఁడీతె.

వ. అనిన నా రాక్షసి కుతూహలంబున ని ట్లనియె. ౯౯

—: జీమూతవాహనుచరిత్రము. :—

క. జీమూతవాహుఁ డెవ్వం, డేమి ఘనత[3] చేసి వెలసె నిక్కథఁ దెలియం
గా మనుజాంతక చెప్పుము, నా మనమున హర్షవల్లి నాటుకొనంగన్.

---

1. శిరోమణివీవు. 2 నీదుప్రియము పెంపున జేయుర. 8 ఏమిఁ తగవు చేసి.

వ. అనుడు న ద్దనుజుండు పుణ్యపురుషుని యొకరం[1] బుణ్యపురుష కీర్తనం బుచితం
బని యి ట్లనియె. ౧౦౧

సీ. ప్రాలేయగిరిమీఁద భానుబింబద్యుతి మణిమయప్రాకారమహిమతోడఁ
దిరమైన కాంచనపురములో జీమూతకేతుఁడు నాఁగ విఖ్యాతయశుఁడు
ఖచరవల్లభుఁ డొకకనకవతీసంజ్ఞఁ బరఁగెడుకన్యకఁ బరిణయించి
ప్రీతిసంధిల్ల జీమూతవాహుం డనఁ దగునట్టి పుత్రరత్నంబుఁ బడసి
రాజ్యలక్ష్మిచేతఁ బూజ్యుఁ డై కడపట, వార్ధకమున భోగవాంఛ వదలి
నిజపదమునఁ బుత్రు నిలిపి నీతులుసెప్పి, వనితఁ గూడి యేఁగె వనమునకును.

క. జీమూతవాహనుండు మ,హామహిమాఖండలుండు యాచకజనచిం
తామణి శరణాగతర,క్షామణి ఖచరేంద్రకులశిఖామణి యయ్యెన్. ౧౦3

క. పితృదత్త మైన కల్ప,క్షితిరుహ మర్థులకు నొసఁగి చిక్కిన ధనసం
హతిఁ దనబంట్లకుఁ బ్రజలకు, హితులకుఁ దగ నిచ్చె రిపుల కెడ రిది యనఁగన్.

గీ. పురముఁ గొనఁ దలంచు నరులఁ జంపఁగఁబూని, జీవహింస కోడి చింతనొంది
తల్లిదండ్రు లున్నఁ దగుఁగాక యిది యేల, యనుచు గురులజాడ నరుగఁ దలఁచె.

వ. తలఁచి సఖుం డైన మధుకరుం గూర్చుకొని యరిగి త జ్జననీజనకులం గని సా
ష్టాంగంబుగాఁ బ్రణమిల్లిన వారలు సంతుష్టాంతరంగు లై యుండం జేరి. ౧౦౬

క. తత్పదపంకజసేవా,తత్పరమతి విరులుఁ బుల్లుఁ దాఁ దెచ్చుచు నా
సత్పురుషుఁడు మలయమహీ,భృత్పార్శ్వమునం జరించెఁ బితృభక్తుఁ డనన్.

మ. ఒకనాఁ డిష్టసఖుండుఁ దాను ఫలపుష్పోపార్జనాసక్తితో
వికచాంభోజసరోవరంబుల నవావిర్భూతచూతాది జా
లకజాలంబుల రాజకీరమదకోలంబాగ్రపుష్పంబులం
బ్రకటశ్రీగుణగణ్యమౌ నొక తపోరణ్యంబు సొత్తెరఁగన్. ౧౦౮

క. ముందఱ గౌరీమందిర,మందారనవారవిందమాకందలతా
కుందమకరందబిందు,స్పందానందనుఁడు మందపవనుఁడు వీచెన్. ౧౦౯

వ. అంతఁ దదాగతకుసుమామోదవాసిత మలయసమీరాప్యాయన శరీరాయా
సాపహారుం డై. ౧౧౦

క. ఎడపని కూరిమితో న,య్యెడఁ బుత్రికి నీడ యైన హిమశైలము కై
వడి బెడఁ గడరెడు పటికపు, గుడి బొడఁగని యక్కుమారకుం డటుచేరెన్.

---

1. పుణ్యపురుషుఁడు వినం బుణ్యపురుష.

క. అంగనమున నభ్యంతర,సంగీతాకర్ణనమునఁ జలియింపక వే
డ్కం గనవు మేయకున్నకు,రంగంబులఁ జూచె నంతరంగం బలరన్. ౧౧౨

వ. చూచి తత్సంగీతప్రసంగసాంగత్యకారణం బగు జాణం జూతము రమ్మని యిష్టసఖుం డైన మధుకరుం గూడి తద్ద్వారంబుఁ దూఱి. ౧౧౩

సీ. చిన్నిచన్నులమీఁదఁ జేర్చినవీణియ చేఁదోడుగా శ్రుతిస్థితులఁ దీర్చి
సరిగమపధను లన్నస్వరంబుల గమకంబు లయవిభేదముల నెఱపి
నాదామృతంబున ననిచిన క్రియఁ దంత్రిఁ బెనఁగొని నఖకాంతి గొనలుసాఁగ
రాగకదంబంబు రంజిల్లఁ జేయుచు, నాలతి వీనుల కమృత మొసఁగ
గానరసవశమునఁ గనుఁగవ మోడ్చుచు, బోటిఁగూడి వాణిబోటిఁ బోలె
గౌరిఁ బాడుచున్న కన్యకారత్నంబుఁ, జూచె నచట బాలఖేచరుండు. ౧౧౪

వ. అంతఁ దదీయలావణ్యమధుమత్తనయనమధుకరుం డై మధుకరునితో నిట్లనియె.

క. వనితారత్నము నవయౌ,వనయై పొదరింట నున్నవనలక్ష్మి క్రియన్
దోన నున్నమరునిబాణం, బన నున్నది యిచట మోహనాకృతితోడన్. ౧౧౫

సీ. ఇది దేవకామిని యేని నిర్నిమేషము కాకున్నె యిది వేయుఁగన్నులు సఫలము గాక యున్నె
యిది నాగకన్యక యేనిఁ బాతాళంబు సోముఁడు లేఁ డని శూన్య మగునె
యిది ఖేచరాంగన యేని మాజాతికిఁ బ్రభ యెక్కు చెఱకునఁ బండుగాదె
యిది సిద్ధబాలిక యేని లోకంబులో సిద్ధకులంబు ప్రసిద్ధిఁ గనదె
యిది వనాంతలక్ష్మి[1] యేని వనం బెల్లఁ, బల్లవింపకున్నె యెల్లయపుడు
నిది సుధాంశురేఖ యేని యీగుడి నున్న, శిలలు చంద్రకాంతశిలలు గావె.

క. పరసతులను దల్లులఁగాఁ, బరికించెడు నాకు దీనిపైఁ జిత్తం బే
వెరవునఁ దగిలెనొ యిది కృత,పరిణయ గాకుండఁబోలుఁ బరికింపుదమా.

వ. అని యంతకుమున్న నిజదర్శనంబునఁ జంద్రావలోకనంబునం గరంగు చంద్రకాంతంబు క్రియఁ జిత్తంబు గరంగి మేన ఘర్మజలంబులు మణిగణభూషణంబులుగా లజ్జారాగనిమగ్న యై కనుబేటంబున గాటం బగునారాటంబునఁ దుంట విల్తుండు మానంబు వేఁటాడ[2] బోటి పూఁబొద మాటు సారం దలంచునెడ వసంతానుగమ్యమానుం డగు మీనకేతనుని భాతి డగ్గఱి యోలీలావతి నీ వెవ్వరిదాన వీగౌరీగేహంబున కరుగుదేరం గారణం బేమి నావుడు విని చతు

1. వసంతలక్ష్మి. 2. తుంటవిల్తుచే మానసంబు పేటెత్త. చి. స్లూ.

రిక యను తత్సఖి లేచి బాలలకుఁ బ్రాథత్వంబు గలదె యేను విన్నవించెద నవధరింపుఁడు. ౧౧౯

క. వసుమతిఁ బరఁగిన మిత్రా,వసుసోదరి సిద్ధవంశవరుఁ డగు విశ్వా
వసుసుత మలయవతి విభా,వసునిభుఁడగువరుని వేఁడవచ్చిన దిటకున్. ౧౨౦

వ. అనిన నక్కుమారుండు నామాట తప్ప దిది కన్యక యగుట వింటివే యనుడు నమ్మధుకరుండు దైవయోగమ్మున సమాన వయోరూపంబులు గలవధూవరు లిట్లు గూడుదురే యని- ౧౨౧

క. వనరుహగర్భుని నేరమి, ననురూపసువస్తుయోగ మగపడదు జగం
బున మీబోంట్లకు నగపడుఁ, గనకము రత్నమ్ముఁ గూడుకైవడి నొకచోన్.

వ. అని చతురికం జూచి నిజసఖుని దెసం జూపి. ౧౨౩

క. జీమూతకేతుసుతుఁ డరి,జీమూతసమీరణుండు చిత్రజనిభుఁ డా
జీమూతవాహుఁ డితఁడు, జీమూతసిరుఁడు ఖచరశేఖరుఁడు సుమీ. ౧౨౪

క. అనవుడు నది మలయవతిం, గనుఁగొని యిది గౌరికరుణఁ గలిగెం జెలియా
మును విందు మితఁడు రూపసి,యనఘుఁడు వరియింపు మితని నతిమోదమునన్.

ఉ. నావుడుఁ గన్యకామణి మనంబునఁ గూరిమి నాటుకొల్ప నా
భావజుబాణము ల్మిగులఁ బజ్జఁ జరించినఁ దత్పరాగమో
నా పిలసిల్లి లేఁజెమట నవ్యముగాఁ గుచసీమఁ దోఁప ల
జ్జావనతాస్యయై నిజవయస్యకు నుత్తర మీక యుండినన్. ౧౨౬

వ. చతురిక మఱియు నొత్తి పలుకునప్పుడు. ౧౨౭

సీ. జనని పుత్తెంచిన సఖి వచ్చి పిల్చిన నిఁక నుండరా దని యిచ్చఁ దలఁచి
పోయినఁ బ్రియుఁ డెట పోవునో యని నిల్చి తడసినఁ గోపించుఁ దల్లి యనుచుఁ
గదలి వేదన మదిఁ బొదలఁగా నేటికి నెదురీఁదుచాట్పున నింటి కేగి
బలవంతమైన యావలవంత మదిలోన వేఁగుచు నొకచోట వెచ్చనూర్పు
చున్నఁ జూచి చెలియలొయ్యనఁ జనుదెంచి, హృదయతాపమెఱిఁగిమదిఁగలంగి
చంద్రకాంతవేది శయ్యాతలంబుపైఁ, జేర్చి శిశిరవిధులు సేయునపుడు. ౧౨౮

క. పుప్పొడియుఁ బువ్వుఁ దేనెయుఁ, గప్పురమును జందనంబుఁ గలపిన పన్నీ
రప్పొలఁతుకపైఁ జిలికిన, నిప్పుపయిం జిలికినట్టి నెయ్యిం బోలెన్. ౧౨౯

సీ. కుప్పలు గొనఁజల్లుపుప్పొడియొరువుగాఁ బోరిఁబోరివిరహాగ్నిఁ బొగులఁజొచ్చె
ఘనసారమిళితచందనపంక మురమునఁ దోడిఁదోడి నెఱియలు విడిచి చిటిలె

1. విరవిర విరహాగ్ని విరియఁజొచ్చె.

సెజ్జపైఁ బఱచిన చెంగల్వరేకులు స్రుక్కి మై సోఁకినఁ జూర్ణ మయ్యె
విసనకఱ్ఱలు చేసి విసరుచో నావులఁ గదలీదళంబులు గ్రాఁగి ముణఁగె
మోవికెంపు డించె ముత్తియంబులు గందెఁ, గంకణముల లక్క కరఁగిపాఱెఁ
జలువమంచు లెల్లఁ జెలువ మందఁగఁ జేయ, నెడఁదమదనతాప మినుమడించె.

క. కలకలఁ బలికెడు చిలుకల, కలకలములుఁ గోకిలముల కలరవములు నా
కులపఱుప నళికులంబులు, నులుకఁగ నయనముల జలము లొలికెం జెలికిన్.

వ. ఇట్లు పెచ్చుగిల్లిన[1] పచ్చవిల్తువెచ్చ వెచ్చు నెచ్చెలిం జూచి కలంగి ప్రబలదర్పితుం డగు నాదర్పకుని దూఱం దలంచి చతుర యై చతురిక యి ట్లనియె.

క. వలరాజ నిన్ను రూపున, గెలిచిన జీమూతవాహు గెంటింపఁగ లే
కలఘుమతి నబల నొంచెదు, పలువురు విని రేని బంటుపంతము డిగదే. ౧౩౩

మ. అళులారా యలికుంతలం జెలిమితో నానంద మొందింపుఁడీ
చిలుకా చిల్కలకొల్కి నేపక సఖీస్నేహంబు వాటింపుమీ
వలరాజా వలవంత మాన్పుము పికద్వంద్వంబ యీద్వంద్వముం
గలయం గోరుము మారుతా మరలుమీ కన్నంత నిక్కన్నియన్. ౧౩౪

వ. అనునప్పు డక్కుమారఖేచరున కైన యత్తాపమునకుం దాప యగు నాదిఖేచరుం డాదిత్యుండు కాంతి సడలినట్టు దిరిగి చని ఘనపుష్పరాశితల్పంబునం దన మేను సేర్చిన. ౧౩౫

క. జడనిధి వెలువడి యొఱ్ఱగఁ, బొడమెడు కిరణములు శిఖలపోలికి నిగుడం
గడఁగి యుడురాజు విరహుల,బడబానల మనఁగ నుదయపర్వత మెక్కెన్.

గీ. అంత జగమునిండ నచ్చవెన్నెల పర్వ, నందులోని వేఁడిఁ గంది కుంది
కాఁగఁబెట్టినయుదకంబులోపల నున్న, మీనువోలె బాల మిడుకఁజొచ్చె.

వ. ఇట్లధికపరితాపంబునం బురపురం బొక్కుచున్న కన్నియం జూచి కళవళించి చెలులు మెత్తన నెత్తుకొని చని గురువెదపందిరిక్రింద నరవిందతల్పంబుపై నిడి దైవం బేమి దలంచునో యని దానిమేని కట్టావులం గ్రాఁగిన తమ్ము సవరించుకొనుచు. ౧౩౬

క. తను వంట నోడి వనజా
ననకును జేమంతిపువ్వునం గొని పన్నీ
రెనయ వోయిఁ బూయుచోఁ గ్రాఁ
గినపెనమున నొలుకు నూనె క్రియఁ జుయికొట్టెన్[2]. ౧౩౭

1. పిచ్చుగిల్లిన-పెచ్చుపెరిఁగిన. 2 చుంయనియెన్-చుఱుకంటెన్.

క. అస్తోకంబుగ నత్తా,ళస్తని కుచమండలమున లలనలచే వి
న్యస్త మగుచందనము నవ, కస్తూరీలేపనంబు లైవడిఁ దోఁచెన్. ౧౪౦
వ. అవి యన్నియుం జూచి డగ్గఱ బెగ్గిలి చతురిక న్యాయనిష్ఠురోక్తులఁ జంద్రు
నుద్దేశించి. ౧౪౧
క. ఉడురాజ నీవు పొడిచిన, జడనిధి యుడుకెక్కి వెక్కసంబునఁ బొంగున్
బడబాగ్ని మీఁటి నావుడుఁ, బడఁతుక నీవేఁడిఁ జిమిడిపడ కెట్లుండున్. ౧౪౨
క. హరిణాక్షి చూడ్కిఁ గన్నుల, సిరిగోల్పడి యుట్టి నిన్నుఁ జేరిన నీ పీ
తరుణిఁ దెగఁజూడఁ బోలును, పరికింపఁగ నెపుడుఁ బక్షపాతివి గావే. ౧౪౩
మ. అమృతాంభోనిధి జన్మభూమి సురభూజైరావతశ్రీసుధా
ప్రముఖంబు ల్తగు తోడఁబుట్టుగు లుమాప్రాణేశుజూటంబు గే
హము బింబం బమృతం బనంగ జగదాహ్లాదంబుగా నిన్నుఁ జూ
తుము నీవేఁడిమి కాలకూటమునకుం దోఁబుట్టు వయ్యెంగదా.[1] ౧౪౪
గీ. నాఁడు నేఁడు నీకు నాఁడుఁదోఁబుట్టువు, లేదె కరుణ లేదు లేశ మైనఁ
బొలఁతిమొగముతోడి పొత్తైనఁ బరికించి, చల్లసేయుమయ్య చందమామ.
వ. అని వేఁడుకొని మలయవతిం జూచి. ౧౪౬
సీ. వనిత నీకన్ను లొయ్యన విచ్చి చూడవే మారుబాణము లరుదేరనోడు
నబల మాపీనుల కమృతంబు చిలుకఁగాఁ బలుకవే చిలుకలు పలుకనోడుఁ
గోమలీ నీదు ముంగురులు పాటింపవే తేఁటిదాఁటులు కొంత దాఁటనోడు
ధవళాక్షి నీముఖదర్పణం బెత్తవే సోముఁడు నీదెసఁ జూడనోడుఁ
బడఁతి మమ్ముఁ దగినపనిఁ బంపఁజీరవే, కోకిలంబు లిచటఁ గూయనోడు
మగువ చల్లనూర్పు నిగిడింపవే యింక, మలయమారుతంబు మలయనోడు.
వ. అని ధైర్యంబు పట్టుకొల్పిన నమ్ముద్దియ తనవేదన దీఱుతెఱంగు చెప్పంబూని
వ్రీడావశంబున నోడి మారుప్రేరణం దవులుకొని చెలిం జూచి. ౧౪౮
క. ప్రథమముననుండి చిత్త,వ్యథ యెఱుఁగుదు ప్రాణసఖివి వలనైనమనో
రథ మొనగూర్పక యీమ, న్మథుబారికిఁ ద్రోవ నీకు నాయం బగునే. ౧౪౯
క. రతిపతికిఁ దోడుపడి యీ, చతురిక వెనువెంట మందు చల్లుచు నన్నున్
బతిమాలించెద వకటా, హితులుం బగవారిఁ గూడి రే మనవచ్చున్. ౧౫౦
వ. అనిన నోయమ్మ నీ నెమ్మనంబున నింత యుమ్మలికం బేల నమ్ము మతనిం దెచ్చెద
నూఱడు మని చతురిక మనోహారిక యను సఖిం జూచి యీచేడియ గౌరీ

1. దోఁబుట్టువౌటంజుమీ-పౌటంగదా.

ధామంబున జీమూతకేతు కుమారు సుకుమారుం జూచి వలచినయది యది
మనరాజున కెఱింగించుట విచారం బగునే. ౧౪౧

క. చెప్పినఁ బతి గోపించును, జెప్పకయుండినను బాల చిక్కెడు మనకుం
దప్పులు దొలఁగునుపాయము, చొప్పడు నేదేని బ్రకుకుఁ[1] జూడఁగ వలయున్.

క. అని తలపోయుచు నుండఁగ
వనజంబులు వెలయఁ గుముదవనములు సొలయం
గనుకని చీఁకటి పొలియఁగఁ
దనరుచి డివిఁగలయఁ బొలయఁ దపనుఁడు పొడిచెన్.[2] ౧౪౩

సీ. ఆవేళఁ జతురిక యనువునఁ బ్రాణంబు నిలుపంగఁబూని యానెలఁత లేపి
యిష్టునిఁ గూర్చెద నేతెమ్ము గౌరినివాసమ్ముకడ కని యాసగొలిపి
కొని చని మాధవీకుంజంబులోపలఁ జల్లని పల్లవశయ్య నునిచి
వగవకు జీమూతవాహనుం దెచ్చెద నని నాలు గడుగులు నడచునంత
నెమర మదనుచేత హృదయసంతాపంబు, పొదలఁబుప్పఁబొదలమెదలఁబూని
సంగడీనిఁ గూడి యంగనఁ దలఁచుచుఁ, బలవరించు నతనిపలుకు వినియె.

వ. అది యెట్లన్నను. ౧౪౪

ఉ. మారుని మోహనాస్త్రము, సమస్తవిలాసవిహారభూమి, శృం
గారరసంబు తేట, తొలుకారుమెఱుంగులపుట్టినిల్లు, సం
సారసుఖంబు లేమొలక, చక్కఁదనంబులప్రోక కాఁకబం
గారముచేగ, యాతరుణి కన్నులపండువ గాదె చూచినన్. ౧౪౬

క. నెఱిచెడి యింటికిఁ జనునా, తఱి మొగమున కెగయు తేఁటిదాఁటునకై తాఁ
జెఱికడఁ బెడమఱి చూచినఁ, జుఱుకుననా నెఱనునాఁటెఁజూ పెనుదూపై.[3]

వ. తన్మూలంబుగా మన్మథుండు బాణవిరహితుండయ్యె నని తదనంతరంబ.[4] ౧౪౭

క. మదనుని మేనస్త్రులు నా, హృదయాగ్నిని భస్మమయ్యె నిది మొదలుగ నీ
పదునాలుగులోకములును, బ్రకుకుఁ గదా వీనిచేతిబాధకు వెలియై. ౧౪౮

క. మధుకర తన్ముఖపంకజ, మధుకరభావమున మిగుల మత్తిల్లి సుధా
మధుర మగు నావసూనుని, యధరము చవిచూడఁ గలుగునా యికనాకున్.

వ. అట్టిబోటి కూటమి లేక మదిం గంది కుంది బ్రతుకుకంటెఁ బ్రాణంబులు దొ

1. చొప్పడు నేదేని బ్రదుకు చి. సూ. తప్పదుయేపనియైనను ముప్పవుమనకేమియైన మోసమువచ్చున్ 2. క. మనసిజునియేపు జాఱఁగఁ...తనరుచి దివిగలయ బాలతపనుఁడు పొడిచెన్. 3. నె, న రునాటంజూపె మన్ననంబడమాసై. చిఱికునఁ బెడమరిచూచిన, నెఱసఖిఁజేరిననాఁగనె 4. తన్మూలంబుగాఁ బెడమఱిచూచిన మన్మథుండు తెగఁజూచుట లోకోపకారంబయ్యె.

అంగుట మే లనిన మధుకరుం డా కుమారకంఠీరవ యింతలో ధీరత్వంబు విడు
తురే నావుడు నభిమానించి. ౧౬౧

క. పూచినరసాలభూజముఁ, జూచితిఁ జంద్రాతపమ్ముఁ జొచ్చితి నిన్నున్
నీచేతికదళిదళముల, వీచోపులగాలినుంటి వీరుఁడఁ గానే. ౧౬౨

వ. అనునెడం జతురిక డగ్గఱి తనచెలి వల పెఱింగింపం బూని. ౧౬౩

క. వీరుఁడవు మేరుభూధర,ధీరుఁడ వత్యంతదానదీక్షాజితమం
దారుఁడవు భూరికరుణో,దారుఁడ వయితేని బాల దయఁ జూడుమికన్. ౧౬౪

వ. అని మఱియును.[1] ౧౬౫

క. మలయాచలసానువుపై, మలయుచుఁ జనుదేర గాంచె మునిగముల ని
ర్గలయశుఁడ వైన నిను మా, నుగయువతీన్య మాచె మానముమాలన్.

క. అది మొదలుగ మనసమ్ములఁ, జెదరినధైర్యమునఁ జేయి చెక్కిట నిడి స
మ్మద ముడిగి మనము నీపై, గదియించును జూడ్కి బాష్పకణములుదొరఁగన్.

క. భావజనిభుఁ డగు నాతని, భావంబునఁ గూర్చి నిలిపి పరిరంభణసం
భావన సుఖ మొనగూర్చెడు, దైవము నాపాలఁ గలుగదా యని తలఁచున్.

క. అనిమేషంబునఁ బ్రియునిం, గనుఁగొనఁగాఁగోరుకన్నుఁగవ కడ్డము వ
చ్చినఁ దనుఁ గోపించు నోకో, యని కన్నులఁ జేర నిద్ర యలుకుచునుండున్.

క. విను గడు సన్నం బగునీ, మనముఁ బ్రవేశింప నిదియ మతి మగు నని డ
స్సెనొ కాక యనఁగ నంగన, తనతనువునఁ దనుపు లేక తనువై యుండున్.

క. సారసములు నారసములు, హారంబులు కంటకప్రహారంబులు క
ర్పూరము విషపూరము శృం,గారము బంగార మయ్యెఁ గామినిమదికిన్.

క. నేనుం దానును నొక్కటి, గా నుండఁగ నొరునిఁ దగిలెఁగా యనుచు నుదా
సీనంబు వీడుకోలుగ, మానినికిన్ లజ్జ దలఁగె మను బేటమునన్. ౧౭౨

క. పలికెఁ బొడసూపెఁ బ్రియుఁ డదె, పిలిచె ననుం గీరచంద్రపికములమొఱ వా
గ్విలసనరవములుఁ బలుకులు, మొల తేరఁగ సంభ్రమించు మ్రొక్కును లేచున్.

క. మోహమున మన్మథానల, దాహముపెల్లెఱుఁగలేక తనప్రాణంబుల్
దేహమునఁ గలుగుటకు సం, దేహముగా జెయ్వులుడిగి దృష్టి మొగుడ్చున్.

క. సతి విడిచిన ప్రాణంబులు, పతి నిలుపఁగ నుండె నేఁగఁ బాడియె యతఁ డీ
యతివ డిగవిడిచి తలఁగిన, నతివేగమ తఱఁగి పోద మని యున్న వనా. ౧౭౫

క. ఖేచరవంశవిభూషణ, యేచోట వసి పలేశ యెత్తుఁబయన మై
నా చెలిప్రాణంబులునినుఁ, జూచిన తావునను మొనరుచూచుచు నుండున్.[2] ౧౭౬

---

1. ఈక్రిందివి దశావస్థలకందములు. 2. పది, గోచరమగు తావులేక గొంకుచునుండున్.

మ. అని చెప్పంగ లతాగృహంబుకడఁ బ్రాణాధీశుచే నేఁడు మ
న్నన లేదింకిట నెన్ని జన్మములకైనన్ భర్త జీమూతవా
హనుఁ డౌఁగాత మటంచుఁ దీఁగెయురిలో నా బాలకంఠంబుఁ దూ
ర్చిన లోకాంబిక యైన యంబిక కృపం జేపట్టి తా నిట్లనున్. ౧౭౭

క. హృద్యాకారిణి యీమర,ణోద్యోగం బుడుగు బాలుఁ డుత్తముఁడు యశో
విద్యోతితుఁ డధికాయువు, విద్యాధరచక్రవర్తివిభుఁ డౌనీకున్. ౧౭౮

వ. అనిన ననుమానించునెడ నచ్చతురికయు విదుచ్చరకుమారుండునుం బఱతెంచి కంఠంబున నున్న లతాపాశం బూడ్చి భుజలతాపాశంబిడి యింత తెంపు సేయుదురే యే మిదె వచ్చుచున్నవార మని బుజ్జగించిన నుజ్జీవిషు వగు నజ్జోటి లజ్జామజ్జదవనతాననాబ్జ యై పులకించి గురుని యనుమతి లేమిం గొందలపడు నెడ మనోహారిణి యనుసఖి వచ్చి గౌరీప్రసాదవిభవం బిట్టిదిగదే యని. ౧౭౯

గీ. అమ్మ నీవు గోరినట్లు మీతండ్రియు, నితని కిచ్చెద నని మెఱుఁగఁజెప్పె
మీకుఁ బెండ్లి సేయ మిత్రావసువునకు, నానతిచ్చె నటకు నరుగుదెమ్ము. ౧౮౦

గీ. అన్నమాటఁ బొంగి కన్నులఁ బ్రియునికిఁ, గన్నె మ్రొక్కి యేఁగె నన్నకడకుఁ
జిత్తముల్లసిల్ల జీమూతవాహనుం, డాత్మగురులకడకు నరుగుదెంచె. ౧౮౧

వ. తదనంతరంబున మిత్రావసుండు జీమూతకేతుం డున్నకడకు వచ్చి యవ్వధూవరుల పరస్పరానురాగం బెఱుకపడం జెప్పి ప్రార్థించి తదనుమతి వివాహవేళ నిశ్చయించి నానానగరనివాసులైన కిన్నరకింపురుష గరుడగంధర్వ సిద్ధసాధ్య విద్యాధరులం గూర్చి యుభయవర్గంబులుగా నేర్చి సకలశృంగారాభిరామంబుగా నొనర్చిన కళ్యాణమండపంబున నున్నసురేంద్రాదిసురలు వధూవరులం జూచి సదృశకులవయోరూపలావణ్యంబులు గల మిథునంబుం గూర్చుటకుం బితామహునిం గొనియాడుచుండ. ౧౮౨

సీ. అప్సరఃస్త్రీలుకళ్యాణగానంబులు తెఱఁగొప్పఁ బాడఁగా దివ్యమునులు
ప్రకటించి మంగళాష్టకములు చదువంగ రత్నములుం దలఁబ్రాలు గాఁగ[1]
నగ్ని దేవుండు ప్రత్యక్షమై సాక్షిగాఁ దగ బ్రహ్మమునులు మంత్రములు సెప్ప
నిర్జరకాంతలు నివ్వాళులిడఁ[2] గల్పవృక్షంబు లొగిఁ బుష్పవృష్టి గురియ
సురలు పరిణమింప సురదుందుభులు మ్రోయ, నారదుండు దీవెనలుగఁ బాడ
విశ్వమెల్లఁ బొగడ విశ్వావసునికూఁతుఁ, బరిణయించె ఖచరవరసుతుండు.

1 చేతసంబ్రాలుగాఁగ 2. వాసుకిసుతులునివాళింపఁగా. నిర్జరకాంతలు నివళింపఁగా.

గీ. పరిణయోత్సవంబు జరిపి సిద్ధవిభుండు, గారవమున నెల్లవారి ననిపె
శ్రీసమేతుఁ డైన జీమూతవాహనుఁడు, గురుపదాంబుజములు గోరి చనియె.

క. జనకుని యనుమతిఁ గతిపయ, దినములు రతితంత్రగతులఁ దేలుచు వనితా
జనతానురాగుఁడై చంద్రనగిరిపై నతఁడు మనము దనియ సుఖించెన్. ౧౮౫

ఉ. అంతట నొక్కనాఁడు ప్రణయాన్వితుఁడై తమబావఁ గూడి ప
ర్యంతవనాంతభూమిఁ గలయం జరియించుచు వింతకాంతి న
త్యంతసముజ్జ్వలం బయిన యస్థిసమూహముఁ గాంచి పర్వత
ప్రాంతమున న్నరఘ్ననిభం బది యేటిది బావ నావుడున్. ౧౮౬

వ. అతం డి ట్లనియె. ౧౮౭

క. పక్షీంద్రుఁడు పక్షానిల, విక్షిప్తం బైన జలధి వేఁటాడి మహా
చక్షుఃశ్రవముల నిత్యము, భక్షించుచునుండుఁ దొంటిపగ మొదలాఁకన్.

క. ఆగరుడికి వెఱచి మహా, నాగేంద్రుఁడు వచ్చి యనుదినము నొకపాము
న్నీగుంటికడకు నేనై, వేగమె పుత్తెంతు నింక వేఁటాడకుమీ. ౧౮౯

ఉ. దుర్భరపక్షపాతహతిఁ దోయధి పాయలుగాఁగ వచ్చు నీ
యార్భట మెల్లెడ న్విని భయంబున నందు భుజంగమాంగనా
గర్భము లెల్ల నూడిపడఁగా నిది నీధనహాని[1]గావునన్
నిర్భయవృత్తినుండఁ గరుణింపుము నీకుఁ బ్రయాసమేటికిన్. ౧౯౦

మ. అని ప్రార్థించి యహీంద్రుఁ డేఁగి దినమర్యాదన్ ఫణిం బంపఁగా
వినతాపుత్త్రుఁడుఁ దించు నందు నవి భావింప న్నతాసంఖ్యముల్
విను మా తెల్పు తదస్థికూటము జగద్విఖ్యాత మీతార్క్ష్య వ
ర్తన మిచ్చో మననంబున న్నిలువ యుక్తంబౌనె లోకోత్తమా. ౧౯౧

గీ. అనుచు దానశూరుఁ డగువానిమది నొంచు, పుట్టుకుండ మరలి పోద మనుచుఁ
బిలుచునంతఁ దండ్రి పిలువఁ బుత్తెంచినఁ, బాసిపోయె సిద్ధపతిసుతుండు. ౧౯౨

గీ. అంత నక్కుమారుఁ డహిరాజు మది దూఱి, గరుడువలన నురగమరణములకు
మూల మయ్యె దాన నేలికతన మెద్ది, యేది పెద్దతన మదేటితగవు.[2] ౧౯3

క. అకటా నాగేంద్రుఁడు స్త్ర, క్కక జిహ్వలు రెండువేలు గలుగఁగ నొకనా
లుకనైనఁ దన్నుఁ దిని స, ర్పకులము రక్షింపు మనుచుఁ బలుకం దగదే ౧౯౪

సీ. అని కరుణాకరుండై యేఁగుచో నొక్క వృద్ధకామిని పుత్త్రువెనుకఁ దగిలి
హాశంఖచూడ వంశాధార యోయన్న నీచిన్నిమో మెంకుఁ జూచుదాన

1. నిర్భరహాని. 2. బ్రదుకు.

పక్షినాయకుబారిఁ బడఁద్రోచి యే నెట్లు నిలుతుఁ బ్రాణంబుతో నీవు సనఁగ
బాధువు లాదటుఁ బగఱ కొప్పించిరి యింకిట నీకు దిక్కెవ్వ రయ్య
యనుచుఁ బలవరింపఁ గనుఁగొని యది దాని, జననిఁగా నెఱింగి మనుపఁబూని
వీనిఁ గాచువాఁడ వెఱవకు మోయమ్మ, యనిన గరుఁడుఁ డనుచు నబల బెగడి.

క. పైచీరఁ గొడుకుఁ గప్పినఁ, జూచి యతం డేను వినతసుతుఁడంగా నే
ఖేచరకులజుఁడ నీసుతుఁ, గాచెద బెగ డుడుగు నన్ను గరుడనికిత్తుగ. ౧౯౬

వ. అనిన బెగ డుడిగి యప్పడఁతి యిమ్మాట యింక నొకమాటాడుఁ డనిన నతండు
నవ్వి. ౧౯౭

క. నేలయు నుదకముఁ దేజము, గాలియు నాకసము నెఱుఁగఁ గాచితి నాకై
కో లిదె రెం డాడఁగ నా, నాలుక మీకులమువారి నాలుక లటులే? ౧౯౮

ఉ. మేరువు సంచలించిన సమీరుఁడు నిల్చిన భూమి గ్రుంగినం
దారక లెల్ల డుల్లిన సుధాకరుఁ డగ్నికణంబు లొల్కినన్
వారిధు లింకిన న్నభము వ్రాలిన భానుఁడు చల్లనైన నం
భోరుహసూతి దప్పినను బొంకుదు నే మునుపాడి క్రమ్మఱన్. ౧౯౯

ఉ. నావుడు నాగకాంత కరుణాకర యోఖచరేంద్ర నాసుతుం
గావఁగఁ బూని వచ్చితివి కన్నతనూజునికంటె నీయెడన్
భావము సార్ద్రమైనయది పన్నగవైరికి నిన్ను నిచ్చి యే
త్రోవల నేఁగుదున్ బ్రదుకు త్రోవ విచారము లేదు నా కికన్. ౨౦౦

గీ. అన్న నీకు నతిచిరాయువు గావుత, మన్న శంఖచూడుఁ డతనిఁ జూచి
కరముఁ జోద్యమంది కరములు మొగిడించి, విన్నఁదనము లేక విన్నవించె.

క. వసుధఁ గొఱగాని కడుఁబా,లసులము పులుకాసిపుర్వులము[1] మాకై నీ
యసువులఁ బగఱకు నొసఁగుట, కసవునకై రత్న మమ్మఁ గడఁగుట గాదే.

శా. సంసారాటవిలోపలం గలవు మత్సామాన్యముల్ వ్యర్థముల్
హింసాచారులము లైన జంతువు లసంఖ్యేయంబు లోఖేచరో
త్తంసా నీకెనయైనవారు గలరే ధర్మాధికు ల్వెంచలో
హంసానీకము లేమిగాక బకభేకౌఘంబు లేకుండునే. ౨౦౩

క. మావంటివారి నూర్వురఁ, గావఁగఁ జాలుదువు నీ వొకనిఁ గాచుటకున్
జీవం బిచ్చిన నార్తుల, కేవెరవున బ్రదుకవచ్చు నెడరైన యెడన్. ౨౦౪

1. కుటిలపరిచారులము.

క. మాకులమువారు విడిచిరి, నీ కీకృపసేయ నేల నీచుట్టమనే
శోకమునఁ జావకుండఁగ, నీకాంతను ముసలిఁ గావు మింతియ చాలున్. ౨౦౫

చ. అనవుడు ఖేచరేంద్రసుతుఁ డచ్చెరువంది ఫణీంద్రనందనా
విను మిది యేల నాపనికి విఘ్నము చేసెద వింతకాల మీ
వనమున నర్థి వేఁడమి దివానిశముల్ మదిఁ గుందుచుండు నేఁ
డనఘ పరోపకారసమయం బిటు గల్గిన నుబ్బి వచ్చితిన్. ౨౦౬

చ. తనయులు భార్య లన్నలును దమ్ములుఁ జుట్టలు సంగడీండ్రు యౌ
వనము ధనంబు నంచు మది వారక ప్రాణములైన నిచ్చి తా
ననదను నార్తు దీను శరణాగతుఁ[1] గావనివాఁ డజాగళ
స్తన మని యండ్రు వానికి యశంబును ధర్మము నెట్లు చేకుఱున్. ౨౦౭

ఉ. లావు భయార్తరక్షణము లాభము పుణ్యము దేహశుద్ధి స
ద్భావము భూషణం బెఱుక ధర్మము సత్కృప ప్రాభవంబు సం
భావన పాడి సత్యపరిపాలన మే లుపకార మెయ్యెడన్
భావన కీర్తి యాయువు శుభంబు నిజాప్తులు ధాత్రిలోపలన్.[2] ౨౦౮

క. జాణ "లనిత్యాని శరీ,రాణి" యనుచుఁ దెలిపి చెప్పరా[3] భువినార్త
ప్రాణంబు లిచ్చి యార్త, త్రాణం బొనరింపవలయు ధర్మజ్ఞులకున్[4]. ౨౦౯

గీ. నీవు లేవేని నొరులకుఁ గావవశమె, ధన్య నీవు బ్రదికిన నీతల్లి బ్రదుకు
నదియ కారణముగ వైరి కడ్డపడుదు, నీవు గోరిన యట్ల యీనెలఁతఁ గాతు.

గీ. అనుచు వధ్యచిహ్నమైన రక్తాంశుక, మడిగి మ్రొక్కిపంతె నతని నిల్పి
యేల ఖేచరేంద్ర యీదివ్యదేహంబుఁ, బాముకొఱకు విడువఁ బాడియవునె.

క. క్షోణీమండలమునఁ గల,ప్రాణుల కెడ రైన నడ్డపడుచుఁ దదీయ
త్రాణం బొనరించుచు నీ,ప్రాణంబులతోడఁ గీర్తిఁ బడయందగదే. ౨౧౨

గీ. శంఖధవళ మైన శంఖపాలకులంబు, శంఖచూడు చేతఁ జాలఁ గందె
ననఁగ మీఁదఁ బుట్టు నపకీర్తి నాకది, చావు గాదె బ్రదుకుత్రోవ యేది. ౨౧౩

వ. కావున నన్ను మన్నించెద వేని నీతెంపు మాని మరలు మని పునఃపునఃప్రణా
మంబు లాచరించి యాతని వేఁడికొని తల్లిం జూచి యోయమ్మ నెమ్మనంబున
బమ్మరింపకుము నాకెన్నిజన్మంబులనైన నీవ జననివి గ మ్మని మ్రొక్కి వీడుకొని
దేవతాప్రణామోన్ముఖుం డై చని యాపొంత. ౨౧౪

---

1. ననద ననాథు నార్తు శరణాగతు. 2. చా నపకీర్తి యశంబు నిజాప్తులు హీనజంతువుల్
3. యయుండరా. 4. తత్త్వజ్ఞులకున్.

క. గోకర్ణరాజకంకణు, గోకర్ణనివాసుఁ జాపగుణగోకర్ణున్
గోకర్ణశాయిమిత్రుని, గోకర్ణేశ్వరునిఁ జూచుకోరికి నేఁగెన్. ౨౧౫
సీ. అట ఖేచరాత్మజుఁ డార్తునిఁ గాచుట చేకూరు టెట్లని చింతనొంది
యర్ణవతీరగోకర్ణంబునకు వాఁడు చని వచ్చునంతకుఁ జనఁ దలఁచి
యత్తవా రిచ్చిన యరుణాంశుకంబులు వధ్యచిహ్నమునకు వలనుగాఁగఁ
బులకించి చని వధ్యశిలయెక్కిమదిఁ జొక్కి[1] గారుడాగమనంబుఁ గోరుచుండి
తల్లి కనకవతియుఁ దండ్రి ఖేచరపతి, కాంత మలయవతియె గాఁగ నాకు
నీపరోపకార మెల్లజన్మంబులఁ, గలుగ వలయునను చుఁ దలఁచునపుడు. ౨౧౬
మ. గిరు లల్లాడఁగ వృక్షుతేరు దొలఁగం గీర్ణంబులై మింటిపైఁ
దరువుల్ గ్రద్దలభంగి నాడఁగ సముద్రం బెల్ల ఘూర్ణిల్లఁగాఁ
హరిదంతంబులు పక్షకాంతి నవసంధ్యాలీలఁ గీలింపఁగా
గరుడుం డార్చుచు వచ్చె నచ్చటికి నాకారంబు ఘోరంబుగన్. ౨౧౭
ఉ. వచ్చి యతండు మస్తమున వ్రయ్యలు వారఁగఁ దన్ని ముక్కునన్
గ్రుచ్చి వియత్పథంబునకుఁ గొంచుఁ జనంగఁ గిరీటరత్నముల్
చెచ్చెర మాంసఖండముల చెల్వున భూమిఁ బడంగ నిచ్చలో
మెచ్చి కుమారకుండు ధృతిమేరువు మే లొనగూడె నా కనన్. ౨౧౮
ఉ. అంబరసీమనుండి మలయాద్రిశిలాస్థలి వ్రాలి యేకచి
త్తంబున మాంసఖండములు దర్పము గ్రమ్మఁగఁ ద్రెంచి మ్రింగఁగా
నంబరచారినందనుఁడు హర్షరసంబున మేను వొంగ వ
క్త్రాంబుజ ముల్లసిల్లఁ బులకాంకితుఁడై విహగేంద్రుఁ జూచినన్. ౨౧౯
వ. అంతఁ బక్షీంద్రుండు. ౨౨౦
ఉ. వేదన మేను స్రుక్క దరవిందముకాంతిఁ బొఱంగ దాననం
బాదరణంబు నాయెడ మహాఘన మైనది యంతరంగ మా
మోదతరంగితంబు నిజమూర్తివిలాసము దివ్య మిట్టి కా
కోదరజాతి లేదు సుగుణోత్తమ యెవ్వఁడ వీవు నా వుడున్. ౨౨౧
ఉ. ఎవ్వఁడ నైన నేమి[2] మది నిన్నివిచారము లేల నీకు నొం
డెవ్వఁడు భక్షణం బగు నహీశ్వరబాంధవు[3] గాక యియ్యెడన్
మవ్వము దప్ప దంగలత మానవు గంటుల రక్తపూరముల్
గ్రొవ్విన మాంస మున్న యది కొమ్ము భుజింపు భుజంగమాంతకా. ౨౨౨

1. వడిఁబొంగి. 2. నైతి నేమి. 3. నహీంద్రులఁ దిందువు.

క. అనునెడ నాగోకర్ణేశునకుం బ్రణమిల్లి శంఖచూడుఁడు మఱుదం
జనుదెంచి వధ్యశిలమీఁద నవం బగు రక్తబిందుతతిఁ బొడఁగాంచెన్. ౨౨౩

గీ. కాంచి మున్నతండు వంచించి వచ్చుట, తెలిసి తన్నుఁ దాన తిట్టికొనుచుఁ
గులముఁ గావనైతి గురునాజ్ఞఁ దప్పితి, నన్ను డాఁచి యొకని మన్నిగొంటి.

గీ. ఇట్టి కష్టజీవ మేటికి నా కని, చాఁ గడంగి యచటి కేఁగుదెంచి[1]
ఖేచరేంద్రతనయుఁ జూచుచుఁ దలయూఁచి, భుజగవైరిఁ జూచి భుజగవరుఁడు.

మ. వినతానందన దీనరక్షణపరున్ విద్యాధరేంద్రాత్మజుం
డిన ధర్మం బగునే సహింపు మకటా దృష్టింపవే పాములం
దినవే యాచవి మున్నెఱుంగవె భవద్భృత్యాత్ముఁడౌ రాజువం
పున నే వచ్చితి నాగపుత్రుఁడ ననుం బోనీక భక్షింపుమా. ౨౨౬

వ. అనిన గరుడుండు పడియున్న యక్కుమారకుం జూచి నే నెఱుంగనైతి నీ కీదుర్మ
రణోద్యోగం బేల యనవుడు నతండే మని చెప్పుడు నాయత్నం బంత యు
విఫలం బయ్యె. ౨౨౭

క. వికలము లగుప్రాణంబుల, నొకయుపకారంబు సేయనోపుదు నని కౌ
తుకమున నినుఁ గొలువఁగ వీఁ, డకటా యవసానవైరి వై చనుదెంచెన్.

చ. అనునెడ శంఖచూడుఁడు రయంబున డగ్గఱి వచ్చి యెత్తి యో
ఘనకరుణార్ద్రమానస యకారణబాంధవ సత్యసంధ యీ
వినతసుతుండు నీ వనువివేకము లేక యహింస్రుఁ డంచు నీ
సునఁ దెగటార్చె నొక్కొ యనుచుం దను వంటఁగఁ జేర్చి యేడ్వఁగన్. ౨౨౯

గీ. వధ్యచిహ్నమైన వసనంబుఁ జూచితి, నెఱుఁగనైతి నీతఁ డెవ్వఁ డనిన
వ్యోమచరవిభుండు జీమూతవాహనుం, డనుడు వెఱఁగుపడుచు నడలి గరుడి.

క. మందరతటమున హిమవ,త్కందరముల మలయసీమఁ గైలాసమునన్
బృందారకసుందరు లా,నందంబునఁ బాడు ఖచరనందనుఁ డితఁడే! ౨౩౧

క. కడుఁ బుణ్యుం డగు నీతని, మడియించిన శోకవహ్ని మడియుట కంటెన్
సుడిగొని జలనిధి నుడికెదు, బడబాగ్నిం బడుదుఁ గడిఁది పాపం బడఁగన్.

సీ. అనుడు నంతకమున్న తనయుకిరీటరత్నంబు కోడలియంకతలముమీఁదఁ
బడిన నాపడఁతుక పతిశేఖరం బని వెగడుచు ముందటం బెట్టి నంతఁ

1. పోఁ గడంగి యచటి కేఁగుదెంచి- చావఁదలఁచి యచటి క్రేవవచ్చి.

గాంతయుఁ దాను నిర్ఘాతపాతం బైన తరువుకైవడిఁ గూలి తడసి తెలిసి
ఫణిఫణామణి యని భావించి సుతునిదిగాఁ జూచి తన్మృతి గలుగు టెఱిఁగి
మూర్ఛనొందుచుశోకాగ్ని మునిఁగిమునిఁగి,యాలుఁగోడలుఁదనతోడనడలినడువ
మారుతప్రేరితం బగుపూఁబొమ్మ, భాతి నేతెంచె జీమూతకేతుఁ డటకు. ౨౩౩

వ. ఇట్లు చనుదెంచి యట గురుజనప్రాణభయాకులుం డై నెత్తుట జొత్తిల్లిన యురగ కుమారునిమీఁద నొరగిన కుమారుమ్రోల వ్రాలి. ౨౩౪

సీ. ఓయయ్య మీ బావయును నీవు నాడుచు నున్నార లని నమ్మి యుంటిఁగాక[1]
దవ్వేగ నిత్తునే[2] తడసిన రానైతిఁ గులరత్న మా నిన్నుఁ గోలుపడితి
రాజ్యంబు విడిచి యరణ్యంబుఁ జేరియు నీసేవ సౌఖ్యంబు నెగడఁగంటి
సద్భక్తి సేయవే సరగున నో యన్న[3] చెడుగుఁబాముల కేల జీవమీయ
గరుడనఖముఖాగ్రఘాతంబుకుఁ జొరఁ, బూనె మెత్తనైన మేన దెట్లు
మాకు దిక్కు గలరె యోకరుణాకర, చీఁకుచేతికోల చిన్నికట్ట[4]. ౨౩౫

వ. అని పలవరించుచు మేనంటి చూచుచుండఁ గనకవతియుం గనుఁగవ నశ్రుపూరంబు తొరంబుగాఁ బెదవులు దడుపుచు మొగము వెలవెలం బుచ్చుచుఁ గోడలిం గూడి గోడాడుచు. ౨౩౬

సీ. ఓతండ్రి యందఱ నొక్కపెట్టునఁ జంపఁ గడఁగితి వొకపాముఁ గావఁబూని
ధనకనకాదులు తనియ నిత్తురు గాక ప్రాణంబు లొసఁగెడు ప్రభుఁడు గలఁడె
తనతల్లికడుపు చల్లన చేసికొన నోపి శంఖచూడుఁడు నీకుఁ జావొనర్చెఁ
జీఁకుపట్టినకోల యీకుమారుం డని గరుడుని కేలొకో కరుణలేదు
దైవమేల యిట్లు దలఁచె నే నెట్లోర్తు, నేమిసేయుదాన నెదుఁ జొత్తుఁ
బాసి యేఁగఁ దగునె మాసినముత్తెమ, పంజరమ్ముచిలుక పసిఁడిబొమ్మ. ౨౩౭

క. మలయవతిమీఁదిప్రేమను, మలయించెనె దైవ మిట్లు మమ్మెడచేసెం
బలుకొకటి భ్రాంతి చిలుకల, కొలికీ నాచందమామకూనా నీకున్. ౨౩౮

వ. అని విలాపింపంగఁ బ్రాణహానికి శంకించెద రని తన ప్రాణంబులు చిక్కఁబట్టి యుల్లవ కనువిచ్చి జననీజనకులం జూచి. ౨౩౯

క. గురులార మీరు నాకై, పురపురఁ బొక్కంగవలదు భువి "ధర్మస్య
త్వరితాగతి" యనుపలుకునఁ, బరహిత మొనరింపఁ గంటి బ్రదుకిది గాదే.

---

1. నున్నారటంచు నే నుంటిఁగాక. 2. ధర్మైకనిరత. 3. సద్భక్తిసేయ వేసరితివా యో యన్న. 4. చెలుకుచేతికోల చిన్నికూన.

ఉ. అస్థిగృహంబు దేహము పురాశలఁ జిల్లులు వోవ స్రుక్కి రో
గస్థితిఁ జిక్కి చచ్చు టధికం బగుమోసము గాక, దానిలో
నస్థిర మైనప్రాణమున నగ్గువ[1] మిక్కిలిగా జగంబునన్
సుస్థిర మైనకీర్తిఁ గొన జూచిన లాభమునం గొఱంతయే. ౨౮౧

వ. కావున వగ పుడిగి నాగకుమారు నాకుమారునిగాఁ దలంచుకొనుం డని సా
యాసకృతాంజలి యై యత్యంతప్రణామం బొనరించిన సవినయానతుం డై విన
తాసుతుం డోకుమారచంద్రా నాయజ్ఞాననిద్ర దొలంగె నీధైర్యసాహసపరో
పకారగుణంబులం బరిణమించితి నాకేమిహితం బానతి మ్మనిన. ౨౮౨

క. దయసేయుము పాములపై, భయభీతులఁగావు ధర్మపథమునఁ జను ని
శ్చయ మిది దురితము దీనను, లయ మగు నుదకమునఁ బడ్డలవణముభంగిన్.

క. అని చెప్పి శంఖచూడా, వినుమా గురుజనులసేవ విడువకు మిఁక నీ
జనని కను బెగడకుండఁగఁ, జనుమీ యని పలికి హృదయజలజములోనన్.

క. రుద్రునిఁ దలఁచుచు గీర్తిస, ముద్రుండు పరోపకారమున నలసిన యా
ముద్ర తన మేనఁ దోఁపఁగ, నిద్రించినకరణి దీర్ఘనిద్రం జెందెన్. ౨౮౫

వ. అంతం దత్సహచరీసహితు లయిన జననీజనకులు తమ యురోముఖశిరోఘాత
హాహాకారమహారావంబులు మలయగహ్వరంబున నుపబృంహితంబులై దిక్కు
లు పిక్కటిల్ల బిట్టేడ్చుచు మూర్ఛిల్లుచు నుభయకృత్యోపచారంబులఁదెలియుచు
నలయుచుఁ బలవరించుచు. ౨౮౬

గీ. పురము ధనము రాజ్యభోగంబు విడిచియు, నన్నుఁ గలసి యిచట మాయనుజ్ఞ
నబలఁ గూడి పిదప నందఱఁ బాసి నేఁ, డొంటి నేఁగ నీకు నుచిత మగునె.

వ. అనవుడు ననుగమనోద్యోగ గావున మలయవతికన్య ధైర్యం బవలంబించి.

క. ప్రాణము కొఱకై యితరుల, ప్రాణము దినుచుండు వాని ప్రాణము గావం
బ్రాణం బెడఁబాసిన నా, ప్రాణేశుం డిపుడు మనలఁ బాయుట యరుదే. ౨౮౯

క. మనకుండుట యిల్లెట్లఁగియు, మన కుండుట తగును యితనిమార్గంబున నా
మనమరిగెడు గతిఁ దడయక, మన మరిగెడు తెఱఁగుఁ గనుఁడు మఱి వగ పేలా.

గీ. అనిన శంఖచూడుఁ డాదఱిచావుల, కేన మూల మైతి నితనివెంట
నరుగువాఁడ ననిన నావికారుణ మేన, మున్ను సత్తు ననియెఁ బన్నగారి. ౨౯౧

1. అన్నువ, ఆభ్యక్త.

గీ. నావుడు మీ కిందఱకుం[1], జావం బనిలేమ సుతునిజాడని యేఁగం
గావలయుం జిఠి వేగమె, కావింపుము శంఖచూడ కడుఁ బుణ్యమగుఁ౯.

గీ. అనుడు నభముఁ జూచి యమరవర్గములార, ఘనకృపాకారమునకు మెచ్చి
యమృత మైనఁ జల్లి యన్నప్రాణంబులు, గావరయ్య మమ్ముఁ బ్రోవరయ్య.

వ. అని జననీజనకులు (క్రమంబున) వేఁడినఁ దజ్జననోపాయం బెఱింగి విహగేంద్రుం
డింద్రుం బ్రార్థించి యమృతంబుం దెచ్చి యిచ్చుట విపన్నంబు లగుపన్నగంబుల
తోడ నిష్పన్నగకుమారరక్షకుం గాచెద నని పూని. ౨౧౫

ఉ. పోయుదుఁ బ్రాణము ల్గరుడఁ బూనిక దప్పిన మేరు వబ్ధిలోఁ
ద్రోయుదు నెల్లదేవతలఁ దోలుదు నాకముఁ బట్టి పాడుగాఁ
జేయుదు నష్టదిక్పతులఁ జెండుదు మేదినిఁ గ్రింద మీఁదుగా
వ్రేయుదు వీనిపై నమృతవృష్టి వడిం గురియింతు నింతటన్. ౨౧౬

క. అని గరుడుఁ డగసి యేఁగినఁ, దనయునిదెసఁ జూడలేమిఁ దడయక ఫణినం
దనుచేత ఖచరసతి చంద, దనచితు లొనరించు కొనియెఁ దత్పార్శ్వమునన్.

వ. అంత నత్యంతసతీమండనంబులు గైకొని మలయవతి పతిచితికిం బ్రదక్షిణంబు
గాఁ దిరుగుచు గౌరి నుద్దేశించి. ౨౧౭

క. ఓయంబిక యుత్తముఁ డధి,కాయువు విద్యాధరేంద్రుఁ డగుఁ బతి యనుచు
న్నాయుద్యోగం బుడిపితి, నీయాతి దప్పె నింక ని న్నేమందున్. ౨౧౮

క. అని దూఱఁగ ముందఱఁ గాం, చనలతగతి మెఱుఁగుఁదీఁగ చాడ్పునఁ గాత్యా
యని వచ్చి పుత్రినిలునిలు, మని తత్పతిమీఁదఁ జేతి యమృతము చల్లెన్.

క. చల్లిన సంజీవితుఁ డై, యల్లన సుఖనిద్ర వెలియునను వన నతఁ డు
త్ఫుల్లముఖుం డై గజముఖు,తల్లికిఁ బ్రణమిల్లెఁ దల్లిదండ్రులుఁ దానున్. ౨౧౯

క. మగలను మగఁ డగునునుని, దెగఁ జూచిన శివునివిక్షు దృక్కుల నిశి యా
మగతనము సగముచేసిన, మగువా మాపాలఁ గలిగి మన్నించితివే. ౨౨౦

వ. అని యాదటను నానంద బున వందనం బొనర్ప మలయవతి కృతాంజలి యై.

క. గరళము మ్రింగినపతికి, స్మరణముఁ దప్పించి మెఱయు మాంగళసూత్రా
భరణము గలదేవత వని, పరిచర్య యొనర్చితిఫల మిటుఁ గంటిన్. ౨౨౧

క. అని మ్రొక్కఁగ దివిఁ దూర్య, ధ్వను లొలయఁగ సకలదేవతలుఁ గొనియాడ
న్నవనతానందనుకతమున, ననిమిషకుసుములతోడ నమృతము గురిసెన్.

(1) కిద్ధఱకుఁ,

క. ఆయమృతంబున నస్థిని,కాయము సప్రాణ మైనకాయంబుల న
త్యాయతఫణమణిరుచి నము,దాయము మెఱుఁ గిడఁగ నెగసె దర్వీకరముల్.

క. చెలులుం జుట్టలుఁ గలయం, జెలరేఁగి సుధాంబుపూర్తి చెలువునఁ బాముల్
చెలఁగుచు మలయాచలమున, సెలయేఱులభంగి జలధిఁ జేరఁగఁ బాఱెన్.

గీ. అంత నమరసిద్ధయక్షగంధర్వులు, గొలువ గగనతటిని జలకమార్చి
సిరులు మిగుల గౌరి జీమూతవాహను, ఖచరచక్రవర్తిగా నొనర్చె. ౧౬౭

వ. అట్టియెడ నత్యంతసంతుష్టాంతరంగుండై గరుత్మంతుండు చనుదెంచి నీకెద్దియి
ష్టంబు వేఁడు మనిన నక్కుమారుం డురగహరణం బుడిగి దృఢప్రతిజ్ఞుండవు గమ్మిం
తియ చాలు నీప్రసాదంబున నాకేమియుం గొఱంత లేదు. ౧౬౮

క. అనదలఁ గాచితి నాగురు,జనముల ప్రాణములు నిలిచె సర్వేశ్వరిమ
న్నన గలిగె నీవు మెచ్చితి, విను రాజ్యం బబ్బెనేమి వేఁడెద నింకన్. ౧౬౯

చ. అని వినయోక్తిఁ బల్కి జగదంబికఁ గ్రమ్మఱఁ బ్రస్తుతించి య
జ్జననికి మ్రొక్కి యిష్టజనసంగతుఁ డై చని తొల్లి యున్నకాం
చనపురిఁ జొచ్చి రాజ్యసుఖసంపదఁ దేలుచు నేలుచుండె న
వ్వనితయుఁ దాను నాత్మగురువందననందితచిత్తవృత్తి యై. ౧౭౦

వ. కావున నట్టిపరోపకారశూరుం డెవ్వఁడు గలఁడు. ౧౭౧

గీ. వింటి మతనిఁ దొల్లి కంటి మీతని నేఁడు, విందు మిప్పు డార్కవిక్రమార్కు
ననిన నతనివనిత దనుజేంద్రవిక్రమా,దిత్యుఁ డితఁ డొక్కొ తెలియు మనియె.

వ. నాఁడు నారక్కసుం డోనరోత్తమ నీ వడిగినవరం బిచ్చితిఁ బుణ్యపురుషుండవు
బొంకకు నీ వెవ్వండ వనిన నవ్వసుమతీవల్లభుండు పూర్వదేవుండవు నీ వెఱుం
గవే విక్రమార్కుండ నగుదు నాచరిత్రంబు జను లెఱుంగకుండఁ గృప చేసి శాం
తుండవు గ మ్మని మ్రొక్కి తదనుజ్ఞాతుం డై యజ్ఞాతభావంబున మగిడి నిజపు
రంబగు నుజ్జయినీపురంబునకుం జనుదెంచెం గావున. ౧౭౩

క. ఇట్టిగుణంబులు నీ కే,పట్టున సమకూరకునికిఁ బాటిం చను మి
ట్టట్టను బోరలకు మనవుము, దిట్టతనం బుడిగి వసుమతీపతి మగిడెన్. ౧౭౪

—: పుత్రండవబొమ్మకథ :—

వ. మఱియుం గొన్నిదివసంబు లరిగిన. ౧౭౫

క. కంబూపమగళు మృగమద,జంబాలీకృతమహావిషద్యుతిసదృశ
స్తంబేరమచర్మాంబరు, లంబోదరగురుఁ గృపావలంబునిఁ గొలుతున్. ౧౭౬

చ. అని మదిలోఁ దలంచుచు ధరాధిపుఁ డిష్ట జనోపదిష్టమా
దినమున నెక్కఁ బూని యరుదేరఁగ నచ్చటిబొమ్మ చూచి యో
జనవర విక్రమార్కుగతి సాహసదానగుణంబు లేక నీ
కెనయఁగ దేవతాసనము నెక్కఁగవచ్చునె[1] నిల్వు నావుడున్. ౨౭౭

క. అతనికడ నట్టిసాహస,వితరణగుణ మెట్లు చెల్లె వినిపింపు మనం
బతిగుణములు పండ్రెండవ, ప్రతిమ యెఱింగింప భోజపతి కిట్లనియెన్. ౨౭౮

మ. విను మావిక్రమభూషణుండు విమలోర్వీనాథసందోహత
ర్జనసంపన్నజయాభిరాముఁడు సదాచారప్రచారోచితా
త్మనయప్రాభవధర్మనందనుఁడు విద్వత్పాలనాకేళిసం
జనితానందుఁడు సాగరాంతముగ నీక్ష్మామండలం బేలఁగన్. ౨౭౯

గీ. అతనిపీట నర్థపతి కెనయగు భద్ర,సేనుఁ డనఁగ నొక్కసెట్టి గలఁడు
వాని కొడుకు గలిగె దానసుందరుఁడు పు,రందరుం డనంగ నందనుండు.

క. ఆకోమటి కడపటఁ బర,లోకమునకుఁ జనిన నర్థలోభ ముడిగి సు
శ్లోకుండు పురందరుఁ డీ,లోకము గొనియాడ దానలోలుం డయ్యెన్.[2]

క. అతని దగువ్యయముఁ గనుఁగొని, హితు లందఱు వచ్చి బుద్ధి యిది గా దుచిత
స్థితినడువు మహాదార్యో, న్నతి దారిద్ర్యంబు వచ్చు నరపతి కైనన్.[3]

గీ. ధనము గలుగువాఁడె ధన్యుండు మాన్యుండు, ధనముగలుగువాఁడె ఘనుఁడు జగతి
ధనము గలుగువాఁడె తగవుల కర్హుండు, ధనముగలుగువాఁడె మనుజవిభుఁడు.

గీ. ధనము గలిగె నేని ధర్మార్థకామమో, క్షముల నచట నచట జరుపవచ్చు
ధనముగలుగువేళ జను లెల్లఁ దమవారు, ధనము లేనివానిమనికి చావు.

మ. అని చెప్ప న్విని యప్పురందరుఁడు గర్వాక్రాంతుఁడై నవ్వి యి
ట్లనియెన్ దానము భోగముం దగవుఁ జేయం బాడి గాదేని యా
ధన మేలా మఱి లాభ మేల సుఖికిన్ దారిద్ర్యమే మేలు నాఁ
జనదే మర్త్యుఁడు మంటిపాలయిన నేసౌఖ్యంబు భోగించెనున్. ౨౮౫

క. మును దనకుం గానున్నది, పనివడి యగు నారికేళఫలరసముక్రియం
జనునున్నది చనుఁ గరిగ్ర,స్తున మ్రింగిన వెలఁగపండుగుంజును బోలెన్. ౨౮౬

---

1. యెత్తున నమరాసనంబు వెసఁ ద్రొక్కఁగ వచ్చునె. 2. క. ఆకాశసాగరాంతర...... శ్లోకుఁడు పురందరుండీ, లోకము గొనియాడ దానలోలుం డయ్యెన్. 3. సమున్నతి ధనముఁ జొప్పున హీనత దారిద్ర్యమునువచ్చు.

గీ. తోడఁ గట్టఁ బూయుఁ బెట్టం, గుణువం జెప్పువారు గాక గొనకొని గడియాం
జెడియెడి బ్రదుకున కిమువుం, బొడివోఁపికొనంగఁ జెప్ప బుధులుం గలరే.[1]

చ. అనుచు ననాదరంబున నిజాప్తుల దూఱి యుదారబుద్ధిఁ జ
దనమ్ము కుపుష్పవస్త్రవనితాపరిభోగవిషక్తచిత్తుఁ డై
యనుదినమున్ ధనంబుఁ గలయ న్వ్యదచల్లుచు నొయ్యనొయ్య వి
ధనదశ నొంది వంది యనుతాపము నంకుచుఁ గంది కుందుచున్. ౨౮౮

క. మఱిసిరియూరనె కడపటఁ, దిరియుట యని సద్ప్ర టనుచు ధృతిమాలి పురం
దరుఁ డొకనెపమున దేశాంతర మరిగెన్ మిత్రు లెల్లఁ దను నవ్వంగన్.

వ. ఇట్లరిగి. ౨౯౦

ఉ. ఒక్కెడ నక్కడం గల నయంబుఁ బ్రియంబు సువస్తుజాతముం
జక్కనికాంతల న్రతిరసజ్ఞలఁ జూచుచు నాదరంబుతో
నొక్కొకయూరఁ గన్నయనోత్సవలీలల నిచ్చ మెచ్చుచుం
బెక్కుదినంబు లుండెఁ దనపేరు నిజాప్తు లెఱుంగకుండఁగన్. ౨౯౧

క. ఒకనాఁడు మధురలోపల, నొకచోద్యం బెఱిఁగి మగిడి యుజ్జయినీభ
ర్తకు విన్నవింతు నని[2] యిం,చుక రవణముతోడ వచ్చెఁ జుట్టలు పొగడన్.

ఉ. వచ్చినవానిఁ జూచి జనవల్లభుఁ డీవు చరించు భూమిలో
నచ్చెరు వేమి గంటి వని యాఁతి యిచ్చిన నప్పురందరుం
డిచ్చకు వచ్చున ట్లడిగె నీధరణీవరుఁ డంచు నాత్మలో
మెచ్చుచు విన్నవించెఁ బరిమెచ్చఁగఁగూడ యథాక్రమంబునన్. ౨౯3

సీ. ఈపురి వెడలి యే నెల్లతీర్థంబులుఁ దిరుగుచుఁ గేదారధరణి కేఁగి
మగిడి వచ్చుచు హేమమణిమయప్రాకారరమ్యమౌ మధురాపురంబుఁ జూచి
చని యొప్పిదం బెల్లఁ గనుఁగొని రే యొక్కద్విజునింటిపొంత నిద్రించునప్పు
డనద ననాథ నిరాధారఁ గావరే యనుచు వీతెంచె నార్తారవంబు[3]
దాని కుల్లి మిగుల దయ గల్గియును లావు, లేమి యేమియు నన లేక యుండి
కేవకడన లేచి యాపురజనుల న, య్యబలవార్త దెలియ నడిగి వింటి. ౨౯౪

వ. ఎట్లనిన. ౨౯౫

క. చెల్వొనరెడు పురి చేరువ, బిల్వవనాంతమున రేయి భీమాకృతితో
నిల్వలనిభుఁ డొకదనుజుఁడు, చెల్వం బెరుకళల మొత్తి చెండుచు నుండున్.

1. బుద్ధులు గలవే. 2. వినిపించెదనని 3. మహార్తరవము- చి. సూ.

క. ఆపాలఁతుక రేయెల్లను, నాపోవుచునుండ నసుర వారింపంగా
నోపరు పరు లెవ్వరుఁ బృథ్వీపాలక యేను విన్న తెఱఁ గిది చుమ్మీ.[1] ౨౯౮
ఉ. నావుడుఁ జోద్యమంది నరనాథుఁ డనాథఁ గృశాంగి నంగనం
గావఁ గడంగి హస్తమున ఖడ్గము తోడుగ నెట్టెఁ గూడి యా
త్రోవన యేఁగి దూరగతి దోఁపఁగ నల్లన నొక్కనాఁడు ల
క్ష్మీవిభవాఢ్య పూ మధురఁ జేరె నినుం డపరాద్రిఁ జేరఁగన్. ౨౯౯
క. మలయుచు నెయ్యెడఁ గలయుం, దెలివిపడ న్వెలిఁగి భువనదీపము చనినన్
మలినాకృతితోఁ గాటుక, మలక[2] క్రియ న్నభము తిమిరమయ మై పొలిచెన్
గీ. అప్పు డధిపుఁ డాపురాంతికవనభూమి, యమున పగిదినున్న తమముఁ జూచి
వైశ్యతనయ వెఱవ వల దని తెలుపుచు, నచట నసురరాక యరయుచుండె.
గీ. వాలుఁగంటిమొఱ్ఱ వాలాయ మగునాన, వాలుగాఁగఁ జీకువాలు సొచ్చి
వాలుపెఱికికొనుచు వాలుమగం డేఁగె, వాలు దైత్యునుదుటి వ్రాలు దుడువ.
క. ఈరీతిఁ గాచియుండఁగ, నారాక్షసుఁ డంత నంగనామణి మొత్తం
గా రావము వినవచ్చిన, నారాజును నాలకించి యతిరభసమునన్. ౩౦౨
క. వెఱవకు వెఱవకు తరుణీ, మొఱ యాలించితి[3] నృపాలముఖ్యుఁడ నీకై
పఱతెంచితిఁ బరిపరిగాఁ, గఱకు టసురఁ జెండినైతుఁ[4] గాచెదనిన్నున్. ౩౦౩
వ. అని. ౩౦౪
శా. ఓరీరాక్షస వట్టిగర్వమున నీ వుప్పొంగి దీనానన
న్నారీరత్నము నేల నొంచె దిటు లన్యాయంబు గావింతువే
యేరా చెప్పఁగనైన మున్నెఱుఁగవే యే విక్రమార్కుండ నీ
క్రూరత్వంబును దర్పము న్బలిమియు న్రూపార్చెద న్నిల్వుమా. ౩౦౫
క. అనవుడు రోషంబున ని, ట్లను మాయాబలసమగ్రుఁ డగుదుందుభికి
న్ననుమఁడ నోరి నరాధమ, ఘనభుజదర్పుఁడఁ గఠోరకరుఁడం జుమ్మీ. ౩౦౬
క. ఆలమునఁ బంద[5] పగతుఁడ, నాలం బొనగించినట్టు లాడెద విటు నా
పాలం బడితివి[6] నేఁడు నృపాలాధమ నిన్ను భూతబలి గావింతున్. ౩౦౭
క. నీకొలఁదివారియెముకలు, నాకోఱలసందిఁ జిక్కె నలుతును నీవే
లోకము సొచ్చిననైనను, బోకార్చెద నిన్నుఁ బదరి[7] పోవక నిలుమా. ౩౦౮

---

1. పృథ్వీపాలక దీనికతము దేవర యెఱుఁగుఁడు. 2. కాటుకమలక = మసిమూఁటయడు.
3. మొఱఁగను వచ్చితి. 4. టసురనిపుడె చెండి, 5. ఆలమునఁబడిన. 6. నాపాలఁబడితివి. 7. బెదరి.

వ. అనిన వీరరసభీషణంబు లగుభాషణంబుల విక్రమభూషణుండును దోర్దండమం
డితారాతిరాజమండలదండితప్రచండభుజాగ్రమండనాయమాన మండలాగ్రధ
రుం డగుడు నద్దండికుగ లొండొరులం దలంపడి. ౩౦౯

క. మదకరులకరణి సింగపుఁ,గొదమల క్రియఁ బులులభంగి గురుపోతుల ప్ర
ల్లదముల[1] శరభంబులగతిఁ, గదిసిరి కదనమున కవని గ్రక్కదలంగన్. ౩౧౦

ఉ. బంధురవిక్రమస్ఫురితబాహులు దైత్యుఁడుఁ బార్థివుండుఁ గ్రో
ధాంధత మీఱి పోరిరి దశాననుఁడు న్రఘునాయకుండుఁ న
య్యంధకుఁడున్ హరుండు నరకాసురుఁడు న్నలినాక్షుఁడు న్జరా
సంధుఁడు వాయుసూనుఁడును జంభుఁడు నింద్రుఁడుఁ బోరుకైవడిన్. ౩౧౧

వ. ఇట్లు పోరునెడఁ బ్రభాతం బైనఁ దత్కాలోచితంబుగ. ౩౧౨

క. క్రందటి తనతేజమునఁ[2] బు,రందరుదెసఁ దెలివిగలుగ రాత్రించరునిన్
మ్రందించె విక్రమార్కుఁడు, సుందరి ముఖపంకజమున సొంపు నటింపన్.

గీ. మండలేశ్వరుండు మండలాగ్రంబున, దండి మిగులఁ గలిగి దండిదైత్యుఁ
జెండి పాఱవైచి చండాంశువిధమున, నుండెఁ గండ లుర్విఁ గుందుకొనఁగ.[3]

గీ. దిశలఁ దెలివి గలిగె దివ్యతూర్యంబులు, చెలఁగె నారదుండు మలసి యాడె
నాకసమున నిల్చి యమరవర్గము జన,విభుని మీఁదఁ బుష్పవృష్టి గురిసె.

గీ. నృపుఁడు సంతసిల్లి నీరజాననఁ జూచి, పడఁతి యిట్లు కొట్టఁబడఁగ నీకు
నేమికతము దీని నెఱిఁగింపవచ్చునేఁ, జెప్పు మనిన వినతి చేసి పలికె. ౩౧౬

గీ. వసుమతీరమణ యవంతిదేశంబులో, ధర్మశర్మ యనఁగఁ దగినవిప్రు
భార్యఁ గాంతిమతి నకార్యంబు గావించి,కులముచెఱిచి మిగులఁగుఱుచనైతి.[4]

ఉ. భవ్యుఁడు ధర్మశర్మ తనబాంధవవర్గము చెప్పఁగా మదీ
యవ్యభిచార మట్లెఱిఁగి యాత్మఁ గలంగియు, నింతి దా నహం
తవ్య[5] యటంచుఁ దెం పుడిగి దానవుచేతికశాహతి న్వరీ
రవ్యథఁ గుందుచుండు బహురాత్రులు నీ వని శాప మిచ్చినన్. ౩౧౮

క. వడవడ వడఁకుచు మానము, సడలఁగ ధరఁ జాఁగి మ్రొక్కి శాపావధి యె
న్నఁడు నాకుఁ గలుగు ననుచుం, దడవోర్వమి విన్నవింప దయతో నతఁడున్.

క. అసహాయశూరుఁ డగునొక,వసుధాపతి వచ్చి రేలు వగఁబెట్టున
య్యసురఁ బొరిగొన్నయప్పుడ, వెస నీశాపమున కెల్లవీడ్కో లనియెన్.[6] ౩౨౦

శా. ఆశాపంబున వీనిబారిఁ బడి దేహం బెల్ల మ్రందంగ న
య్యాశాబంధము పేర్చిఁ బ్రాణములఁ బాయంజాల కే నుండఁగా

1. బెట్టిదమున. 2 కెందలిరుతేజమునను. 3. మెందుకొనఁగ. 4. కులముచెడితి మిగులఁ గు
టిలనైతి. 5. కామినీనహంతవ్య- 6. వెసనీపాపమున కదియెవీడ్కోలరయున్.

నీ శస్త్రప్రభ నాతమం బడఁపి మన్నించెం గృపం జూడు భూ
మీశాధీశ్వర! నీకు మే లొకటి యే నిచ్చోటఁ గావించెదన్. 3౨౧

సీ. ఇక్కడి గుడితూర్పు దిక్కునఁ బక్కచె[1]ట్టున్నది దానికి నుత్తరమునఁ
[2]బరువేఁడు దవ్వున బరివెంక పడుమటినెలవునఁ దొమ్మిది నిధులమీఁటి
దనుజుఁడు దాఁచిన ధనము పెక్కున్నది కైకొమ్ము నామీఁదఁ గరుణసేయు
చనియెద నని మ్రొక్కి వనిత యేఁగిన రాజు వెఱఁగంది యిక్కువ వెదకి కాంచి
దీనుఁ డైనభద్రసేనతనూజున, కిచ్చి వేడ్క మగిడి వచ్చెఁ బురికి
నిట్టిగుణము లేక యిది యెక్కవచ్చునే, పొమ్ము చాలు నింక భోజరాజ. 3౨౨

క. అనవుడు నంతకు నంతకు, విన నింపగు సతని తెంపు విని సభ యెల్లన్
మన మలరఁగ నవమానం,బును[3] సిగ్గును ముడివడంగ భోజుఁడు మగిడెన్.

ఉ. అక్షీణప్రతిపక్షభావసముదగ్రాటోపజాగ్రన్నదో
రక్షోనాయకపక్షతత్క్షణవిహారక్షిప్త కౌక్షేయకుం
గుక్షిన్యస్తసమస్తలోకభరణక్షుణ్ణాక్షయాత్మావృతి
ప్రక్షేపోచితు వాహనీకృతమహాపక్షీశు లక్ష్మీశునిన్. 3౨౪

శా. ఉల్లాసోద్ధతచండతాండవవిహారోత్తుంగరంగజ్జటా
వల్లీమండలమల్లికాకుసుమభావప్రాప్తబాలేందుసం
ఫుల్లేందీవరరేణుసంగకబరీభూతాభ్రకూలంకపా
కల్లోలోపరిబింబపూర్ణికమయూకల్పోత్తమాంగున్ శివున్. 3౨౫

మాలిని. ధరణిధరవిభూషా ధర్మనిర్మాణతోషా
సరసిజభవసేవ్యా సంతతాత్మీయభావ్యా
నిరుపమనిజలీలా నిత్యకళ్యాణశీలా
పురహరహరిరూపా భుక్తిముక్తి స్వరూపా. 3౨౬

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలికభేకఫణీంద్ర వీరఘోట్టవిభాళాదిబిరుదప్రకటచారిత్ర కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవిళాంధ్రమహారాష్ట్ర భూపాలరూపనూపురసుందరచరణారవింద సనదప్రోలిపురవరాధీశ్వర వెలనాఁటి పృథ్వీశ్వరరాజ్యసముద్ధరణ శ్రీకొఱవి వెన్నయామాత్యపుత్ర హారితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసవరాజతనూజ గోపరాజ విరచితంబైనసింహాసనద్వాత్రింశిక యనుకావ్యంబునందు విక్రమార్కుమహాదార్యంబునుజీమూతవాహనోపాఖ్యానంబును సాహసాంకునిసాహసౌదార్యంబులును నన్నది పంచమాశ్వాసము.

ప్రథమభాగము సంపూర్ణము.

---

1. పరికెచెట్టు- (బరివెంకకుఁ బక్క- నామాంతరము. పరికె వృక్షవిశేషము.) 2. పరువుదవ్వు- 3 ననురాగంబును.